# ప్రాచీన భారతదేశ చరిత్ర

## ఎం.ఏ. - చరిత్ర :: మొదటి సంవత్సరం - పేపరు- I


<u>రచయితలు</u>

**డా॥ డి. వెంకటేశ్వర రెడ్డి,** ఎం.ఏ., పి.హెచ్.డి.
అసిస్టెంట్ ప్రొఫెసర్, చరిత్ర & పురావస్తు శాఖ,
ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం,
నాగార్జున నగర్, గుంటూరు,
గుంటూరు జిల్లా, ఆం.ప్ర.

**డా॥ జి. రామమోహన రావు,** ఎం.ఏ., పి.హెచ్.డి.
అసోసియేట్ ప్రొఫెసర్, చరిత్ర & పురావస్తు శాఖ,
ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం,
ఒంగోలు ప్రాంగణం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.

**డా॥ జి. సోమశేఖర,** ఎం.ఏ., పి.హెచ్.డి.
అసోసియేట్ ప్రొఫెసర్, చరిత్ర & పురావస్తు శాఖ,
ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం,
ఒంగోలు ప్రాంగణం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.

**డా॥ జె. కృష్ణప్రసాద్ బాబు,** ఎం.ఏ., పి.హెచ్.డి.
అసోసియేట్ ప్రొఫెసర్, చరిత్ర శాఖ,
D.K.W. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నెల్లూరు,
S.P.S. నెల్లూరు జిల్లా, ఆ.ప్ర.

**డా॥ వి. రాజ్ మహమ్మద్,** ఎం.ఏ., పి.హెచ్.డి.
అసిస్టెంట్ ప్రొఫెసర్, చరిత్ర శాఖ,
S.T.S.N. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కదిరి,
అనంతపురం జిల్లా, ఆం.ప్ర.

<u>సంపాదకులు</u>

**డా॥ డి. వెంకటేశ్వరరెడ్డి,** ఎం.ఏ., పి.హెచ్.డి.
అసిస్టెంట్ ప్రొఫెసర్, చరిత్ర & పురావస్తు శాఖ,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,
నాగార్జున నగర్, గుంటూరు,
గుంటూరు జిల్లా, ఆం.ప్ర.

<u>సమన్వయ కర్త</u>

**ప్రొఫెసర్ యస్. మురళీ మోహన్,** ఎం.ఏ., పి.హెచ్.డి.
Head, Department of History & Archaeology,
ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం,
నాగార్జున నగర్, గుంటూరు,
గుంటూరు జిల్లా, ఆం.ప్ర.

<u>Director</u>

**Dr. NAGARAJU BATTU**
**M.B.A., M.H.R.M., L.L.M., M.Sc. (Phy), M.A. (Soc.), M.Ed., M.Phil., Ph.D.**
**Dept. of HRM**



## దూర విద్యా కేంద్రము

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510.
Ph: 0863-2293299, 2293356 (08645), 211023, 211024 (Study Material)
Cell : 98482 85518
E-mail : Info@anucde.ac.in
Website: www.anucde.ac.in (or) www.anucde.info

**M.A. History : History of Ancient India (From Earliest Times To B.C. 323)**

Edition: 2021

No. of Copies: 246

(C) Acharya Nagarjuna University

This book is exclusively prepared for the use of students of Distance Education, Acharya Nagarjuna University and this book is meant of limited circulation only.

Published by:

**Dr. NAGARAJU BATTU**

Director

Centre for Distance Education

Acharya Nagarjuna University

Printed at:

**Romith Technologies**

Guntur.

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయణిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ, 2016 నాటికి NAAC చే A గ్రేడును సంపాదించుకొని, దేశంలోనే ఒక ప్రముఖ విశ్వ విద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయటానికి సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని 447 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిప్లమో, డిగ్రీ, పి.జి. స్థాయి విద్యాబోధనను ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికి అందించాలన్న లక్ష్యంతో 2003-04లో దూరవిద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తి స్థాయిలో కళాశాలకు వెళ్ళి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక ఉన్న గృహిణులకు, ఈ దూర విద్యా కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బి.కాం., బి.ఎస్.సి. మరియు పి.జి. స్థాయిలో ఎం.ఏ., ఎం.కాం., ఎం.ఎస్.సి., ఎం.బి.ఏ., కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా 'జీవన నైపుణ్యాలు' అనే సర్టిఫికేట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూరవిద్యా విధానం ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు, సులభంగాను, సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకొనేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి, రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో, నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారు చేశారు. ఈ పాఠ్యాంశాల పై విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు నిష్ణాతులైన వారు ఇచ్చే సలహాలు, సూచనలు సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలను గ్రహించి, మున్ముందు మరింత నిర్దిష్టంగా, అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయటం జరిగింది.

దూరవిద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమే గాక, చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వారా దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దినదినాభివృద్ధి చెంది, ప్రజలందరికి అందుబాటులో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూరవిద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కో-ఆర్డినేటర్లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

**ప్రొఫెసర్ పి. రాజశేఖర్,** M.A., M.Phil., Ph.D.

ఉప కులపతి (FAC)

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం.

ACHARYA NAGARJUNA UNIVERSITY

DEPARTMENT OF HISTORY AND ARCHAEOLOGY

M.A. : I$^{ST}$ SEMESTER SYLLABUS

PAPER - I A/H 1.1 (COMMON FOR HISTORY AND ARCHAEOLOGY)

HISTORY OF ANCIENT INDIA (FROM EARLIEST TIMES TO B.C. 323)

Unit I : Geographical Factors of Indian Sub-Continent - Races and Physical Types of Indian Population - Unity in Diversity of Indian Culture.

Unit II : Sources for the Study of ancient Indian History - Archaeological - Literary.

Unit III : Stone Age Hunter gatherers and Early Farming communities of India - Harappan Culture Town Planning - Arts and Crafts - Economy - Trade- Religion.

Unit IV : The Rigvedic Society - Economy and Religion - Later Vedic Society - Polity - Economy Religion - Megalithic Culture of South India - Social Stratification.

Unit V : Territorial States - Religious Movements - Buddhism and Jainism - Bhagavatism - Courses towards empire - The Nandas - Polity, Economy and Trade - Early Foreign incursions.

**Suggested Readings:**


1. Agarwal D.P. : The Archaeology of India (Delhi, Select Book Services Syndicate, 1984)
2. Allchin, Bridget and F. Raymond : Origins of a Civilization : The Pre-History and Early Archaeology of South Asia (Oxford and IBH, 1994.)
3. Basham, A.L. : The Wonder That Was India (Mumbai, Rupa, 1971)
4. Lal, B.B. and S.P. Gupta : Frontiers of the Indus Civilization (Delhi, Books & Boos, 1984)
5. Majumdar, R.C. et al (Ed) : History and Culture of Indian People, Vols I & II.
6. Raychaudhuri H.C. : Political History of Ancient India (Reised Edn., with Commentary by Prof. B.N. Mukherji)

# విషయ సూచిక


**యూనిట్ 1**

| | | | |
|---|---|---|---|
| పాఠం | 1. | భారత ఉప ఖండము - భౌగోళిక పరిస్థితులు | 1.1 - 1.8 |
| పాఠం | 2. | భారత దేశ ప్రజలు - భిన్నత్వంలో ఏకత్వం | 2.1 - 2.7 |
| పాఠం | 3. | భారత దేశ ప్రజలు - వివిధ జాతులు | 3.1 - 3.7 |

**యూనిట్ 2**

| | | | |
|---|---|---|---|
| పాఠం | 1. | ప్రాచీన భారత దేశ చరిత్ర ఆధారాలు - పురావస్తు ఆధారాలు | 1.1 - 1.9 |
| పాఠం | 2. | ప్రాచీన భారత దేశ చరిత్ర ఆధారాలు - వాఙ్మయాధారాలు | 2.1 - 2.9 |

**యూనిట్ 3**

| | | | |
|---|---|---|---|
| పాఠం | 1. | మానవ పరిణామం - వేటగాళ్ళు - సేకరణ దశ | 1.1 - 1.7 |
| పాఠం | 2. | పాత రాతి యుగం - సంస్కృతి - కళ | 2.1 - 2.12 |
| పాఠం | 3. | రాతి యుగ సంస్కృతులు - మధ్య రాతి యుగం సంస్కృతి - లక్షణాలు | 3.1 - 3.7 |
| పాఠం | 4. | నవీన శిలా యుగం సంస్కృతి - లక్షణాలు | 4.1 - 4.13 |
| పాఠం | 5. | సింధూ నాగరికత | 5.1 - 5.15 |
| పాఠం | 6. | సింధూ నాగరికత - కళలు - పతనం | 6.1 - 6.13 |

**యూనిట్ 4**

| | | | |
|---|---|---|---|
| పాఠం | 1. | ఆర్యుల జన్మ స్థలం - సంస్కృతి - వేద వాఙ్మయము | 1.1 - 1.7 |
| పాఠం | 2. | ఋగ్వేద కాలం నాటి ఆర్యుల నాగరికత (క్రీ.పూ. 1500 - 1000) | 2.1 - 2.6 |
| పాఠం | 3. | మలి వేద కాలపు నాగరికత (క్రీ. పూ. 1000 - 600) | 3.1 - 3.6 |
| పాఠం | 4. | దక్షిణ భారతదేశంలో బృహత్శిలా యుగం | 4.1 - 4.5 |

**యూనిట్ 5**

| | | | |
|---|---|---|---|
| పాఠం | 1. | మహా జన పద రాజ్యాల ఆవిర్భావం - మగధ రాజ్య విజృంభణ | 1.1 - 1.14 |
| పాఠం | 2. | తొలి విదేశీ దండ యాత్రలు | 2.1 - 2.5 |
| పాఠం | 3. | మతోద్యమాలు - జైన మతము | 3.1 - 3.8 |
| పాఠం | 4. | మతోద్యమాలు - బౌద్ధ మతము | 4.1 - 4.13 |


-----

## యూనిట్ - 1

## పాఠం - 1

# భారత ఉప ఖండము - భౌగోళిక పరిస్థితులు

### 1.0 లక్ష్యం:

సాధారణంగా ఏ దేశ చరిత్రయైనను ఆ దేశ భౌగోళిక పరిస్థితులను బట్టి నిర్ణయించబడుతుంది. ఒక దేశ చరిత్రను నిర్ణయించటంలో ఆ దేశ ప్రజల నడవడిని, జీవన విధానము, వేష భాషలను ప్రభావితం చేయటంలో భౌగోళిక పరిస్థితులు ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి. ఉదాహరణకు ప్రాచీన కాలంలో గ్రీసు దేశస్థులు, ఆధునిక కాలంలో బ్రిటీష్ వారు గొప్ప నావికులు అవుటకు, ఆఫ్ఘానిస్థాన్ శత్రుదుర్భేధ్యముగా ఉండుట, వియత్నాం ప్రజలు కష్ట జీవులగుటకు, మైదాన వాసులు సుఖాసక్తులగుటకు ముఖ్య కారణము ఆయా దేశముల భౌగోళిక నైసర్గిక పరిస్థితులే కారణం. భారతదేశం యొక్క సంస్కృతి భౌగోళిక పరిస్థితుల యొక్క ప్రభావం ఎటులు ప్రభావితం చేసిందో తెలుపుటయే ఈ పాఠం యొక్క లక్ష్యం.

### పాఠ్య నిర్మాణ క్రమం:

1.1 ఉపోద్ఘాతము
1.2 పేరు
1.3 భౌగోళిక విభాగములు - విస్తీర్ణత
1.4 హిమాలయ పర్వత శ్రేణులు
1.5 గంగా - సింధు మైదానము
1.6 మధ్య పీఠభూమి
1.7 దక్కను పీఠభూమి
1.8 తీర మైదానము
1.9 భారతదేశ చరిత్ర పై భౌగోళిక పరిస్థితుల ప్రభావం
1.10 పర్వత శ్రేణులు - వాటి ప్రభావం
1.11 నదులు - వాటి ప్రభావం
1.12 సముద్ర తీరము - దాని ప్రభావం
1.13 శీతోష్ణస్థితి
1.14 మిగిలిన పరిస్థితులు
1.15 ముగింపు
1.16 సారాంశము
1.17 మాదిరి ప్రశ్నలు

## 1.1 ఉపోద్ఘాతము:

చరిత్రకు అనేక రకాల నిర్వచనములు కలవు. చరిత్ర అనే నాటకంనకు భౌగోళిక పరిస్థితులు అనేవి ఒక స్టేజికగా చరిత్రకారులు అభివర్ణించటం జరిగింది. ఇట్లు చరిత్రకు భౌగోళిక పరిస్థితులకు అత్యంత సాన్నిహిత్యం యుండుటచే రిచర్డ్ హక్లుయత్ (Richard Hakluyat) యను పండితుడు "ఈ సృష్టికి సూర్యచంద్రులు ఎట్టివారో, మానవులకు నేత్రములు ఎట్టివో, చరిత్రకు భౌగోళిక శాస్త్రము, కాల వివరణ శాస్త్రములట్టివని వ్యాఖ్యానించటం జరిగింది. (Geography and Chronology are the Sun and the Moon the right and the left eye of History - Richard Hakluyat).

భౌగోళికమైన ఉనికి, శీతోష్ణస్థితి కారణాలు నాగరికత వికాసంలో ప్రముఖ పాత్ర వహిస్తాయి. ఒక దేశం అభివృద్ధి మరియు తిరోగతికి ఆయా దేశాల భౌగోళిక పరిస్థితులే కారణాలు కావచ్చును.

## 1.2 పేరు:

ఇండియా అనుపేరు ఇండస్ లేక సింధు నది నుండి ఆవిర్భవించినది. ప్రాచీన చైనీయులకు ఇండియా షీన్-తు లేక సింధు అని తెలుసు. ఋగ్వేదంలో ఈ దేశం సప్త సింధుగా సంభోధించటం జరిగింది. డారియస్ అనే చక్రవర్తి శాసనాలలో సింధు, దాని ఉప నదులు ప్రవహించే ప్రదేశాన్ని హి(మ్)దు అనడం జరిగింది. ప్రసిద్ధ ఇతిహాస గ్రంథమైన మహాభారతం ప్రకారం భరతవర్షం అనే పేరు భరతుడు అనే రాజు భారతదేశాన్ని పాలించటం వలన వచ్చినది అని చెబుతుంది.

గ్రీకు ఉచ్చారణలో హింద్ ఇండ్‌గా మారింది. మధ్య యుగంలో అరబ్, పారశీల దేశాలకు చెందిన ముస్లిం చరిత్రకారులు ఈ దేశాన్ని హిందుస్థాన్‌గా వ్యవహరించినారు. ఆధునిక యుగంలో బ్రిటీష్ పరిపాలనా ఫలితంగా ఉమ్మడి భారతదేశం అనగా ఆగష్టు 15, 1947 ముందున్న భారతదేశం, పాకిస్థాన్ అను రెండు స్వతంత్ర్య దేశాలుగా ఏర్పడినాయి. వీటిని ఐరోపా వారు ఇండియా అని పిలవటం జరిగింది.

## 1.3 భౌగోళిక విభాగములు - విస్తీర్ణత:

ఆసియా ఖండములో మిక్కిలి పురాతన నాగరికత కల దేశాలలో భారతదేశం ఒకటి. భౌగోళిక స్వరూపమును బట్టి భారతదేశాన్ని నాలుగు సహజ భాగములుగా విభజించవచ్చును. అవి 1) హిమాలయ పర్వత ప్రాంతము, 2) ఆర్యావర్తనము లేదా గంగా - సింధు మైదానము, 3) దక్కన్ పీఠభూమి, 4) తీర మైదానము. దీని విస్తీర్ణము (ఇండియన్ యూనియన్ + పాకిస్థాన్ కలిపి) సుమారు 18 లక్షల చదరపు మైళ్ళు. 2021 నాటికి ఇండియన్ యూనియన్ జనాభా 138 కోట్లు. ఇట్టి సువిశాలమైన దేశము కనుకనే దీనిని భారత ఉపఖండమని కూడా పిలుస్తారు.

## 1.4 హిమాలయ పర్వత శ్రేణులు:

మన దేశమునకు ఉత్తర సరిహద్దునున్న పర్వత శ్రేణులు ఎల్లప్పుడు హిమము (మంచు)తో నిండి ఉండటం వలన దీనిని హిమాలయాలు అని పిలుస్తారు. ఇవి భారతదేశమునకు ఉత్తరమున, వాయవ్యమున పెట్టని గోడల వలె విస్తరించి మనకెంతో మేలు చేయుచున్నవి. హిమాలయాలు పశ్చిమాన బెలుచిస్థాన్ నుండి తూర్పున అస్సాం వరకు అర్ధచంద్రాకారంగా వ్యాపించినాయి. హిమాలయాలు మధ్య ఆసియా నుండి వచ్చే అతి శీతల వాయువులను అడ్డగించి భారతదేశమునకు సమశీతోష్ణస్థితిని ఇచ్చుచున్నవి. హిమాలయాలు ప్రపంచంలో ఎంతో ఎత్తైన పర్వతశ్రేణులు. సుమారు 2000 మైళ్ళు పొడవున, 200 మైళ్ళు వెడల్పుతో వ్యాపించినాయి. హిమాలయాలలో అనేక ఉన్నతమైన శిఖరములు కలవు. అందు ఎవరెస్టు శిఖరము ప్రపంచములోకెల్లా ఎత్తైన శిఖరం. దీని ఎత్తు 29,140 అడుగులు. ఈ పర్వత శ్రేణులు వాయువ్య భాగంలో హిందూకుష్, సులేమాన్, కీర్తాన్ పర్వతాలు, ఈశాన్య ప్రాంతంలో ఖాశీ, జయంతియా, పట్‌కామ్, తోషమ్, నాగా పర్వతాలు, ఈ హిమాలయ శాఖలు.

కాశ్మీర్ హిమాచలప్రదేశ్, సిక్కిం, అస్సాం, భూటాన్, నేపాల్ ప్రాంతాలు ఈ హిమాలయ ప్రాంతములోనివి. ఈ ఎత్తైన పర్వతములు విదేశీదాడుల నుండి మన దేశమును చాలా వరకు రక్షించుచున్నవి. ఈ పర్వతాలు దుర్భేద్యములని మన పూర్వీకులు ఉత్తర సరిహద్దుపట్ల పెద్ద శ్రద్ధ కూడా చూపేవారు కారు.

సహజ సౌందర్యము కలిగిన హిమాలయములు చూచిన పూర్వపు కవులు, కళాకారులు ఉత్తేజితులైనారు. మహాకవి కాళిదాసు హిమాలయములు దేవతల ఆత్మ సదృశ్యములు అని చెప్పినాడు. అటువలే భగవద్గీత యందు శ్రీకృష్ణుడు పర్వత శ్రేణులలో హిమాలయం అంతటివాడని అతని ఔన్నత్యాన్ని చాటి చెప్పటం జరిగింది. ఇందులో కైలాసగిరి, మానస సరోవరం, బధరీనాథ్, కేదార్‌నాథ్, జ్వాలాముఖి, హరిద్వార్ మున్నగు పుణ్య క్షేత్రాలెన్నియో కలవు.

## 1.5 గంగా - సింధూ మైదానము:

గంగా, సింధూ, యమున, బ్రహ్మపుత్ర నదులు, వాటి ఉపనదులు, వాగులు ప్రవహించు ప్రాంతమును ఉత్తర భారతదేశం లేక ఆర్యావర్తమని పిలుస్తారు. ఇవి సుమారు 200 మైళ్ళు పొడవు, 150-200 మైళ్ళ వెడల్పును కలిగి ఉన్నాయి. హిమాలయాల్లో ఉద్భవించిన ఈ నదులు, కొండచరియల్లో మెలికలు తిరిగి ప్రవహించి, సమతలమైన మైదానాల్లో ప్రవేశించి, తమ గమనంలో తోసికొచ్చిన ఒండ్రుమట్టితో, తమ పాయలకు, సముద్రానికి, మధ్య గల భూములను (డెల్టాలను) సారవంతంగా చేస్తున్నాయి. హిమాలయాల్లోని మంచుగడ్డ సందోహాలు తిరుగులేని నీటిని ఈ నదులకు ఎప్పటికప్పుడు అందించుచున్నాయి. ఇవి అన్ని ఋతువుల్లోను, శాశ్వతంగా పారు జీవనదులు. కావున పంట భూములకు నీటిని సరఫరా చేయటమే గాక, ఈ నదులు పడవల ప్రయాణాలు, రాకపోకలు, సమాచారాలు, వస్తువుల మార్పిడి మున్నగు వాటిని సుగమం చేస్తున్నాయి. ఈ నదీ తీర ప్రాంతాలు అనేక నాగరికతలకు, సంస్కృతులకు ప్రాచీన కాలం నుండి ముఖ్య కేంద్రాలుగా వెలసిల్లినాయి. గంగా - సింధూ మైదానము భారతదేశ సంస్కృతిని రాజకీయ పరిస్థితులను నిర్దేసిస్తున్నాయి. ఈ భూభాగాన్ని ఆక్రమించిన రాజులు చరిత్రలో చక్రవర్తులుగా నిలిచిపోయినారు. ఈ ప్రాంతాన్ని ఆక్రమించుకున్న తర్వాతే తురుష్కులు గాని, ఆంగ్లేయులు గాని దేశానికి సార్వభౌములయినారు.

## 1.6 మధ్య భారత పీఠభూమి:

సట్లెజ్ నది దక్షిణాన పంజాబ్ మైదానం, థార్ ఎడారిలో కలిసింది. ఇసుక పట్టులు, ఆరావళి కొండల వరకు విస్తరించాయి. ఆరావళిదాటిన పిమ్మట, మధ్య భారత పీఠభూమి, దక్షిణాన గల గంగా మైదానం పైకి ఏటవాలుగా దిగి, తూర్పున బెంగాల్, ఒరిస్సా మైదానాల వరకు వ్యాపించి, చోటా నాగపూర్ కొండలు, అడవుల్లో అంతరిస్తుంది. ఫల సమృద్ధమైన నర్మద, తపతి నదీ లోయలు దక్షిణాన ఉన్నాయి. ఈ నదులు పశ్చిమంగా ప్రవహించి, కాంబే సింధు శాఖలో లీనమౌతున్నాయి. వింధ్య, సాత్పూరా పర్వత శ్రేణులను, రెండు బలిష్టమగు రాతి గోడలు, ద్వీపకల్ప పీఠభూమి నుండి, ఉత్తర హిందూస్థాన్ మైదానాలను వేరుపరుస్తూ నర్మదా లోయ నుండి వింధ్య పర్వతాలు తటాలున నిట్రంగా లేచి ఉత్తరం వైపుకు వంగి, మాళ్వా పీఠభూమిని, బుందేల్ ఖండ్ ఉన్నత సమ ప్రదేశాలను నిర్మించాయి. బుందేల్‌ఖండ్ నుండి చోటా నాగపూర్ వరకు వ్యాపించిన కొండలు, అడవులు, ఆదిమ జాతులకు ఇతరులు చోర శక్యం కాని ప్రదేశాన్ని లభింపజేశాయి. ఈ సురక్షిత ప్రాంతాల చాటు నుండి వారు గంగా, సింధు మైదానాలు పాలించు రాజులను ధిక్కరించి, ఎదురు తిరగగల్గారు. థార్ ఎడారికి దక్షిణాన, పీఠభూమికి పడమర, చిన్న కొండల మరుగున, మహి, సబర్మతి, నర్మద, తపతి నదుల జలాలతో సారవంతమైన భూములు కలవు. ఇవి గుజరాత్‌కు చెందినవి. ఈ భూ ఖండంలో కథియవార్ ద్వీపకల్పం, రాణ్ ఆఫ్ కచ్ అనే విశాలమైన చిత్తడి (బురద) నేల కలిసున్నాయి.

## 1.7 దక్కన్ పీఠభూమి:

గంగా మైదానానికి దక్షిణాన దక్కన్ పీఠభూమి భారత ద్వీపకల్పమంతా ఆవరించుకొని ఉంది. వింధ్య, సాత్పూరా పర్వతాలు, తూర్పు కనుమలు దీనికి సరిహద్దులు. వింధ్య సాత్పూరా పర్వత శ్రేణులు సమానాంతర రేఖల్లో విస్తరించి, ఉత్తర దక్షిణ ప్రాంతాలను విడదీయు దృఢమైన గోడలుగా ఉన్నాయి. నర్మదా, తపతీ నదులు పశ్చిమంగా ప్రవహించి, కాంబే సింధు శాఖలో కలుస్తున్నాయి. నిట్రమైన కరకు శిలా పూరితాలైన పడమటి కనుమలు లేక సహ్యాద్రి పర్వతాలు, సింధు శాఖకు దక్షిణాన సముద్ర తీరాన చొచ్చుకొనిపోయి, సముద్రానికి అడ్డుగా నిర్మించిన బ్రహ్మాండమైన గోడవలె కనిపించును. పర్వతశ్రేణికి, సముద్రాలకు మధ్యనున్న ఇరుకు మైదానం, మహారాష్ట్రులకు నివాసమైంది. దక్కన్ పీఠభూమి పడమర నుండి తూర్పునకు పల్లంగా ఉండుట వలన, ఈ ప్రాంతంలోని నదులు, తూర్పు ముఖంగా ప్రవహిస్తూ, బంగాళాఖాతాన్ని చేరతాయి. మహానది, గోదావరి, కృష్ణ, తుంగభద్ర, కావేరి మున్నగు నదులు, వాని ఉపనదులు, మైదానాలపై ప్రవహించి, వాటిని సారవంతమైన సుక్షేత్రాలుగా చేస్తున్నాయి. మహానది లోయ ఈశాన్య ప్రాంతాన వెడల్పైన మైదానంగా ఉండి, పోనుపోను సంకుచితమగుచు, ఒరిస్సా పర్వతాలను దాటి సముద్రాన్ని చేరుతుంది. గోదావరి నది త్ర్యయంబకంలో ఉద్భవించి, మధ్యప్రదేశ్‌లోని చదునైన బయళ్ళలో ప్రవహించి, దక్షిణంగా తిరిగి తూర్పు కనుమలను ఛేదించుకుంటూ, తీర ప్రాంతాల్లో బంగాళాఖాతంలో కలుస్తుంది. ఉప నదులగు వార్ధ, వైయన్ గంగా, ఇంద్రావతి మున్నగున్నవి కలిసి చాలా ముఖ్యమైన, ప్రయోజనకరమైన నదీ వ్యవస్థగా ఏర్పడినాయి. గోదావరి తర్వాత చెప్పుకోదగిన, ప్రాముఖ్యం కలది కృష్ణానది. ఇది మహాబలేశ్వర్‌లో పుట్టి, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌ల్లో ప్రవహిస్తూ, దానికి భీమ, తుంగభద్ర నదులను తనలో కలుపుకుంటుంది. కూర్గ్‌లోని బ్రహ్మగిరిలో ఉద్భవించిన కావేరి నది, ఆగ్నేయ ముఖంగా పీఠభూమి పై ఒక ప్రక్క నుండి మరొక ప్రక్కకు ప్రవహించి, తూర్పు కనుమల నుండి క్రిందకు దిగి, కర్ణాటక పల్లపు ప్రాంతాలను దాటి, తిరుచిరాపల్లి, తంజావూరుల మీదుగా బంగాళాఖాతంలో చేరుతుంది. అది ప్రవహించు మార్గంలో ఎన్నో ఉపనదులు దానిలో కలుస్తాయి. వాటిలో కబ్బని, హేమావతి, ఆర్కవతి ప్రధానమైనవి. పాలేరు, పెన్నేరు, వాగై, తామ్రపర్ణి మున్నగు ఎన్నో చిన్న నదులు, ఈ ప్రాంతాన్నంతా సారవంతం చేస్తున్నాయి.

తూర్పు కనుమలు, పశ్చిమ కనుమల వలె, సుసంఘటితమైన ఉన్నత శ్రేణులు కావు. అవి ఏక వరుసగా కాక, మధ్యమధ్య తెంపులతో, తక్కువ ఎత్తు కలిగిన చెదురుముదురు పర్వతాలు. అవి ఒరిస్సా నుండి ప్రారంభమై, తూర్పు సముద్ర తీర సమాంతర రేఖలో ఆంధ్రాలోనికి ప్రవేశించి, దక్షిణముఖంగా మద్రాస్ అక్షాంశం వరకు దిగి, అకుడి నుండి నైఋతి దిశగా తిరిగి, నీలగిరి వద్ద పశ్చిమ కనుమలను కలుసుకుంటున్నాయి. నీలగిరి దాటిన తక్షణమే, దక్షిణాన ఈ పర్వత పంక్తి వరుస బంధమేర్పడి, ఉత్తర, దక్షిణాల మధ్య 20 మైళ్ళ వెలితి ఏర్పడింది. దీనినే 'కోయంబత్తూరు తెంపు' అని కూడా పిలుస్తారు. ఈ ఖాళీ వలన కర్ణాటక నుండి మలబార్ ప్రదేశమేర్పడింది. కన్యాకుమారి వద్ద పశ్చిమ కనుమల ముగింపును చూడవచ్చును.

## 1.8 సముద్ర తీర ప్రాంతము:

దక్కన్ పీఠభూమికిరువైపులా సముద్ర తీరమైదానముంది. దమన్ నుండి దక్షిణంగా త్రివేండ్రం వరకు, పశ్చిమ తీరమంతా ఆకారాన ఉబ్బి యుండుట వలన, శీతోష్ణస్థితిలో ఏకత్వాన్ని కల్గి ఉంది. ఉత్తరానున్న సగభాగాన్ని కొంకణ్ తీరమని, దక్షిణాన ఉన్న సగభాగాన్ని మలబార్ తీరమని అంటారు. 20 నుండి 50 మైళ్ళ మరకు వెడల్పులో బేధించుతూ పర్చుకొన్న భూభాగం కొంకణ్, సముద్రంలోనికి చొచ్చుకొనిపోయిన నిట్రమైన ఎత్తైన కొండల నడుమ కనబడుతుంది. ఎన్నో కొండ వాగులు ఈ ప్రాంతంపై వేగంగా ప్రవహిస్తాయి. అయితే, అవి త్వరగా ఇంకిపోతాయి. కాని, ఈ వరదల వల్ల, సముద్రపు ఆటుపోటు వలన, ఉప్పుటేర్లు ఆకారాన్ని దాల్చి, వర్తక వ్యాపారులకెంతో విలువగు రహదారులుగా ఉపయుక్తమగుచున్నాయి. పశ్చిమ ముఖంగా ప్రవహించు ఏరులు, దక్షిణ భాగాన చాలా పెద్దవి అవుతాయి. వాటిలో ఒకటగు శరావతి నది ఒక పర్వత శృంగం పై నుండి క్రిందికి దుమికి ప్రవహించేది. ఈ

జలపాతాన్నే గెర్సొప్పా జలపాతమంటారు. మలబార్ తీర ప్రాంతం, కొంకణ్ కంటే ఎక్కువ వెడల్పు కలది. ఉప్పుటేరులు. సముద్రపు కాలువలు, మనోహరమైన ప్రకృతి దృశ్యాలను కలుగజేయుటయే గాక, రాకపోకలను సుగమం చేస్తున్నది. కథియవార్ నుండి కన్యాకుమారి అగ్రం వరకు గల తీరప్రాంతం సారవంతమైన క్షేత్రమగుట వలననే, అచ్చటి ప్రజలు సిరిసంపదలతో తులతూగుట సాధ్యపడింది.

## 1.9 భారతదేశ చరిత్ర పై భౌగోళిక పరిస్థితుల ప్రభావం:

ఎన్నో ఇతర దేశాల వలె, భారతదేశ చరిత్ర కూడా భౌగోళికాంశాల ప్రభావానికి లోనైంది. అత్యున్నతమైన పర్వతశ్రేణులు, ఎత్తైన పీఠభూములు, సువిశాలమైన మైదానాలు, పెద్ద నదులు, ఎడారి ప్రదేశాలు, సారవంతమైన లోయలు, దట్టమగు అడవులు అన్నింటితో విరాజిల్లు భూ భాగం భారతదేశం. భరింపరాని తాపాన్నుండి, ఎముకలు కొరుకు చలి వరకు గల అన్ని రకాల శీతోష్ణస్థితులు దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్నాయి. పర్వతాలు, నదుల వల్ల ఏర్పడిన అడ్డంకులు, దేశంలో కొంత వరకు ప్రాంతీయ అభిమానానికి కారణమైనాయి. కాని దేశానికంతటికీ సహజమైన, ప్రకృతి సిద్ధమైన సరిహద్దులుండటం వల్ల మత, సాంఘీక, సాంస్కృతిక లక్ష్యాలు, ఆదర్శాలు, దేశమంతటికీ సమానమవటం వల్ల దేశంలోని ప్రజలందరిలో ఒక దేశానికి చెందిన వారమనే భావం కూడా ఉండేది. చాలా కాలం వరకు, ఉత్తర హిందూస్థాన్, దక్కన్ పీఠభూమి, దక్షిణ ద్వీపకల్పపు తూర్పు, దక్షిణ మైదానాలు ప్రత్యేక విభాగాలుగా ఉన్నాయి. వాటిలో ఒక్కొక్క ప్రాంతంలో రాజకీయ ఐక్యతకు జరిగిన కృషి చాలా వరకు ఫలించింది. కాని అన్ని ప్రాంతాల్లో రాజకీయ ఐక్యత చాలా అరుదుగా ఏర్పడింది. మౌర్యుల, శాతవాహనుల, గుప్తుల కాలంలో దేశంలోని మూడు విభాగాల్లో రాజకీయ ఐక్యత ఉండింది. కాని ఆ ఐక్యత ప్రాచీన కాలంలో వారి కాలానికి మాత్రమే పరిమితమైంది.

## 1.10 పర్వత శ్రేణులు - వాటి ప్రభావము:

భారతదేశంలో ఉన్న పర్వతశ్రేణులు భారతదేశ చరిత్రగతిని నిర్దేశిస్తాయి. ముఖ్యంగా ఉత్తరాన్నుండి ఎవరు చొచ్చుకొని వచ్చుటకు వీలు లేకుండా, హిమాలయ పర్వతాలు అడ్డుగోడగా ఉన్నాయి. మానవులు కానీ, జంతువులు కానీ, నిలువ శక్యం కాని దారుణమైన వాతావరణ పరిస్థితులున్న టిబెట్ ప్రాంతం, దాన్ని ఆనుకొని ఉన్న విస్తృతమైన గోబీ ఎడారి కూడా మన దేశానికి రక్షణను కల్పిస్తున్నాయి. ఏ ఇతర దేశానికీ లభ్యం కాని ప్రయోజనమిది. ఈ పర్వత శ్రేణి వలన భారతదేశానికెంతో మేలు చేకూరింది. ప్రశస్తిగన్న గంగ, సింధు, బ్రహ్మపుత్ర నదులకు ఈ పర్వతాలే జన్మస్థానాలు. తమ మంచు బయళ్ళతో ఆ నదులను పుష్కలమగు జలాలతో నిరంతరం నింపుచూ, హిందూస్థాన్ మైదానాలను సారవంతం చేస్తున్నాయి. హిమాలయాలు హిందూస్థాన్ ప్రజల ఐశ్వర్యమే దేశానికి బయటనున్న రాజులను ఓర్వలేని వారిగా చేసి, అత్యాశ కల్పించి వాయవ్య దిశలోని హిందూకుష్ పర్వతాల్లోని ఖైబర్ కనుమ మున్నగు మార్గాల ద్వారా, మన దేశంపై దాడులను సాగించుటకు కారణమైంది. హిందువులు ధనవంతులగుట వల్లను, తమ భద్రతకెట్టి ప్రమాదం లేదను ధీమా వల్ల, సుఖ జీవనానికి అలవాటుపడిరి. శత్రువులు తమ ముందు ప్రత్యక్షమగుటతో ఉక్కిరిబిక్కిరై, వారి దాడికి తట్టుకోలేక లొంగిపోయిరి. పంజాబ్‌లోని పానిపట్టు, హిందూ రాజుల స్వాతంత్ర్యం, అధికారం సమాధైంది. హిందువులకు హిమాలయాలతో ప్రపంచం కనుమరుగైంది. ఆ పర్వతాల అవతల ఏమున్నదో తనకవసరం లేని నిగూఢ విషయమనుకున్నాడు భారతీయుడు. ఇరుగుపొరుగు దేశాలు, వాటి వ్యవహారాల్లో ఇట్టి ఉదాసీన భావం, వాటితో సన్నిహిత సంబంధాలను కుదుర్చుకోకపోవటం వలన, మన దేశం అప్పుడప్పుడు విపత్తుల పాలు కావాల్సొచ్చింది. ఇట్లుగాక చైనా, పర్షియా దేశాలు ఏకాంత వాసతత్వం విడనాడి, విశాలమైన ప్రపంచ దృక్పథాన్ని పెంపొందించుకొని, ఇరుగుపొరుగు వారితో సంబంధాలనేర్పర్చుకొన్నారు. విజ్ఞాన శాస్త్రమెంతో పురోభివృద్ధిని సాధించి, విమానబలం విస్తారంగా పెరిగి, అనేక మార్పులొచ్చిన ఆధునిక పరిస్థితుల్లో, హిమాలయాలు ప్రసాదించిన అభయం, ప్రశ్నార్థకంగా మిగులుతుంది. కాని, ఏ ప్రాంతంలో నివసించిన హిందువైనను,

హిమాలయాల మనోహరత్వానికి మంత్రముగ్ధుడు కావలసిందే. అతనికి, అవి దేవతల నివాస స్థలాలు, కైలాస శిఖరం, అమర్‌నాథ్ (కాశ్మీర్), జ్వాలాముఖి, హరిద్వార్, కేదారనాథ్, బదరీనాథ్, పశుపతినాథ్ (నేపాల్), మానస సరోవరం (టిబెట్) మున్నగు పవిత్ర క్షేత్రాలెన్నెన్నో హిమాలయాల్లో వెలిసినాయి. యాత్రికులు, బాటసారులు, వర్తకులు ఎన్నో కష్టాలను, ఆపదలను అధిగమించి, కాలిబాటలు, కొండ కనుమల ద్వారా ప్రయాణం చేసేవారు. దీని వలన భారతదేశంలోని ప్రజలందరికి ఒకే విధముగు, మతపరముగు ఆకాంక్ష ఉండేదని చెప్పొచ్చు.

భారతదేశాన్ని భౌగోళికపరంగా ఉత్తర భారతదేశమునకు, దక్షిణ భారతదేశమునకు సరిహద్దుగా నిలిచినవి వింధ్య పర్వతములు. ఈ పర్వత శ్రేణులు ఎత్తును కలిగి దట్టమైన అడవుల చేత నిండివున్నవి. వీటి వలన భారత సంస్కృతి ఉత్తర భారతదేశ సంస్కృతి, దక్షిణ భారతదేశ సంస్కృతి అను రెండు విభిన్న సంస్కృతులుగా నెలకొల్పబడినాయి. ఆనాడు సరియైన రహదారులు లేకపోవుట చేత ఉత్తర భారతదేశ సంస్కృతికి, సామ్రాజ్యాల విస్తరణకు వింధ్య పర్వతములు అడ్డుగా ఉండుట చేత దక్షిణ భారతదేశంలోని ద్రావిడ సంస్కృతి కొన్ని శతాబ్దాలుగా సురక్షితంగా ఉన్నది. అంతేకాక సువిశాలమైన దక్షిణ దేశ సామ్రాజ్యాలు ఏర్పడుటములోను తూర్పు కనుమలు కంటే పడమటి కనుములే చరిత్రలో ప్రాధాన్యత కల్పిస్తుంది. ఈ ప్రదేశములో ఉన్న దట్టమైన అడవులు లోతైన లోయలు, వేగంగా ప్రవహించే నదులు ఆనాటి ప్రజలను శత్రువుల నుండి కాపాడే రక్షక కోటలైనాయి. వీటి ఆధారంగానే మొఘలు సామ్రాజ్య ప్రభావం నుండి శివాజి హైందవ సంస్కృతిని కాపాడి మధ్యయుగ చరిత్రలో ప్రముఖపాత్ర వహించినాడు. K.M. ఫణిక్కర్ "గంగానదీ ప్రాంతము విదేశీయుల పాలనలో హైందవ సంస్కృతికి ప్రమాదం ఏర్పడినప్పుడు దక్షిణమున హైందవ సంస్కృతి బాగా చొచ్చుకొని యున్నది. హైందవ సంస్కృతికి ఉత్తరమున ప్రమాదము ఏర్పడినపుడు దక్షిణమున త్రిమంతాచార్యులు, విద్యారణ్య స్వామి, శివాజి మొదలగు వారు హైందవ సంస్కృతిని పునరుద్ధరించుటకు కంకణము కట్టుకొనుట చారిత్రక అంశము" అని అభిప్రాయపడినాడు.

## 1.11 నదులు - వాటి ప్రభావము:

భారతదేశంలో ప్రవహించే నదులకు చారిత్రక ప్రాధాన్యం కలదు. ఉత్తర భారత దేశంలో ఉన్న సింధు, బ్రహ్మపుత్ర నదులు చాలా ముఖ్యమైనవి. భారతదేశ తొలి నాగరికత అయిన మొహంజొదారో, హరప్పాలు సింధు నదీ పరివాహక ప్రాంతాలలో ఉద్భవించినాయి. అలాగే వేద కాలపు నాగరికతలో ఈ సింధు, గంగా మైదాన ప్రాంతాలలో ఆర్యులు తమ సంస్కృతిని విస్తరింపచేసినారు. ఈ నదుల పరివాహక ప్రాంతము సారవంతమగుట చేత ఈ ప్రాంతమును పరిపాలించిన మౌర్యులు, పుష్యభూతి వంశాలు, ప్రజలకు భోగభాగ్యాలు, సిరిసంపదలను, మంచి పరిపాలనను అందించగలిగినారు. గొప్ప గొప్ప పట్టణాలను నిర్మించారు. ఉదా॥ ఢిల్లీ, ఆగ్రా, పాటలీపుత్రము, కాశీ, అలహాబాదు మొదలగునవి విశేష సిరిసంపదలతో తులతూగుతున్న ఈ ప్రాంతములు విదేశీయుల దండయాత్రలకు గురి అయినాయి. మహమ్మదీయులు, ఆంగ్లేయులు భారతదేశాన్ని జయించి పరిపాలన చేసినారు.

గోదావరి, కృష్ణ, కావేరి దక్షిణ భారతదేశంలో ప్రవహించే ముఖ్య నదులు. ఈ నదులు దక్షిణ భారతదేశమును నాలుగు ముక్కలుగా విభజించుట చేత దక్షిణ భారతదేశము రాజకీయ ఐక్యతకు నోచుకొనలేదు. దక్షిణ భారతం పై ఆధిపత్యంకై బహమనీలు, విజయనగర రాజులు నిరంతరము పోరు సల్పినారు. ప్రాచీన యుగంలో శాతవాహన, పల్లవ, చోళ, చాళుక్య సామ్రాజ్యాలు ఉదయించి తమ తమ ఆధిక్యము తెల్పుకుంటూ దక్షిణ దేశ సంస్కృతిని కాపాడినారు.

## 1.12 సముద్ర తీరము - దాని ప్రభావము:

భారతదేశము ద్వీపకల్పము అని పిలుచుటకు ముఖ్య కారణము మూడువైపులా సముద్రము, ఒకవైపు భూమార్గము కలిగి ఉండటమే. మూడు వైపులా సుమారు 300 మైళ్ళు సముద్ర తీరము కలదు. ప్రాచీన కాలము

నుండి తూర్పు పశ్చిమ దేశాలతో నౌకా మార్గాల ద్వారా వాణిజ్య సంబంధాలు కలవు. భారతదేశమును పరిపాలించిన రాజులలో విదేశాలపై దండయాత్ర చేయు ఆశలేనందున ఈ సముద్ర మార్గమును కేవలము వ్యాపారమునకు మాత్రమే వినియోగించుకున్నారు. ఒక్క రాజేంద్ర చోళుడు మాత్రమే తన నౌకాదళంతో మలయ, జావా, సుమిత్ర దేశాల రాజులను జయించుట భారతదేశ చరిత్రలో ఒక విశేషము. ఈ సముద్ర తీరము దక్షిణ పథానికి దగ్గరగాను, ఉత్తర పథానికి దూరంగా ఉన్నందున ప్రాచీన కాలము నుండి తీర ప్రాంతమంతా దక్షిణాపథ రాజుల ఆధీనంలోనే ఉన్నది. దక్షిణప్రాంత రాజులు నౌకాబలాన్ని అభివృద్ధి చేసుకొనకపోవుట చేత అనేక ప్రముఖ రాజ్యాలు పతనమైనాయి. ప్రపంచంలో అత్యధిక నౌకా బలం కలిగిన ఆంగ్లేయులు దీనిని ఆసరాగా తీసుకుని భారతదేశాన్ని తమ నౌకాబలంతోనే వలస రాజ్యంగా చేసుకున్నారు.

## 1.13 శీతోష్ణస్థితి:

భారతదేశంలో విభిన్న శీతోష్ణస్థితులు కలవు. భౌగోళికంగా ఎక్కువ ప్రాంతము ఉష్ణమండలము, కొంత సమశీతోష్ణ మండల ప్రాంతముంది. కొన్ని ప్రాంతాలలో ఎక్కువ వేసవి, ఉష్ణోగ్రత ఉంటే మరికొన్ని ప్రాంతాలలో చలి విపరీతంగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితులు వర్షపాతంలో కూడా కల్పించును. కొన్ని ప్రాంతాలలో ఎక్కువ వర్షపాతం, కొన్ని ప్రాంతాలలో తక్కువ వర్షపాతం ఈ ప్రభావం జనాభాపైన కల్పించుట చేత ఉష్ణమండల ప్రాంత ప్రజలు దుర్బురులుగాను, సన్నగాను ఉండిరి. మైదాన ప్రాంత ప్రజలు సుఖభోగపరాయణులుగా, పర్వత ప్రాంత ప్రజలు కష్టజీవులుగా, ధైర్యవంతులుగా ఉందురు. దీనివలన అత్యధిక జనాభా కలిగిన భారతదేశం త్వరితగతిన అభివృద్ధి చెందలేకపోవుచున్నది. ఈ విధంగా ప్రపంచంలోని మిగతా దేశాల వలే భారతదేశం పై కూడా భౌగోళిక ప్రభావం విస్తృతంగా ఉన్నది. దేశ ప్రజల ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు, జీవన విధానం, భౌగోళిక పరిస్థితులు నిర్దేశిస్తున్నాయని చెప్పినప్పటికి కొన్ని పరిమితులు కలవు. దేశ చరిత్రను పునర్నిర్మించుకొనుటకు భౌగోళిక పరిస్థితులు ఒక కారణంగానే తీసుకొనవలెను.

## 1.14 మిగిలిన పరిస్థితులు:

దేశములోనున్న అపార ఖనిజ సంపద, నీటి వనరులు మన దేశమును సస్య శ్యామలము చేసి, ఒకప్పుడు ప్రపంచములో సౌభాగ్యవంతమైన దేశముగా తీర్చిదిద్దెను. ఈ ఐశ్వర్యమే విదేశీయుల కన్నుగుట్టి మనపై దండెత్తుటకు కారణమయ్యెను. ఇట్టి సిరిసంపదలుండుట వలన ప్రజలందరు జీవన మనుగడ పోరాటమునకు అవకాశము లేదు. అందుచే ప్రజలు విజ్ఞాన సంస్కృతులందు అభిరుచి కలిగి మేటులైరి. ఈ జీవన మనుగడ పోరాటము లేకపోవుటచే ప్రజలందు పరిశోధనాసక్తి లోపించెను. ఇట్టి పరిశోధనాసక్తి లేకపోవుటచే మన దేశము సాంకేతిక, విజ్ఞాన శాస్త్రములందు ఎట్టి గణనీయమైన అభివృద్ధిని సాధింపలేదు. భారతీయుల ముఖ్యవృత్తి వ్యవసాయము. ఇది ముఖ్యంగా వర్షపాతము పై ఆధారపడి యున్నది. కనుక అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ప్రజలను కర్మ సిద్ధాంతులు గాను, వేదాంతులు గాను మార్చెను. సహజ సిద్ధమైన ప్రకృతి సౌందర్యములు ప్రజలను కవులుగా, సౌందర్య పిపాసకులుగా మార్చెను.

## 1.15 ముగింపు:

ఇట్లు భౌగోళిక పరిస్థితులు, మనదేశ చరిత్ర గతిని నిర్దేశించుటలోనే గాక ప్రజల జీవన విధానమును, ఆచార వ్యవహారములను రూపొందించుటలో కూడా ప్రముఖ పాత్ర వహించెను.

## 1.16 సారాంశము:

భారతదేశ భౌగోళిక పరిస్థితులు, సహజమైన వనరులు, నదులు సారవంతమైన భూములు భారత ప్రజలపై ఎనలేని ప్రభావాన్ని చూపుతున్నాయి. దేశ చరిత్రను పునః నిర్మించుకొనుటకు భౌగోళిక పరిస్థితులు ఒక కారకాలుగానే తీసుకొనవలెను.

## 1.17 మాదిరి ప్రశ్నలు:

1. భారతదేశ చరిత్రకు, భౌగోళిక పరిస్థితులకు గల సంబంధమెట్టిది?
2. భారతదేశంలోని భౌగోళిక విభాగాలు గురించి వ్రాయుము.
3. భారతదేశ చరిత్ర పై భౌగోళిక పరిస్థితుల ప్రభావమెట్టిది?
4. భారతదేశములో గల నదులు, వాటి ప్రభావము గురించి పేర్కొనుము.

**పాఠ్యభాగ రచయిత**

**డా॥ జి. రాజమోహన్‌రావు**

## పాఠం - 2

# భారతదేశ ప్రజలు - భిన్నత్వంలో ఏకత్వం

### 2.0 లక్ష్యం:

భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం ఎంతవరకు సమర్థనీయమో వివరించటంలో వివిధ జాతులు, భాషలు, మతం, రాజకీయ, సాంఘీక మరియు సాంస్కృతిక పరిస్థితులు దోహదపడుతున్నవో వివరించుట ఈ పాఠ్యాంశం యొక్క ముఖ్య లక్ష్యం.

### పాఠ్య నిర్మాణ క్రమం:

2.1 ఉపోద్ఘాతము

2.2 భిన్నత్వంలో ఏకత్వం

2.3 భోగోళిక అంశాలు - భిన్నత్వం - ఐక్యత

2.4 జాతులు - విభిన్నత - ఐక్యత

2.5 భాషా భిన్నత్వం - ఐక్యత

2.6 మత భిన్నత్వం - ఏకత్వం - ఐక్యత

2.7 రాజకీయ భిన్నత్వం - ఐక్యత

2.8 సాంఘీక, సాంస్కృతిక భిన్నత్వం - ఐక్యత

2.9 ముగింపు

2.10 సారాంశము

2.11 మాదిరి ప్రశ్నలు

### 2.1 ఉపోద్ఘాతము:

భారతదేశం ఒక సువిశాలమైన ద్వీపకల్పం. ఉత్తర, దక్షిణాలు సుమారు 3,200 కి.మీ. పొడవు, తూర్పు, పడమరలు 3,000 కి.మీ. వెడల్పు కల్గి, 33 మిలియన్ల చ.కి.మీ. వ్యాపించి యున్నది. ప్రపంచ దేశాలలో అత్యధిక జనాభా గల దేశంగా మన భారతదేశం రెండవ స్థానాన్ని ఆక్రమించి ఉంది. భారతదేశాన్ని 'ఇండియా' అని, 'హిందూదేశం' అని కూడా వ్యవహరిస్తారు. భారతదేశానికి ఈ రెండు పేర్లు కూడా సింధు అన్న పదానికి రూపాంతరాలే. భారతదేశ సంస్కృతి భారతదేశంలో వేర్వేరుగా ఉన్న అన్ని మతాలు, వర్ణాలు, కులాలు, వర్గాల సమిష్టి కలయిక భారతదేశంలోని భిన్న సంస్కృతుల ఏకత్వం.

## 2.2 భిన్నత్వంలో ఏకత్వం:

భారతదేశ సంస్కృతిలో అతి ముఖ్యంగా కన్పించే లక్షణం, గొప్ప భిన్నత్వాల నడుమ, అంతర్లీనంగా నిబిడీకృతమైన ఐక్యత. మన ప్రాచీనులు ఈ సువిశాల ఉపఖండాన్ని అవిభాజ్యమైనదిగా భావించి, దాని ఐక్యతకు కృషి చేసినట్లు విధితమౌతుంది. భరతులనే ప్రాచీన తెగకు చెందిన వారి నామానే 'భరత వర్షమనే' పేరు ఈ యావద్దేశానికి ఇవ్వటం జరిగింది. భరతుని సంతతికి చెందిన వారిగా ఇక్కడి ప్రజలను పిలవటం జరిగింది. మొత్తం భూభాగాన్ని భరతవర్షంగా ఒకే పేరుతో వర్ణించటంతోనే ఐక్యతా ధోరణి ద్యోతకమౌతుంది. ఇతిహాసాలు, పురాణాలు భరతవర్షంగా ఈ దేశాన్ని ఈ క్రింది విధంగా పేర్కొంటున్నాయి.

> 'ఉత్తరం యత్ సముద్రస్య
> హిమాద్రేశ్చైవ దక్షిణమ్
> వర్షం తత్ భారతం నామ
> భారతి యాత్ర సంతతిః' - విష్ణుపురాణం 11.3-1

ప్రాచీన కాలం నుండి భారతదేశం విభిన్న మతాలు, సంస్కృతులు, భౌగోళిక శీతోష్ణస్థితి పరిస్థితులకు ఆలంబనమై, వాటి సమ్మిశ్రిత, పరస్పర ప్రభావాలు జీవన పరిస్థితుల పై ప్రభావాన్ని చూపాయి. ఇది కాక, పవిత్ర క్షేత్రాలకు, తీర్థయాత్రలు, సమాజపు ఇతర మత కార్యకలాపాలు, దేశంలో ఒకరకమైన ఐక్యతను సాధించాయి. భారతదేశంలోని ఈ ఏకతను విదేశీయులు కూడా గుర్తించారు. సింధు నదీ తీర ప్రజలతో మొదటగా సంబంధాల నేర్పర్చుకొన్న విదేశీయులు ఈ మొత్తం దేశాన్ని ఆ నది పేరుతోనే పేర్కొన్నారు. 'హిందూ' అనే పదం 'సింధూ' అనే సంస్కృత పదం నుండే ఉత్పన్నమైంది. క్రమేపి ఈ దేశం గ్రీక్ భాషలో 'ఇండియా'గా, పారశీక, అరబిక్ భాషల్లో 'హింద్'గాను పేర్కొనబడింది. ఈ రకమైన ఏకతా భావనలనే దేశవ్యాప్తంగా ప్రాచీనకాలపు సంప్రదాయాలు, పురాణగాథలు, సాహిత్యం, ప్రాచుర్యంలోకి తెచ్చాయి. ప్రాచీన ఇతిహాసాలైన భారత, రామాయణాన్ని అన్ని ప్రాంతీయ భాషల్లోను వ్రాసుకొని, చదువుకోవటం జరిగింది. భారతీయ సంస్కృతీ విలువలు, భావనలు ఏ రూపాల్లో వ్యక్తీకరింపబడినా దేశం మొత్తం మీద వాటి మౌలిక ప్రయోజనం ఒకటిగానే నిల్చింది. ప్రాచీన కవులు, వేదాంతులు, రచయితులు, అందరూ ఈ దేశాన్ని అవిభాజ్య ఖండంగా పరిగణించి, హిమాలయాల నుండి దక్షిణ సముద్రం వరకున్న యావద్భూభాగాన్ని ఒకే సర్వం సహా చక్రవర్తి ఏలుబడిలేనిదిగా పేర్కొనటం జరిగింది. ఈ దేశపు నాలుగు వైపులా, తమ ఆధిపత్యాన్ని విస్తరించ యత్నించిన ప్రభువులు 'చక్రవర్తులు'గా కీర్తించబడ్డారు. దేశంలో ఈ రకమైన రాజకీయ ఐక్యత ఎన్నోసార్లు సాధించబడింది. క్రీ.పూ. 3వ శతాబ్దిలో అశోకుడు దక్షిణ భారతంలోని చివరి ప్రాంతం మినహా మొత్తం దేశాన్ని తన పాలనల్లోకి తెచ్చాడు. క్రీ.శ. 4వ శతాబ్దిలో సముద్రగుప్తుడు తన విజయయాత్రను గంగానది నుండి కాంచీపురం వరకు కొనసాగించాడు. క్రీ.శ. 7వ శతాబ్దిలో బాదామి చాళుక్య రెండవ పులకేశి, దక్షిణాపథంలోనికి హర్షుని చొరబాటును నిలువరించాడు. ఇలాంటి ఎన్నో ఉదాహరణలు, రాజకీయ అవసరాల కోసం దేశం మొత్తాన్ని సుసంఘటితం చేసిన సందర్భాన్ని సూచిస్తాయి. ప్రాచీన హైందవ భావాల్లో రాజకీయంగా సార్వభౌమాధికారం ఒక్కటే రాజకీయ ఐక్యత లోపించినప్పటికీ, చాలా వరకు దేశం మొత్తం మీద రాచరిక రూపు రేఖలు ఒకే క్రమాన్ని సంతరించుకొన్నాయి. భారతదేశం అఖండమనే భావన, విజేతల్లోను, సంస్కృతి పరిరక్షణలోను కనిపిస్తుంది.

దేశంలోని విభిన్నమత శాఖల్లో అంతర్లీనంగా మత ఐక్యత కూడా కనిపిస్తుంది. అన్ని మత శాఖలు, అన్ని సిద్ధాంతాలు జీవుల పవిత్రతలోనే విశ్వసించాయి. గోవు, వేదాలు, భగవద్గీత, పురాణాలు, ఇతర పవిత్ర సూక్తులు దేశం మొత్తం మీద సమానంగానే గౌరవించబడేవి. దేశవ్యాప్తంగా విస్తరించిన ఆలయాలు, పవిత్ర స్థలాలు, అత్యున్నత భారతీయ దృక్పథమైన మత సమైఖ్యతకు లక్షణంగా నిలుస్తాయి. తీర్థయాత్రలను చేయాలనే భావన, ప్రాచీన కాలంలో దేశంలోని అన్ని ప్రాంతాల పై అవగాహన రూపొందించటానికి దోహదపడింది. హైందవ దైనందిన ప్రార్థనల్లో

ఉత్తర, దక్షిణ భారతదేశంలో ముఖ్య నదులైన సింధు, గంగ, యమున, గోదావరి, నర్మద, కావేరి మొదలైనవి చేర్చబడ్డాయి. అలాంటి ప్రార్థనలు సంకుచిత ప్రాదేశిక, ప్రాంతీయ ధోరణుల్ని పోగొట్టి విశాల మత, సాంస్కృతిక దృక్పథానికి దోహదకారులయ్యాయి. మేళాలు, ఉత్సవాలు, అంతర్లీనంగా మత సాంస్కృతిక ఐక్యతను ప్రతిబింబించాయి.

**ఎ) భిన్నత్వం:** భిన్నత్వం అన్నది భారతదేశంలో స్పష్టంగా భౌగోళిక పరిస్థితులలోను, శీతోష్ణస్థితి పరిస్థితులలోను, జాతి, భాష, మతాల యందు, సాంఘీక రంగాలలోను స్పష్టంగా కనిపిస్తుంది.

**బి) ఏకత్వం:** పైన చెప్పిన విధంగా భారతదేశంలో ఎన్నో భిన్న దృక్పథాలు ఉన్నప్పటికీ భారతీయులంతా ఒక్కటే అనే సమైఖ్యతా భావం భారతదేశంలో మిన్నంటి ఉంటుంది. ప్రాచీన కాలం నుండి అనేక జాతులు వారు భారతదేశంనకు వచ్చి కలసిమెలసి జీవించుట ద్వారా ఉత్తరాన హిమాలయాల నుండి కన్యాకుమారి వరకు ప్రజల భౌగోళిక, రాజకీయ, సాంస్కృతిక, మత, భాష సమైఖ్యతను చాటి చెప్పటం ఒక విశిష్ట లక్షణంగా పేర్కొనటం జరిగింది. మరి దీనిలో భారతీయత అనే విశిష్టత ఎక్కడ ఉందంటే - ఆయా వర్గాలు, జాతుల ఆచార వ్యవహారాలు, శిలాశాసనాలు కావు, కాలంలో ఘనీభవించినవి కావు. ప్రజలకు ఎవరికి వారికి వారి గుర్తింపు నీతి సూత్రాలు ఉన్నా అవన్నీ, సామాజిక శూన్యతలో లేవు. ఇక్కడ వైవిధ్యాలు అసంఖ్యాకమే అయినా సజీవంగా ఉన్నాయి. సగర్వంగా నిలదొక్కుకుని కనిపిస్తాయి. అయినా భారతీయులంతా ఒకటే అనే భావనను మరిచిపోరు.

## 2.3 భౌగోళిక అంశాల భిన్నత్వం - ఐక్యత:

భారతదేశ భౌగోళిక అంశాలు క్షుణ్ణంగా పరిశీలించినట్లయితే మనకు వైరుధ్యం గల అంశాలు కనిపిస్తాయి. ప్రపంచములో కెల్లా ఎత్తైనవి, సంవత్సరమంతా మంచుతో కప్పబడి ఉండే హిమాలయ పర్వతాలు, అడవులు, లోయలు, ఎడారులు, సారవంతమైనటు వంటి మైదానాలు, విభిన్న శీతోష్ణస్థితులు మొదలగునవి. భౌగోళికాంశాలు అన్నీ ఒక్క భారతదేశంలోనే చూడగలం. అందువలన భారత ఉపఖండం ప్రపంచ సంగ్రహ రూపం అని ప్రసిద్ధికెక్కినది. విభిన్న భౌగోళికాంశాలు ఉన్న భారతదేశం భౌగోళిక ఐక్యతను సాధించినది. మనకు ఉన్న సహజ సిద్ధమైన ఎల్లలు భారతదేశాన్ని ఆసియా ఖండం నుండి వేరు చేసి ద్వీపకల్పంగా పిలువబడుటచేత భారతదేశంలో నివసించు ప్రజలు భారతదేశాన్ని కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు భారతదేశం అనే భావనతో ఉన్నారు.

## 2.4 జాతులు - విభిన్నత - ఐక్యత:

భారతదేశాన్ని విభిన్న జాతుల ప్రదర్శనశాలగా అభివర్ణించాడు డా॥ బి.యస్. గుహ అనే చరిత్రకారుడు భారత ప్రజలను ఆరు ప్రధాన జాతులుగా విభజించినాడు. అవేమనగా 1. నీగ్రిటోలు, 2. ప్రోటో - ఆస్ట్రలాయిడ్‌లు, 3. మంగోలులు, 4. ద్రావిడులు, 5. పశ్చిమ - బ్రాకీ సెఫల్‌లు, 6. నార్డిక జాతులు. వివిధ జాతులకు చెందిన ఈ ప్రజల శరీర అవయవాలలో గాని, ఆహారపు అలవాట్లలోగాని, ఎంతో భిన్నత్వం కలదు.

ఉదా॥ కాశ్మీరు ప్రజలు ఆజానుబాహులుగాను, ఎరుపు గాను, అస్సాం ప్రజలు పొట్టిగాను, పసుపు రంగుతోను ఉంటారు.

భారతదేశంలోనికి ఇండో ఆర్యులు, గ్రీకులు, సిథియన్‌లు, హూణులు, తురుష్కులు, కుషాణులు, మహమ్మదీయులు మొదలగు వారు వచ్చి స్థిరపడినారు. ఒక్కొక్క జాతి ప్రజలు భారతీయ పరిపక్వతకు, వికాసమునకు తోడ్పడినారు. అంతేకాక భారతీయ సాంస్కృతిక పురోభివృద్ధికి, భాషాభివృద్ధికెంతో తోడ్పడినారు.

## 2.5 భాషా భిన్నత్వం - ఐక్యత:

భాషా వైవిధ్యం కూడా భారత్‌లో మరో ఆసక్తి రేకెత్తించే కోణం.

గీర్సన్ ప్రకారం భారతదేశంలో 179 భాషలు, 544 మాండలికాలున్నాయి. బహుళ భాషలు భారత జీవనంలో ఒక భాగం. ఈ దేశంలో చాలా మంది రచయితలు వారు రచన చేసే భాష మాట్లాడరు. మరో విశేషం - అవసరాన్ని బట్టి, ప్రాంతాన్ని బట్టి, పరిస్థితులను బట్టి ఒక వ్యక్తి పలు భాషలు, పలు యాసలు పలుకుతుంటారు. ఒక దశలో భాషోద్యమం వచ్చి దాని ప్రాతిపదికగా రాష్ట్ర విభజన అన్నప్పుడు భారత ఐక్యత, సమగ్రతకు ఇది పెను సవాల్ అని ఆందోళన చెందారు. అయితే అప్పటి నాయకులు చూపిన అసాధారణ ప్రతిభతో, ముందుచూపుతో భాషా రాష్ట్రాలు ఏర్పడినాయి. భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూలు 15 భాషలను అధికారికంగా గుర్తించటంతో వాటిలో ముఖ్యమైనవి హిందీ, తెలుగు, తమిళం, కన్నడం, మళయాళం, బెంగాలి, గుజరాతీ, మరాఠి మొదలగునవి. దేవనాగరి లిపి నుంచి రూపొందిన హిందీ భాషను అధికార భాషగా గుర్తించడంతో దూది పింజల్లాగా ప్రమాదం తేలిపోయింది. భారతీయ భాషా సముదాయాన్ని పరిశీలిస్తే ఒక క్రమ పద్ధతిలో ఏకత్వం కనిపిస్తుంది. భాషా సమైఖ్యత దేశ సమైఖ్యతకు ఎంతగానో దోహదం చేస్తుంది. అందువలన ప్రాచీన కాలం నుండి నేటి వరకు పరిపాలించిన రాజులు భాషా సమైఖ్యత ద్వారా దేశ సమైఖ్యతను సాధించినారు. అశోకుడు ప్రాకృత భాషను, గుప్తులు సంస్కృత భాషను, ముస్లింలు పారశీక భాషను, ఆంగ్లేయులు ఇంగ్లీషు భాషను రాజ భాషలుగా చేసి భాషా సమైఖ్యతకు కృషి చేసినారు. అందువలననే భారత ప్రభుత్వం భాషా సమైఖ్యతను పెంపొందించుటకు హిందీ భాషను అధికార భాషగా చేసినది.

## 2.6 మత భిన్నత్వం - ఏకత్వం - ఐక్యత:

భారతదేశంలో హిందూ, ఇస్లాం, క్రైస్తవ మతాలు ప్రధానమైనవి. వీటితోపాటు బౌద్ధమతం, జైనమతం, జొరాష్ట్రియన్, సిక్కు మతాలు కూడా మనుగడ సాగిస్తున్నాయి. హిందూమతం, బౌద్ధమతం, జైనమతం, సిక్కుమతం, ఇతర మతాలకు జన్మ స్థలం. వీటిని సమిష్టిగా భారతీయ మతాలు అని పిలుస్తారు. అంతేకాక ప్రతి మతం నందు ఎన్నో శాఖోపశాఖలు కలవు. ఉదా॥ హిందూ మతంలో శైవులు, వైష్ణవులు, జైనమతంలో శ్వేతాంబరులు, దిగంబరులు, బౌద్ధ మతంలో హీనాయానులు, మహాయానులు, క్రైస్తవ మతంలో కేథలిక్‌లు, ప్రొటస్టంట్‌లు మొదలగున్నవి. దేశ జనాభాలో 83% హిందువులు అయినప్పటికీ భారతదేశాన్ని ఒకే మతానికి చెందిన దేశంగా పరిగణించబడుట లేదు. భిన్న మతాలతో నివసిస్తున్న భారత ప్రజలు మతాలన్నింటి సారాంశం ప్రకారం భగవంతుడు ఒక్కడే. ఆయన సాన్నిధ్యము పొందుటయే మోక్షము అని తెలుసుకొని మత సామరస్యంతో, పరమత సహనాన్ని పాటించి జీవిస్తున్నారు. ఈ సామరస్య సాధనకి అశోకుని ధర్మం, అక్బరు దీన్-ఇల్లాహి, స్వతంత్ర భారత రాజ్యాంగం కృషి చేస్తున్నాయి.

ఇ.టి. థాంప్సన్ అనే ప్రసిద్ధ బ్రిటీష్ చరిత్రకారుడు మాటల్లో చెప్పాలంటే "ప్రపంచ భవితవ్యానికి, భారత్ బహుశా చాలా ముఖ్య దేశం. ప్రపంచంలో ప్రభావితం చేయగలిగిన అంశాలు హిందూ, ముస్లిం, క్రిస్టియన్, లౌకికవాదం, స్టాలిన్ సిద్ధాంతం, ఉదారవాదం, మావోయిస్టు ధోరణి, ప్రజాస్వామ్యం, సామ్యవాదం, గాంధేయవాద వాదనలు...." అన్ని ఒక చోట సంఘమించి భారత సమాజం గుండా ప్రవహించాయి అని పేర్కొన్నాడు.

తూర్పు దేశాల్లో కానీ, పశ్చిమదేశాల్లో కాని చేసిన ఆలోచనలు, భావనలు ఎవరో ఒక భారతీయుడి మేధస్సులో తలుక్కు మనకుండా లేవు. ఆధునిక భారత్‌లో బంధాలు బలపడడానికి కారణం వైవిధ్యానికి భారత్ ఒక సజీవ ఉదాహరణ. నమ్మశక్యంగాని ఈ వైవిధ్యమే పలుకాలాల్లో పలు దిశల నుండి ప్రజలను ఆకర్షించింది. ఇక్కడ జనాభాలో ఎక్కువ భాగం సకల జాతి సమ్మిశ్రమం. అది పలుస్థాయిల్లో, ఇతర సమాజాల్లో అత్యంత ప్రభావవంతమైన సాంస్కృతిక వర్గం మిగిలిన వాటిని తనలో కలిపేసుకుంటుంది లేదా తరిమి వెళ్ళగొడుతుంది. కానీ అలాకాక భారత

సమాజం మాత్రం వైవిధ్యాన్ని సమర్థిస్తుంది. సంస్కృతి అనేది కేవలం గతానికి సంబంధించినదో, వారసత్వానికో, సంప్రదాయాలు, ఆచారాలకో సంబంధించినది కాదు. ముఖ్యంగా సంస్కృతి, భాష, మతపరంగా చూపే వైవిధ్యమే సమాజం పెంచి పోషించే విలువలు. నిజమైన వైవిధ్యం అంటే ఎక్కువ మంది భాగస్వాములు, ఎక్కువ ఉత్సుకత, ఎక్కువ సాధికారత, భారత్ బహుముఖీన తత్త్వమే.

ఇతర జాతులను, సంస్కృతులను తనలో ఐక్యం చేసుకునే నమూనాకు (మెల్టింగ్ పాట్) నమూనాకు భారత్ విరుద్ధం. భారత్ అనుసరించే 'భిన్నత్వంలో ఏకత్వం' విధానానికి బహుళ ప్రచారం పొందిన మహాత్మా గాంధీ మాటలు అద్దంపడతాయి. 'మా ఇంటికి నాలుగు వైపుల గోడలుండి, కిటికీలు కూడా మూసి ఉంచాలనుకోవడం లేదు, అన్ని ప్రాంతాల సంస్కృతీ పవనాలు మా ఇంటికి వీలయినన్ని వైపుల నుంచి స్వేచ్ఛగా వీయాలని కోరుకుంటున్నా. అయితే వాటి ఉధృతి నాకాళ్ళను కూడా పెకిలించుకుని పోవాలనుకోను.'

## 2.7 రాజకీయ భిన్నత్వం - ఐక్యత:

భారతదేశంలో భౌగోళిక భిన్నత్వం ఏర్పడటం వలన రాజకీయ భిన్నత్వం కూడా నెలకొంది. ప్రాచీన మధ్య యుగాలలో భారతదేశంలో భౌగోళికాంశాలను బట్టి సామ్రాజ్యాలు, చిన్న చిన్న రాజ్యాలు వెలసినవి. మౌర్య చంద్రగుప్తుడు, సముద్రగుప్తుడు, అక్బర్ మొదలగు చక్రవర్తులు రాజకీయపరంగా భారతదేశాన్ని ఒక త్రాటి క్రిందకు తీసుకొని వచ్చుటకు కృషి చేసినారు. అయితే భారతదేశ ప్రజలలో అంతఃకలహములు ఉండుట చేత మనలోని వారే భారతదేశాన్ని విదేశీయుల పాలనకు గురి చేసినారు. దీనికి అనేక దృష్టాంతములు కలవు. ఉదాహరణకు గ్రీకు చక్రవర్తియైన అలెగ్జాండర్ దాడిలో అంబిరాజు, మహమ్మద్ గోరీ దండయాత్రలో జయచంద్రుడు మొదలగువారు. అంతేకాక వివిధ వంశాల మధ్య అధికారం కోసం యుద్ధాలు జరిగినవి. ఇలా ప్రతి రాజ్య వంశాలను నిశిథంగా పరిశీలించినట్లయితే వంశాల మధ్య, రాజ్యాల మధ్య రాజకీయ భిన్నత్వం ఉన్నట్లు కనిపిస్తుంది.

భారతదేశం ప్రాచీన కాలం నుంచి ఆధునిక యుగం వరకు వివిధ రాజవంశాల వరిపాలనలో పరిపాలించబడినప్పటికీ రాజకీయ సమైఖ్యత, జాతీయతా భావం భారతీయలకు తెలియనిది కాదు. ఉదాహరణకు ఇతిహాస కాలంలో రాజకీయ ఐక్యతకు ధర్మరాజు చేసిన అశ్వమేధ యాగాలు, మౌర్యుల కాలంలో చాణుక్యుడు ప్రదర్శించిన రాజనీతి, సముద్రగుప్తుడు చేసిన దండయాత్రలు మొఘల్ చక్రవర్తి అనుసరించిన పరిపాలనా విధానంను కూడా రాజకీయ ఐక్యతకు సంబంధించి ఉదాహరణలలో ఒక చక్కటి అంశముగా చెప్పుకొనవచ్చును.

## 2.8 సాంఘీక, సాంస్కృతిక భిన్నత్వం - ఐక్యత:

కాశ్మీర్ మొదలుకొని కన్యాకుమారి వరకు నివసిస్తున్న ప్రజల జీవన విధానంలో, వేషధారణలో, ఆచార వ్యవహారములలో ఒక ప్రాంతానికి మరియొక ప్రాంతానికి ఎంతో వ్యత్యాసం కనిపిస్తుంది. భారత దేశం 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలితప్రాంతాలు వాటి ప్రజల సాంఘీక వ్యవస్థలో ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య మరియు ఉత్తరాది మరియు దక్షిణాది దేశాల మధ్య ఎంతో వైవిధ్యమైన వ్యవస్థ కనిపిస్తుంది. అలాగే సాంస్కృతిక విషయాలలో కూడా అనేక రకాలైన వ్యత్యాసాలు కనిపిస్తాయి.

భారతీయ సంస్కృతిని తరచూ పలు విభిన్న సంస్కృతుల సమ్మేళనంగా కూడా పిలుస్తారు. వివిధ ఆచార సాంప్రదాయాలు ఉన్నప్పటికీ భారతదేశంలో ఒక ప్రాంతం వారు వేరొక ప్రాంతపు ప్రజల ఆచార సాంప్రదాయాలను గౌరవించటం భారతీయుల లక్షణం. ఇది భారత ఉపఖండం మొత్తం వ్యాపించింది. దాదాపు 5000 సంవత్సరాలకు పూర్వం నుండి భారత సంస్కృతి ఉన్నట్లు చరిత్రకారులు చెబుతారు. ఇది అనేక వేల సంవత్సరాల పురాతనమైన చరిత్రచే ప్రభావితం చేయబడింది, మలచబడి ఉంది. భారతదేశ చరిత్ర మొత్తంలో భారతీయ సంస్కృతి ధార్మిక మతాలచే బాగా ప్రభావితం చేయబడి ఉంటుంది. హైందవ సంస్కృతి భారతీయులు ఎచ్చట ఉన్నా వారు భారతీయులేనని, వారి ఆచార సాంప్రదాయాలు ఒకటేనని తెలుపుతుంది.

భారతీయులు, భారతీయ తత్త్వశాస్త్రం, సాహిత్యం, వాస్తు, శిల్పం, కళ, సంగీతం రూపొందించడంలో చాలా ఘనత పొందారు. గ్రేటర్ ఇండియా భారతీయ సంస్కృతి చారిత్రక పరిధి అనేది భారతీయ ఉపఖండమునకు మించింది. ఇది ముఖ్యంగా హిందూమతం, బౌద్ధమతం, వాస్తు, శిల్పం, భవన నిర్మాణ శాస్త్రం, పరిపాలన, వ్రాత వ్యవస్థలు కామన్ ఎరా ప్రారంభ శతాబ్దాల్లో ప్రయాణికులు, సముద్ర వ్యాపారులు శిల్క్ రోడ్ ద్వారా ఆసియాలోని ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందింది. గ్రేటర్ ఇండియా పశ్చిమాన, హిందూకుష్, పామీర్ పర్వతాలలో గ్రేటర్ పర్షియాతోను కలిసి విస్తరించినది. అనేక శతాబ్దాలుగా, బౌద్ధులు, హిందువులు, ముస్లింలు, జైనులు, సిక్కులు, భారతదేశంలోని వివిధ గిరిజన ప్రజల మధ్య వివిధ సంస్కృతుల గణనీయమైన కలయికను లేక ఐక్యతను కలిగి ఉంది.

ప్రపంచంలో ఏ దేశంలోను లేనన్ని సంగీత, నృత్య పద్ధతులు భారతదేశంలో కనిపిస్తాయి. మతం, సాంఘీక, కళా జీవితాలలో వీటి ప్రభావం తరచూ కనిపిస్తుంది. ఇవి పరోక్షంగా మరియు ప్రత్యక్షంగా ఇవి భారతదేశ సంస్కృతి, ఐక్యతకు అద్దం పడతాయి.

## 2.9 ముగింపు:

భారతదేశంలో వివిధ రంగాలలో వైవిధ్యం మధ్య ఏకత్వాన్ని గురించి తెలుసుకోవటం జరిగింది. భౌగోళిక, సాంఘీక, మత, భాష, ఆచార వ్యవహారాలు మొదలగు వివిధ విషయాలలో ఎన్నో వైరుధ్యాలు కనిపించినప్పటికీ క్షుణ్ణంగా పరిశీలించినట్లయితే కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు గల ప్రజల జీవన విధానంలో ఉన్న అంతర్లీనత భారతీయత అనే భావం. దీనిని విడదీసి చూడలేము. ఇది మన దేశం యొక్క ప్రత్యేక లక్షణంగా అందరూ అంగీకరిస్తారు.

## 2.10 సారాంశము:

భారతదేశం అన్న ఆలోచన, భిన్నత్వంలో ఏకత్వం అన్న ఆలోచన, కపటం లేకుండా అందరినీ కలుపుకొని పోవడం అన్న ఆలోచన, ఇవన్నీ కాల పరీక్షకు, చరిత్ర పరీక్షకు తట్టుకొని నిలబడ్డాయి. భారతదేశం విభిన్న జాతులు, మతాలు, భాషలకు నిలయమైనా భారత సంస్కృతి, సంప్రదాయాలు, భారతీయులను ఐకమత్యంతో నడిపించుటకు, స్నేహ శీలతతో, సోదర భావంతో కలిసిమెలసి యుండుటకు తోడ్పడుతుంది.

## 2.11 మాదిరి ప్రశ్నలు:

1. భారతదేశము యొక్క లక్షణాలను పేర్కొనుము.
2. భారతదేశములోని భిన్నత్వంలో ఏకత్వం గురించి చర్చించండి.
3. భాషా భిన్నత్వం మత భిన్నత్వం - దాని ప్రభావమును వివరించుము.
4. భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం ఎంతవరకు సమర్థనీయమో వివరించుము?

## 2.12 Suggested Readings:


1. Bhasham A.L. : The wonder that was India
2. John Keay (2011) : India : A History, 2nd Ed - Revised and updated, Grove Press/Harper Collins.
3. Mohammada Malika (2007) : The Foundations of the composite culture in india, Aakar Books.
4. Daigoro Chihara : Hindu Buddhist Architecture in Southeast Asia
5. Bajpai, Shiva (2011) : The History of India - from Ancient to Modern Times (Himalayan Academy Publications Hawii, USA.)
6. Auboyer Jennine (2002) : Daily life in Ancient India from 200 BC to 700 AD (Originally Published in French in 1961, Phoenix Press, London.)
7. Grihault Nicki : Culture Smart India - A Quick Guide to Customs and Etiquette.
8. Henderson, Carol, E (2002) : Culture and Customs of India, Greenwood Publishing Group.
9. Naipaul V.S. - India : A Million Mutinies Now
10. Sarma R.S. (2005) : India's Ancient Past, (Oxford University Press)



పాఠ్యభాగ రచయిత

డా॥ జి. రాజమోహన్‌రావు

## పాఠం - 3

# భారతదేశ ప్రజలు - వివిధ జాతులు

### 3.0 లక్ష్యం:

భారతదేశము యొక్క చరిత్ర పై వివిధ జాతుల ప్రభావం ఎలా చూపిందో మరియు వారి యొక్క కృషి భారతదేశ చరిత్రను రూపొందించటంలో ఎలాంటి పాత్ర వహించినదో వివరించుటయే ఈ పాఠం లక్ష్యం.

### పాఠ్య నిర్మాణ క్రమం:

- 3.1 ఉపోద్ఘాతము
- 3.2 నీగ్రిటో జాతి
- 3.3 ఆస్ట్రలాయిడ్‌లు
- 3.4 ద్రవిడియన్‌లు
- 3.5 ఇండో - ఆర్యన్‌లు
- 3.6 మంగోలియాడ్స్
- 3.7 సారాంశము
- 3.8 మాదిరి ప్రశ్నలు

### 3.1 ఉపోద్ఘాతము:

ప్రస్తుత భారతదేశ జనాభా వివిధ జాతుల సమ్మేళనం మరియు వీరు వివిధ జాతులకు సంబంధించినవారు. భారతదేశంలోని అనేక దేశముల నుండి వివిధ జాతులకు సంబంధించిన ప్రజలు చరిత్ర పూర్వయుగం నుండే భారతదేశంలో ప్రవేశించటం జరిగింది. ఒక విధంగా చెప్పాలంటే భారతదేశ జనాభా వివిధ జాతుల ప్రదర్శనశాలగా పరిగణించవచ్చును.

ఎందువలనంటే వివిధ జాతులు, మరియు తెగలు మిళితంగా భారత జనాభా అగుపిస్తుంది. ప్రపంచములోని వివిధ ప్రధాన జాతులన్నీ భారతదేశంలో కనిపిస్తాయి. కావున భారతదేశంను విభిన్న జాతులకు నిలయంగా చెప్పుకోవచ్చును. భారతదేశంలో ముఖ్యంగా వివిధ ఆకారాలను, రంగును, కేశాలను బట్టి కొన్ని ముఖ్య జాతులను ప్రధానంగా గుర్తించవచ్చును. అట్టివాటిలో ముఖ్యమైనవి:

### 3.2 నీగ్రిటో జాతి:

ముఖ్యంగా నీగ్రిటో అనే పదం స్పానిష్ భాష నుండి ఆవిర్భవించింది. దాని అర్థం "చిన్న నల్లని వ్యక్తి". వీరు ఆఫ్రికా ఖండము నుండి భారతదేశమునకు బయటి నుండి వచ్చిన మొదటి విదేశీయులు. వీరు అతి ప్రాచీన భారత తెగ. వీరి యొక్క స్వచ్ఛమైన జాతిని మనము ఈ రోజుకు అండమాన్, నికోబార్ దీవులలో చూడవచ్చును. వీరిలో ముఖ్యులు, జార్వాస్ తెగ, ఒన్‌జెస్, సెచిమిలీస్ మరియు గొప్ప అండమాన్ జాతిని కొన్ని ముఖ్యమైన తెగలను

నీగ్రిటోస్‌కు సంబంధించి ఒక ఉదాహరణగా చెప్పుకొనవచ్చును. అదే విధంగా కొంత మంది పర్వతాలపైన వసించే జాతులలో "ఇరులాస్, కోడర్స్, పనియన్స్, కురుంబులు భారతదేశంలోని కొన్ని దక్షిణ భారత ముఖ్య ప్రాంతములలో వీరిని గుర్తించవచ్చును. బడిగి అనేవారు రాజమహల్ (బీహార్)లో, జరోయ అండమాన్‌లో, కాధర్ కర్ణాటకలో, నాగ-కాశీయులు వాయవ్య రాష్ట్రములలో ఇప్పటికి నివసిస్తున్నారు. వీరిని ఆఫ్రికా నుండి వ్యాపించిన ఈ తెగలను దాదాపుగా 70,000 సంవత్సరములకు పూర్వం భారతదేశంనకు లేక భారత భూభాగమునకు వచ్చినట్లు, మానవ జాతుల అధ్యయన పరిశోధకులు పేర్కొనటం జరిగింది. మరియొక అధ్యయనం ప్రకారం ఒన్‌జిలను (స్థానిక చిన్న అండమాన్‌లుగా), వాయవ్య (South East), దక్షిణ ఆసియా ప్రజలకు సంబంధించిన వారుగా భావించటం జరిగింది. అయితే వీరు ప్రస్తుతం ఓన్‌జిలను (స్థానిక చిన్న అండమనీయులు)లను ముఖ్యంగా దక్షిణ ఆసియా ప్రజల కంటే కూడా ఆగ్నేయాసియా దేశీయుల జాతిగా చెప్పుకోవటం జరుగుతుంది. ప్రముఖ అండమాన్‌లుగా పిలువబడే నీగ్రిటో జాతివారిని కొంత సంక్రమణం చెంది మలయ ద్వీపమునకు చెందిన నీగ్రిటోలుగా పేర్కొనటం జరిగింది. వీరిని భౌగోళికంగా; అండమాన్ నికోబార్ దీవులు, మలయా ద్వీపములోని మలేషియాలో, థాయ్‌లాండ్‌లోని దక్షిణ థాయ్‌లాండ్‌గా, పిలిప్పిన్స్‌లో లూజాన్ నీగ్రిటోస్, ఏలోవాన్ ప్రాంతంతో కూడిన వారుగా గుర్తించటం జరిగింది.

## 3.2 భౌతిక లక్షణాలు:

| | | |
|---|---|---|
| ఎత్తు | : | పొట్టిగా నుండుట |
| శారీరక ఛాయ | : | గోధుమ రంగు మొదలుకొని నలుపు రంగు |
| కేశ స్వభావము | : | ఉంగరాల జుట్టు నుండి సాధారణ కేశములు |
| ముక్కు | : | చప్పిట ముక్కు నుండి వెడల్పాటి ముక్కు లక్షణములు |
| పెదవులు | : | వెడల్పాటి పెదవులు |
| శిరస్సు | : | వెడల్పు మొదలుకొని వివిధ ఆకారములు |
| నుదురు | : | ఉబ్బెత్తు నుదురు ఆకారము |

## 3.3 ఆస్ట్రలాయిడ్‌లు:

ఆస్ట్రలాయిడ్స్ అను పదము జాతి పరంగా 19వ శతాబ్దములో నిర్ణయించటం జరిగింది. వీరు తెగ లేక జనాభాను బట్టి వీరిని ఆస్ట్రేలియా యొక్క స్థానికులుగా గుర్తించటం జరిగింది. భౌతిక మానవ శాస్త్రం ప్రకారం ఆస్ట్రలాయిడ్స్ వారి ఆకారంబట్టి వారి ఆస్ట్రేలియాకు చెందిన ప్రాచీన స్థానిక తెగగా గుర్తించడం జరిగింది. ఇదే విషయాన్ని డానియల్ జాన్ కన్నింగ్ హామ్ తను రచించిన "టెక్స్ట్‌బుక్ ఆఫ్ అనాటమీ (1902) అనే పుస్తకంలో పేర్కొనటం జరిగింది. అంతకు ముందు 1870లో దామస్ హూక్సులే అనే అతను తన సిద్ధాంత వ్యాసములో మొదట ఆస్ట్రలాయిడ్స్ గురించి పేర్కొనటం జరిగింది. అందులో మానవులను ముఖ్యంగా నాలుగు జాతులుగా లేక రకాలుగా విభజించటం జరిగింది. 1. జంతోక్రాయక్ (Xanthochroic), 2. మంగోలాయడ్, 3) నీగ్రోయడ్ మరియు 4) ఆస్ట్రలాయిడ్. ప్రోటో ఆస్ట్రలాయడ్ అనే పదమును రోనాల్డ్ బురేజ్ డిక్షన్ అనే శాస్త్రవేత్త తను రచించిన రేసి యక్ హిస్టరీ ఆఫ్ మాన్ (1923)లో పేర్కొనటం జరిగింది. 1962లో ఆస్ట్రలాయడ్స్‌ను కాక సయడ్ మంగోలాయిడ్, కంగోయిడ్ మరియు కాపడ్ కూడిన ఐదు జాతులుగా గుర్తించటం జరిగింది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలోని వివిధ గిరిజనులను ఆస్ట్రలాయజ్ జాతికి సంబంధించిన వారిగా గుర్తించటం జరిగింది. వారిలో 'ముండా', సంతాల్, బిల్, గోండ్, కేరళకు చెందిన కాదరులు, నీలగిరికి చెందిన కురుంబా మరియు ఇరుల అనువారు, మలబారు ప్రాంతమునకు చెందిన 'పనియన్‌లు', ఉరలీస్, కనికారులు, మితువన్‌లు, చెంచులు, మలపరీస్ మధ్య భారతదేశంలో కొండ ప్రాంతములకు చెందిన వారిని కూడా వీరికి సంబంధించిన వారుగా గుర్తించటం జరిగింది. వీరు ముఖ్యంగా మధ్య మరియు దక్షిణ భారతదేశంలో ఎక్కువగా ఉండటం జరిగింది. ప్రోటో ఆస్ట్రలాయ్‌డ్ లేక ఆస్ట్రిక్స్ నీగ్రోటోస్ తరువాత వచ్చిన తెగగా చెప్పుకోవటం జరిగింది.

## 3.4 ద్రవిడియన్‌లు:

మన దేశమున నిజమైన నాగరికత ద్రావిడుల రాకతోనే ఉదయించినది. ద్రావిడ అనే సంస్కృత పదము తమిళ పదం అయిన 'తామిజ్' నుంచి ఆవిర్భవించినది. సంస్కృత పదంలోని ద్రావిడ అనే పదం భౌగోళికపరంగా దక్షిణ భారతదేశం అనే అర్థాన్నిస్తుంది. అంతేకాకుండా 'దక్షిణ' అనే పదంకు 'కుడి వైపు' అనే అర్థం కూడా చెప్పటం జరిగింది. అనగా భారతదేశంనకు దక్షిణ ప్రాంతముననున్న ప్రజలు అదే పదంకు ప్రాకృత భాషలోని 'దమిళ' లేక 'దామెడ', 'ధామిళ' అనే పదముల నుండి చివరగా తమిళ భాష పదం నుండి మార్పు చెంది ఒక జాతి పదంగా స్థిరపడింది. వీరు మధ్యధరా ప్రాంత వాసులని, మెడిటరేనియన్ జాతికి చెందిన వారని చరిత్రకారుల అభిప్రాయం. వీరు ఆస్ట్రలాయిడ్‌ల నోడించి భారతీయ సంస్కృతికి పునాదులు వేసిరి. ద్రావిడయను పదము భాషా పరమైనది. జాతి పరమైనది కాదు. నేడు దక్షిణ పథము నందు మాట్లాడు తెలుగు, తమిళము, కన్నడము, మళయాళము అనేవి ద్రావిడ భాషలు. ద్రావిడ సంస్కృతులలోని విశిష్ట లక్షణములన్ని మన దేశమున మాయని ముద్రలుగా నిలచినవి. దుర్గ, నగర నిర్మాణములలోని నేర్పరితనము. సముద్రాంతర వ్యాపారము, మాతృ క్రమానుగత కుటుంబ వ్యవస్థ, శాలువ, ఉత్తరీయము, ధోవతి ధరించు పద్ధతి, శివలింగారాధన, కోవెలల నిర్మాణము, పత్ర పుష్పములు, పసుపు-కుంకుమలు, ధూపదీపాలు, గీత వాయిద్యములతో కూడిన పూజా విధానము, ద్రావిడ సంస్కృతి భాష నందు కలవని కెటిల్ పండితుని అభిప్రాయము. వీరు ఆర్యులచే పరాజితులై క్రముగా ఆర్య, ద్రావిడ, సంస్కృతుల సమ్మేళనమునకు దోహదము చేసి భారతీయ సంస్కృతికి పునాదులు వేసిరి.

## 3.5 ఇండో - ఆర్యన్‌లు:

మన దేశ జాతులన్నింటిలోను ముఖ్యమైన జాతి ఆర్యులు. వీరు నార్డిక్ జాతికి చెందిన వారు. ఆర్యులరాకతో మన దేశంలో చారిత్రక యుగం ప్రారంభమయ్యెను. వీరికి సంబంధించి విశేష వాఙ్మయమున్నను వారి తొలి చరిత్ర గాఢాంధకారమున మునిగి యున్నది. మరీ ముఖ్యంగా వారి జన్మస్థలం పై చరిత్రకారుల మధ్య విభిన్న అభిప్రాయాలకు వాదోపవాదములకు దారితీసి నేటికిని అపరిష్కృతముగా మిగిలిపోయింది.

అసలు ఆర్యులు స్వదేశీయులా? లేక విదేశీయులా అనునది మొదటి ప్రశ్న. కొంతమంది చరిత్రకారులు అందులోను ముఖ్యంగా ఎ.పి. దాస్-ఆర్యులు జన్మస్థలం భారతదేశమని, అది సప్త సింధు ప్రాంతమని (సింధు, జీలం, చీనాబ్, రావి, సట్లెజ్, బియాస్, సరస్వతి నదులు) పేర్కొన్నాడు. ఇంకను ఆర్యులు స్వదేశీయులని ఉద్ఘాటించువారు అనేక రకాలైనటువంటి అభిప్రాయాలను వెలిబుచ్చిరి. అందులో

(ఎ) ఆర్యులు మన దేశానికి దండెత్తి రాలేదని, ఆర్యులు దాసదస్యుల వైరము కేవలం మతపరమైనది.

(బి) భారతదేశము నుండియే ఆర్యులు మధ్య ఆసియా, పశ్చిమ ఆసియా ప్రాంతములకు, అచటి నుడి ఐరోపాకు వలస వెల్లిరి.

(సి) పురాణాలు మన దేశమును పుణ్యభూమిగా వర్ణించుటచే పార్జిటర్ పండితుడు ఆర్యులు ప్రయాగ పుణ్య స్థలము నుండి దేశాంతరములకు వెళ్ళినారనెను.

(డి) పైగా ఋగ్వేదము నందలి పేర్కొన భౌగోళిక పరిజ్ఞానము సప్త సింధు ప్రాంతమునకే పరిమితమయ్యెను. దీని ఆధారంగా ఆర్యులు స్వదేశీయులని పేర్కొనటం జరిగింది.

కాని ఆర్యులు స్వదేశీయులు కాదని వారు విదేశీయులని చెప్పుటకు కూడా నేడు అనేక వాదములు కలవు. వాటిలో ముఖ్యంగా:

(ఎ) ఋగ్వదము నందు పేర్కొన దాసదస్యుల నిర్మూలనను కోరుతూ, ఆర్యులు తమ ఇష్టదేవుడైన ఇంద్రుని ప్రార్థించుట వలన వారు భారతదేశం పై దండెత్తి వచ్చిన విదేశీయులని తెలియుచున్నది. వారు స్వదేశీయులైనచో వారు స్థిరపడుటకు దాసదస్యులతో యుద్ధం చేయనవసరం లేదు.

(బి) ఋగ్వేదమే ఇంద్రుని చాలా దూర ప్రాంతము నుండి ఇచటకు తీసుకొని వచ్చినట్లు పేర్కొనుచున్నది.

(సి) ఋగ్వేదమందలి ఆర్యులు భౌగోళిక పరిజ్ఞానము సప్త సింధు నదీ ప్రాంతమునకే పరిమితమైనది. వారు నిజముగా స్వదేశీయులైన యెడల ఉత్తర హిందూ దేశమున ప్రవహించు పెక్కు నదులు అనగా గోగ్రా, గండక్, నర్మద, బ్రహ్మపుత్ర - మున్నగువాని ప్రసక్తి ఋగ్వేదము నందు ఏల కానరాదు? ఈ ప్రశ్న ఆధారంగా మన దేశానికి ఆర్యులు వలస వచ్చిన వారని తెలియుచున్నది. ఇంకనూ కపడోషియాలో బోగజ్‌కోయ్ దగ్గర దొరికిన శాసనములలో ఆర్య దేవతలైన ఇంద్రుడు, అగ్ని, వరుణుడు పేర్కొనబడుటచే ఆర్యులు విదేశీయులని వారు భారతదేశానికి సాగించిన వలస మార్గంలో అదొక్క మజిలీ అని ద్యోదకమగుచున్నది.

(డి) క్రీ.శ. 18వ శతాబ్దంలో అనేక మంది భాషా శాస్త్రవేత్తలు సంస్కృతం, పారశీక, లాటిన్, జర్మనీ, లిథువేనియన్ ఇంగ్లీషు భాషలకు పరస్పర సంబంధం మున్నదని, వారి పూర్వీకులు ఒకప్పుడు ఒకే చోట నివసించారని పేర్కొనిరి. ఈ భాషలను ఇండో-యూరోపియన్ భాషలు అనిరి.

(ఇ) పైగా సంస్కృత భాషలో ఇండో - యూరోపియన్ భాషకు చెందని పెక్కు పదజాలమును ముఖ్యంగా ఆస్ట్రిక్, ద్రావిడపరమైనవి పెక్కు కలవు. వీటన్నింటిని బట్టి ఆర్యులు స్వదేశీయులని చెప్పుటకు 'వన్యప్రాయమైన బాతును వేటాడుటయే' అని కొంతమంది చరిత్రకారులు చమత్కరించిరి.

ఇట్లు పెక్కు చరిత్రకారులు ముఖ్యంగా మాక్స్ ముల్లర్, రోడ్స్, కీత్, గైల్స్ మున్నగు వారు ఆర్యులు విదేశీయులని ఏకాభిప్రాయాన్ని వ్యక్తపరచటం జరిగింది. మరల ఆర్యుల జన్మ భూమి గురించి విభిన్న అభిప్రాయాలు వాదోపవాదములు చేయసాగిరి.

ఉదా॥ బాల గంగాధర్ తిలక్ ఆర్యుల జన్మస్థానము ఆర్కిటిక్ తీరమని పేర్కొనటం జరిగింది. అలాగే రోడ్స్, లాసెన్, మాక్స్ ముల్లర్ మరియు కీత్ లాంటి పండితులు మధ్య ఆసియా ఆర్యుల జన్మభూమి అని కొన్ని కారణములను ఎత్తి చూపటం జరిగినది.

(ఎ) ఆసియా భాషలైన హిందీ, సంస్కృతం యూరేపియన్ భాష కంటే ప్రాచీనమైనవి.

(బి) ఆసియా భాషలకు, ఆర్యుల మాతృ భాషకు పెద్దగా వ్యత్యాసం లేదు. కాని ఆర్యుల మాతృభాషకు యూరోపియన్ భాషలకు పెక్కు వ్యత్యాసములు కలవు. దీనిని బట్టి ఆసియా భాషలు మాట్లాడు ప్రజలు ఆర్యుల పరిసర ప్రాంతములలో నివసించినట్లు చెప్పవచ్చు. కనుక మధ్య ఆసియాలోని ఏదో ఒక ప్రాంతము ఆర్యుల జన్మ భూమియై ఉండవచ్చును.

(సి) ఐరోపా వాసులు ఆర్యుల జన్మభూమికి చాలా దూరముగా వలస వెళ్ళి స్థిరపడుట వలననే వారి భాషలకు ఆర్యుల మాతృభాషకు పెక్కు వ్యత్యాసం ఉన్నది.

(డి) పార్శీల పవిత్ర గ్రంథమగు 'వెండిడాడ్' ఆర్యుల స్వస్థలి బాక్ట్రీయా అని వర్ణించెను. పైగా జాతుల వలస తూర్పు నుండి పశ్చిమమునకేగాని పశ్చిమము నుండి తూర్పునకు గాదు. ఈ సిద్ధాంతము కూడా తీవ్ర విమర్శకు గురియయ్యెను. ఇది కేవలము సంస్కృత భాష మూలము పై ఆధారపడియున్నది.

ఉదా॥ వెండిడాడ్ నందు పేర్కొనబడిన బాక్ట్రియా ఆర్యుల ప్రథమ నివాసము కాదు, రెండవ నివాసము లేక మజిలీ అనిరి. జాతుల గమనము ఎల్లప్పుడు తూర్పు నుండి పశ్చిమము అనునది కేవలము ఊహాపరమైనదే

కాని దానికి ఎట్టి శాస్త్రీయ నిబంధన లేదు. పైగా కొన్ని జాతులు పశ్చిమము నుండి తూర్పునకు వలస వెళ్ళిన దృష్టాంతములు చరిత్రలో అనేకం కలవు. మధ్య ఆసియా ఆర్యుల జన్మభూమి అని చెప్పిన చరిత్రకారులలో అసలు ఆర్యుల జన్మస్థలాన్ని గూర్చియు భిన్నాభిప్రాయములు కలవు.

## ఐరోపా దేశము:

కొందరు చరిత్రకారులు ఐరోపా ఖండము ఆర్యుల జన్మభూమి అని తలంచిరి. దీనిని ఆధారంగా వారు పేర్కొనది ఏమనగా

(ఎ) ఇండో యూరోపియన్ భాషలలో - సంస్కృత భాషకు ఆర్యుల మాతృభాష కంటే లిధునియన్ భాషకు అత్యంత సాన్నిహిత్యం కలదు.

(బి) ఇండో - యూరోపియన్ భాషలలోని పెక్కు భాషలు పరిమిత ప్రదేశం కలిగిన ఐరోపా ఖండమందే మాట్లాడెదరు. కాని ఆసియాలో ఈ భాషలు మాట్లాడువారు స్వల్పము.

(సి) పైగా ఐరోపాలోని ప్రాంతము ఆర్యులు జయింపబడినట్లు ఎచటను ఆధారములు కనిపించవు.

(డి) కపడోషియాలోని బోగజ్‌కోయ శాసనములు ఆర్యుల ఆసియా వలసకు నిదర్శనములు. వీనినాధారముగా ఐరోపా ఖండము ఆర్యుల జన్మభూమి అను వివాదము తలెత్తెను. అందుచే కొందరు జర్మనీయనీ, మరికొందరు స్కాండినేవియా అని, దక్షిణ రష్యాయని, బాల్టిక్ తీరమని భిన్నాభిప్రాయములు వెలిబుచ్చిరి.

### హంగేరి మైదానము:

ఐరోపా వాసులలో నేడు బహుజనాదరణ పొందిన సిద్ధాంతమే ఐరోపాలోని హంగేరి మైదానము ఆర్యుల జన్మభూమి. ఈ వాదానికి ముఖ్య ప్రబోధకులెవరన గైల్స్, బ్రాడ్‌డన్ స్టీన్ మొదలగువారు. ముఖ్యంగా గైల్స్, బ్రాడ్‌డన్‌స్టీన్ ఇండో-యూరోపియన్ భాషలలోని సమానములైన శబ్దములు పరిశీలించి హంగేరి మైదానము ఆర్యుల జన్మభూమి అని నిర్ధారణకు వచ్చిరి. వారి పరిశోధనలలో తేలినదేమనగా - ఇండో యూరోపియన్‌ను భాషలన్నింటిలోను బీచ్ వృక్షమును గురించి విపులముగా పేర్కొనబడెను. అందువలన అసలు ఆర్యులు ఈ బీచ్ చెట్టు విస్తారముగా పెరుగు ప్రాంతమున అనగా హంగేరి ప్రాంతమున నివసించి యుండవచ్చును. నేటికిని క్రిమియా ప్రాంతము బీచ్ చెట్లకు ప్రసిద్ధి. ఇండో - యూరోపియన్ భాషలోని పదజాలమును బట్టి ఆవు, ఎద్దు, గుర్రము, కుక్క, గొర్రె, పంది మొదలగు జంతువులు తెలుసు కాని ఒంటె, గాడిద, పెద్దపులి, ఏనుగు తెలియవు. అందువలననే ఆర్యులు మన దేశమునకు వచ్చినపుడు ఒంటె, ఏనుగు, గాడిద జంతువులను చూసి విస్తుపోయిరని ఋగ్వేదము చాటుచున్నది. వీటిని బట్టి హంగేరి ప్రాంతము ఆర్యుల జన్మభూమియని, అచట నుండినవారు ఆసియా, మైనర్, మెసపటేమియాల మీదగా పర్షియా ప్రవేశించి మషాద్ బాక్ట్రియాలో స్థిరపడిరి. ఇచట ఇరానియన్‌లతో చిరకాలము కలసిమెలసి యుండిరి. అందు వలననే పారశీకుల మత గ్రంథమైన జంద్ ఆవెస్తాకు, ఆర్యుల ఋగ్వేదమునకు చాలా పోలికలు గలవు. తదుపరి వారి హిందూకుష్ పర్వత శ్రేణులు దాటి మన దేశమున దాసదస్యుల నోడించి మొదట సప్త సింధు ప్రాంతమును, తదుపరి కొంత కాలమునకు గంగా మైదానము ఆక్రమించి స్థిరపడిరి.

గ్రామీణ జీవితము పితృక్రమానుగత కుటుంబ వ్యవస్థ, ప్రకృతి శక్తుల ఆరాధన, రాజరిక వ్యవస్థ వీరి నాగరికతా లక్షణములు. వీరు జయించిన జాతులతో సఖ్యము నెరపి, సాంస్కృతిక సమన్వయము ద్వారా భారతీయ నాగరికతకు లేక సంస్కృతికి కారణభూతులైరి. నేడు సింధు నది ప్రాంతములందు, రాజస్థాన్, పంజాబ్, హర్యానా లందు నున్న అగ్రవర్ణములలో స్వల్పముగాను, మహారాష్ట్రములో 'చిత్పవన్' బ్రాహ్మణులందు ఆర్య జాతి ఛాయలు కాననగును.

**భౌతిక లక్షణములు:**

ఎత్తు : వీరు ఆజాను బాహులు

శరీరచ్ఛాయ : తెల్లని శరీరచ్ఛాయ

కేశ స్వభావము : నున్నని జుట్టు

కళ్ళు : నీలి నేత్రములు

శరీర స్వభావము : దృఢకాయులు

## 3.6 మంగోలియడ్స్:

వీరు భారతదేశమునకు వచ్చి స్థిరపడిన జాతులలో చివరి వారు. వీరి జాతిపరంగా రెండు రకాలుగా విభజిస్తారు. (1) పేలియో మంగోలియడ్స్, (2) టిబెటో మంగోలియడ్స్. పేలియో మంగోలియడ్స్‌ను మొదటి మంగోలియడ్స్‌గా చరిత్రకారులు గుర్తించటం జరిగింది. మంగోలియన్లు భారతదేశానికి చైనా లేక మంగోలియా నుండి వలస రావటం జరిగింది. ముఖ్యంగా వీరు ఆర్యులు వాయువ్య సరిహద్దు ప్రాంతమున బలంగా స్థిరపడినప్పుడు ఈశాన్య కనుములు గుండా భారతదేశంలో ప్రవేశించటం జరిగింది. వీరు హిమాలయా పరిసరాలు అయినటు వంటి లడక్, సిక్కిం, అరుణాచలప్రదేశ్ తదితర ఈశాన్య రాష్ట్రాలలో స్థిరపడటం జరిగింది. వీరి సంస్కృతి ప్రభావం ఈశాన్య సరిహద్దు ప్రాంతమునకే పరిమితమయ్యెను. కనుక భారతీయ సంస్కృతికి వీరు చేసిన సేవ శూన్యం అని చెప్పవచ్చును. నేడు అస్సాం, బెంగాల్, త్రిపుర ప్రాంతములందు నివసించు ఆటవిక జాతులలో ఎక్కువ భాగము ఈ జాతికి చెందినవారే. కనుకనే నేటికిని ఈ ప్రాంతములోని ప్రజలు అనాగరికులుగా నుందురు.

**భౌతిక లక్షణములు:**

ఎత్తు : వీరు పొట్టిగా నుందురు

శరీరచ్ఛాయ : పచ్చని శరీర కాంతికల్గి యుందురు

కేశ స్వభావము : సాధారణమైనటు వంటి కేశములు కల్గియుందురు

ముక్కు : పొడవైనట్టి నాశిక

పెదవులు : సాధారణమైనటు వంటి పెదవులు

శిరస్సు : చదరపు ముఖం

నుదురు : ఉబ్బెత్తు నుదురు

కళ్ళు : చిన్ని కళ్ళు మొదలయినవి వీరి భౌతిక లక్షణాలు.

## 3.7 సారాంశం:

కాని నేడు శారీరక లక్షణములను బట్టి జాతుల విభజన శాస్త్రీయము కాదని ఎక్కువ మంది చరిత్రకారుల అభిప్రాయము. అందువలన ప్రాచీన కాలము నుండి జాతి సమ్మి శ్రవణము జరుగుచూ యున్నది. అదియుగాక భౌగోళిక పరిస్థితులు ఆర్థిక పరిస్థితుల సైతము శారీరక లక్షణములను నిర్ణయించుటలో ప్రముఖ పాత్ర వహించును. పైగా ఏనాడు మానవుడు సంచార జీవనము వదిలి స్థిర నివాసము ఏర్పరచుకొననో ఆ నాటి నుండి మానవుడు కొన్ని సాంఘీక నియమములను, ఆచార వ్యవహారములకు ఒక ప్రత్యేక మానసిక దృక్పధమునకు అలవాటుపడి, భాష సృష్టించుకొని ఒకరినొకరు అర్థం చేసుకొని జీవనమును కొనసాగించిరి. కనుక జాతిని నిర్ణయించుటలో భాష ఎక్కువ ప్రాధాన్యతను సంతరించుకొన్నది. భాష, జాతి ఒకటి కాదు. పలు జాతుల వారు ఒకే భాషకు చెందినవారై యుండవచ్చును. కనుక భాష ఆధారముగా చేసుకొని శాస్త్రజ్ఞులు భారత జాతులను నాలుగు ప్రత్యేక భాష కుటుంబములుగా విభజించిరి.

## 3.8 మాదిరి ప్రశ్నలు:

1. భారతదేశము వివిధ జాతుల చోద్యమైన ప్రదర్శనశాల - వివరింపుము.
2. భారతీయ సంస్కృతికి వివిధ జాతులు చేసిన సేవ లెట్టివి?
3. మన దేశమునకు వచ్చిన ప్రాచీన జాతులను పేర్కొని, వారు చేసిన సేవ లెట్టివో వివరింపుము.

## 3.9 Suggested REadings:


1. Bhasham, A.L. : The Wonder that was India.
2. Brace, C.L. (2005) : Race is a four - Letter word - The Genisis of the concept, Oxford. Oxford University Press.
3. Ghosh. A (Ed) (1982) : An Encyclopedia of Indian Archaeology, New Delhi.
4. Hussian, M. (2001) : Human Geography, Rauvat Publications., New Delhi.
5. Mohar, S. (1998) : Human Variation : Race and Ethnic Group Apper Saddle River, Prentice Hall.
6. Montagee A. (1964) : The Concept of Race, New York, Free Press
7. Shukla B. R. K. and Rastogi, S , (1999) : Physical Anthropology and Human Genetics. An Introduction, Delhi, Palaka Prakasam.
8. Wolpoft, M.H. and Caspari R (1997) : Race and Hwman Evolution : A Fatal A Hraction, New York.



పాఠ్యభాగ రచయిత

డా॥ జి. రాజమోహన్‌రావు

## యూనిట్ - 2

## పాఠం - 1

# ప్రాచీన భారతదేశ చరిత్ర ఆధారాలు - పురావస్తు ఆధారాలు

## 1.0 లక్ష్యం:

భారతదేశ చరిత్ర పునర్నిర్మాణానికి తోడ్పడే పురావస్తు ఆధారాలను పేర్కొని, విశదీకరించడమే ఈ పాఠం లక్ష్యం.

## పాఠ్య నిర్మాణ క్రమం:


1.1 ఉపోద్ఘాతము

1.2 భారతదేశ చరిత్ర - ఆధారాల వర్గీకరణ

1.3 పురావస్తు ఆధారాలు

1.3.1 నిర్మాణపు లేదా అవశేషాలు

1.3.2 శాసనాలు - శాసనాల రకాలు

1. పరిపాలనా శాసనాలు
2. ప్రశస్తి శాసనాలు
3. అంకిత శాసనాలు
4. స్మృతి శాసనాలు
5. దాన శాసనాలు
6. వ్యాపార - వాణిజ్య శాసనాలు
7. మంత్ర శాసనాలు
8. మత శాసనాలు
9. విదేశీ శాసనాలు

1.3.3 నాణేలు - ప్రయోజనములు

1.4 సారాంశము

1.5 మాదిరి ప్రశ్నలు

1.6 ఉపయుక్త గ్రంథములు


## 1.1 ఉపోద్ఘాతము:

గతంలో జరిగిన సంఘటనలను అధ్యయనం చేసేదే చరిత్ర. ఆదిమ మానవుడి జీవన విధానం మొదలుకొని ఆధునిక మానవుడు ఏ విధంగా పరిణామం చెందుతూ అభివృద్ధి సాధించి, ప్రస్తుత నాగరిక సమాజాన్ని నిర్మించుకున్నాడో తెలుసుకొనేందుకు చరిత్ర దోహదపడుతుంది.

చరిత్ర రచనకు ఉపయోగపడే సామాగ్రిని చరిత్ర ఆధారాలంటారు. ఏ దేశ చరిత్ర రచించాలన్నా ఆధారాలు ఎంతో ముఖ్యం. ఆధారాలు లభ్యం కానిదే క్రమబద్ధమైన, శాస్త్రీయమైన చరిత్రను రచించలేము. కాబట్టి ఆధారాల దయాదాక్షిణ్యాల మీద ఆ దేశ చరిత్ర రచన ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చు. కొంతమంది భావిస్తున్నట్లు చరిత్రంటే ఊహలతో అల్లిన కట్టుకథ కాదు. చరిత్రనేది ఒక విజ్ఞాన శాస్త్రం. అనేక ఆధారాలను సేకరించి, పరిశీలించి, పరిశోధించి వ్రాయబడిందే చరిత్ర.

దురదృష్టవశాత్తు మన పూర్వీకులకు చారిత్రక జ్ఞానం అంతగా లేకపోవడంతో సమగ్రమైన భారతదేశ చరిత్ర గ్రంథాలను అందించలేకపోయారు. ఆ కారణంగానే మహమ్మదీయ చరిత్రకారుడు ఆల్బెరూని "హిందువులు చారిత్రక విషయాలపట్ల తగు శ్రద్ధ వహించరని, ఎవరు రాజ్య పాలకులైనప్పటికీ వారు కాలక్రమాన్ని వివరించడంలో నిర్లక్ష్యంగా ఉంటారని" పేర్కొన్నాడు. అలాగే "చరిత్ర రచనపట్ల నిర్లక్ష్యమే మన సంస్కృతికి గొప్ప లోపం" అని ఆర్.సి. మజుందార్ అభిప్రాయపడ్డారు.

## 1.2 భారతదేశ చరిత్ర ఆధారాల వర్గీకరణ:

చరిత్రను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలంటే దానికి మౌలిక ఆధారాలను అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. గతం గురించి వ్రాయడమనేది చాలా కష్టతరమైన విషయం. కారణం గత చరిత్రకు సంబంధించిన వాస్తవిక అంశాలు యథాతథంగా లభ్యంగాక పోవడమే! ఎందుకంటే గతం కూడా వర్తమానంలాగానే అత్యంత క్లిష్టమైనది. చారిత్రక విషయాలను సృజనాత్మకత, విశ్లేషణా ధోరణిలో వివరించాలంటే మూల సమాచారాన్ని అత్యంత జాగరూకతతో అధ్యయనం చేయవలసి ఉంటుంది. చరిత్ర రచన అనేక మౌలికాధారాలతో లభించే ఋజువులు, ప్రమాణాల మీద ఆధారపడి ఉంటుంది. ఆ మౌలికాధారాలను రెండు రకాలుగా విభజించవచ్చు. అందులో ఒకటి పురావస్తు ఆధారాలు కాగా, రెండోది వాఙ్మయ ఆధారాలు. ఈ పాఠంలో ప్రాచీన భారతదేశ చరిత్ర పునర్నిర్మాణానికి లభ్యమయ్యే పురావస్తు ఆధారాలను అధ్యయనం చేద్దాం!

## 1.3 పురావస్తు ఆధారాలు (Archeological Sources):

ఆదిమ మానవుడి జీవన విధానాలను గురించి శాస్త్రీయంగా అధ్యయనం చేసేదే పురావస్తు శాస్త్రం (Archeology). లిపి వాడకం తెలియని ఆది మానవుడి భౌతిక అవశేషాల గురించి పురావస్తు శాస్త్రజ్ఞులు అధ్యయనం చేస్తుంటారు. ఎటువంటి లిఖిత పూర్వక ఆధారాలు లేని ప్రాచీన సమాజం, వారి జీవన విధానం గురించి తెలుసుకొనేందుకు పురావస్తు శాస్త్రం ఎంతో దోహదపడుతుంది. వివిధ మానవ జాతుల సాంస్కృతిక చరిత్రను అర్థం చేసుకోవడం, వారి జీవన విధానాన్ని పునర్నిర్మించడం, దాన్ని అక్షరబద్ధం చేయడం, కాలంతోపాటు జీవన విధానంలో ఎటువంటి మార్పులు చోటు చేసుకున్నాయో పరిశోధించడం ఈ శాస్త్రం యొక్క ప్రధాన లక్షణాలు.

పురాతన ప్రదేశాలను సర్వే చేయడం, త్రవ్వకాలు జరపడం, అక్కడ లభించే సమాచారాన్ని సమీకరించి, విశ్లేషించి, గతం గురించి మరింత తెలుసుకోవడం పురావస్తు శాస్త్రంలోని ప్రధాన అంశాలు. ఈ పరిశోధనకు చరిత్ర, భూగోళ శాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, సమాచార - సాంకేతిక శాస్త్రాలు, గణాంక, భాషా శాస్త్రాల వంటి ఇతర శాస్త్రాల సహాయం ఎంతో అవసరం.

19వ శతాబ్దంలో పురాతన ప్రదేశాలను, వస్తువులను అధ్యయనం చేయడం ఐరోపాలో ప్రారంభమయ్యింది. క్రమంగా ఇది మిగిలిన అన్ని దేశాలకు విస్తరించింది. భారతదేశం సైతం దీన్ని అందిపుచ్చుకుంది.

1862లో ఆంగ్ల ప్రభుత్వంచే ఆర్కియాలజికల్ సర్వేయర్ (Archeologycal Serveyor) గా నియమించబడ్డ జనరల్ కన్నింగ్ హామ్ (General Curnningham) పురావస్తు శాస్త్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశాడు. అనంతరం లార్డ్ కర్జన్ ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, సర్ జాన్ మార్షల్ (Sir John Marshal) ను డైరెక్టర్ జనరల్‌గా నియమించడం జరిగింది. మార్షల్ ఆధ్వర్యంలో తక్షశిల వద్ద జరిపిన త్రవ్వకాలలో ఎంతో విలువైన

సమాచారం లభించింది. అలాగే 1922లో ఆర్.డి. బెనర్జి ఆధ్వర్యంలో మొహంజొదారో, హరప్పాలలో జరిపిన త్రవ్వకాలలో అత్యంత విలువైన సమాచారం లభ్యమయ్యింది. ఇప్పటికీ పురావస్తు శాఖ ఆధ్వర్యంలో మన దేశంలో త్రవ్వకాలు జరుగుతూనే ఉన్నాయి.

పురావస్తు ఆధారాలను నిర్మాణాలు లేక అవశేషాలు, శాసనాలు, నాణేలుగా విభజిస్తారు.

**1.3.1 నిర్మాణాలు లేదా అవశేషాలు:** మృణ్మయ పాత్రలు, పనిముట్లు, శిల్పాలు, శిథిల భవనాలు, ఆయుధాలు, ఆభరణాలు, బొమ్మలు, కుండలు, చిత్రలేఖనం చరిత్ర పూర్వ యుగానికి చెందిన చరిత్ర రచనకు ఎంతో విలువైన ఆధారాలు. పురావస్తు శాస్త్రజ్ఞులు జరిపిన త్రవ్వకాలలో బయల్పడిన నిర్మాణాలు, శిథిలాలు, అవశేషాలను చరిత్రలో పురావస్తు ఆధారాలుగా పేర్కొంటారు. ఈ ఆధారాల వలన మనకు ప్రాచీన ప్రజల జీవన విధానానికి సంబంధించిన అనేక విషయాలు తెలుస్తాయి. మన దేశంలో ప్రాచీన నిర్మాణాలైన కట్టడాలు, శిథిలాలు లెక్కకు మిక్కిలిగా దర్శనమిస్తున్నాయి.

1921-22 సంవత్సరాలలో హరప్పా, మొహంజోదారో, లోథాల్, కాళీబంగన్ దగ్గర జరిపిన త్రవ్వకాల ఫలితంగా భారతదేశ చరిత్ర తిరగ వ్రాయబడింది. అప్పటి వరకు భావిస్తున్నట్లు మన దేశ నాగరికత ఆర్యుల రాకతోగాక సింధులోయ నాగరికతతో ప్రారంభమైనట్లు తెలుస్తుంది. ఇక్కడ మానవుడి కార్యకలాపాలు 20 లక్షల సంవత్సరాల క్రితమే ఆరంభమైనట్లు త్రవ్వకాలు తేటతెల్లం చేస్తున్నాయి. కచ్ ప్రాంతంలోని ధోలవీర వద్ద జరిగిన త్రవ్వకాలు, హరప్పా, నిర్మాణ కౌశలాలను, ప్రణాళికలను వెలుగులోకి తెస్తున్నాయి. ప్రపంచంలోని అతి పెద్ద సమావేశ ప్రాంగణం ఇక్కడే బయటపడింది.

గడచిన అనేక దశాబ్దాలలో సాహిత్యంలో ప్రస్తావించబడ్డ అహచ్ఛత్రం, ఉజ్జయిని, కౌశాంబి, వైశాలి, శ్రావస్తి, అయోధ్య, కాశి వంటి అనేక చోట్ల త్రవ్వకాలు నిర్వహించబడ్డాయి. ఇవి భారతదేశ సాంఘీక, ఆర్థిక రంగాలలో చోటు చేసుకున్న పెనుమార్పుల్ని చూచిస్తాయి. అలాగే తక్షశిల వద్ద జరిపిన త్రవ్వకాలు కుషాన్ పాలకుల చరిత్రను వెలుగులోకి తెచ్చాయి. నలంద వద్ద బయల్పడిన విషయాల వల్ల భారతదేశ విద్యావిధానం యొక్క గొప్పతనం ప్రపంచానికి తెలియవచ్చింది. అజంతా, ఎల్లోరా మొదలైన చోట్ల కనుగొన్న కుడ్య చిత్రాలలో భారతీయ చిత్రకళా నైపుణ్యంతోపాటు, సమకాలీన, సాంఘీక, మత జీవనం అవగమవుతుంది. ఝాన్సీ, బీతర్‌గావ్ వద్ద జరిగిన పరిశోధనలు గుప్తుల యొక్క దేవాలయ నిర్మాణ కళా వైభవానికి నిదర్శనాలుగా నిలిచాయి.

దక్షిణ భారతదేశంలో జరిపిన త్రవ్వకాలలో అనేక రకాలైన బృహత్ శిలా సమాధులు వెలుగులోకి రావడం జరిగింది. కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లాలోని బ్రహ్మగిరి, బృహత్ శిలా సంస్కృతిని బయల్పరచిన ముఖ్య స్థావరం. అలాగే పుదుచ్చేరి సమీపంలోని అరికమేడు వద్ద రోమన్ నాణేలు, మృణ్మయ పాత్రలు లభ్యమై, దానిని రోమన్ వర్తక కేంద్రంగా గుర్తింపు తెచ్చాయి. అలాగే కావేరి పట్టణం దగ్గర లభ్యమైన రోమన్ మృణ్మయ పాత్రలు రోమ్ మరియు దక్షిణ భారతదేశాల మధ్య కొనసాగిన వాణిజ్య సంబంధాలను రూఢిపరుస్తున్నాయి. అంతేగాక సాంచి, సారనాథ్, నలంద వంటి ప్రదేశాలలో జరిగిన పరిశోధనలు బౌద్ధ స్థావరాలను వెలుగులోకి తెచ్చాయి. త్రవ్వకాల ద్వారానే ఆంధ్ర దేశంలోని నాగార్జున కొండ, అమరావతి మొదలైన చోట్ల ముఖ్యమైన బౌద్ధ నిర్మాణాలు, శిల్ప సంపద, శాసనాలు వెలుగులోకి తీసుకురాబడ్డాయి. కర్ణాటకలోని గుల్బర్గా జిల్లా సన్నతి దగ్గర జరిపిన త్రవ్వకాలలో ఎంతో చారిత్రక సంపద లభ్యమయ్యింది.

అదే విధంగా త్రవ్వకాల ద్వారానే ప్రపంచ వ్యాప్తంగా భారతదేశం ఇతర దేశాలతో కొనసాగించిన సాంస్కృతిక సంబంధాలు తేటతెల్లమవుతున్నాయి. ఇతర దేశాలకు భారతదేశ ప్రజల వలసలను సైతం వీటి ద్వారా గుర్తించడం జరిగింది. కాంబోడియాలోని అంకోర్‌వాట్ దేవాలయం దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

**1.3.2 శాసనాలు:** శాసనాలను అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'ఎపిగ్రఫీ' (Epigraphy) అంటారు. ప్రాచీన భారతదేశ చరిత్ర పునర్నిర్మాణానికి శాసనాలు అత్యంత విశ్వసనీయ ఆధారాలు. రాజులు, ప్రభుత్వోద్యోగులు, వృత్తి శ్రేణులు విడుదల చేసిన అనేక శాసనాలు మనకు ఖచ్చితమైన చారిత్రక విషయాలను అందిస్తున్నాయి.

శాసనాలు కొండ గుహలలోను, గండ శిలలపైన, స్తంభాల మీద, శిలా ఫలకాల పైన, దేవాలయ గోడల మీద, తామ్ర-రజత పత్రాల పైన చెక్కబడి ఉన్నాయి. అవి శిలాక్షరాలైనందు వల్ల ఎలాంటి సంశయానికి తావులేని సాక్ష్యాలు. ఆ కారణంగా సాహిత్యం కంటే శాసనాలే ముఖ్య ప్రమాణాలుగా అంగీకరించబడ్డాయి. శాసనాలలో ఎక్కువ భాగం దాన శాసనాలే. ఒక స్థూపాన్నో, దేవాలయాన్నో నిర్మించినట్లు చెప్పడానికి లేదా అప్పటికే ఉన్న మతపరమైన సంస్థలకు చేర్పులు చేయడంగాని మరియు వాటి భూ, ధనాది విరాళాలివ్వడం గాని తెలియజేయడమే శాసనాల ముఖ్యోద్దేశ్యం. అలాగే దానాలతోపాటు ఒక గొప్ప సంఘటనను స్మరించుకొనేందుకు గాని లేదా విజేతల దిగ్విజయ యాత్రలను పేర్కొనేందుకు గాని శాసనాలు వేయించడం జరుగుతుంది. దానం చేసిన దాత పేరు, దాన గ్రహీతల పేర్లు, దానం ఇవ్వబడిన కాలం, దానం ఇవ్వబడిన గ్రామం మొదలైన అంశాలను బట్టి సమకాలీన రాజకీయ చరిత్రగాక, సాంఘీక, సాంస్కృతిక జీవనాన్ని పునర్నిర్మాణం చేసేందుకు అవకాశం లభిస్తుంది.

వివిధ కాలాలలో, వివిధ ప్రాంతాలలో ప్రాకృత, పాళీ,సంస్కృతం, తెలుగు, తమిళం వంటి అనేక రకాల భాషలలో శాసనాలు మనకు దర్శనమిస్తున్నాయి. అయితే ప్రప్రథమంగా ఇవ్వబడిన శాసనాలు బ్రహ్మీ లేక ఖరోష్ఠి లిపిలో లభించాయి. బ్రాహ్మీలిపి ఎడమ నుండి కుడికి వ్రాయబడగా, ఖరోష్ఠి లిపి కుడి నుండి ఎడమకు వ్రాయబడింది. గుప్త యుగానికి ముందు నాటి శాసనాలలో 90% ప్రాకృత భాషలో లిఖించబడ్డాయి. సంస్కృతం గుప్తుల కాలం నాటికి ప్రాముఖ్యం వహించింది.

భారతదేశంలో ప్రప్రథమ లిపి సింధూ నాగరికతా కాలం నాటిది. సింధు ముద్రల పై (Seals) చిన్నచిన్న శాసనాలు కనుగొనబడ్డాయి. అవన్నీ చిత్రాల లిపిలో ఉన్నాయి. అయితే దురదృష్టవశాత్తు ఇంత వరకు వాటిని అర్థం చేసుకోవడంలో చరిత్రకారులు విజయం సాధించలేకపోయారు. ఆ కారణంగా భారతదేశంలో మొట్టమొదటి శాసనాలు వేయించిన ఘనత మౌర్య అశోకుడికే చెందుతుందని చెప్పవచ్చు. అశోకుడు భారతదేశానికంతా బ్రాహ్మీలిపిని, వాయువ్య భారతదేశానికి మాత్రం ఖరోష్ఠి లిపిని ఉపయోగించాడు. బ్రాహ్మీలిపి విభిన్న భారతీయ లిపులకు మూలం. క్రీ.పూ. 4వ శతాబ్దం నాటికి బ్రాహ్మీలిపి ఉత్తర భారతదేశంలో 'నాగరి లిపి'గాను; ఆంధ్ర, కన్నడ ప్రాంతాల్లో తెలుగు - కన్నడ లిపిగాను రూపాంతరం చెందింది. అలాగే క్రీ.శ. 7వ శతాబ్దానికి సుదూర దక్షిణ ప్రాంతంలో తమిళ గ్రంథ లిపిగా పరిణతి చెందడం జరిగింది. Asiatic Society of Bengal సంస్థకు చెందిన జేమ్స్ ప్రిన్సిప్ (James Princip) మొదటిసారిగా 1837లో బ్రాహ్మీలిపిని అర్థం చేసుకోవడంలో విజయం సాధించడం జరిగింది. అప్పటి నుండి శాసనాల అధ్యయనం ఒక ప్రత్యేక విషయంగా, ఆసక్తికరంగా తయారయ్యింది.

**శాసనాల రకాలు:** లభ్యమైన శాసనాలను బట్టి అనేక రకాలుగా వాటిని విభజించవచ్చు.

**1. పరిపాలనా శాసనాలు** (Administrative Inscriptions): అశోకుడి శాసనాలు పరిపాలనాపరమైన శాసనాలకు చక్కని ఉదాహరణగా చెప్పవచ్చు. తన పాలనాకాలంలో అశోకుడు రాజ్యం పొడవునా అనేక శాసనాలు/ఆజ్ఞలను (Edit or Commands) రాళ్ళమీద, స్థంబాల (Pillars) మీద చెక్కించడం జరిగింది. ఈ శాసనాలన్నీ మౌర్య సామ్రాజ్య చరిత్రకు విలువైన ఆధారాలు. ఇవన్నీ అశోకుడి పాలనా విధానాలను, రాచరిక విధానాన్ని తెలియజేస్తాయి. అతడి కోరిక ప్రకారం, ఆజ్ఞానుసారం లిఖించబడినవైనందున వీటిని రాజశాసనాలుగా గుర్తించాలి. అశోకుడి వ్యక్తిత్వం, దయ, కరుణ, ఉదార స్వభావం ఈ శాసనాల ద్వారా మనకు సాక్షాత్కారమౌతాయి. అలాగే రుద్రదమనుడి జునాఘడ్ శాసనం రాజధర్మాలను, ప్రజాహిత చర్యలను,

పరిపాలనా విశేషాలను వివరిస్తుంది. అంతేగాక శాసనాలు వివిధ రాజ్యాలలోని ప్రాంతీయ విభాగాలను, పరిపాలనా వ్యవస్థలోని వివిధ ఉద్యోగాలను తెలియజేస్తాయి. కొంతమంది సామంతులకు వారి పదవీ చిహ్నంగా కొన్ని లాంఛనాలు ప్రసాదించబడేవి. మధ్య యుగం నాటి దక్కన్‌లో 'పంచమహాశబ్దాలు' అనేకమంది సామంతులకు ఇవ్వబడ్డాయి.

**2. ప్రశస్తి శాసనాలు (Eulogistic Inscriptions):** ప్రశస్తి శాసనాలలో రాజు జీవిత విశేషాలు, దిగ్విజయ యాత్రలు వర్ణించబడి ఉంటాయి. ఖారవేలుడి హాథిగుంఫా శాసనం, సముద్రగుప్తుడి అలహాబాద్ శాసనం, గౌతమీ బాలాశ్రీ నాసిక్ శాసనం, రెండవ పులకేశి ఐహోలు (Aihole) శాసనం ప్రశస్తి శాసనాల జాబితాలోకి వస్తాయి. కళింగ ఖారవేలుడి హాథిగుంఫా శాసనం స్వచ్ఛమైన ప్రశస్తి శాసనాల కోవలోకి వస్తుంది. ఇందులో ఖారవేలుడు సాధించిన ఘనత, విజయాలను కాలక్రమానుసారం వివరిస్తుంది. అలాగే సముద్రగుప్తుడి అలహాబాద్ శిలాశాసనం కూడా ఇదే కోవలోనిదే. సముద్రగుప్తుడి చరిత్రకు ఈ శాసనం ముఖ్య ఆధారం. హరిసేనుడుచే అశోకస్తంభ శాసనంపై బ్రాహ్మీలిపి, సంస్కృత భాషలో ఈ శాసనం చెక్కబడింది. గుప్తవంశ వృక్షం, శ్రీగుప్తుడు, ఘటోత్కచుడు, చంద్రగుప్తుడు, సముద్రగుప్తుడు మొదలగు నాలుగు తరాలను పేర్కొంటుంది. సముద్రగుప్తుడి ఎన్నిక విధానం, అతడి గుణగణాలు, విజయపరంపర అలహాబాద్ శాసనంలో వివరించబడింది. సముద్రగుప్తుడు ఓడించిన రాజుల పేర్ల జాబితా, ఆక్రమించిన ప్రదేశాలు ఇందులో పొందుపరచబడ్డాయి. సముద్రగుప్తుడి రెండు ఉత్తరదేశ దిగ్విజ యాత్రలు, దక్షిణదేశ దండయాత్ర, గణరాజ్యాలు, సరిహద్దు రాజ్యాలు అతని ఆధిపత్యాన్ని గుర్తించిన వివరాలు తెలుపబడ్డాయి. దక్షిణభారతదేశ యాత్రలో చెప్పబడిన ప్రదేశాల వలన, ఆ ప్రాంతంలో రాజకీయ ఐక్యత లోపించి, చిన్న చిన్న రాజ్యాలుగా విభజింపబడినట్లు తెలుస్తుంది.

దక్షిణ భారతదేశ ప్రధాన శాసనాలలో అత్యంత ప్రధానమైనది, బాదామీ చాళుక్యరాజు రెండవ పులకేశి ఐహోల్ (Aihole) శాసనం. ఈ శాసనం పులకేశి ఆస్థానకవి రవికీర్తిచే ఉత్కృష్టమైన సంస్కృత భాషలో క్రీ.శ. 634లో జారీ చేయబడింది. రెండవ పులకేశి వ్యక్తిత్వం, గుణగణాలు, యుద్ధాలు, విజయాలు ఇందులో వివరంగా చెప్పబడ్డాయి. చరిత్రకు, సంస్కృత భాషకు ఈ శాసనం ఎంతో ఉపయోగపడుతుంది. అంతేగాక పులకేశి, ఉత్తర భారతదేశ ప్రభువైన హర్షవర్థనుడిని ఓడించినట్లు కూడా ఈ శాసనం తెలియజేస్తుంది. ఇదే విషయాన్ని చైనా యాత్రికుడైన హ్యుయాన్ త్సాంగ్ సైతం నిర్ధారించడం జరిగింది. ఐహోల్ శాసనం ఆంధ్రుల చరిత్ర నిర్మాణంలో ఎంతో మూలాధారంగా ఉపయోగపడుతుంది. మలయా ద్వీపకల్పంలో చోళరాజు మొదటి రాజేంద్రుడు చేసిన నావిగా దిగ్విజయం అతడి శాసనాల వల్ల తెలుస్తుంది.

శాసనాలను సాధారణంగా ఆస్థాన కవుల చేత వ్రాయిస్తుంటారు. అందువల్ల వాటిని చరిత్ర రచనకు ఉపయోగించేటప్పుడు కడు జాగ్రత్త వహించాలి.

**3. అంకిత శాసనాలు** (Dedicative Insenirtions): వీటినే కృతజ్ఞతాపూర్వక లేక సమర్పిత శాసనాలుగా చెప్పవచ్చు. ఈ శాసనాలు భారీ సంఖ్యలో లభించాయి. అంకిత శాసనాలు దేవాలయాల నిర్మాణం, నిర్వహణ, ప్రతిష్ఠాపనల గురించి వివరిస్తాయి. సింధు త్రవ్వకాలలో లభించిన కొన్ని ఫలకలు అంకిత శాసనాలుగా గుర్తించారు. అలాగే పిప్రహ్వావేజ్ (Piprahwa Vage) శాసనం ఈ కోవకు చెందినదే. ఈ శాసనాన్ని బుద్ధుడుకి అంకితం చేసినట్లు అందులో పేర్కొనడం జరిగింది.హెలియోడోరస్‌కు చెందిన గరుడ స్థంభ శాసనం, స్కంద గుప్తుడి శాసనం కూడా అంకిత శాసనాలుగా చెప్పవచ్చు.

**4. స్మృతి శాసనాలు** (Commemorative Inscriptions): జనన మరణ విషయములు, ముఖ్యంగా పాలకులకు చెందిన అంశాలు తెలియజేసే శాసనాలే స్మృతి శాసనాలు. అశోక చక్రవర్తి రుమ్మిండై (Rumindai) శాసనం దీనికి చక్కటి ఉదాహరణ. ఇందులో బుద్ధుడు జన్మించిన పవిత్ర స్థలాలను అశోకుడు సందర్శించినట్లు

తెలుపబడింది. బౌద్ధమతాభిమానంతో ఆ మత పవిత్ర ప్రదేశాలను దర్శించి, అక్కడ పన్నుల శాతాన్ని అతడు తగ్గించినట్లు తెలుస్తుంది.

కళ్యాణి చాళుక్యులు, రాష్ట్రకూటులు, యాదవ రాజులు స్మృతి శాసనాలను విరివిగా వేయించినట్లు ఆధారాలు లభిస్తున్నాయి.

**5. దాన శాసనాలు** (Donative Inscriptions): మనకు లభించే శాసనాలలో ఎక్కువ భాగం దాన శాసనాలే. బ్రాహ్మణులకు, నిరుపేదలకు అన్నదానాలు, అలాగే దేవాలయాలకు ధూప దీప నైవేద్యాలకు విరాళాలివ్వడం మొదలైన అంశాలకు సంబంధించిన వివరాలను తెలియజేసే శాసనాలను దాన శాసనాలుగా భావిస్తారు. విద్యాలయాలకు సైతం అనేక దానాలిచ్చిన సందర్భాలెన్నో ఉన్నాయి. రాజులు కవులకు, పండితులకు, కళాకారులకు ఇచ్చిన దానాలను ఇవి తెలియజేస్తాయి.

**6. వాణిజ్య - వ్యాపార శాసనాలు** (Commercial inscriptions): ఈ రకానికి చెందిన శాసనాలను సింధు లోయ త్రవ్వకాలలో లభించిన ముద్రల పై (Seals) పై గమనించవచ్చు. వీటిలో కొన్ని విదేశాలతో సముద్ర వాణిజ్యాన్ని నిర్వహించే వర్తకులు ఉపయోగించినట్లుగా భావించబడుతుంది. ఆర్థికస్థోమతను పెంపొందించేందుకు పాలకులు క్రొత్త చెరువులను నిర్మించటం, పాత వాటికి మరమ్మత్తులు జరిపించడం చేసేవారు. రుద్రదాముడి జునాఘడ్ శాసనం సుదర్శన తటాకం చరిత్రను వివరిస్తుంది. ఈ తటాక నిర్మాణాన్ని చంద్రగుప్త మౌర్యుడు ప్రారంభించినట్లు అనంతరం అశోకుడు దానికి తూములను అమర్చినట్లు పేర్కొంటుంది. అలాగే సుదర్శన తటాకానికి తుఫానుల వల్ల ముప్పు ఏర్పడగా, శక క్షాత్రపరాజు రుద్రదాముడు మరమ్మత్తులు చేపట్టినట్లు తెలియపరుస్తుంది.

సేద్యానికి, మంచి నీటి సదుపాయం కల్పించడానికి కాకతీయులు, విజయనగర పాలకులు చెరువుల నిర్మాణాన్ని విస్తృతంగా చేపట్టినట్లు వారి శాసనాలు పేర్కొంటున్నాయి. కాకతీయ గణపతిదేవుడు, విజయనగర రాజు మొదటి దేవరాయలు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా మోటుపల్లిలో జారీ చేసిన శాసనాలు ఎగుమతి, దిగుమతులకు సంబంధించిన వివిధ రకాల సరుకుల పై వసూలు చేసిన సుంకాలను నిర్ధారించాయి. గణపతి శాసనం విదేశీ వర్తకులకు ఇచ్చిన 'అభయ శాసనం'గా అభివర్ణించబడింది.

**7. మంత్ర శాసనాలు** (Magical Inscriptions): హరప్పా ముద్రలు (Seals) మంత్ర శాసనాలకు ఉదాహరణగా భావించవచ్చు. సింధు త్రవ్వకాలలో లభించిన ముద్రలపై మేజికల్ ఫార్ములా ఉన్నట్లు తెలుస్తుంది.

**8. మత శాసనాలు** (Religious Inscriptions): మతపరమైన, నైతిక విలువలకు సంబంధించిన విషయాలను తెలిపే శాసనాలు మత శాసనాలు అశోకుడి శాసనాలలో అనేకం మత, నైతిక విషయాలకు చెందినవే. అశోకుడి ధర్మ శాసనాలు అతడి ధర్మసూత్రాలను వివరిస్తాయి. అశోకుడి ధర్మం, బౌద్ధ మతమేగాక, వ్యక్తి నడవడికను గూర్చి విస్తృతంగా వివరించడం వల్ల అది కొంత విశాలమైన స్వభావం కలదని భావించవచ్చు. బౌద్ధమత పవిత్ర స్థలాలను అశోకుడి సందర్శించాడు. అతడి ధర్మ శాసనాలు ప్రజలకు చదివి వినిపించేందుకు, వాటి వివరించడానికి ఉద్దేశింపబడ్డాయి. శుంగులు, శాతవాహనులు బ్రాహ్మణ మతం వైపు మొగ్గినప్పటికీ బౌద్ధమత పోషకులయ్యారు. శుంగుల కాలం నాటి బేస్ నగర్ శాసనం, నాగానికి నానా ఘాట్ శాసనం వాసుదేవ మత వ్యాప్తిని తెలియ జేస్తున్నాయి. అలాగే రెండో చంద్రగుప్తుడు మధుర స్తంభ సాసనం మధురలో వెలసిల్లిన మహేశ్వరులనబడే శైవశాఖ చరిత్రను పేర్కొంటుంది. అంతేగాక తంజావూరు, తిరుపతి వంటి పుణ్య క్షేత్రాలలో గల వందలాది శాసనాలు ఆయా దేవాలయాలకిచ్చిన వివిధ దానాలను నమోదు చేయడం జరిగింది. దేవాలయాలు వివిధ రకాలైన కార్యక్రమాల నిర్వహణకు భూదానాలు, ధనం, పశువులను స్వీకరిస్తాయి. దైవ

కైంకర్యాలకేగాక దేవాలయ సిబ్బందైన పూజారులు, సానులు, సంగీత విద్వాంసులు, వాయిద్యాల వారు, వివిధ వృత్తులు వారైన మేస్త్రీ, వడ్రంగి, కుమ్మరి వంటి వారికి సైతం ఆ దానాలలో వాటాలుండేవి.

కాకతీయ మహారాణి రుద్రమదేవి మల్కాపుర శాసనం శైవమతానికి సంబంధించి, గోళకీ మఠం నిర్వహించిన అనేక ప్రజాహిత పనులను తెలియజేయడంతో దానికి ఎంతో ప్రాధాన్యం ఏర్పడింది.

9. **విదేశీ శాసనాలు (Foreign Inscriptions):** భారతదేశం వెలుపల లభించిన శాసనాలు కూడా భారతదేశ చరిత్ర రచనకు ఆధారమవుతున్నాయి. ఆసియా మైనర్‌లోని భోగజ్ కోయ్ (Bhogaz - Koi) శాసనాలు ఆర్యుల వలసను సూచించే ముఖ్య ఆధారాలుగా చరిత్రకారులు పేర్కొన్నారు. అలాగే ఆగ్నేయాసియాలో లభించే శాసనాలు దూర ప్రాచ్య, మన దేశానికి మధ్య గల రాజకీయ, సాంస్కృతిక సంబంధాలను వివరిస్తున్నాయి.

పైన పేర్కొన్నవేగాక మన దేశంలోని దేవాలయాలలో లభ్యమయ్యే వేలకొలది శాసనాలు ప్రాంతీయ చరిత్ర రచనకు ప్రధాన ఆధారాలుగా ఉపయోగపడుతున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు.

మహ్మదీయ పాలనలో శాసనాల ప్రాముఖ్యం తగ్గుముఖంపట్టగా, ఆధునిక యుగ చరిత్రకు ఈ రకమైన ఆధారాలే లేవు.

**1.3.3 నాణేలు:** శాసనాల తరువాత నాణేలు భారతదేశ చరిత్రకు ముఖ్యమైన ఆధారాలు. నాణేల అధ్యయనాన్ని న్యూమిస్మోటిక్స్ (Numismatics) అంటారు. వస్తుమార్పిడి వ్యవస్థ నుండి ద్రవ్య మారక వ్యవస్థలోకి గల పరిణామాన్ని నాణేలు సూచిస్తాయి. పూర్వం మానవుడు తన ఆర్థిక అవసరాల కోసం వస్తుమార్పిడి పద్ధతి పై ఆధారపడ్డాడు. దీనినే వస్తుమార్పిడి విధానం (Barter System) అని పిలుస్తారు. వేదకాలానికి చెందిన ఆర్యులు గోవును ప్రామాణిక సాధనంగా వాడడం జరిగింది. అయితే ఈ విధానం ఎంతో కాలం అమలు కాలేదు. ఆవు కంటే తక్కువ విలువ గల వస్తువులు కొనేటప్పుడు సమస్యలు ఎదురయ్యాయి. ఆ పరిస్థితులలో 'నిష్క' అనే బంగారు నాణేన్ని ఋగ్వేదకాలంలోను, 'నిష్క', 'శతమాన', 'కార్షపణ' నాణేలను మలివేద కాలంలోను వినియోగంలోకి తెచ్చారు. ఆనాడు వినిమయ సాధనాలుగా నాణేలు ఉద్దేశించినా చరిత్ర పునర్నిర్మాణానికి వాటి ఉపయోగం ఎంతో ఉంది.

బంగారం, వెండి, రాగి, పోటిన్ వంటి లోహాలతో తయారు చేయబడి, ఆయా కాలాల ఆర్థిక, ఇతర పరిస్థితులను నాణేలు తెలియజేస్తున్నాయి. ప్రారంభంలో నాణేలపై బొమ్మలు, వివిధ రకాల చిహ్నాలు ముద్రించబడి ఉన్నాయి. క్రమేణా నాణేల ముద్రణకు ప్రత్యేక టంకశాలలు ఏర్పాటయ్యాయి.

**నాణేల ప్రయోజనాలు:**

నాణేల ప్రయోజనాలకు క్రింది విధంగా వివరించవచ్చు.

ఎ) వివిధ కాలాలలో, వివిధ ప్రాంతాలలో పాలించిన రాజుల వివరాలను శాసనాల వల్ల తెలుసుకోవచ్చు.

బి) నాణేల ద్వారా లభించిన సమాచారాన్ని ఇతర ఆధారాలతో సరిపోల్చుకోవచ్చు.

సి) నాణేలు కాలక్రమానుసారమైన సమాచారాన్ని తెలియచేస్తాయి.

డి) వివిధ రాజులు విడుదల చేసిన నాణేలు, వారు సింహాసనం అధిష్టించిన కాలం, మరణ సమయముల వివరాలను ధృవపరుస్తాయి.

ఇ) నాణేలు లభించిన ప్రాంతం ఆధారంగా పాలకుల రాజ్య విస్తీర్ణం, సరిహద్దులు తెలుసుకోవచ్చు.

ఎఫ్) భారతదేసంలో లభించిన రోమన్ నాణేల వల్ల ఆ రాజ్యంతో గల విస్తృత వాణిజ్య సంబంధాలు తెలుస్తున్నాయి.

జి) నాణేల ఆధారంగా రాజుల వ్యక్తిత్వం, వినోదాలు, అలవాట్లు తెలియవస్తాయి.

హెచ్) నాణేల వల్లనే ఆనాటి కళానైపుణ్యం, సాంకేతికత అవగతమవుతుంది.

భారతదేశంలో నాణేల చెలామణి క్రీ.పూ. 6 లేక 5 శతాబ్దాల నుండి ప్రారంభమయ్యింది. ఆరంభంలో కేవలం గుర్తులు, ఆకారాలతో మాత్రమే ముద్రించబడ్డాయి. వాటిపై పాలకుల బొమ్మలు, అక్షరాలు ఉండేవి కావు. అయితే నాణేలపై ముద్రించే గుర్తులు కాలానుగుణంగా మార్పు చెందుతూ వచ్చాయి. దేశపు వివిధ ప్రాంతాలలో జరిగిన త్రవ్వకాలలో వేలకొద్దీ నాణేలు రాశులు రాశులుగా లభించాయి. భారత రాజకీయ చరిత్రలో ఎన్నో ఘటనలకు అవి ముఖ్యమైన ఆధారాలయ్యాయి. తొలి దశలో ఉన్న నాణేలను విద్ధాంక నాణేలు (Punch - Marked Coins) అని గుర్తించారు.

భారతదేశంలో వేదకాలం నుండి నాణేలు వాడుకలో ఉన్నాయి. క్రీ.పూ. 2వ శతాబ్దం నుండి గ్రీక్ నాణేల ముద్రణా పద్ధతి భారతదేశ నాణేల తయారీ పై ప్రభావాన్ని కలిగి ఉంది. ముఖ్యంగా అలెగ్జాండర్ మన దేశం మీదకు దండెత్తి రావడంతో నాణేల ముద్రణా చరిత్రలో నూతన శకం ఆరంభమయింది. అప్పటి నుండి భారతీయ నాణేల ముద్రణా పద్ధతులు మెరుగయ్యాయి. ఇండో-బాక్ట్రియన్ల పాలనలో భారీ సంఖ్యలో నాణేల పంపిణీ జరిగింది. అత్యంత కళాత్మకంగా ఉన్న ఈ నాణేలు భారతదేశ నాణేల పై తిరుగులేని ప్రభావాన్ని చూపించాయి. ఇండో - గ్రీకుల నాణేల పై పాలకుల పేర్లు మరియు రాజుల ప్రతిమలు ముద్రించడం జరిగింది. ఈ నాణేల వల్లనే ఇండో-గ్రీక్‌కు చెందిన నలభై మంది పాలకులు వాయువ్య భారతదేశాన్ని పాలించారని తెలుస్తుంది. భారతీయ ఇతిహాసాలు కేవలం నాలుగు లేక ఐదు మందిని మాత్రమే పేర్కొన్నాయి. ఈ నాణేలే లేకపోతే ఇండో-గ్రీకు, శక-పార్థియాన్, కుషాన్ వంటి అనేక రాజ వంశాల విషయములు మనకు తెలిసే అవకాశమే ఉండేది కాదు.

ఇంచుమించు భారతీయ రాజవంశాలన్నీ ప్రత్యేకమైన నాణేలను ముద్రించి వెలుగులోకి తెచ్చాయి. దక్షిణ భారతదేశంలో ఆంధ్ర శాతవాహనులు విద్ధాంక నాణేలను (Punch Marked Coins) జారీ చేశారు. గౌతమీపుత్ర శాతకర్ణి, నహపానుని నాణేలను పునర్ముద్రించడం జరిగింది. రోమన్ నాణేల పై హిందూ రాజ ముద్రికలు వేసి, తమ నాణేలుగా శాతవాహనులు చెలామణిలోకి తెచ్చారు. ఇక్ష్వాకులు సైతం శాతవాహన నాణేలనే అనుసరించడం జరిగింది. దక్షిణ భారతదేశంలో అసంఖ్యాకంగా లభించిన రోమన్ బంగారు నాణేలు నాటి విదేశీ వాణిజ్యంలో భారతదేశం సాధించిన లాభాలకు నిదర్శనం.

క్రీ.శ. మొదటి శతాబ్దంలో ఉత్తర భారతదేశంలో కుషాణులు మొదటిసారిగా బంగారు నాణేలను ముద్రించి విరివిగా చెలామణిలోకి తెచ్చారు. కుషాణ్ నాణాలు ఆ రాజులకు వివిధ మతాల పై గల ఆధరాభిమానాలను తెలుపుతున్నాయి. వారి నాణేల పై చిత్రించబడిన గ్రీక్, ఇరానియన్, హిందూ, బౌద్ధ మత దైవాలు వారి మత సామరస్యానికి నిదర్శనాలు. బంగారు నాణేలను విస్తారంగా జారీ చేయడం ఆనాటి సంపన్నతను వెల్లడిస్తుంది.

క్రీ.శ. 4వ శతాబ్దంలో గుప్తులు మెరుగైన పద్ధతులలో నాణేలను ముద్రించారు. వీరు అధిక సంఖ్యలో బంగారు నాణేలను పంపిణీ చెయ్యడం జరిగింది. వీరి ముద్రణలో కుషాణుల సాంప్రదాయం కనిపిస్తుంది. గుప్తుల నాణేలు పూర్తిగా భారతీయ సంస్కృతి, సాంప్రదాయలకు అనుగుణంగా రూపొందించడం జరిగింది. సింహాలు, పులులు, ఏనుగుల పై రాజులు సవారీ చేస్తున్నట్లుగా నాణేల పై చిత్రించిన ప్రతిమలు ఆయా రాజుల చరిత్రను వివరించి చెప్పడంలో అత్యంత కీలకపాత్ర వహిస్తున్నాయి. నాణేల పై చిత్రించిన ప్రతిమలు

ఆయా రాజుల చరిత్రను వివరించి చెప్పడంలో అత్యంత కీలకపాత్ర వహిస్తున్నాయి. సముద్రగుప్తుడు వీణ మీటుతున్నట్లు లభించిన నాణేలు ఆయనకు సంగీతంపట్ల ఉన్న మక్కువను తెలియజేస్తున్నాయి. అలహాబాద్ స్థంభ శాసనంలో సముద్రగుప్తుడు సంగీత శాస్త్ర ప్రవీణుడనే విషయం దీని ద్వారా రూఢి అవుతుంది. అలాగే మొదటి కుమారగుప్తుడు తన నాణేలను మయూర ప్రతిమతో జారీ చేయడం జరిగింది. కుమారగుప్తుడికి కుమారస్వామి, కార్తికేయుడు అనే దేవుడి పేర్లున్నాయి. కార్తికేయుని వాహనం మయూరం, ఆ కారణం చేత ఆ దేవుని వాహనాన్ని తన నాణేల పై ముద్రించి, తనకు ఆ దేవుని పై ఉన్న భక్తి ప్రపత్తులను చాటుకున్నాడు. గుప్తుల పాలనానంతరం లభించిన నాణేలు చారిత్రక సమాచారాన్ని అంతగా అందించలేకపోయాయి. అయితే సార్వభౌముడైన హర్షవర్ధనుడు, చాళుక్య, రాష్ట్రకూట, పాల వంశ రాజుల కాలంలోని నాణేలు గురించి అంత సమాచారం లేకపోవడం లేదా కొద్ది ప్రాధాన్యత మాత్రమే కలిగి ఉండటం ఆసక్తి కలిగించే విషయం.

మహ్మదీయ పాలకుల నాణేలు వారి చరిత్ర రచనకు అంత ఎక్కువగా ఉపకరించవు. ఢిల్లీ సుల్తానుల కాలం నాటి చరిత్రను, వివిధ రాజవంశాల చరిత్రను తెలియపరిచే పారశీక గ్రంథాలు పుష్కలంగా లభ్యమవుతున్నాయి. అయినప్పటికీ ఆయా సుల్తాన్‌ల పేర్లు, నాణేలను జారీ చేసిన కాలాన్ని మరియు అవి ఏ ముద్రణాలయంలో తయారీ చేసిందో తెలుసుకునేందుకు ఆధారాలవుతున్నాయి.

## 1.4 సారాంశం:

ప్రాచీన భారతదేశ చరిత్ర రచనకు అనేక ఆధారాలు లభ్యమవుతున్నాయి. వాటిని రెండు రకాలుగా విభజిస్తారు. 1. పురావస్తు ఆధారాలు, 2. వాఙ్మయాధారాలు. పురావస్తు ఆధారాలను తిరిగి నిర్మాణాలు, శాసనాలు, నాణేలుగా వర్గీకరించారు. ప్రాచీన నిర్మాణాలు సంబంధిత కాలం నాటి చరిత్రను వివరిస్తాయి. అలాగే శాసనాలు ఆనాటి రాజకీయ, ఆర్థిక, సామాజిక, మత, సాంస్కృతిక అంశాలను తెలియజేస్తాయి. సముద్రగుప్తుడి అలహాబాద్ శాసనం, ఖారవేలుడి హాథిగుంఫా శాసనం, రుద్రదమనుని జునాఘడ్ శాసనం, రెండో పులకేశి ఐహోల్ శాసనం చరిత్ర రచనకు ఎంతో దోహదపడుతున్నాయి. భారతదేశంలో లభించిన రోమన్ నాణేలు మన దేశానికి, రోమ్‌కు మధ్యనున్న వాణిజ్య సంబంధాలను వివరిస్తాయి.

## 1.5 నమూనా ప్రశ్నలు:

1. ప్రాచీన భారతదేశ చరిత్ర పునర్నిర్మాణానికి పురావస్తు ఆధారాల ప్రాధాన్యతను అంచనా వేయండి.
2. శాసనాలు భారతదేశ చరిత్ర రచనకు ఏ విధంగా దోహదపడుతున్నాయో తెలియజేయండి ?
3. చరిత్ర నిర్మాణానికి నాణేలు ఏ విధంగా సహాయపడుతున్నాయో వివరించండి.
4. చరిత్ర పునర్నిర్మాణంలో పురావస్తు శాస్త్రం పాత్ర ఎట్టిది?

## 1.6 ఉపయుక్త గ్రంథాలు:

1. Majumdar R.C. & Rulsakar (Ed.) : The Vedic Age, Bharatice Vidya Bhavan Series, Vol. I.
2. Nilakanta Sastri K.A. : A History of South India
3. Nilakanta Sastri K.A. : History of India - Vol. I
4. Sathianatha Aiycar R. : History of India - Vol. I
5. Smita V.A. : Oxford History of India

పాఠ్యభాగ రచయిత

డా॥ డి. వెంకటేశ్వర రెడ్డి

## పాఠం - 2

# ప్రాచీన భారతదేశ చరిత్ర ఆధారాలు - వాఙ్మయాధారాలు

### 2.0 లక్ష్యం:

భారతదేశ చరిత్ర పునర్నిర్మాణంలో వాఙ్మయాధారాల పాత్ర కీలకమైంది. భారతదేశ చరిత్ర రచనకు వాఙ్మయాధారాలు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో అధ్యయనం చేయడమే ఈ పాఠం లక్ష్యం.

### పాఠ్య నిర్మాణ క్రమం:


2.1 ఉపోద్ఘాతము

2.2 దేశీయ ఆధారాలు

2.3 మత ఆధారాలు

2.3.1 వైదిక మత సాహిత్యం

2.3.2 జైన మత సాహిత్యం

2.3.3 బౌద్ధ మత సాహిత్యం

2.4 మతేతర లేక లౌకిక ఆధారాలు

2.4.1 చారిత్రక ఆధారాలు

2.4.2 చారిత్రేతర ఆధారాలు

2.5 విదేశీ ఆధారాలు

2.5.1 గ్రీకు - రోమన్ రచనలు

2.5.2 చైనీయుల రచనలు

2.5.3 మహమ్మదీయ రచనలు

2.5.4 యూరోపియన్ రచనలు

2.6 ముగింపు

2.7 సారాంశము

2.8 మాదిరి ప్రశ్నలు

2.9 ఉపయుక్త గ్రంథములు


### 2.1 ఉపోద్ఘాతము:

చారిత్రక సమాచారాన్ని అందించడంలో సాహిత్యం పాత్ర ఎనలేనిది. మత సిద్ధాంతాలకు, ఆచారాలకు, తత్త్వానికి చెందిన రచనలు; శాస్త్ర సాహిత్యాన్ని, కాల్పనిక సాహిత్యాన్ని కలిపి సాహిత్యాధారాలుగా భావించవచ్చు.

భారతదేశ చరిత్ర పునర్నిర్మాణానికి లభ్యమయ్యే వాఙ్మయాధారాలను దేశీయ ఆధారాలు, విదేశీ ఆధారాలుగా విభజించవచ్చు.

## 2.2 దేశీయ ఆధారాలు:

గతాన్ని పునర్నిర్మించడంలో దేశీయ సాహిత్యం ఎంతో ఉపయోగపడుతుంది. వేద కాలం మొదలు విజయనగర కాలం వరకు ఉన్న సాహిత్యం రాజకీయ, ఆర్థిక, మత, సామాజిక, సాంస్కృతిక చరిత్రలకు ఎంతగానో దోహదపడుతుంది. దేశీయ ఆధారాలను తిరిగి మత ఆధారాలు, మతేతర ఆధారాలుగా వర్గీకరించడం జరిగింది.

## 2.3 మత ఆధారాలు:

ప్రాచీన భారతీయ సాహిత్యం ప్రధానంగా మతపరమైనది. మతపరమైన వాఙ్మయంలో వైదిక, బౌద్ధ, జైన వాఙ్మయములు చేరతాయి.

**2.3.1 వైదిక మత సాహిత్యం:** వైదిక వాఙ్మయంగా చెప్పబడ్డ వేదాలు, అరణ్యకాలు, బ్రాహ్మణాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురాణాలు అన్నింటినీ వైదిక సాహిత్యం అనవచ్చు. ఇవన్నీ సంస్కృత భాషలో వ్రాయబడ్డాయి. వేదాలు అపౌరుషేయాలని ప్రతీతి. ఈ రోజు మనకు లభ్యమవుతున్న వేద సాహిత్యం అతి స్వల్పమయ్యిందని భావిస్తున్నారు. వేదాలలోని కొన్ని భాగాలు ఆ తర్వాత కాలాల్లో చేసినవనే వాదనలున్నాయి. మనకందిన సాహిత్యం ఆధారంగానే ఆర్యుల భౌతిక, ఆధ్యాత్మిక చింతనను అర్థం చేసుకోవడానికి వీలవుతుంది.

వైదిక వాఙ్మయంలో అగ్రగణ్యాలు చతుర్వేదాలు. అవి ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదం. వేదాలలో ఋగ్వేదం అత్యంత ప్రాచీనమై, ఇతర వేదాలకు ఆధారమయ్యింది. ఋగ్వేదం ఆర్యుల రాజకీయ, ఆర్థిక, సాంఘీక, మత విశ్వాసాల ప్రథమ దశలను గురించి విశ్వసనీయమైన సమాచారాన్నందిస్తుంది. యజుర్వేదము, సామవేదము, అధర్వణ వేదాలు ఆర్యుల నాగరికత పరిణామంలోని వివిధ అంశాలను, అధికార విస్తరణ తెలుపుతాయి.

ప్రతి వేదంలోను సంహిత మూల విభాగము. సంహిత క్రమంలో బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు ఉంటాయి. ఈ నాలుగు విభాగాలు కలిసే వేదంగా ప్రసిద్ధము. వేదాలు శ్రుతులు, అపౌరుషేయాలని హిందువుల విశ్వాసం. వేద వాఙ్మయంలో స్మృతులు మరొక శాఖ. ఇవి తరతరాలుగా, సంప్రదాయ సిద్ధంగా మానవ విరచితాలయ్యాయని నమ్మకం. వీటిలో వేదాంగాలు, ఉపవేదాలు అనే రెండు తెగలున్నాయి. స్మృతులలోనివే ఇతిహాసాలైన రామాయణ, మహాభారతాలు. వాల్మీకి రామాయణంలో ఆనాటి భారతీయుల రాజనీతి, రాజ్య వ్యవస్థ, కుల వ్యవస్థ, సంఘ పద్ధతి వివరించబడింది. వేద వ్యాసుడి మహాభారతంలో ప్రాచీన భారతదేశంలోని వివిధ రాజ్యాలు, రాజ్యతంత్రం, నీతి నియమాలు వర్ణించబడ్డాయి. రామాయణం దక్షిణానికి ఆర్యుల విస్తరణను, మహాభారతం ఆర్య రాజ్యాలలో పరస్పరాధిపత్యం కోసం జరిగిన పోరాటాలను వివరిస్తాయి.

స్మృతి సాహిత్యంలోని అష్టాదశ పురాణాలు సైతం భారతదేశ చరిత్ర పునర్నిర్మాణానికి ఎంతో ఆధారభూతమయ్యాయి. ఇవి హిందూ మతంలో వేరువేరు శాఖలను గురించిన అంశాలను, సాంఘీక జీవనాన్ని వివరిస్తున్నాయి. పురాణాలలో మత సంబంధ విషయాలున్నప్పటికీ, ప్రాచీన భారతదేశంలోని వివిధ రాజ వంశాల వంశానుక్రమణిక (Chronology)లను అందిస్తూ చరిత్ర రచనకు ఎంతో సహాయకారిగా ఉంటున్నాయి. పద్దెనిమిది పురాణాలలో వాయు, మత్స్య, విష్ణు, బ్రహ్మాండ, భాగవత పురాణాలు అత్యంత విలువైనవి. విష్ణు పురాణం మౌర్యుల గురించి, మత్స్య పురాణం ఆంధ్ర శాతవాహనుల గురించి, వాయు పురాణం గుప్తుల గురించి వివరిస్తున్నాయి. గుప్త వంశ ఆవిర్భావంతో పురాణాలు పేర్కొనే వివరాలు పరి సమాప్తమవుతాయి. వేర్వేరు పురాణాలందించే వివరాలలో అనేక లోపాలున్నప్పటికీ, రాజకీయ చరిత్ర

నిర్మాణంలో వీటిపాత్ర ఏమాత్రం శంకింపదగింది కాదు. బౌద్ధ, జైన మత సాహిత్యం పురాణాల సమాచారాన్ని సరిదిద్దడంలో దోహదపడుతుంది.

**2.3.2 జైన మత సాహిత్యం:** జైన మతం బౌద్ధమతానికంటే ప్రాచీనమైనదని జైనుల విశ్వాసం. జైన సాహిత్యం తొలి రోజుల్లో అర్థమాగధి భాషలోను, అనంతరం సంస్కృతంలోను వ్రాయబడింది. జైనులు ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు తమ మత గ్రంథాలను ప్రారంభంలో ప్రాకృత భాషలో రచించడం జరిగింది. క్రీ.పూ. 600 నుండి క్రీ.శ. 100 వరకు రచించబడ్డ జైన సాహిత్యం చరిత్ర రచనకు అత్యంత విశ్వసనీయ సమాచారం. జైన మత ప్రామాణిక గ్రంథాలను 'అంగాలు'గా పిలుస్తారు, అవి పండెండు. ఈ ద్వాదశాంగాలను భద్ర బాహుడు సంకలనం చేయడం జరిగింది. వీటి ద్వారా జైన మత సిద్ధాంతాలు, వర్థమాన మహావీరుని బోధనలు, ఆ కాలం నాటి ఉత్తర భారతదేశంలోని రాజ్యాలు, రాకుమారులు పాలించిన వివరాలు తెలుసుకోవచ్చు. అలాగే భద్రబాహుని కల్ప సూత్రాలు, భగవత ఆవశ్యక సూత్రాలు ప్రాచీన భారతదేశ చరిత్ర రచనకు అత్యంత విలువైన ఆధారాలు.

**2.3.3 బౌద్ధ మత సాహిత్యం:** క్రీ.పూ. 6వ శతాబ్దంలో జరిగిన మత పరిస్థితుల కారణంగా భారతదేశంలో బౌద్ధ, జైన మతాలు ఆవిర్భవించడం జరిగింది.

బౌద్ధ మత సాహిత్యం క్రీ.పూ. 6వ శతాబ్దం నుండి క్రీ.పూ. 4వ శతాబ్దం వరకు చూడవచ్చు. దీనిలో తొలి సాహిత్యమంతా పాళీ భాషలో వ్రాయబడగా, క్రీ.పూ. 2వ శతాబ్దం నుండి సాహిత్యమంతా సంస్కృత భాషలో వ్రాయబడింది. బౌద్ధ మత స్థాపకుడు గౌతమ బుద్ధుడు. బౌద్ధ మత ప్రామాణిక గ్రంథాలలో 'త్రిపిటకాలు' ముఖ్యమైనవి. బౌద్ధమతావలంబకులు రచించిన పాళీ సాహిత్య గ్రంథాలలో వినయ పిటకం బౌద్ధ మత సంఘ నియమాల గురించి, సుత్త పిటకం బౌద్ధ సూక్తుల గురించి, అభిదమ్మ పిటకం తర్కం, వేదాంతాల గురించి పేర్కొంటూ మానవుని జీవన విధానంలో, ఆలోచనా సరళిలో చోటు చేసుకుంటున్న మార్పులను తెలియజేయడం జరిగింది. అదే విధంగా బౌద్ధ జాతక కథలు, దివ్యావదానం, మహావస్తు, మిళిందపన్హ, అంగుత్తరనికాయం, దీఘని కాయం, లంకావతార సూత్రం, మహాపరినిర్యాణం సూత్రం మొదలైన గ్రంథాలు చరిత్ర రచనకు ఎన్నో విధాల ఉపకరిస్తాయి. బుద్ధుని జీవిత విశేషాలతో 549 జాతక కథలు రూపొందించబడ్డాయి. ఇవి ప్రాచీన భారతదేశంలోని క్రీ.పూ. 6వ శతాబ్దం నాటి రాజకీయ, సాంఘీక, మత పరిస్థితులకు దర్పణం. అలాగే బాక్ట్రియన్ రాజు మినాండర్, బౌద్ధమతాచార్యుడుగా, నాగసేనునకు మధ్య జరిగిన మతపరమైన సంభాషణా సారాంశమైన మిళిందపన్హా గ్రంథం మౌర్య అశోకుడి పాలనానంతరం రాజకీయ, మత విషయాలను గూర్చి వివరిస్తుంది. అంతేగాక బౌద్ధమతాచార్యులైన అశ్వఘోషుని బుద్ధ చరిత్ర, సూత్రాలంకారం; ఆచార్య నాగార్జునుడి ప్రజ్ఞాపారమిత, సుహృల్లేఖ, వశుబంధుని మహా విభాష్య వంటి ప్రసిద్ధ బౌద్ధమత గ్రంథాలు ప్రాచీన భారతదేశ చరిత్ర రచనకు మిక్కిలి సహాయకారిగా ఉపయోగపడుతున్నాయి. మన దేశంలోనే కాక సింహళం, చైనా, టిబెట్ ప్రాంతాల్లో లభ్యమయ్యే బౌద్ధ మత సాహిత్యం కూడా మనకు ఎంతోచారిత్రక సమాచారాన్ని అందిస్తుంది. ఆ కోవకు చెందినవే సింహళ గ్రంథాలైన దీప వంశము, మహా వంశము. ఈ గ్రంథాలు ముఖ్యంగా మౌర్య, శుంగ వంశాలను చెందిన సమాచారాన్ని అందిస్తున్నాయి.

## 2.4 మతేతర లేక లౌకిక ఆధారాలు:

ప్రాచీన భారతదేశ చరిత్ర పునర్నిర్మాణానికి ఆధారాలైన మతేతర గ్రంథాలను చారిత్రక లేక రాజకీయ ఆధారాలని, చారిత్రేతం లేక సారస్వత ఆధారాలని రెండు రకాలుగా విభజించవచ్చు.

**2.4.1 చారిత్రక ఆధారాలు:** చారిత్రక ఆధారాలు ఎక్కువగా రాజుల జీవిత చరిత్రలను, వారి కాలంనాటి సాంఘీక, ఆర్థిక పరిస్థితులను వివరిస్తాయి. రాజకీయేతర విషయాలకు సంబంధించిన గ్రంథాలలో ముందుగా పేర్కొనవలసింది కౌటిల్యుని అర్థశాస్త్రం. క్రీ.పూ. 4వ శతాబ్దంలో రాయబడ్డ ఈ గ్రంథంలో రాజ్య వ్యవస్థను గురించి, రాజ్యంలోని ఏడు అంగాలను గురించి ఎంతో విపులంగా చర్చించడం జరిగింది. 19వ శతాబ్దం చివరన దీని ఇంగ్లీషు అనువాదం బయటకు రావడం వల్ల చరిత్రకు ఇది ఒక ప్రధానమైన ఆధారాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. అర్థశాస్త్రం మౌర్యుల, ఇతర రాజుల పాలనను వివరించే గ్రంథం. ఇందులో రాజు బాధ్యతలు, అధికారాల ప్రవర్తన నియమావళి, వ్యవసాయం, పరిశ్రమలు, పన్నుల విధానం, వివిధ రాజ్యాల మధ్య సంబంధాలు మొదలైన అనేక విషయాలను వివరించడం జరిగింది. క్రీ.శ. 4వ శతాబ్దం కామందక నీతిసారం అనే మరొక గ్రంథాన్ని ప్రధాన రాజనీతి శాస్త్ర గ్రంథాలలో ఒకటిగా చెప్పవచ్చు.

ప్రాచీన భారత దేశ రచనకు క్రీ.శ. 1150లో రచించబడ్డ కల్హణుని రాజ తరంగిణి ఒక చక్కని ఆధారం. ఇది సంస్కృత భాషలో రచించిన ఏకైక చారిత్రక గ్రంథం. ఆధునిక చరిత్రకారుల రచనా విధానాన్ని పోలిన రీతిలో కాశ్మీర్ దేశపు చరిత్రను ఇందులో వ్రాయడం జరిగింది. తనకు లభ్యమైన 11 స్థానిక రికార్డుల నుండి సమాచారాన్ని సేకరించి, దీన్ని రాజ శాసనాల్తో సరి చూసుకొనేవాడు. ఇట్టి విమర్శనాత్మక పరిశీలనా పద్ధతి పేర్కొనదగింది. ఆ కారణంగానే ఆర్.సి. మజుందార్ ప్రాచీన భారతదేశ చరిత్ర రచనకు లభ్యమయ్యే చారిత్రక గ్రంథంగా రాజతరంగిణి గ్రంథాన్ని పేర్కొన్నారు. గుజరాత్ చరిత్ర సైతం స్థానిక చరిత్ర రికార్డుల సహాయంతో పున్నర్నిర్మించబడింది. ఈ సందర్భంగా సోమేశ్వరుని రస్ మాల (Ras Mala) కీర్తి కౌముది (Kirti Kaumudi); అరి సింహుని సుక్రిత సంకీర్తన (Sukrite Samkirtana) పేర్కొనదగ్గ గ్రంథాలు.

కాల క్రమాణికలు, వంశాల వివరాలు పురాణ సాహిత్యంతోనే సమాప్తమౌతాయి. అనంతర గ్రంథాలేవీ ఇలాంటి సమాచారాన్ని అందించలేకపోయినప్పటికీ, రాజుల జీవిత చరిత్రలు అనేకం లభ్యమౌతున్నాయి. ఇవి ఆ మహారాజును ఆకాశానికెత్తినప్పటికీ వాటిలో చారిత్రక సమాచారాన్ని సులభంగానే గ్రహించవచ్చు. ఉదాహరణకు బాణబట్టు రచించిన హర్ష చరిత్ర ఒక ముఖ్యమైన చారిత్రక ఆధారం. దీనిలో పుష్యభూతి వంశస్థులైన హర్షవర్ధనుని చరిత్ర రాయబడింది. ఇటువంటి చారిత్రక ప్రాశస్తి గ్రంథాల కోవలోకి వచ్చేవే బిల్హనుని విక్రమాంక దేవ చరిత్ర, జయం గొండన్ రచించిన కళంగత్తుపర్పరణి, వాక్పతి రాసిన గౌడవాహో, చాంద్ బర్దాయ్ రచించిన పృథ్వీరాజ్ రాసో వంటివి.

**2.4.2 చారిత్రేతర ఆధారాలు:** చారిత్రేతర లేక సారస్వత ఆధారాలుగా గుర్తించబడిన పాణిని అష్టాధ్యాయి, పతంజలి మహాభాష్యము, గార్గి సంహిత మొదలైన వ్యాకరణ గ్రంథాలు ఎంతో విలువైన సమాచారాన్ని మనకు అందిస్తున్నాయి. అలాగే మను స్మృతి, యాజ్ఞవల్క్య స్మృతి, నారద స్మృతి లాంటి స్మృతి వాఙ్మయం సైతం ప్రభుత్వం, న్యాయ విధానాలను చర్చిస్తాయి. ఆనాటి ప్రాచీన కవులు, రాజులు, మతాచార్యుల రచనలు కూడా చరిత్ర రచనకు ఉపయుక్తంగా ఉన్నాయి. ఇందులో ముందుగా చెప్పుకోవలసినది హాలుని గాథా సప్తశతి. దీనినే ప్రాకృత భాషలో సత్తసాయి అని వ్యవహరించడం జరిగింది. దీనిలోని ఏడు వందల గాథలు జీవితంలో జరిగిన కొన్ని సంఘటనల సమాహారం. ఈ గ్రంథం క్రీ.శ. తొలి రోజుల్లో శాతవాహన పాలితమైన గ్రామీణ సమాజాన్ని గురించి వివరిస్తుంది. నాల్గవ శతాబ్దంలో కాళిదాసు రచించిన మాళవాగ్ని మిత్రం అనే నాటకం, శుంగ వంశ ప్రభువైన అగ్నిమిత్రుడు విదర్భను జయించినప్పుడు జరిగిన ఇతివృత్తం ఆధారంగా రాయబడింది. ఈ కాలానికే చెందిన విశాఖదత్తుడి ముద్రారాక్షసం, దేవీచంద్ర గుప్తం నాటకాలు గుప్తపాలకుల జీవన విషయములను వివరిస్తాయి. గుప్తుల కాలానికే చెందిన శూంద్రకుడు రాసిన మృచ్ఛ కటికం అప్పటి సమాజంలోని ధనికుల, ప్రభువుల, వేశ్యల ప్రవృత్తికి దర్పణం పడుతుంది. పల్లవ మహేంద్ర వర్మ రచించిన

'మత్త విలాస ప్రహసనం' పల్లవుల కాలంలోని మత, సామాజిక, పరిస్థితులను వివరించగా, హర్షుడు రాసిన రత్నావళి, నాగానందం, ప్రియదర్శక అనే మూడు రూపకాలు అప్పటి సమాజాన్ని గురించి కొంత సమాచారన్నందిస్తాయి. అదే విధంగా భాస, కాళిదాసాది మహాకవుల కావ్య నాటకాలు అనేక చారిత్రకాంశాలను వివరిస్తున్నాయి.

ద్రావిడ భాషలలో బహు పురాతనమైన వాజ్మయముంది. దక్షిణ భారతదేశ తొలి సాహిత్యాన్ని సంగం సాహిత్యంగా అభివర్ణిస్తారు. తమిళ భాషలో లిఖించబడి ఉన్న ఈ సాహిత్యం లౌకిక స్వభావం కలిగి ఉంది. తమిళ సంఘ సాహిత్యం క్రీ.పూ. 200 నుండి క్రీ.శ. 200 వరకు, దాక్షిణాత్యుల నౌకాయానాన్ని, వాణిజ్య, సాంఘీక మతాచారాలను ప్రతిబింబిస్తుంది. ఈ సాహిత్యంలో శిలప్పాధికారం, మణిమేఖలై ప్రధానమైనవి. సంగం సాహిత్యంలో పొందుపరచబడిన వివరాలు వాస్తవమైనవిగా విదేశీ యాత్రికుల రచనల ద్వారా రూఢిపరుస్తున్నాయి.

చరిత్ర రచనకు మరొక ముఖ్యమైన ఆధారాలు వీరగాథలు. ప్రాచీన భారతదేశచరిత్ర అధ్యయనానికి వీర గాథల ప్రయోజనాన్ని తక్కువగా అంచనా వేసేందుకు వీలులేదు. ప్రజానీకంలో మౌఖికంగా వ్యాప్తి చేసేందుకై కొన్ని చారిత్రక ఘటనలను వీర గాథలుగా మలచడం జరిగింది. పల్నాటి వీరచరిత్ర, కాటమరాజు కథలు ఈ కోవకు చెందినవే.

## 2.5 విదేశీ ఆధారాలు:

చరిత్ర రచనకు విదేశీ వాజ్మయం ఎంతో ఉపకరిస్తుంది. భారతదేశ భౌతిక సంపత్తిచేత, ఆధ్యాత్మిక చింతనచేత ఆకర్షితులైన విదేశీ యాత్రికులు, వర్తకులు ఎంతోమంది ప్రాచీన కాలం నుండి మన దేశాన్ని సందర్శించి, తాము విన్న వాటిని, కన్న వాటిని తమ రచనల ద్వారా గ్రంథస్తం చేశారు. ఇతర ఆధారాల ద్వారా లభ్యం కాని అనేక అమూల్య విషయాలు ఈ గ్రంథాల వల్ల తెలుస్తున్నాయి.

విదేశీ రచనలు కాలక్రమాన్ని తెలుసుకొనేందుకు ఎంతో ఉపకరిస్తున్నాయి. అంతేగాక ప్రాచీన కాలం నుండి భారతదేశానికి, ప్రపంచంలోని ఇతర దేశాలకు మధ్య ఉన్న పటిష్టమైన సంబంధాలను తెలియజేస్తున్నాయి. విదేశీయుల రచనలలో ఎలాంటి పక్షపాతానికి ఆస్కారం లేకపోవడంతో వీరి రచనలు మన దేశ చరిత్ర రచనకు ఎంతో విశ్వసనీయ ఆధారాలయ్యాయి. విదేశీ రచనల ద్వారా లభ్యమైన సమాచారాన్ని ప్రశంసిస్తూనే వాటికుండే పరిమితులను సైతం మనం గమనించాల్సి ఉంటుంది.

ఎ) అనేకమంది విదేశీయులకు మన ప్రజల భాష, ఆచార్య వ్యవహారాలు తెలియకపోవడం.

బి) భారతదేశంలో వారు ఎక్కువ సమయం సంచరించకపోవడం.

సి) కొంతమంది తాము చూచినవి కాకుండా ఆనోటా, ఈ నోటా విన్న వాటిని వ్రాయడం, ముఖ్యంగా క్రీ.పూ, 5వ శతాబ్దానికి చెందిన గ్రీకు రచయిత,చరిత్ర పితామహుడు హెరిడోటస్, భారతదేశాన్ని సందర్శించకుండానే మన దేశాన్ని గురించి వ్రాయడం.

డి) చైనా యాత్రికులకు బౌద్ధ మతం పై అపరిమితమైన విశ్వాసముండటం కారణంగా తమ రచనలన్నీ బౌద్ధమత కోణంలోనే కొనసాగించడం.

ఇ) భారతదేశాన్ని సందర్శించిన విదేశీయులు దేశంలోని లోపలి ప్రాంతాలకు వెళ్ళకపోవడం.

విదేశీ రచనలను గ్రీకు - రోమన్ రచనలు, చైనీయుల రచనలు, అరబ్ రచనలుగా పేర్కొనవచ్చు.

**2.5.1 గ్రీకు - రోమన్ రచనలు:** భారతదేశాన్ని గురించి పశ్చిమ దేశాలకు మొదటిసారిగా తెలియజేసినవారు గ్రీకు - రోమన్ చరిత్రకారులైన హెరిడోటస్ (Heridotous), స్కైలాక్స్ (Scylax), టెసియస్ (Ctesias). హెరిడోటస్ తన గ్రంథం Histories లో వాయువ్య భారతదేశం పై గ్రీకుల దండయాత్రను వివరించాడు. అలెగ్జాండర్ సేనానులైన నిమార్కస్, ప్లూటర్చ్, కర్టియస్ వంటి వారి రచనలు అలెగ్జాండర్ దండయాత్రా కాలం నాటి భారతదేశాన్ని గురించి వివరిస్తున్నాయి.

గ్రీకు రచనయితలలో ముఖ్యమైనవాడు మెగస్తనీస్. గ్రీకు పాలకుడైన సెల్యుకస్ నికేటర్ రాయబారిగా చంద్రగుప్త మౌర్య ఆస్థానానికి రావడం జరిగింది. మెగస్తనీస్ రచించిన 'ఇండికా' ఒక చక్కని ఆధారం. దీని ద్వారా మౌర్యుల కాలం నాటి పాటలీపుత్ర నగరపాలన తెలుస్తుంది. దురదృష్టవశాత్తు మెగస్తనీస్ వ్రాసిన మూల రచనలు అందుబాటులో లేకుండాపోయాయి. అయినప్పటికీ అతడి రచనలు ప్రాచీన భారతదేశ చరిత్ర పునర్నిర్మాణానికి ముఖ్య ఆధారాలు. మెగస్తనీస్ వ్రాసిన విషయాలన్నీ ఆ తర్వాత జస్టిన్ స్ట్రాబో (Strabo), అరియన్ (Arrian), ఫ్లినీ (Fliny) సైతం ఉదహరించడం జరిగింది.

రోమ్, భారతదేశాల మధ్య జరిగిన వర్తకం గురించి క్రీ.శ. 1వ శతాబ్ది నాటి గ్రంథకర్త తెలియని 'పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ (Periplus of the Erithrian Sea)' సవివరంగా తెలుపుతుంది. ఎఱ్ఱ సముద్రం నుండి బయల్దేరి, భారతదేశ రేవు పట్టణాలను దర్శించిన ఒక అజ్ఞాన నావికుడు సముద్ర ప్రయాణాన్ని ఈ గ్రంథం వర్ణిస్తుంది. ఇందులో వివిధ ప్రాంతాల, రాజుల పేర్లు, ఒక్కొక్క స్థలంలో జరిగిన ఎగుమతి, దిగుమతులు, వివిధ పట్టణాలు మరియు వాణిజ్య కూడళ్ళ పేర్లు పేర్కొనబడ్డాయి. వీటి ఆధారంగానే భారతదేశానికి, రోమ్‌కు మధ్య గల వాణిజ్య సంబంధ స్వరూపం పునర్నిర్మింపబడింది. మన దేశంలోని తూర్పు రేవు పట్టణాలకు, ఆగ్నేయాసియాకు గల సంబంధం పై కూడా ఈ గ్రంథం దృష్టిని ప్రసరింపజేస్తుంది.

2వ శతాబ్ది మధ్య కాలం నాటి టాలమీ రచించిన జాగ్రఫీ (Geography) గ్రంథం భారతదేశంలోని వివిధ ప్రాంతాలను పేర్కొంటూ, వాటి రాజకీయ, వాణిజ్య ప్రాధాన్యతను తెలియజేస్తుంది. 'పెరిప్లస్'లోని అనేక విషయాలు జాగ్రఫీ ద్వారా దృవీకరించబడుతున్నాయి.

**2.5.2 చైనీయుల రచనలు:** చరిత్ర రచనకు గ్రీకు - రోమన్ ఆధారాల తర్వాత చెప్పుకోదగినవి చైనా యాత్రికుల రచనలు. చైనాలో బౌద్ధమతం వ్యాప్తి చెందినందు వల్ల ఆ దేశ యాత్రీకులు ఎంతో కుతూహలంతో బుద్ధుని జన్మభూమిని దర్శించేందుకు మన దేశానికి రావడం జరిగింది. వీరు మన దేశంలో సమకాలిక సాంఘీక, ఆర్థిక, మత, రాజకీయ పరిస్థితులను గ్రంథ రూపంలో వివరించారు. వీరిలో పాహియాన్, హ్యూయన్‌త్సాంగ్, ఇత్సింగ్ భారతదేశంలో ప్రయాణించి, ముఖ్యమైన బౌద్ధ స్థలాలను దర్శించి, వాటిని గూర్చి వ్రాశారు.

చైనా యాత్రికులలో మొదటివాడైన పాహియాన్ క్రీ.శ. 5వ శతాబ్దంలోను, మిగిలిన ఇరువురు క్రీ.శ. 7వ శతాబ్దంలోను భారతదేశానికి రావడం జరిగింది. పాహియాన్ క్రీ.శ. 399 - 414 సంవత్సరాల మధ్య భారతదేశాన్ని సందర్శించి, తన ప్రయాణ అనుభవాలను, ఆనాటి పరిస్థితులను 'ఫోకువో-కీ'లో పొందుపరిచాడు. అయితే తన సమకాలీకుడైన నాటి గుప్త చక్రవర్తి, రెండో చంద్రగుప్తుని పేరు ఉటంకించలేదు. కాని అతడు తన రచనల్లో గుప్తుల పరిపాలనా వ్యవస్థను ప్రశంసించి, గుప్తులు మత సామరస్యాన్ని పాటించారని, వారి కాలంలో బౌద్ధమతం వెల్లివిరిసిందని పేర్కొన్నాడు. యాత్రికులలో రాకుమారుడుగా బిరుదు గాంచిన హ్యూయాన్‌త్సాంగ్ క్రీ.శ. 639లో హర్షవర్ధనుడి కాలంలో భారతదేశం మొత్తాన్ని సందర్శించి, హర్షుడి ప్రాపకాన్ని పొందాడు. తన రచన 'సి-యు-కి (Si-yu-ki)' లో హర్షుడ్ని గురించి, సమకాలీన రాజుల గురించి, వాటి మత, సాంస్కృతిక పరిస్థితుల గురించి సవివరంగా పేర్కొన్నాడు. నలంద విశ్వవిద్యాలయంలో బౌద్ధమత అధ్యయనం కొనసాగించాడు. ఇత్సింగ్‌ను చైనా యాత్రికులలో చివరివాడిగా చెప్తారు. ఇతడు క్రీ.శ. 671-695 మధ్య భారతదేశాన్ని దర్శించి నాటి దేశ పరిస్థితులను వివరించాడు. విక్రమాదిత్య, నలంద విశ్వవిద్యాలయాలలో ఎంతో కాలం నివసించి, ఆయా విద్యా సంస్థల పతనాన్ని తన రచనల్లో తెలిపాడు.

టిబెట్ పండితుడు తారానాథ్ History of Buddhism గ్రంథం భారతదేశ చరిత్ర అధ్యయానికి ఎంతో ఉపయోగపడుతుంది. బౌద్ధ మత చరిత్రకు ఆ గ్రంథం ఎంతో విలువైన ఆధారం.

**2.5.3 మహ్మదీయుల రచనలు:** క్రీ.శ. 8వ శతాబ్దం నుండి పశ్చిమ, వాయువ్య భారతదేశం పై అరబ్బుల దండయాత్రలు ఆరంభమయ్యాయి. నాటి నుండి వాణిజ్య, రాజకీయ లక్ష్యాలతో మహ్మదీయులు భారతదేశానికి రాసాగారు. అప్పటి నుండి రచించబడిన వీరి రచనలు భారతదేశ చరిత్ర రచనకు ఉపయోగపడుతున్నాయి. అరబ్ రచయితలలో అబూజైద్, సులేమాన్‌లు ప్రథములు. సులేమాన్, తబారీ వంటి వారి రాతలు రాష్ట్రకూటుల కాలం నాటి అనేక వివరాలు తెలుపుతున్నాయి. తొలి మహ్మదీయ రచయితలలో మేటి ఆల్బెరూనీ (Alberuni). ఇతడు గజనీ మహమ్మద్ ఆస్థాన విద్వాంసుడు. గజనీతోపాటు క్రీ.శ. 1017లో భారతదేశానికి వచ్చాడు. 13 సం॥లు దేశంలో ఉన్నాడు. ఆల్బెరూనీ అరబ్బీ, సంస్కృత భాషలలో దిట్ట. అతడి రచన తారిఖ్-ఇ-హింద్ (Tahriq-i-Hind) క్రీ.శ. 10, 11 శతాబ్దంలో భారతదేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల సమాచారాన్నందిస్తుంది. కితాబ్ - ఉల్ - హింద్ (Quitab - ul - Hind) అతడి మరో అత్యంత విశ్వసనీయమైన రచన. సంస్కృత భాష పైన, హిందూ సామాజిక, మత సంప్రదాయాల పైన ఆల్బెరూనీకి మంచి పట్టు ఉండటంతో అతడి రచనలకు ప్రత్యేకమైన గుర్తింపు లభిస్తుంది. ఆల్బెరూనీ రచనలలో భారతదేశ శాస్త్రాలు, మత విషయాలు, సాంఘీక భావనల పై ఎంతో విలువైన సమాచారముంది.

అలాగే అల్ మసూదీ (850 A.D.) మిహరభోజుని పాలన క్రింద ఉన్న కనోజ్ రాజ్యంలో ప్రజా జీవితాన్ని వర్ణించటం జరిగింది. మధ్యయుగ మహ్మదీయ పాలనలోని చరిత్రకారుడైన మిన్హజుద్దీన్ రాసిన తబాకత్ - ఇ - నాసిరి (Tabakhat - i - Nasiri) ఢిల్లీ సుల్తాన్‌ల చరిత్ర రచనకు ఎంతో ఉపయుక్త గ్రంథం. అలాగే అల్లా ఉద్దీన్ ఖిల్జీ కాలం నాటి అమీర్‌ఖుస్రు రచించిన 'ఖజైన-ఉల్-ఫతూహ్' ఖిల్జీ దండయాత్రలకు ఆధారం. వీటితోపాటుగా జియా ఉద్దీన్ బరని విరచితమైన 'తారిఖ్ - ఇ - ఫిరోజ్‌షాహి' (Tahriq - i - Ferozshahi) ఫిరోజ్ షా తుగ్లక్ కాలానికి చెందిన రచన. అనంతర కాలానికి చెందిన ఫెరిస్టా రచించిన 'గుల్షాన్ - ఇ - ఇబ్రహీమి' (Gulshan - I - Ibrahimi) మరియు సయ్యద్ ఆలీ రచన బుర్హాన్ - ఇ - మాసిర్ (Bulhar - I - Masir) గ్రంథాలు బహమనీ, బీజాపూర్, అహ్మద్ నగర పాలకుల చరిత్రకు ఆధారాలు.

మొఘల్ కాలానికి చెందిన అనేక రచనలను మనం చరిత్ర రచనలో ఉపయోగించవచ్చు. జీవిత చరిత్రలతో పాటు మొఘలల స్వీయ చరిత్రలు కూడా ఆ కాలంలో రూపొందాయి. బాబర్ రచించిన తుజక్-ఇ-బాబరీ గొప్ప రచన. దీంతోపాటుగా తుజుక్-ఇ-జహంగీరీ, ఐనీ అక్బరీ, పాద్‌షా నామా వంటి రచనల ద్వారా ఆనాటి చరిత్రను, మొఘలుల పాలనా విషయాలను తెలుసుకోవచ్చు.

**2.5.4 యూరోపియన్ రచనలు:** మహ్మదీయ రచనలేగాక ఇటలీ, పోర్చుగీస్ వంటి ఐరోపా వారి రచనలు సైతం మధ్యయుగ భారతదేశ చరిత్ర రచనకు ఉపకరిస్తున్నాయి. యూరోపియన్ రచయితలలో ఇటలీ యాత్రీకుడైన మార్కోపోలో ప్రథముడు. ఇతడు క్రీ.శ. 1293లో దక్షిణ భారతదేశాన్ని దర్శించి, ముఖ్యమైన రేవు పట్టణాలను గూర్చి, వాటి వర్తక వ్యాపారాలను గురించి రాసాడు. కాకతీయ మహారాణి రుద్రమ దేవి కాలంలో ఆంధ్రదేశాన్ని సందర్శించి, ఆంధ్ర ప్రాంతంలోని వజ్రాలు, చేనేత పరిశ్రమలు మరియు పాండ్య సామ్రాజ్యంలోని ముత్యాల వర్తకాన్ని వర్ణించాడు. తన రచన 'ట్రావెల్స్' గ్రంథంలో దక్షిణ భారతదేశ సౌభాగ్యానికి, వింతలు, విశేషాలకు ఎంతో ఆధారం.

ఇటలీ యాత్రికులైన నికోలోకాంటి, పర్షియా రాయబారి అబ్దుల్ రజాక్, పోర్చుగీస్ యాత్రికులు డొమింగోపేస్, న్యూనిజ్ తమ రచనలలో దక్షిణ భారత విజయనగర సామ్రాజ్యా వైభవాన్ని వర్ణించడం జరిగింది. రాజధాని విజయనగరం, రాజమందిరం, రాజదర్బార్, ప్రజా జీవితం, సతీ సహగమన ఆచారం, వివిధ రకాల పండుగలు వారి గ్రంథాలలో సవివరంగా వర్ణించబడ్డాయి. వీరితోపాటుగా రష్యా వర్తకుడు అథానేషియన్ నికిటిన్, ఫ్రెంచి వర్తకులైన బెర్నియర్, టావెర్నియర్ రచనలు నాటి మనదేశ పరిస్థితులను వివరిస్తున్నాయి.

భారతదేశం ఆంగ్లేయుల వలసగా మారడంతో భారతదేశ చరిత్ర ఆధారాలలో పాశ్చాత్య విధానాలు చోటు చేసుకున్నాయి. బ్రిటీష్ పాలనా కాలానికి సంబంధించి ఎంతో సమాచారముంది. మన దేశంలో ఏర్పడిన విదేశీ స్థావరాల విషయాలు 'మినిట్స్ (Minutes)' రూపంలో మనకందుతున్నాయి. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి, భారతదేశంలోని ఆంగ్ల ప్రభుత్వానికి మధ్య జరిగి ఉత్తర ప్రత్యుత్తరాలు వివిధ ప్రాంతాలలోని ఆర్కైవ్స్ (Archieves)లో భద్రపరచడం జరిగింది. లండన్‌లోని ఇండియాఆఫీస్ లైబ్రరీ (Indian Office Library), ఫ్రాన్స్, స్పెయిన్, నెదర్లాండ్స్, పోర్చుగల్‌లోని ఆర్కైవ్స్‌లో లిఖిత పూర్వక ఆధారాలు విరివిగా లభిస్తాయి. అలాగే నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా (National Archieves of India) మరియు మద్రాస్ రికార్డ్స్ ఆఫీస్ (Madras Records Office)తో భారతదేశంలో ఆంగ్ల ప్రభుత్వ అధికార ప్రాభవం, క్షీణతకు సంబంధించి విలువైన సమాచారముంది.

19వ శతాబ్దం నుండి భారతదేశంలో పత్రికలు వెలువడటం ప్రారంభమవడంతో చరిత్ర ఆధారాల్లో నూతన ప్రక్రియ ఆరంభమయ్యింది. దేశభాషలు అభివృద్ధి చెంది వ్యవహార భాషలో సాహితీ రచనలు వెలువడ్డాయి. దీంతో చరిత్ర రచన సులభతరమయ్యింది.

## 2.6 ముగింపు:

పై విధంగా లభిస్తున్న అనేక రీతులైన ఆధారాలు, వైవిధ్యం గల భారతదేశ చరిత్రకు, సంస్కృతీ రచనలకు చరిత్రకారుడికి అమూల్యమవుతున్నాయి. చరిత్రకారుడు విమర్శనా దృష్టితో వీటన్నింటినీ పరిశీలించి, పరిశోధించి చరిత్ర రచన చేయవలసి ఉంటుంది.

## 2.7 సారాంశము:

భారతదేశ చరిత్ర రచనకు అనేక వాఙ్మయాధారాలు లభ్యమవుతున్నాయి. వాఙ్మయాధారాలను స్వదేశీ ఆధారాలని, విదేశీ ఆధారాలని విభజించవచ్చు. స్వదేశీ ఆధారాలను తిరిగి మత, మతేతర ఆధారాలుగా పేర్కొనవచ్చు. వేదసాహిత్యం, జైన బౌద్ధ మత సాహిత్యం, మత సాహిత్యం కోవలోకి వస్తాయి. చతుర్వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఇతిహాసాలైన రామాయణం, మహాభారతం చరిత్ర రచనకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. అలాగే బౌద్ధ, జైన సాహిత్యాలైన త్రిపీఠకములు, అంగాలు, ద్వీప వంశం, మహా వంశం మత సాహిత్యం క్రిందికి వస్తాయి. మతేతర గ్రంథాలలో కౌటిల్యుని అర్థశాస్త్రం, కల్హణుడి రాజ తరంగణి ముఖ్యమైనవి.

విదేశీ ఆధారాలలో గ్రీకు, రోమన్, చైనా, ఐరోపావాసుల ఆధారాలను ప్రముఖంగా పేర్కొనవచ్చు. ప్రాచీన భారతదేశ రచనకు గ్రీకు - రోమన్ రచనలైన మెగస్తనీస్ ఇండికా, పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ దోహదపడుతున్నాయి. అనంతర గుప్తుల కాలానికి హుయాన్‌త్సాంగ్, పాహియాన్, ఇత్సింగ్ రచనలు ఆధారం. మధ్యయుగ భారతదేశ చరిత్రకు ఆల్బెరూనీ రచనలు, మార్కోపోలో, రజాక్ వ్రాసిన గ్రంథాలు విలువైన ఆధారాలు.

## 2.8 నమూనా ప్రశ్నలు:

1. ప్రాచీన భారతదేశ చరిత్ర పునర్నిర్మాణంలో దేశీయ వాఙ్మయాధారాల పాత్రను పరిశీలించండి.

2. భారతదేశ చరిత్ర రచనకు తోడ్పడే విదేశీ ఆధారాలను విమర్శనాత్మకంగా వివరించండి.

3. భారతదేశ చరిత్ర రచనలో ఐరోపా వారి రచనలను పరిశీలించండి.

**సంక్షిప్త ప్రశ్నలు:**

1. చరిత్ర పునర్నిర్మాణానికి వేద వాజ్మయం ఎలా దోహదపడుతుంది?
2. పురాణాలు చరిత్ర పఠనానికి ఏ విధంగా ఆధారాలవుతున్నాయి?
3. చరిత్ర రచనలో చైనీయుల రచనల ప్రాధాన్యం తెలపండి.
4. చరిత్ర రచనలో గ్రీకు - రోమన్ రచనల ప్రాధాన్యం తెలపండి.

## 2.9 ఉపయుక్త గ్రంథాలు:


1. Bhandarkar R.G. - Early History of Deccan
2. Majundar R.C. & Pusakar A.D. (Ed) - The Vedic Age
3. Nilakantha Sastri K.A. - History of India
4. Rama Rao M. - Early History of Andhradesa
5. Satianatha Aiyar R. - History of India
6. Smitha V.A. - Oxford History of India



**పాఠ్యభాగ రచయిత**

**డా॥ డి. వెంకటేశ్వర రెడ్డి**

## యూనిట్ - 3

## పాఠం - 1

# మానవ పరిణామం వేటగాళ్ళు - సేకరణ దశ

### 1.0 లక్ష్యం:

ఈ భాగాన్ని అధ్యయనం చేయడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోవచ్చు.

1. తొలి మానవ ఆవిర్భావం పుట్టుక - మానవ పరిణామ క్రమాన్ని,
2. వేటగాళ్ళు - సేకరించే దశ గురించి,
3. తొలి మానవ జీవన విధానాన్ని,
4. ప్రాక్ చరిత్ర - చారిత్రక పూర్వ యుగం అనగానేమి? అనే విషయాలు తెలుసుకోవచ్చు.

### పాఠ్య నిర్మాణ క్రమం:


**1.1 పరిచయం**

**1.2 మనిషి పరిణామం (Evolution of Man)**

**1.3 తొలి మనిషి (Early Man)**

**1.4 ప్రాక్ చరిత్ర - చారిత్రక పూర్వ యుగం (Pre - Proto History)**

**1.5 వేటగాళ్ళు - సేకరించే దశ (Hunters - Gatherers)**

**1.6 సారాంశం**

**1.7 మాదిరి ప్రశ్నలు**

**1.8 ఉపయుక్త గ్రంథాలు**


### 1.1 పరిచయం:

కొన్ని బిలియన్ సంవత్సరాల క్రితం మన భూమి ముద్దలా చాలా వేడిగా ఉండేది. ఒక పెద్ద పేలుడు సంభవించడం వల్ల కణాలు, అణువులు, నక్షత్రాలు మరియు గెలాక్సీలు ఏర్పడ్డాయని, దీని నుండి భూమి ఉనికిలోకి వచ్చిందని శాస్త్రవేత్తలు నమ్ముతారు. కాలక్రమంలో విశ్వం విస్తరించింది మరియు ఉష్ణోగ్రత తగ్గింది. ఆ కాలంలో భూమి పై వాతావరణం లేదు. దీనిని 'బిగ్ బ్యాంగ్ థియరీ' అంటారు. ఈ సిద్ధాంతం విశ్వం యొక్క మూలం గురించి వివరించబడింది. ఇదంతా ఎలా జరిగిందనే పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. కెనడియన్ శాస్త్రవేత్తల ప్రకారం కాలక్రమంలో భారీ నక్షత్రం కూలిపోవడం వల్ల విశ్వం ఏర్పడింది. భూమి మరియు పాలపుంతలు, గెలాక్సీలు దాదాపు నాలుగు వందల యాభై బిలియన్ సంవత్సరాల క్రితం ఒక ప్రత్యేక గోళాన్ని ఏర్పరచుకున్నాయి. ఆ తర్వాత మరో ఇరవై బిలియన్ సంవత్సరాలపాటు మహా సముద్రాలలో సేంద్రీయ రసాయనాల కలయికతో జీవితం ఏర్పడింది. సేంద్రీయ రసాయనాల నుండి ఏక కణ జీవులు వచ్చాయి. వాటి నుండి జల జంతువులు వచ్చాయి.


వాటి నుండి నాలుగు అవయవాల జంతువులు వచ్చాయి, వాటి నుండి క్షీరదాలు వచ్చాయి, వాటి నుండి ప్రైమేట్లు (Primates) వచ్చాయి మరియు వాటి నుండి మానవులు వచ్చారు.

## 1.2 మనిషి పరిణామం (Evolution of Man):

భూమి వయస్సు సుమారు 4.5 బిలియన్ సంవత్సరాలు కాగా, 2,00,000 సంవత్సరాల క్రితం మాత్రమే ప్రాచీన మానవులు కనిపించారు. మానవ పరిణామం అనేది ఆధునిక మానవుల ఆవిర్భావానికి దారి తీసిన శరీర నిర్మాణ ప్రక్రియ, సాధారణ పూర్వీకుల నుండి మానవులు మరియు చింపాంజీల నుండి మొదటిసారి విడిపోయినప్పటి నుండి మానవ పరిణామం శరీర నిర్మాణ శాస్త్రం, అభివృద్ధి, శరీరధర్మ శాస్త్రం మరియు ప్రవర్తనపరంగా అనేక మార్పులకు గురైంది. ఈ మార్పులలో కాళ్ళపై నడవడం, మెదడు పరిమాణం పెరగడం, సుదీర్ఘమైన గర్భం, బాల్యం మరియు లైంగిక ద్విమార్పిజం తగ్గాయి. ఈ పరిణామం మొదట హెూమో ఎరెక్టస్‌లో సంభవించింది. అనేక ఇతర మార్పులు కూడా మానవ పరిణామంలో భాగంగా ఉన్నాయి. ఛార్లెస్ డార్విన్ (1809-1885), ఆంగ్ల సహజ శాస్త్రవేత్త 1859లో 'ఆరిజన్ ఆఫ్ స్పీసిస్' (Origin of Species) ప్రచురించారు. అన్ని రకాల జీవులు మరియు పరిణామం సహజ ఎంపిక ప్రక్రియ ఫిట్టెస్ట్ (Fittest) మనుగడకు ఎలా దారి తీసిందో కూడా ఆయన వివరించారు. దీనిని 'డార్విన్ పరిణామ సిద్ధాంతం' అంటారు. ఛార్లెస్ లయెల్ (Charles Lyell's) యొక్క ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ (Principles of Geology) (1830 - 33) ద్వారా డార్విన్ ప్రభావితమైనాడు. ఇతడు భూమి ఉపరితలం పై గత మార్పులను వివరించాడు. థామస్ హెన్రీ హక్స్లీ (Thomas Henry Huxley's) ఎవిడెన్స్ టు మ్యాన్స్ ప్లేస్ ఇన్ నేచర్ (Evidence to Mans Place in Nature - 1863) ద్వారా డార్విన్ యొక్క పరిణామం ఆలోచనను మానవులకు విస్తరించింది. చివరికి భూమి పై మనుషులు ఎలా మరియు ఎప్పుడు కనిపించారు అనే దాని గురించి ప్రబలంగా ఉన్న ఆలోచనలను విప్లవాత్మకంగా పండితులు మార్చారు.

భూమి పై వివిధ రకాల క్షీరదాలు మరియు జంతువులు ఉన్నాయి. ఇది విభిన్న పరిణామం, వీటిని హెూమోలాగ్స్ అంటారు. జీవశాస్త్రపరంగా, జీవక్రియ సామర్థ్యంలో వ్యత్యాసాలతో విభిన్న సెల్యులార్ రూపాలు (Celluar Forms) ప్రారంభమయ్యాయి. ఉభయచరాలు, సరీసృపాలుగా అభివృద్ధి చెందాయి. ఇవి వివిధ ఆకారాలు మరియు పరిమాణాలలో ఉండేవి. భూమి పై అనేక మార్పుల తరువాత డ్రైయోపీథెకస్ (కోతి లాంటిది) మరియు రామపిథెకస్ (మ్యాన్ లైక్) అనే ప్రైమేట్స్ ఉనికిలోకి వచ్చాయి. వీటి ఆధారాలు కొన్ని ఇథియోపియా మరియు టాంజానియాలో కనుగొనబడ్డాయి. తూర్పు ఆఫ్రికాలో ప్రైమేట్స్ వంటి మనిషి నడిచాడు. వారు కేవలం నాలుగు అడుగుల ఎత్తు మాత్రమే ఉండేవారు. వీరు రాతి ఆయుధాలతో వేటాడారు. కానీ తప్పనిసరిగా పండ్లు తినేవారు. హెూమినిడ్ వంటి మొదటి మానవుడిని హెూమో హబిలిస్ (Homo Habilis) (చేతిని ఉపయోగించే మనిషి) అని పిలిచేవారు. ఇది కూబి ఫోరా (Koobi Fora - కెన్యా) మరియు ఓల్డువై జార్జ్ (టాంజానియా) వద్ద సుమారు రెండు మిలియన్ సంవత్సరాల క్రితం కనుగొనబడింది. తొలి రాతి ఉపకరణాలు (Earliest Stone Tools) 2.5 మిలియన్ సంవత్సరాల క్రితం ఇథియోపియాలోని హదర్ వద్ద కనుగొనబడింది. ఇక్కడ మానవుడి మెదడు సామర్థ్యం తక్కువగా ఉంది (650 - 800 cc) మరియు వారు మాంసం తినలేదు. హెూమో ఎరెక్టస్ దశలో మొదటగా మానవ శరీర రూపం అభివృద్ధి, వారికి పెద్ద మెదడు (900cc) ఉండేది. వీరు మాంసం తినేవారు. వీటి శిలాజాల ఆనవాళ్ళు 1851లో జావాలో కనుగొనబడ్డాయి. మానవుని తదుపరి దశ నియాండర్తల్. ఈ మానవులు తూర్పు మరియు మధ్య ఆసియాలో 1,00,000 - 40,000 B.C. సంవత్సరాల క్రితం నివసించారు. అక్కడ మెదడు సామర్థ్యం 1400 ccగా ఉండేది. వారు తమ శరీరాన్ని రక్షించుకోవడానికి దాపరికాలను ఉపయోగించారు. చనిపోయిన వారిని పాతిపెట్టేవారు. ఆధునిక మానవులు హెూమో సేపియన్స్ (Homo Sapiens) అంటే జ్ఞాన మనిషి లేదా తెలివైన వ్యక్తి వీరు ప్రైమేట్ యొక్క అత్యంత విస్తారమైన విస్తృత జాతికి చెందిన వారు, వీరికి పెద్ద మరియు క్లిష్టమన మెదడు కలిగి ఉండేవారు. సమాజంలో నివసిస్తూ ఇతరులతో సామాజిక పరస్పర చర్యలను నిర్వహిస్తారు. వీరికి అనేక రకాల సామాజిక నిబంధనలు మరియు ఆచారాలు ఉండేవి. కార్ల్ లిన్నేయస్ తన 'సిస్టమా నేచర్' పుస్తకంలో ఆధునిక మానవులందరూ హెూమో

సేపియన్స్ అనే జాతులుగా వర్గీకరించబడ్డారని పేర్కొన్నారు. మొదటి జీవన సమూహాలు ఏప్స్, గిబ్బన్స్ మరియు ఒరంగుటాన్స్ తరువాత గొరిల్లాస్ మరియు చింపాజీలు. కాలక్రమంలో మానవ పరిణామక్రమం అనేక పదనిర్మాణ అభివృద్ధి (Morphological), శారీరక (Physiological) మరియు ప్రవర్తనా మార్పుల (Behavioral Changes) ద్వారా జరిగింది.



**Stages in Human Evolution**

## 1.3 తొలి మనిషి (Early Man):


ప్లీస్టోసీన్ ప్రారంభంలో మనిషి భూమి పై కనిపించాడని అంటారు. భూవిజ్ఞాన శాస్త్రవేత్తలు భూమి చరిత్రను జీవరాశుల పరిణామానికి సంబంధించి నాలుగు యుగాలుగా విభజించారు. అవి:

1. ప్రాథమిక (పాలీజోయిక్) (Palaeozoic) యుగం
2. సెకండరీ (మెసోజాయిక్) (Mesozoic) యుగం
3. తృతీయ (Tertiary) యుగం
4. క్వాటర్నరీ (Quaternary) యుగం

తృతీయ మరియు క్వాటర్నరీ కలిసి క్షీరదాల (Mammals) యుగం అంటారు. ఇది సుమారు 100 మిలియన్ సంవత్సరాల క్రితం ప్రారంభమైంది. సెనోజాయిక్ ఏడు యుగాలుగా విభజించబడింది. వీటిలో చివరి రెండు ప్లీస్టోసీన్ మరియు హోలోసిన్. హోమినిడ్ పరిణామ కథకు ఇవి చాలా ముఖ్యమైనవి. ప్లీస్టోసీన్ దాదాపు 1.6 సంవత్సరాల క్రితం ప్రారంభమైంది మరియు హోలోసిన్ (మనం నివసించే ఇటీవలి కాలం) 10,000 B.C. సంవత్సరాల క్రితం ప్రారంభమైంది. క్రమంగా అనేక మార్పుల తరువాత, జాతులు మరియు ఉప జాతులు వాతావరణంలో ఉద్భవించాయి. కాలక్రమేణా ఈ ప్రక్రియ కానిస్ ఫెమిలిరిస్ (పెంపుడు కుక్క), కానిస్ లూపస్ (తోడేలు) మరియు కానిస్ ఆరియస్ (నక్క) వంటి ఒకే జాతికి చెందిన కొత్త జాతుల ఆవిర్భావం జరిగింది. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆధునిక మానవులలో చర్మం రంగు, ముఖ లక్షణాలు, జుట్టు రంగు మరియు శరీర

నిర్మాణం, ఎత్తు మొదలైన వాటిలో చాలా తేడాలు ఉన్నాయి. మనమందరం ఒకే రకమైన శరీర నిర్మాణపరంగా ఆధునిక మానవులైన హెూమో సేపియన్స్‌కు చెందిన వాళ్ళం. హెూమో సేపియన్ అనేది లాటిన్ పదం. దీని అర్థం "ఆలోచించే మనిషి". శరీర నిర్మాణపరంగా ఆధునిక మానవులను హెూమో సేపియన్స్ అని పిలుస్తారు. వీరు ఆఫ్రికాలో 1,95,000 B.C. మరియు 1,50,000 B.C. సంవత్సరాల క్రితం ఉద్భవించి మరియు ఖండాలు దాటి విభిన్న జాతులుగా అభివృద్ధి చెందారు. వీరు అన్ని ఇతర హెూమో జాతుల స్థానంలో ఉన్నారు.

ఆధునిక హెూమో సేపియన్స్ 75,000-10,000 B.C. సంవత్సరాల క్రితం మంచు యుగం (Ice Age)లో ఉద్భవించారు. భారతదేశంలో ప్రారంభ మానవ ఉనికిని శివాలిక్ పర్వతాల వద్ద దాదాపు 2,50,000 B.C. నాటి రాతి సాధనాల ఆధారంగా ప్లియోసీన్‌లో గుర్తించారు. దీనిని రామపిథెకస్ అని పిలుస్తారు. దీని ఆధారాలు బోరి (మహారాష్ట్ర)లో 1.4 మిలియన్ సంవత్సరాల క్రితం కొన్ని రాతి కళా ఖండాలు మరియు పాకిస్తాన్‌లోని రివత్‌లో ఒక కళాఖండాల సమూహం (1.9 మిలియన్ సంవత్సరాలు) పాలియోమాగ్నెటిక్ పద్ధతి ఆధారంగా కనుగొన్నారు.



**First Humans**

1982లో బయోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన అరుణ్ సోనాకియా హెూషంగాబాద్‌కు ఈశాన్యంగా 40 కి.మీ. దూరంలో ఉత్తర నర్మద ఒడ్డున మధ్య భారతదేశంలో హెూమినిడ్ శిలాజాలను కనుగొన్నారు. 1983 మరియు 1992 మధ్య, ఆంత్రోపోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మధ్య నర్మదా లోయలో మానవ శిలాజాలు మరియు సాధనాల కోసం త్రవ్వకాలు నిర్వహించారు. హెచ్.డి. సంకాలియా మరియు ఎస్.ఎన్. రాజగురు మహారాష్ట్రలోని పూణె జిల్లాలోని మూల ముతా నది ఒడ్డున ఆడ మరియు మగ హెూమో సేపియన్‌ల యొక్క రెండు మానవ దవడలను (Human Mandibles) కనుగొన్నారు. మధ్య ప్రదేశ్‌లోని భీంబెట్కా వద్ద ఒక గుహలో వి.ఎస్. వాకంకర్ కనుగొన్న మగవారి దవడ వయస్సు కూడా అదే విధంగా అనిశ్చితంగా ఉంది. సాధారణంగా, ప్రారంభ మానవుడు ఆఫ్రికా కంటే ఆలస్యంగా భారతదేశంలో స్థిరపడ్డాడు. పూర్వపు మనిషికి రాతి పనిముట్లు చేసే సామర్థ్యం ఉంది. ఇది చేతి పనులు, కళ మరియు సాధన తయారీ సంప్రదాయాలను అభివృద్ధి చేయడానికి సహాయపడుతుంది. మధ్యప్రదేశ్‌లోని భింబెట్కాలో మానవుల పూర్వ చారిత్రక గుహ చిత్రలేఖనాలకు సంబంధించిన కొన్ని ప్రారంభ ఆధారాలు ఉన్నాయి. మానవ స్థిరనివాసం ప్రారంభమైన తరువాత వ్యవసాయం, సామాజిక నిర్మాణం మరియు నాగరికత యొక్క అభివృద్ధి నెమ్మదిగా జరిగింది.

## 1.4 ప్రాక్ చరిత్ర - చారిత్రక పూర్వ యుగం (Pre - Proto History):

ఆధారాల మీద చరిత్ర ఆధారపడి ఉంటుంది. మూలాలు లేకుండా మనం చరిత్ర వ్రాయలేము. పూర్వ మరియు ప్రొటో చరిత్ర అనేది భౌతిక సంస్కృతిని ఉపయోగించి సామాజిక, సాంస్కృతిక మరియు చారిత్రక ప్రక్రియలను పునఃనిర్మిస్తుంది. పూర్వ చరిత్ర అంటే వ్రాతపూర్వక ఆధారాలు లేదా రికార్డులు లేదా పత్రాలు లేని కాలం. ఇది వ్రాతపూర్వక రికార్డులకు ముందు మానవులు ఎలా జీవించారనే దాని గురించి మరియు భారత ఉపఖండంలోని తొలి మానవ ఆవాసాల నమూనాలు ఎలా ఉన్నాయో తెలియజేస్తుంది. పూర్వ చరిత్ర అంటే రచన ఆవిష్కరణకు ముందు జరిగిన అన్ని సంఘటనలను తెలియచేస్తుంది. ఉదాహరణకు మూడు రాతి యుగ సంస్కృతులు పూర్వ చరిత్రకు చెందినవి. లెస్లీ కెన్నెడీ ప్రకారం సుమారు 2.5 మిలియన్ సంవత్సరాల క్రితం, మానవులు తమ జీవితాన్ని వ్రాత పూర్వక రికార్డులు లేకుండా భూమి పై నివసించారు. కానీ వారు ఇతర రకాల అవశేషాలు మరియు కళా ఖండాలను విడిచిపెట్టారు.

పురావస్తు ఆధారాల ద్వారా వేటగాడు, సమాజం, సంస్కృతి, పర్యావరణం, ఆర్థిక వ్యవస్థ, సెటిల్‌మెంట్ నమూనాలు మరియు ప్రారంభ మానవుల సామాజిక నిర్మాణాలతోపాటు కళ, ఆచారాలు మరియు మతం గురించి తెలుసు-కొంటున్నాము. కళా ఖండాలు, స్థావరాలు, స్మశానాలు, కుండలు, భవనాలు, ముద్రలు, నాణేలు, స్మారక చిహ్నాలు, గృహాలు, సాధనాలు, శాసనాలు, రాళ్ళు, ఎముకలు మరియు వివిధ పురాతన వస్తువులు, పెయింటింగ్‌లు మరియు కూర్పు వంటి పురావస్తు సామాగ్రి మొదలైనవి అన్ని పురావస్తు ఆధారాలే. పూర్వ చారిత్రక సంస్కృతులు పాలియోలిథిక్, మెసోలిథిక్ మరియు నియోలిథిక్ సంస్కృతుల కాలాన్ని 'రాతి యుగ సంస్కృతులు లేదా లిథిక్ సంస్కృతులు' అని పిలుస్తారు. ఈ కాలంలో మానవులు నాగరికతలో లేరు. అందుకే ఈ కాలపు అధ్యయనాన్ని పూర్వ చరిత్ర అంటారు.

H.D. Sankalia ఈ విధంగా నిర్వచించాడు. Pre history means the History of a Region, a country or a nation, people or race, before it took to or knew writing. This, unlike ordinary history, is not based on accounts of contemporary or later writers. Hence Pre History is also defines as an account of illiterate or pre-literate people". (H.D. Sankalia, The Pre History and Proto History and Pakistan, Poona, New Edition, 1974).

ప్రొటో హిస్టరీ అనేది పూర్వ చరిత్ర మరియు చరిత్ర మధ్య కాలాన్ని సూచిస్తుంది. దీనిని 'చారిత్రక సంధి యుగం' అంటారు. ఈ కాలంలో సంస్కృతి మరియు నాగరికత అభివృద్ధి చెందలేదు. సమాజంలో అక్షరాస్యత ఆగమనం మరియు చరిత్రకారులు ప్రారంభ మానవ చరిత్ర వ్రాయడం, మానవులు నాగరికతతో జీవించడం మరియు వారి సమాచారం వ్రాత పూర్వక రికార్డులలో ఉండటం జరిగింది. అనగా లిఖిత ఆధారాలు ఈ కాలంలో ఉన్నాయి. ఉదాహరణకు, సింధు నాగరికత మెసపటేమియా రచనలలో గుర్తించబడింది. అయితే హరప్పా లిపులు ఇంకా అర్థం చేసుకోబడలేదు. ఇది తొలి చరిత్రలో భాగంగా పరిగణించబడుతుంది. అదే విధంగా, వేద నాగరికత (1500-600 B.C.), నియోలిథిక్ మరియు చాల్కోలిథిక్ సంస్కృతులను కూడా పురావస్తు శాస్త్రవేత్తలు ప్రొటో హిస్టరీలో భాగంగా భావిస్తారు. ఇవి చారిత్రక గతాన్ని పునర్నిర్మించాయి.

## 1.5 వేటగాళ్ళు - సేకరించే దశ (Hunters - Gatherers):

మానవ ఉనికి అనేక చిక్కులను కలిగి ఉంది. ఎందుకంటే మనిషి ప్రకృతిలో జీవిస్తూ ఎల్లప్పుడూ ప్రకృతి పై ఆధారపడి ఉంటారు. పూర్వ చారిత్రక యుగంలో మానవులు తమ ఆహారాన్ని వేటాటం మరియు ప్రకృతి నుండి సేకరించడం మొదలైనవి చేసేవారు. మనకు తెలిసిన మానవులు ఆఫ్రికా నుండి వ్యాపించి ప్రపంచాన్ని అన్వేషించడం ప్రారంభించారు. 75,000 సంవత్సరాల క్రితమే మొట్టమొదటి ఆధునిక మానవులు భారతదేశంలోకి ప్రవేశించారని జన్యుపరమైన ఆధారాలు సూచిస్తున్నాయి. భారతదేశంలో శిలాయుగ మానవులు మొదట్లో మంచు యుగంలో నివసించారు. అది ఈ రోజు మనకు తెలిసిన దానికి భిన్నంగా ఉండేది. అప్పట్లో వాతావరణం చల్లగా ఉండేది. ఈ

ప్రాచీన మానవులు రాయి, ఎముకలు మరియు కలప పనిముట్లను వేటాడేందుకు మరియు ఆహారాన్ని సేకరించేందుకు ఉపయోగించారు. సంవత్సరం పొడవునా ప్రయాణించే సంచార సమాజాలలో నివసించేవారు.

పాలియోలిథిక్ మరియు మెసోలిథిక్ యుగాలు సామాజిక పరిణామం యొక్క వేట-సేకరణ దశను సూచిస్తాయి. వేటగాళ్ళు మరియు సేకరించేవారు సమూహాలుగా ఏర్పడి సహజ వనరులైన మూలాలు, కంద గడ్డలు, పండ్లు, తేనె మరియు నుడ్ మొదలైన వాటి నుండి ఆహారాన్ని సేకరించి, తినేవారు. ప్రాచీన మానవులు జంతువులు, పక్షులు మరియు చేపలను కూడా తినేవారు. ఇవి వారి జీవన పరిసర ప్రాంతాలలో అందుబాటులో ఉంటాయి. ఇవి మానవ అభివృద్ధి దశను చూచిస్తాయి. వేటగాళ్ళు సేకరణకు సంబంధించిన పూర్వ చారిత్రక సమాజాలు పురావస్తు అవశేషాల ఆధారంగా అధ్యయనం చేయబడతాయి. 'వేటగాడు' అనే పదంలోని 'వేట' భాగాన్ని పండితులు ఎక్కువగా నొక్కి చెప్పారని మరియు సేకరించేవారి భాగం నిర్లక్ష్యం చేయబడిందని ఇది సూచిస్తుంది.



**Hunter and Gatherers**

మానవ జీవితం ప్రారంభంలో మనిషి తన ఆహారాన్ని వేటలో సేకరించలేకపోయాడు. అతనికి సాగు, ఇంటి భవనం గురించి తెలీదు. మానవుడు వేట మరియు ఇతర అవసరాల కోసం ముక్కలు చేసిన రాతి పనిముట్లు (Chipped Stone Tools) మరియు తరిగిన గులకరాళ్ళు (Chopped Pebbles) ఉపయోగించారు. మానవ చరిత్రలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. సంస్కృతి, ఆవాసాలు, సామాజిక సంస్థలు, పర్యావరణం మరియు జీవిత పరిస్థితులు మొదలైన వాటిని అర్థం చేసుకోవాలి. మానవ శాస్త్రవేత్తలు మరియు ఎథ్నోగ్రాఫర్ల రచనలు వారు ఉపయోగించే సాధనాల ఆధారంగా వేట మరియు గత జీవితాన్ని, ఆహారం సేకరించే పద్ధతులను, జీవన సంఘాలను అధ్యయనం చేశారు. ప్రాచీన మానవుడు జంతువులను వేటాడి చంపాడు. తన మనగడ కోసం వివిధ రకాలైన రాతి పనిముట్లను తయారు చేశాడు. రాళ్ళ పై చిత్రాలు మరియు పెయింటిగ్స్ కూడా చారిత్రక పూర్వ సమాజాల ఆర్థిక వ్యవస్థ విభిన్న వైవిధ్యాల సంస్కృతి, సమాజం మరియు పర్యావరణం పై అవగాహన కల్పిస్తాయి.

పురావస్తు శాస్త్రవేత్తల ప్రకారం మానవ తొలినాళ్ళ జీవితం దాదాపు 5,00,000 క్రితం భారతదేశంలో ప్రారంభమైంది. ఒకరితో ఒకరు నోటితో ఉనికిలో జీవిస్తారని (Hand to Mouth) మరియు వారిలో చాలా మందికి నిద్రించడానికి చాట్ చేయడానికి, ఆటలు ఆడటానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి చాలా విశ్రాంతి సమయం ఉండేదని తెలుస్తున్నది. ఉపేందర్ సింగ్ అభిప్రాయంలో 'బ్యాండ్ సొసైటీ' అని పిలువబడే సామాజిక నిర్మాణంతో వ్యక్తులు నివసించే వారు ఇవి చిన్న సంఘాలు. సాధారణంగా ఇందులో 100 కంటే తక్కువ మంది ఉంటారు అని తెలిపారు. వీరు వేటాడే జంతువుల కాలానుగుణ లభ్యత మరియు వారు సేకరించిన మొక్కల ఆహారాన్ని బట్టి వారు సంచార జీవితం గడిపేవారు అని అర్థం చేసుకోవచ్చు. వీరే సంఘాలుగా కాలానుగుణంగా ఏర్పడ్డారు. వీరి గురించి తెలుసుకోవడానికి మానవ శాస్త్రము (Anthropology) మరియు పురావస్తు శాస్త్రము (Archealogy) తోడ్పడుతున్నాయి. మానవ శాస్త్రము మానవ జాతి పుట్టుపూర్వోత్తరాలను పురోగతిని అధ్యయనం చేసే శాస్త్రం.

పురావస్తు శాస్త్రము (Archealogy) ఆధారంగా ప్రజలు ప్రస్తుతం ఎలా జీవిస్తున్నారో, పూర్వం ఎలా జీవించేవారో వస్తు సముదాయాల (Artefacts) ద్వారా తెలుసుకోవచ్చు.

## 1.6 సారాంశం:

1. కొన్ని బిలియన్ సంవత్సరాల క్రితం మన భూమి ముద్దలా చాలా వేడిగా ఉండేది. ఒక పెద్ద పేలుడు సంభవించడం వల్ల కణాలు, అణువులు, నక్షత్రాలు మరియు గెలాక్సీలు ఏర్పడ్డాయని, దీని నుండి భూమి ఉనికిలోకి వచ్చిందని శాస్త్రవేత్తలు నమ్ముతారు.
2. జీవులన్నింటిలో మానవ జాతి ఉన్నతమైనది. అనేక మార్పులు తర్వాత హెూమోసేపియన్స్ మానవుడు జన్మించాడు. జీవశాస్త్రపరంగా, జీవక్రియ సామర్థ్యంలో వ్యత్యాసాలతో విభిన్న సెల్యులార్ రూపాలు భూమిపై ఉద్భవించాయి. కాలక్రమంలో కొత్త జాతులు, ఉప జాతులు ఉద్భవించాయి.
3. పూర్వ చరిత్ర అంటే వ్రాతపూర్వక ఆధారాలు లేదా రికార్డులు లేదా పత్రాలు లేని కాలం. చారిత్రక పూర్వ యుగంలో లిఖిత ఆధారాలు ఈ కాలంలో ఉన్నాయి.
4. వేటగాళ్ళు మరియు సేకరించేవారు సమూహాలుగా ఏర్పడి, సహజ వనరులైన మూలాలు, కందగడ్డలు, పండ్లు, తేనె మరియు సుడ్ మొదలైన వాటి నుండి ఆహారాన్ని సేకరించి తినేవారు. అది మానవుడు మొదట సంచార జీవి, తర్వాత స్థిర నివాసం ఏర్పరచుకున్నాడు.
5. ప్రాచీన మానవుడు జంతువులను వేటాడి చంపాడు. తన మనుగడ కోసం వివిధ రకాలైన రాతి పనిముట్లను తయారు చేశాడు. రాళ్ళ పై చిత్రాలు మరియు పెయింటిగ్స్ కూడా చారిత్రక పూర్వ సమాజాల ఆర్థిక వ్యవస్థ, విభిన్న వైవిధ్యాల సంస్కృతి, సమాజం మరియు పర్యావరణం పై అవగాహన కల్పిస్తాయి.

## 1.7 మాదిరి ప్రశ్నలు:

**ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

1. మనిషి పరిణామం ఏ విధంగా జరిగింది?
2. ప్రాక్ చరిత్ర - చారిత్రక పూర్వ యుగం అనగా నేమి?
3. వేటగాళ్ళు-సేకరించే దశ గురించి ఒక వ్యాసం వ్రాయండి.

## 1.8 ఉపయుక్త గ్రంథాలు:


1. Allchin, B & R : The Rise of Civilisation in India and Pakistan
2. D.K. Chakrabarti : India - An Archaeological History
3. H.D. Sankalia : Prehistory and Protohistory of India and Pakistan
4. Upinder Singh : A Histpry of Ancient and Medieval India (From Stone Age to 12th Century)



పాఠ్యభాగ రచయిత

డా॥ వి. రాజ్ మహమ్మద్

## పాఠం - 2

# పాత రాతి యుగం సంస్కృతి-కళ

**(Stone Age Cultures: Palaeolithic Culture and Art)**

### 2.0 లక్ష్యాలు:

ఈ భాగాన్ని అధ్యనం చేయడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోవచ్చు.

1. పాతరాతి యుగం సంస్కృతులు, లక్షణాలు గురించి తెలుసుకోవచ్చు.
2. దిగువ ప్రాచీన, మధ్య ప్రాచీన, ఎగువ ప్రాచీన శిలా యుగం-స్థావరాలు గురించి తెలుసుకోవచ్చు.
3. దిగువ ప్రాచీన, మధ్య ప్రాచీన, ఎగువ ప్రాచీన శిలా యుగం పరికరాలు, మార్పులు గురించి తెలుసుకోవచ్చు.
4. పాత రాతి యుగం-కళ గురించి తెలుసుకోవచ్చు.

### పాఠ్య నిర్మాణ క్రమం:


**2.1 పరిచయం**

**2.2 రాతి యుగం సంస్కృతులు** (Stone Age Cultures)

**2.3 పాత రాతి యుగం** (Palaeolithic Age)

**2.3.1 దిగువ ప్రాచీన శిలా యుగం** (Lower Palaeolithic Age)

**2.3.2 దిగువ ప్రాచీన శిలా యుగం-పరికరాలు** (Lower Palaeolithic-Tools)

**2.3.3 దిగువ ప్రాచీన శిలా యుగం-స్థావరాలు** (Lower Palaeolithic-Sites)

**2.3.4 మధ్య ప్రాచీన శిలా యుగం** (Middle Palaeolithic Age)

**2.3.5 ఎగువ ప్రాచీన శిలా యుగం** (Upper Palaeolithic Age)

**2.3.6 ఎగువ ప్రాచీన శిలా యుగం-స్థావరాలు** (Upper Palaeolithic Age-Sites)

**2.4 పాత రాతి యుగం-కళ** (Palaeolithic Art)

**2.5 సంగ్రహంగా**

**2.6 నమూనా ప్రశ్నలు**

**2.7 ఉపయుక్త గ్రంథాలు**


### 2.1 పరిచయం:

మానవ జాతి చరిత్రలో కాలం, యుగం, సమయం అనేది ఒక అధ్యయనం. ప్రాచీన మానవుడు రాతి పనిముట్లను తయారు చేసిన కాలాన్ని పాతరాతి యుగం అంటారు. దీన్ని మానవులు తొట్టతొలి రాతి పనిముట్లను తయారుచేసి ఉపయోగించిన కాలం అని పిలుస్తారు. ఈ పాతరాతియుగం కాలంలోనే మానవ జీవితంలోని సాంకేతిక పరిజ్ఞానంలోని 95%

శాతం రాతి పనిముట్లు వాడేవారు. వీరు మొక్కలను సేకరించడం, చేపలు పట్టడం, అడవి జంతువులను వేటాడటం ద్వారా జీవించారు. మానవజాతి క్రమంగా హెూమో జాతికి చెందిన హెూమో హ్యాబిలిస్ నుండి (సాధారణ రాతి పనిముట్లను ఉపయోగించిన ప్రజలు) ఆధునిక మానవులుగా అవతరించారు. పాతరాతి యుగంలో మానవులు తొలి కళాకృతులను రూపొందించడం, ఖననం, ఆచారం వంటి వాటిని పాటించేవారు. పాతరాతి యుగంలో వాతావరణం మొదట చల్లగా, తరవాత వెచ్చగా ఉండేది. పాత రాతి యుగ ప్రజలు వేట-సేకరణ పై ఆధార పడి జీవించారు. మానవులు మాంసం కోసం అడవి జంతువులను వేటాడేవారు. ఈ యుగంలో మానవ జనాభా సాంద్రత చాలా తక్కువగా ఉంది.

## 2.2 రాతి యుగం సంస్కృతులు (Stone Age Cultures):

రాతి పని ముట్లను వాడడం వల్ల శిలాయుగం అంటారు. రాతి యుగం సంస్కృతిని 'టూల్ మేకింగ్' ఆధారంగా క్రిస్టియన్ జుర్గెన్సెన్ థామ్సెన్ మూడు దశలుగా విభజించారు. 1. రాతి పనిముట్ల యుగం (Stone Age) 2. కాంస్య యుగం (Bronze Age) మరియు 3. ఇనుప యుగం (Iron Age). దీనిని మొదట 18 వ శతాబ్దం చివరలో మరియు 19 వ శతాబ్దం ప్రారంభంలో డానిష్ పండితులు P. F. సుహ్మ్ మరియు క్రిస్టియన్ జుర్గెన్సెన్ థామ్సెన్ ముందుకు తెచ్చారు. జాకబ్ వోర్సే (డానిష్ పండితుడు), రాతి యుగంలో మార్పులను గుర్తించాడు. 1863లో జాన్ లుబ్బాక్ (John Lubbock) రాతి యుగాన్ని పాలియోలిథిక్ మరియు నియోలిథిక్ అనే రెండు భాగాలుగా విభజించాడు. కొన్ని సంవత్సరాల తరువాత, ఎడ్వర్డ్ లార్టెట్ (Edouard Lartet) జంతు జాలంలో మార్పులు, సాధనాల తయారీ సంప్రదాయాలు మరియు రాతి యుగంలో జీవనాధార పద్ధతుల ఆధారంగా పాలియోలిథిక్‌ను (పాత రాతి యుగం) లోయర్, మిడిల్ మరియు అప్పర్ పాలియోలిథిక్‌గా విభజించాడు. లిపి లేని కాలానికి సమాచారం యొక్క ప్రధాన ఆధారం పురావస్తు త్రవ్వకాలు, వీటి వల్లనే ఆ కాలం నాటి చరిత్రను తెలుసుకోవచ్చును. రాబర్ట్ బ్రూస్ ఫుట్ (Robert Bruce Foote) పురావస్తు శాస్త్రవేత్త, భారతదేశంలో మొట్టమొదటి పాలియోలిథిక్ సాధనం పల్లవరంలో హ్యాండెక్స్ (Hand Axe) ను కనుగొన్నాడు.

భారతీయ రాతి యుగం భౌగోళిక వయస్సు (Geological Age), రకం (Type) మరియు రాతి పనిముట్లు (Stone Tools) మరియు జీవనాధార నమూనా (Subsistence Pattern) ఆధారంగా మూడు దశలుగా వర్గీకరించబడింది.

1. పాలియోలిథిక్ యుగం (Palaeolithic Age) (పాత రాతి యుగం)

2. మెసోలిథిక్ యుగం (Mesolithic Age) (మధ్య రాతి యుగం)

3. నియోలిథిక్ యుగం (Neolithic Age) (కొత్త రాతి యుగం)

## 2.3 పాత రాతి యుగం (Palaeolithic Age):


'పాలియోలిథిక్' అనే పదం గ్రీకు పదం 'పాలియో' అనే పదం నుండి వచ్చింది. పాలియో అంటే 'పాత' మరియు 'లిథిక్' అంటే 'రాయి' అని అర్థం, కాబట్టి దీనిని 'పాత రాతి యుగం' అని పిలుస్తారు. భారతదేశంలోని పాలియోలిథిక్ సంస్కృతి ప్లీస్టోసీన్ (Pleistocene) శకం లేదా మంచు యుగానికి చెందినది. ఈ కాలంలో భూమి మంచుతో కప్పబడి, వాతావరణం చాలా చల్లగా ఉండేది, మానవ లేదా మొక్కల జీవం మనుగడ సాగించలేదు. కానీ మంచు కరిగిన ఉష్ణమండల ప్రాంతంలో, మనుషుల తొలి ఆనవాళ్లు కనిపించాయి. పాత రాతి యుగ మానవుడు బహిరంగ ప్రదేశంలో, నదీ లోయలలో, మరియు రాతి గుహలలో నివసించాడు. వారు ఆహారాన్ని సేకరించేవారు, అడవి పండ్లు మరియు కూరగాయలను తినేవారు. వేటపై జీవించారు. ఇళ్ల నిర్మాణం, కుండలు మరియు వ్యవసాయం గురించి వీరికి తెలీదు. మానవులు పాలిష్ చేయని, చేతి గొడ్డలి, ఛాపర్లు, బ్లేడ్లు, బురిన్‌లు మరియు స్క్రాపర్‌లు వంటి కఠినమైన రాతి పనిముట్లను ఉపయోగించారు. ఇవి క్వార్ట్జైట్ (Quartzite) అనే గట్టి రాతితో తయారు చేయబడ్డాయి. భారత దేశం లో మొట్ట మొదటిసారిగా 1863 లో ప్రాచిన శిలా యుగ అవశేషాలను Robert Bruce Foot కనుగొన్నాడు. భారతదేశంలో పాలియోలిథిక్ యుగం లేదా పాత రాతి యుగం ప్రజలు ఉపయోగించే రాతి పనిముట్ల స్వభావం, వాతావరణ మార్పు మరియు టెక్నాలజీ ఆధారంగా మూడు దశలుగా విభజించబడింది.

1. దిగువ ప్రాచీన శిలా యుగం (Lower Palaeolithic)

2. మధ్య ప్రాచీన శిలా యుగం (Middle Palaeolithic)


3. ఎగువ ప్రాచీన శిలా యుగం (Upper Palaeolithic)

**2.3.1 దిగువ/పూర్వ ప్రాచీన శిలా యుగం (Lower Palaeolithic Age):** (రెండు మిలియన్ సంవత్సరాల నుండి 1, 00,000 B.C.) పాలియోలిథిక్ సంస్కృతులు ప్లీస్టోసీన్ (Pleistocene) భౌగోళిక యుగానికి చెందినవి. అయితే మెసోలిథిక్ మరియు నియోలిథిక్ సంస్కృతులు హెూలోసిన్ (Holocene) యుగానికి చెందినవి. భారత ఉపఖండంలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న పాలియోలిథిక్ ప్రజల జీవన విధానాలు వారి నిర్దిష్ట వాతావరణాలకు వారి అనుసరణలపై ఆధారపడి ఉన్నాయి. ఈ కాలంలో వాతావరణం తేమగా మారింది. పాత రాతి యుగం సంస్కృతి మంచు యుగంలో భాగంగా ఉంటుంది. పచ్చి మాంసం తినే వారు. మనిషి వేటగాడు మరియు సేకరించే వాడు, వారు సంచార జీవులు. అంటే స్థిరపడిన జీవితం లేదు. మనిషికి వ్యవసాయం మరియు సాగుపై ఎలాంటి అవగాహన లేదు. ప్రజలు వివిధ రకాల ఆవాసాలలో ఆహారం, నీరు మరియు రాతి వనరులకు దగ్గరగా నివసించారు. ఉదాహరణకు, నదులు లేదా ప్రవాహాల ఒడ్డున, గుహలు (Caves) మరియు రాతి ఆశ్రయాలలో (Rock Shelters) నివసించారు. పాలియోలిథిక్ టూల్స్ క్వార్ట్జైట్ లేదా ఇతర గట్టి రాళ్లతో తయారు చేసారు. వాటిలో చాపింగ్ టూల్స్ (Chopping Tools), చేతి గొడ్డలి (Hand Axe) మరియు క్లీవర్‌లు (Cleavers) ఉన్నాయి. వివిధ ప్రదేశాలలో వివిధ రకాల రాతి పనిముట్లు కనుగొనబడ్డాయి. ఉదాహరణకు, ఇటీవల కాలంలో, పట్వార్ పీఠభూమి (Patwar Plateau) మరియు సివాలిక్ (Siwalik)లో ముఖ్యమైన ఆధారాలు కనుగొనబడ్డాయి.




**Palaeolithic Sites in India**

**2.3.2 దిగువ ప్రాచీన శిలా యుగం-పరికరాలు (Lower Palaeolithic-Tools):** చరిత్ర పూర్వ మానవుల జీవితాలను అర్థం చేసుకోవడానికి రాతి పనిముట్లు ముఖ్యమైనవి. గండ శిలలతో వాడిన పని ముట్లు దొరికాయి. పరికరాలు మోటుగా ఉండేవి. చేతి గొడ్డళ్లు, రేకులు, గులకరాయి టూల్స్, ఛాపర్ మరియు చాపింగ్ టూల్స్, క్లీవర్లు మరియు అచ్యులియన్ (Acheulian) తరచుగా ఉపయోగిస్తారు. టూల్స్ కఠినమైనవి మరియు భారీగా ఉండేవి. పనిముట్ల తయారీకి సున్నపు రాయిని కూడా ఉపయోగించారు. ఇవి దిగువ పాలియోలిథిక్ కాలంతో సంబంధం కలిగి ఉంటాయి. స్టోన్ టూల్స్ ప్రధానంగా కత్తిరించడం, త్రవ్వడం మరియు తొక్కడం కోసం ఉపయోగించబడ్డాయి.




**Tools of Palaeolithic Period**

పండ్లు, బెర్రీలు, కాయలు, ఆకు కూరలు, పుట్టగొడుగులు మరియు విత్తనాలతో సహా హున్సి (Hunsgi valley) లోయలో పెరుగుతున్న 40 రకాల అడవి తినదగిన మొక్కలను డా. కె. పెద్దయ్య గుర్తించారు. ఇతను దిగువ పాలియోలిథిక్ సంస్కృతి యొక్క స్థిరత్వం మరియు జీవనాధార నమూనాలను అధ్యయనం చేశాడు. ఒక బ్రిటిష్ పురావస్తు బృందం జీలం బేసిన్‌లోని దినా మరియు జలాల్‌పూర్‌లోని బండరాళ్ల సమ్మేళనంలో మూడు చేతి గొడ్డళ్లతో సహా 15 కళాఖండాలను కనుగొంది. ఇది 7,00,000-5,00,000 B.C. సంవత్సరాల క్రితం పాలియో-మాగ్నెటిక్ (Palaeo-Magnetic Method) పద్ధతి ఆధారంగా కనుగొన్నారు. పాకిస్తాన్, గుర్హా సహన్ (Gurha Sahan) మరియు PS-57 లోని పట్వార్ ప్రాంతంలో కొన్ని రాతి కళాఖండాలు కనుగొనబడ్డాయి. సివాలిక్ కొండలలోని పిమ్మోర్ బెడ్, జమ్మూ మరియు హిమాచల్ సెక్షన్లలో రాతి పరికరాలు, జమ్మూ ప్రాంతంలోని ఉత్తర బాయిని (Uttarbaini) వద్ద ప్రారంభ పాలియోలిథిక్ టూల్స్ కనుగొనబడ్డాయి. ఉత్తరప్రదేశ్ లోని బేలాన్ లోయలో (Belan Valley), రాజస్థాన్‌లోని డిద్వాన (Didwana) ఎడారి ప్రాంతంలో దిగువ పాలియోలిథిక్ టూల్స్ కనుగొనబడ్డాయి. రెండవ హిమాలయ అంతర్ హిమానీ నదాలలో చేతి గొడ్డలి (Hand Axe) కనుగొనబడింది. భారతదేశంలో కనిపించే గొడ్డలి పశ్చిమ ఆసియా, యూరప్ మరియు ఆఫ్రికాతో సమానంగా ఉంటుంది. గులకరాయి (Pebble) నుండి తయారు చేసిన చేతి గొడ్డలి మరియు పెద్ద రేకుతో (Large Flake) చేసిన

క్లీవర్ (Cleavers)లు భారతదేశంలో ఉపయోగించారు. ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్ జిల్లాలోని బేలాన్ లోయ లోని జంతువులు మేకలు, గొర్రెలు దోపిడీకి గురైనట్లు చూపిస్తున్నాయి. ఏదేమైనా, పాలియోలిథిక్ దశలో మనిషి ఆహార సేకరణ పై జీవించాడు. ఆంధ్ర ప్రాంతంలో M. L. మూర్తి ఆంధ్రుల నేటి తెగల వేట-సేకరణ మీద దృష్టి పెట్టి అధ్యయనం చేసారు. ఇతను పండ్లు, బెర్రీలు, విత్తనాలు, దుంపలు, కాయలు, పప్పులు మరియు కూరగాయలతో సహా ఈ ప్రజలు ఉపయోగించే 80 తినదగిన అడవి మొక్కల జాబితాను తయారు చేశాడు.


**2.3.3. దిగువ ప్రాచీన శిలా యుగం-స్థావరాలు (Lower Palaeolithic-Sites):** దేశంలోని వివిధ ప్రాంతాల్లో అనేక దిగువ ప్రాచీన శిలా యుగం స్థావరాలు కనుగొనబడ్డాయి. ఉదాహరణకు, రాజస్థాన్‌లోని దిద్వానా, గుజరాత్‌లో హిరాన్ లోయ, మధ్యప్రదేశ్‌లో సన్ వ్యాలీ, మహారాష్ట్రలోని నివాస, కర్ణాటకలోని యెదుర్వాడి ప్రధాన స్థావరాలు. పురావస్తు శాస్త్రవేత్తలు యురేనియం/థోరియం మరియు థర్మో లూమినిసెన్స్ పద్ధతులను సంపూర్ణ తేదీలను గుర్తించడానికి ఉపయోగించారు. కాశ్మీర్‌లో అనేక ప్రదేశాలు మరియు రాజస్థాన్‌లోని థార్ ఎడారిలో సైట్‌లు కనుగొనబడ్డాయి. ఫ్యాక్టరీ సైట్లు సింధ్‌లో ఉన్నాయి, ఇక్కడ ఫ్లింట్ నోడ్యూల్స్ (flint nodules)తో కప్పబడిన సున్నపురాయి కొండలు (Limestone Hills) కనుగొనబడ్డాయి. Jerruk and Milestone 101 లో, దిగువ, మధ్య మరియు ఎగువ పాలియోలిథిక్‌కు చెందిన స్టోన్ టూల్స్ కనుగొనబడ్డాయి. ఎగువ సింధ్ ప్రాంతంలోని సుక్కూర్ మరియు రోహ్రి (Sukkur and Rohri Hills) కొండల వద్ద ఫ్యాక్టరీ సైట్లు కనుగొనబడ్డాయి. రాతి యుగం పరికరాలు తరచుగా ఆధునిక ఢిల్లీ నగరంలో కనిపిస్తాయి. నాలుగు దిగువ పాలియోలిథిక్ రాతి ఉపకరణాలు 1956 లో ఢిల్లీ రిడ్జ్ (Ridge)లో కనుగొనబడ్డాయి. 1983లో ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో అచేయులియన్ చేతి గొడ్డలి (Acheulian Hand Axe) కనుగొనబడింది. దక్షిణ ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాలలో దిగువ పాలియోలిథిక్ మరియు మధ్య రాతి యుగ 43 సైట్‌లను గుర్తించారు. నగరానికి దక్షిణాన ఉన్న బదర్‌పూర్ కొండలలోని అనంగ్‌పూర్ త్రవ్వకాలలో వేలాది ప్రారంభ మరియు చివరి అచ్యులియన్ టూల్స్‌తో (Acheulian Tools) పాటు యమునా నది యొక్క అనేక పాలియో-చానెల్స్ జాడలు కనుగొనబడ్డాయి. ఇది పెద్ద దిగువ పాలియోలిథిక్ నివాసం మరియు ఫ్యాక్టరీ సైట్ అని ఆధారాలు తెలుపుతున్నాయి. అచ్యులియన్ అనేది యూరోప్ పూర్వ సంస్కృతికి చెందిన పనిముట్టు.

రాజస్థాన్‌లో, దిగువ, మధ్య మరియు ఎగువ పాలియోలిథిక్ సాధనాలు కనుగొనబడ్డాయి. అజ్మీర్, లూనీ వ్యాలీ, దిద్వానా, మొగరా హిల్స్ (రాజస్థాన్), గుజరాత్ మరియు మహారాష్ట్ర లో ప్రారంభ పాలియోలిథిక్ మరియు మెసోలిథిక్ టూల్స్ కనుగొనబడ్డాయి. మధ్య భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో దామోహ్, రైసన్ (Damoh, Raisen) నర్మద, మరియు మహానది లోయలలో చరిత్రపూర్వ అవశేషాలు ఉన్నాయి. నర్మదా లోయలో క్వార్ట్జైట్ హ్యాండెక్స్ (Quartzite Handaxe) కనుగొన్నారు. డిటెర్రా, ప్యాటర్సన్ లు రాతి యుగం సాధనాల పై పరిశోధనలు చేశారు. నర్మదా లోయలో పెద్ద గొడ్డళ్లు, చీల్చే పనిముట్లు, రాతి పెచ్చులు కనుగొన్నారు. హాటీనోరా ప్రాంతంలో అస్థి పంజరం లభించింది. దీనిని Narmada Man (Homo-Erectus) అని అంటారు. సూవాన్ లోయలో కూడా అనేక టూల్స్ లభించాయి. ఆదామ్‌గఢ్ కొండ త్రవ్వకాలలో దిగువ మరియు మధ్యభాగంలోని పాలియోలిథిక్ సాధనాల క్రమాన్ని వెల్లడించింది. అయితే, మధ్యప్రదేశ్‌లోని రైసెన్ జిల్లాలోని భీంబెట్కాలో (MP) కనుగొనబడిన వందలాది రాక్ షెల్టర్‌లు 1,00,000 B.C. కి చెందినవి. రాక్ షెల్టర్‌లు మానవులకు కాలానుగుణ శిబిరాలుగా ఉండేవి. భింబెట్కా కొండపై ఇసుకరాయి మరియు క్వార్ట్‌జైట్ ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని బేలాన్ లోయ, చోటా నాగ్‌పూర్ పీఠభూమి, జార్ఖండ్‌లోని నదీ లోయలు, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా మరియు బీహార్ పరిసర ప్రాంతాలు రాతి యుగం సంస్కృతుల క్రమాన్ని వెల్లడించాయి. సంబల్‌పూర్ జిల్లాలోని దరి-డుంగ్రి (Dari-dungri) లో జరిపిన త్రవ్వకాలలో పెద్ద సంఖ్యలో దిగువ మరియు మధ్య పాలియోలిథిక్ టూల్స్ కనుగొనబడ్డాయి, అలాగే బుద్ధబాలన్ (Budhabalan) మరియు బ్రాహ్మణి (Brahmani) నదుల లోయల వెంబడి దిగువ పాలియోలిథిక్ టూల్స్ కనుగొనబడ్డాయి.

కర్ణాటకలోని మలప్రభ-ఘటప్రభ లోయలలో దిగువ మరియు ఎగువ శిలాజ శిలాయుత సాధనాలు గుర్తించబడ్డాయి. హన్స్గి టూల్స్ (Hunsgi Tools) సున్నపురాయి, ఇసుకరాయి, క్వార్ట్‌జైట్, డోలరైట్ మరియు చెర్ట్‌తో (Chert) సహా వివిధ

రకాల రాళ్లతో తయారు చేయబడ్డాయి. కర్ణాటకలోని గుల్బర్గా జిల్లా ఇసాంపూర్ రాతి పనిముట్ల తయారీ కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్టణం సముద్రతీర ప్రాంతంలో, నాగార్జునకొండ, మరియు Karampudiలో దిగువ పాలియోలిథిక్ సాధనాలు కనుగొనబడ్డాయి. గుంతకల్ (Anantapuram Dist, AP) లో కొయ్య దువ్వెన లభించింది. కేరళలోని పాల్‌ఘాట్ జిల్లాలో క్వార్ట్‌తో చేసిన ఒక వైపు పదును ఉన్న రాతి చేధకం (Choppers) మరియు స్క్రాపర్లు (Scrappers) కనుగొనబడ్డాయి. అత్తిరామపాక్కం ప్రదేశం 1863 లో కొర్తల్లయార్ నదీ పరీవాహక (Kortallayar river basin) ప్రాంతంలో Hand Axe కనుగొనబడింది, ఇది తమిళనాడులోని అత్యంత సంపన్నమైన పాలియోలిథిక్ ప్రదేశాలలో ఒకటి. అత్తిరామపాక్కం, మరియు గుడియం ముఖ్యమైనవి. మద్రాస్ లో కూడా Hand Axe చీల్చే పనిముట్లు కనుగొన్నారు, దీనిని 'Madras Industry' అంటారు. అందువల్ల ప్రాచీన మానవ అవశేషాలన్ని నది ఒడ్డున మరియు లోయల్లో కనిపిస్తాయి.

**2.3.4. మధ్య ప్రాచీన శిలా యుగం:** (Middle Palaeolithic Age) (100000 BCE - 40000 BCE) మధ్య ప్రాచీన శిలా యుగంలో ప్రధానంగా రేకులు/పెచ్చులు (Flakes) ఉపయోగించారు. Flakes నివాస (Maharastra) వద్ద లభించాయి. మొన తేలిన రాతి ముక్కలు (Blades), రంధ్రం చేసే పరికరాలు, Pointers, గికుడు రాళ్ళు (Scrapers) మరియు Borers కూడా ఉపయోగించారు. ఇవి చిన్నవి, తేలికైనవి మరియు సన్నగా ఉండేవి. ఇవి భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ ప్రదేశాలలో కనిపిస్తాయి. ఈ యుగంలో చేతి గొడ్డలి వాడకం తగ్గింది. నర్మదా, తుంగభద్ర నదికి దక్షిణాన మరియు ఇతర ప్రదేశాలలో పెద్ద సంఖ్యలో Borers, బ్లేడ్ వంటి సాధనాలు మరియు గులకరాళ్లు లభించాయి. దేశంలోని అనేక ప్రాంతాల్లో మధ్య పాలియోలిథిక్ టూల్స్ కనుగొనబడ్డాయి, రాజస్థాన్‌లోని దిద్వానా, గుజరాత్‌లోని హిరాన్ లోయ, వాయువ్య సరిహద్దు మరియు పట్వార్ పీఠభూమిలో మధ్య శిలాజ రాతి ఉపకరణాలు కనుగొనబడ్డాయి. పాకిస్తాన్‌లోని నార్త్-వెస్ట్ ఫ్రాంటియర్ ప్రావిన్స్‌లోని సంఘావో గుహలో (Sanghao Cave) ఎముకలతో పాటు, రాతి పనిముట్ల కనుగొనబడ్డాయి. అన్ని సాధనాలు క్వార్ట్‌తో తయారు చేయబడ్డాయి. వాటిలో చాలా రేకులు (Flakes) మరియు బురిన్‌లు (Burins) ఉన్నాయి.




**Middle Palaeolithic Tools**


రాజస్తాన్‌లోని థార్ ప్రాంతంలో, మధ్య పాలియోలిథిక్ వస్తు సముదాయాలు (Artefacts) సమృద్ధిగా వృక్ష సంపదను, ఎక్కువ ఉపరితల చల్లని నీటిని, తడి మరియు మరింత తేమతో కూడిన వాతావరణాన్ని సూచిస్తాయి. ఇక్కడే వివిధ ప్రాంతాల్లో చిన్న ఫ్యాక్టరీ సైట్లు మరియు క్యాంప్ సైట్లు కనుగొనబడ్డాయి. బుధ పుష్కర్ సరస్సు (Budha Pushkar Lake), లుని నది, అజ్మీర్ మరియు జైసల్మీర్ చుట్టూ పెద్ద సంఖ్యలో రాతి యుగం ప్రదేశాలు ఉన్నాయి. హొక్రా మరియు బరిధాని (Hokra and Baridhani)లో మధ్య రాతి యుగ Working floors కు సంబందించిన ఆధారాలు ఉన్నాయి. గుజరాత్ మైదానంలో మధ్య మరియు ఎగువ పాలియోలిథిక్ సాధనాలు (Tools) కనుగొనబడ్డాయి. ఈ కాలంలో రాతి పనిముట్ల తయారీలో క్రమంగా మార్పులు చోటు చేసుకున్నాయి. 'లెవలోయిస్ టెక్నిక్' (Levallois Technique)' తో చిన్న, తేలికైన ఫ్లేక్ టూల్స్ తయారు చేయడానికి ఉపయోగించారు, ఇది ఫ్లేక్ టూల్స్ తయారీకి ఒక అధునాతన మార్గం. దీనికి లెవలోయిస్ పెరెట్ (పారిస్) Levallois Perret (Paris) అనే పేరు పెట్టారు, ఈ టెక్నిక్ చరిత్ర పూర్వ రాతి పనిముట్ల పై మొదట గుర్తించపడింది. లెవాలోయిస్ ఫ్లేక్ యొక్క కోర్ ఒక తాబేలు షెల్ లాగా కనిపిస్తుంది, దీనిని కొన్నిసార్లు 'తాబేలు కోర్ (Tortoise Core)'' అని పిలుస్తారు. 'డిస్కోయిడ్ కోర్ టెక్నిక్' అని పిలువబడే మరొక టెక్నిక్ కూడా ఉంది, ఈ టెక్నిక్‌లో, రేకులు పెద్ద కోర్ లేదా ఫ్లేక్ చుట్టుకొలత నుండి కనీసం ఒక ఫ్లాట్ సైడ్‌తో స్కాలోప్ చేయబడతాయి. మిగిలిన కోర్ ఒక బెవెల్డ్ రిమ్ కలిగి ఉంది మరియు మధ్యలో ఫ్లాట్ గా ఉంటుంది. లెవలోయిస్ టెక్నిక్ ఒకేసారి ఒకే రేకును ఉత్పత్తి చేయడానికి ఉపయోగించబడుతుంది, అయితే డిస్కోయిడ్ కోర్ టెక్నిక్ అనేక రేకులను (Flakes) ఉత్పత్తి చేస్తుంది.

(Flakes are scalloped from the circumference of a large core or flake with at least one flat side. The remaining core has a bevelled rim and is flat in the centre. The Levallois technique can be used to produce only one flake at a time, while the discoid core technique can produce several flakes)

నెవాసా ప్రదేశం అనేక పరికరాలకు ప్రసిద్ధి చెందింది, ఇక్కడ భారతీయ పురావస్తుశాస్త్ర మార్గదర్శకుడు హెచ్.డి. సంకాలియా (Pioneer of Indian Archaeology) (1908-1989) మొట్టమొదటిగా అనేక రకాల స్క్రాపర్‌ల వంటి మధ్య పాలియోలిథిక్ కళాకృతులను కనుగొన్నారు. ఇవి అగట్, జాస్పర్ వంటి మృదువైన, మరియు చాల్సెడోనీ చక్కటి రేణువుతో తయారు చేయబడ్డాయి. పట్నే (తాపీ లోయ), కల్పి, బెంగాల్ మరియు గంగా మైదానంలో మానవ వృత్తి మరియు సాధనాలను (Human Occupation and Tools) కనుగొన్నారు. నెవాసా సమీపంలోని చిర్కి వద్ద ఒక శిలాజం మరియు ఫ్యాక్టరీ సైట్ ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి. అనేక సకశేరుకాల శిలాజాలు, ఏనుగు దంతాలు, ఏనుగు భుజం, ఈక్వస్ మోలార్లు మరియు బోవిడ్‌లు (Molars of Equus and Bovids) దక్షిణ యమునా నది ఒడ్డున కనుగొనబడ్డాయి. గులకరాళ్లు, పాయింట్లు, సైడ్ స్క్రాపర్లు, ఎండ్ స్క్రాపర్లు, పాయింట్లు మరియు బురిన్‌లు (రంధ్రాలు చేసేవి), ఎముక టూల్స్ కనుగొనబడ్డాయి. దక్షిణ భారతదేశంలో ఫ్లేక్ టూల్ పరిశ్రమ విశాఖ తీరంలో కనుగొనబడింది. రాతి పనిముట్లను తయారు చేయడానికి క్వార్ట్జైట్ మరియు చెర్ట్ ఉపయోగించబడ్డాయి. అనేక ప్రదేశాలలో లెవాలోయిస్ పద్ధతులు ఉపయోగించబడ్డాయి. మధ్య భారతదేశం, దక్కన్, రాజస్థాన్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక మరియు ఒరిస్సాలో మధ్య పాలియోలిథిక్ సాధనాలు కనుగొనబడ్డాయి. మధ్య పాలియోలిథిక్ కాలంలోని అతి ముఖ్యమైన ప్రదేశాలు భింబెట్కా, నెవాసా, పుష్కర్, ఎగువ సింధులోని రోహిరి కొండలు, నర్మదపై సామ్నాపూర్ మొదలైనవి.

**2.3.5. ఎగువ ప్రాచీన శిలా యుగం: (Upper Palaeolithic Age) (40,000 BC-10,000 BC)** ఎగువ ప్రాచీన శిలా యుగము మంచు యుగం యొక్క చివరి దశకు చెందినది. వాతావరణం తులనాత్మకంగా వెచ్చగా మరియు తక్కువ తేమగా మారింది. ఈ యుగంలో, హెూమో సేపియన్స్ ఆవిర్భావం కనిపించింది. ఈ యుగంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, M.P, U.P, దక్షిణ బీహార్ మరియు పరిసర ప్రాంతాల్లో బ్లేడ్లు మరియు బురిన్‌ల వాడకం కనుగొనబడింది. మానవులు రాక్ షెల్టర్లు మరియు గుహలలో నివసించారు. వీటిని మధ్యప్రదేశ్‌లోని భీంబెట్కాలో కనుగొన్నారు. గుజరాత్ మరియు దేశంలోని వివిధ ప్రాంతాల్లో పెద్ద రేకులు/పెచ్చులు (Large Flakes), బ్లేడ్లు, బురిన్‌లు మరియు స్క్రాపర్లు కనుగొన్నారు. సాధారణంగా, పాలియోలిథిక్ ప్రదేశాలు అనేక కొండలు మరియు నది లోయలలో కనిపిస్తాయి.


టూల్స్ మరియు టెక్నాలజీలో ఆవిష్కరణ ద్వారా కాలం గుర్తించబడింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో కనిపించే సూదులు (Needles), హార్పూన్స్ (Harpoons), సమాంతర వైపు బ్లేడ్లు, (Parallel-sided Blades), ఫిషింగ్ టూల్స్ (Fishing Tools) మరియు బురిన్ టూల్స్ (Burin Tools)తో సహా చాలా ఎముకలతో చేసిన పరికరాలు కనుగొన్నారు. పర్యావరణ మార్పుల కారణంగా, బురిన్‌లు మరియు చిన్న సాధనాల సంఖ్య పెరిగింది. ఉత్తర మరియు పశ్చిమ భారతదేశ వాతావరణం మరింత శుష్కంగా (Arid) మారినట్లు కనిపిస్తోంది. పాత సాధనాల స్థానంలో కొత్త రకాల పరికరాలు వచ్చాయి. రివత్, సంఘావో గుహ, సోన్ వ్యాలీ, రోహ్రీ హిల్స్ (సింధ్), కాశ్మీర్, మరియు కర్నూలు గుహలో మధ్య మరియు ఎగువ పాలియోలిథిక్ సాధనాలు మరియు పొయ్యిలు (Hearths), జంతువుల ఎముకలు (Animal Bones) మరియు ఖననం (Burials) వంటి ఆధారాలు లభించాయి. బుధ పుష్కర్ సరస్సు చుట్టూ మానవ నివాసాలు ఏర్పరచుకున్నారు. మధ్య భారతదేశంలో గుహలు మరియు (రాతి ఆశ్రయాలలో) శిలాచ్ఛాదనల్లో (Rock Shelters) ఎగువ పాలియోలిథిక్ నివాస స్థలాలు కనుగొనబడ్డాయి. వింధ్య పర్వతాల్లో చెర్ట్ నుండి తయారు చేసిన ఉపకరణాలు కనుగొనబడ్డాయి. బేలాన్ లోయలోని చోపాని మండో (Chopani Mando) లో ఎగువ పాలియోలిథిక్ నుండి నియోలిథిక్ యుగం వరకు సాంస్కృతిక క్రమం (Cultural Sequence) కనుగొన్నారు. బేలాన్ లోయలో కనుగొనబడిన జంతువుల ఎముకలలో అడవి పశువులు, గొర్రెలు మరియు మేకలు ఉన్నాయి. ఇది జంతువుల పెంపకం యొక్క ప్రారంభ దశను సూచిస్తుంది. జి. ఆర్. శర్మ మరియు జె. డి. క్లార్క్, పురావస్తు శాస్త్రవేత్తలు సోన్ నదికి సమీపంలో ఉన్న బాఘోర్ (Baghor) లో రాతి పనిముట్లు మరియు జీవనాధార కార్యకలాపాలు కనుగొన్నారు. నర్మదా లోయలో ఎగువ పాలియోలోథిక్ చెర్ట్ బ్లేడ్లు (Chert Blades) కనుగొనబడ్డాయి.




**Upper Palaeolithic Tools**

**2.3.6. ఎగువ ప్రాచీన శిలా యుగం-స్థావరాలు** (Upper Palaeolithic Age-Sites): భారత ఉపఖండంలో అనేక ఎగువ ప్రాచీన శిలాయుగ ప్రదేశాలు ఉన్నాయి. మధ్యప్రదేశ్ లోని భీంబెట్కా (భోపాల్ దక్షిణ)లో చేతి గొడ్డళ్లు Cleavers, బ్లేడ్లు, స్క్రాపర్లు మరియు కొన్ని బురిన్‌లు కనుగొనబడ్డాయి. పశ్చిమ బెంగాల్‌లోని వివిధ జిల్లాలలో ఎగువ పాలియోలిథిక్ సాధనాలు కనుగొనబడ్డాయి. బంగ్లాదేశ్‌లోని లాల్‌మాయి కొండల (Lalmai hills) లో మరియు పశ్చిమ త్రిపురలోని హౌరా మరియు ఖోవాయ్ నదీ (Haora and Khowai River) లోయలలో శిలాజ చెక్క (Fossil Wood) తో తయారు చేసిన బ్లేడ్లు, బురిన్‌లు, పాయింట్లు వంటి అనేక సాధనాలు కనుగొనబడ్డాయి. మయన్మార్‌లోని ఎగువ ఐరావదీ (Irawaddy) లోయలో కూడా ఇలాంటి సాధనాలు కనుగొనబడ్డాయి.

Tools of Paleolithic Era



Chopper Handaxe Cleaver

ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు మరియు ముచ్చట్ల చింతమను గవి (Muchchatla Chintamanu Gavi) గుహ ప్రదేశాలలో జంతువుల ఎముకలతో చేసిన సాధనాలు కనుగొనబడ్డాయి, ఇక్కడ దట్టమైన అడవులు మరియు ఎక్కువ తేమతో కూడిన పరిస్థితులు ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్ లోని చిత్తూరు జిల్లాలోని రేణిగుంట వద్ద ఒక గుహలో ఎగువ పాలియోలిథిక్ కళాఖండాలు (Artefacts) కూడా కనుగొనబడ్డాయి. ద్వీపకల్ప భారతదేశం యొక్క తూర్పు తీరం వెంబడి అనేక ప్రదేశాలలో ఈ దశ యొక్క రాతి పనిముట్లు కనుగొనబడ్డాయి. ఇతర ప్రదేశాలు చోటానాగ్పూర్ ప్రాంతం (Chhotanagpur Region) మరియు రాజమహల్ కొండలు (డామిన్ ప్రాంతం), బెలన్ వ్యాలీ, సోన్ వ్యాలీ, చోటా నాగపూర్ పీఠభూమి (బీహార్), రాజస్థాన్, గుజరత్, కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా మరియు ఆంధ్రప్రదేశ్ లోని తూర్పు కనుమలు మొదలైనవి.

## 2.4 పాత రాతి యుగం-కళ (Palaeolithic Art):

కళ యొక్క చరిత్ర పూర్వ శిలాయుగంలో ప్రారంభమైయింది. భారతదేశంలో, పాలియోలిథిక్ కళకు చాలా తక్కువ ఆధారాలు ఉన్నాయి. కాలక్రమేణా చాలా సాక్ష్యాలు నశించిపోవడమే దీనికి కారణం. పూర్వ చారిత్రక కళను వివరించడంలో కొన్ని సమస్యలు ఉన్నా, ఎన్నో చిత్రాలను ప్రపంచానికి అందించారు. రాళ్లపై పెయింటింగ్‌లు మరియు రాతి కళలో పెట్రోగ్లిఫ్‌లు (Petroglyphs) (Form of Rock Art) ఉన్నాయి. బేలాన్ లోయ (యుపి) లోని లోహాండ నాలా (Lohanda Nala) వద్ద ఎముకతో చెక్కిన వస్తువును అమ్మతల్లి బొమ్మ అని, మరికొందరు హార్పూన్‌గా గుర్తించారు. ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు గుహలో జంతువుల దంతాలు కనుగొనబడ్డాయి. భీంబెట్కాలో చాల్సెడోనీతో తయారు చేసిన వృత్తాకార డిస్క్ మరియు మైహార్ (అలహాబాద్) వద్ద మృదువైన ఇసుకరాయి కనుగొనబడింది. మహారాష్ట్రలోని పాట్నేలో ఉష్ణపక్షి గుడ్డు (ostrich eggshell) ముక్క కనుగొనబడింది. భారతదేశంలో అనేక సందర్భాలలో ఉష్ణపక్షి గుడ్డు యొక్క శకలాలు కనుగొనబడ్డాయి. 1860లలో ఉత్తరప్రదేశ్‌లోని బండా జిల్లాలోని కెన్ నదిలో మొదటి ఆవిష్కరణ జరిగింది. Artistic-cum-cultic activity ఆధారాలు భీంబెట్కాలోని కేవ్ III F-24లో కనుగొన్నారు. దీనిని 'ఆడిటోరియం గుహ' అని పిలుస్తారు. ఇది దిగువ మరియు మధ్య పాలియోలిథిక్ సరిహద్దుగా ఉంది.

అనేక ప్రదేశాలలో పూర్వ చారిత్రక కళ కనిపిస్తుంది. పాలియోలిథిక్ మరియు మెసోలిథిక్ యుగాల ప్రజలు పెయింటింగ్‌ను అభ్యసించారు. ఉదాహరణకు, మధ్యప్రదేశ్‌లోని భీంబెట్కాలో రాక్ పెయింటింగ్‌లు (Rock Paintings) మరియు రాక్ షెల్టర్‌లు

(Rock Shelters) [illegible] ఉన్నాయి. వేట మరియు సేకరణ (Hunter and Gatherer) సమాజానికి చెందిన తొలి చిత్ర ఆధారాలు తక్కువ ఉన్నాయి.

పాలియోలిథిక్ ప్రజలు రాతి, కొమ్మలు, గడ్డి, ఆకులు లేదా రెల్లుతో చేసిన ఆశ్రయాలలో నివసించారు. కొన్ని ప్రదేశాలు వివిధ రకాల నిర్దిష్ట ప్రాచీన మానవ కార్యకలాపాలను సూచిస్తాయి. ఉదాహరణకు భింబెట్కా మరియు హున్సిగి (Bhimbetka and Hunsgi) వంటి నివాస స్థలాలు శతాబ్దాలుగా నిరంతర మానవ జీవన విధానాన్ని తెలుపుతున్నాయి. పాలియోలిథిక్, మెసోలిథిక్ మరియు నియోలిథిక్ క్రమం యొక్క మూడు దశలు బేలాన్ లోయ (యు.పి.) మరియు నర్మద లోయ మధ్య భాగంలో కనుగొనబడ్డాయి. భీంబెట్కా (MP) పెయింటింగ్స్ v. s. వకాంకర్, యశోధర్ మఠ్ పాల్ (1974), మరియు ఎర్విన్ న్యూమాయర్ (1983) లు అధ్యయనం చేసారు. భీంబెట్కా 642 రాక్ షెల్టర్‌లు ఉన్నాయి, వాటిలో దాదాపు 400 పెయింటింగ్ చెక్కడాలు ఉన్నాయి. వారి పరిశోధన ఫలితాలు వల్ల ప్రాచీన మానవ జీవితాల్లోని అనేక అంశాలు వెలుగులోకి తెచ్చాయి.



**Pair of Hunters at Bhimbetka**

భీంబెట్కా, ఖార్వర్, జౌరా మరియు కతోటియా (MP), సుందర్‌గఢ్ మరియు సంబల్‌పూర్ (ఒడిశా), ఎజుతు గుహ (కేరళ) మొదలైన వాటితో పాటుగా భారతదేశంలో దాదాపు 150 వరకు రాతి కళా ప్రదేశాలు (Rock Art Sites) ఉన్నాయి. జావోరా (MP) లోని రాక్ షెల్టర్‌లో చాలా ఆసక్తికరమైన, నైరూప్య పెయింటింగ్ కనుగొనబడింది. మధ్యప్రదేశ్‌లోని ఖర్వార్, జావోరా, కాథోటియా మరియు లఖజోవర్ వంటి ఇతర ప్రదేశాలలో కూడా మెసోలిథిక్ పెయింటింగ్స్ కనుగొనబడ్డాయి. రాక్ ఆర్ట్ మనవ జీవితాలు మరియు సౌందర్య సున్నితత్వాల గురించి విలువైన సమాచారాన్ని అందిస్తుంది. పాలియోలిథిక్ మరియు మెసోలిథిక్ ప్రజలు వేట మరియు సేకరణ ద్వారా తమ ఆహారాన్ని పొందారు అని ఈ చిత్రాలు రుజువు చేస్తున్నాయి. ఏదేమైనా, కొన్ని మెసోలిథిక్ ప్రదేశాలలో కనిపించే జంతువుల ఎముకల వల్ల ఈ యుగంలో జంతువుల పెంపకం ప్రారంభమైనట్లు సూచిస్తున్నాయి.

## 2.5 సంగ్రహంగా:

1. భారతదేశంలో పాత రాతి యుగం ప్రజలు ఉపయోగించే రాతి పనిముట్ల స్వభావం, వాతావరణ మార్పు మరియు టెక్నాలజీ ఆధారంగా మూడు దశలుగా విభజించబడింది. 1. దిగువ పాలియోలిథిక్, 2. మధ్య పాలియోలిథిక్ 3. ఎగువ పాలియోలిథిక్ సంస్కృతులు.

2. పాత రాతి యుగ మానవుడు బహిరంగ ప్రదేశంలో నదీ లోయలలో మరియు రాతి గుహలలో నివసించాడు. వారు ఆహారాన్ని సేకరించేవారు. అడవి పండ్లు మరియు కూరగాయలను తినేవారు. వేటపై జీవించారు. ఇళ్ల నిర్మాణం, కుండలు

మరియు వ్యవసాయం గురించి వీరికి తెలీదు. మానవులు పాలిష్ చేయని, చేతి గొడ్డలి, ఛాపర్లు, బ్లేడ్లు, బురిన్‌లు మరియు స్క్రాపర్‌లు వంటి కఠినమైన రాతి పనిముట్లను ఉపయోగించారు.

3. దిగువ ప్రాచీన శిలా యుగంలో పరికరాలు గండ శిలలతో చేసిన చేతి గొడ్డళ్లు, రేకులు, గులకరాయి టూల్స్, ఛాపర్ మరియు చాపింగ్ టూల్స్, క్లీవర్లు మరియు అచ్యులియన్ (Acheulian) తరచుగా ఉపయోగించేవారు. పరికరాలు మోటుగా ఉండేవి.

4. ప్రాచీన మానవ అవశేషాలన్ని నది ఒడ్డున మరియు లోయల్లో కనిపిస్తాయి.

5. మధ్య ప్రాచీన శిలా యుగంలో ప్రధానంగా రేకులు/పెచ్చులు (Flakes) ఉపయోగించారు. మొన తేలిన రాతి ముక్కలు (Blades), రంధ్రం చేసే పరికరాలు, Pointers, గికుడు రాళ్ళు (Scrapers) మరియు Borers కూడా ఉపయోగించారు. ఇవి చిన్నవి, తేలికైనవి మరియు సన్నగా ఉండేవి. అన్ని సాధనాలు క్వార్ట్జ్‌తో తయారు చేయబడ్డాయి.

6. ఎగువ ప్రాచీన శిలాయుగములో సూదులు (Needles), హార్పూన్స్ (Harpoons), సమాంతర వైపు బ్లేడ్లు, (Parallel-sided Blades), ఫిషింగ్ టూల్స్ (Fishing Tools) మరియు బురిన్ టూల్స్ (Burin Tools) తో సహా చాలా ఎముకలతో చేసిన పరికరాలు కనుగొన్నారు.

7. మధ్యప్రదేశ్‌లోని భీంబెట్కాలో రాక్ పెయింటింగ్‌లు (Rock Paintings) మరియు రాక్ షెల్టర్‌లు (Rock Shelters) ఉన్నాయి. ఇక్కడ అనేక పక్షులు, జంతువుల పెయింటింగ్‌లు మానవ జీవన విధానాన్ని తెలుపుతున్నాయి. ఇవి కళకు నిదర్శనాలు.

## 2.6 నమూనా ప్రశ్నలు:

1. పాత రాతి యుగం సంస్కృతి లక్షణాలను వివరించండి.
2. ఎగువ ప్రాచీన శిలా యుగం-స్థావరాలు ఎక్కడున్నాయి, తెలపండి.
3. పాత రాతి యుగం-కళ (Art) గురించి ఒక వ్యాసం రాయండి.

## 2.7 ఉపయుక్త గ్రంధాలు:


1. Allchin, B & R : The Rise of Civilisation in India and Pakistan
2. D.K.Chakrabarti : India: An Archaeological History
3. H.D.Sankalia : An Introduction to Indian Archaeology
4. Rimila Thapar : History of India, Vol-I.
5. Upinder Singh : A History of Ancient and Medieval India (From Stone Age to 12th Century)



పాఠ్యభాగ రచయిత

డా॥ వి. రాజ్ మహమ్మద్

పాఠం - 3

# రాతి యుగ సంస్కృతులు : మధ్య రాతి యుగం సంస్కృతి - లక్షణాలు

## 3.0 లక్ష్యాలు:

ఈ భాగాన్ని అధ్యనం చేయడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోవచ్చు.

1. మధ్య రాతి యుగం అర్థ వివరణ మరియు ప్రాముఖ్యత.
2. మధ్య రాతి యుగం - పనిముట్లు ప్రదేశాలు
3. మధ్య రాతి యుగం - సంస్కృతి లక్షణాలు
4. మధ్య రాతి యుగం - కళ - చిత్రకళ

## పాఠ్య నిర్మాణ క్రమం:


**3.1 పరిచయం**

**3.2 మధ్య రాతి యుగం ప్రాముఖ్యత**

**3.3 మధ్య రాతి యుగం - పనిముట్లు కనుగొనటం**

**3.4 మధ్య రాతి యుగం - పనిముట్లు / పరికరాలు**

**3.5 మధ్య రాతి యుగం - సంస్కృతి లక్షణాలు**

**3.6 మధ్య రాతి యుగం - కళ - చిత్రకళ**

**3.7 సారాంశం**

**3.8 నమూనా ప్రశ్నలు**

**3.9 ఉపయుక్త గ్రంథాలు**


## 3.1 పరిచయం:

మీసో అంటే 'మధ్య', లిథిక్ అంటే రాతి అందుకే దీనిని మధ్య రాతి యుగం అని పిలుస్తారు. ఇది పాలియోలిథిక్ మరియు నియోలిథిక్ యుగం మధ్య పరివర్తన దశ. ఈ పరివర్తన కాలంలో అనేక పర్యావరణ మార్పులు జరిగాయి. ముఖ్యంగా వృక్షజాలం మరియు జంతుజాలం మానవులు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి తరలించేలా చేసింది. మెసోలిథిక్ మరియు నియోలిథిక్ దశలు రెండూ హెూలోసిన్ యుగానికి చెందినవి. ఈ కాలంలో ఉష్ణోగ్రత పెరగడం వల్ల వాతావరణం వెచ్చగా మారింది. దీని ఫలితంగా మంచు కరిగింది. 'మధ్య రాతి యుగం'లో మానవుడు మైక్రోలిత్స్ (Microliths) (సూక్ష్మ పరికరాలు) అని పిలిచే చాలా చిన్న సాధనాలను తయారు చేయడం మరియు ఉపయోగించడం ప్రారంభించారు.

## 3.2 మధ్య రాతి యుగం ప్రాముఖ్యత:

మెసోలిథిక్ లేదా మధ్య రాతి యుగం పురాతన శిలా యుగం కంటే చాలా తక్కువ కాలం. శ్రీలంక మరియు ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాలలో 30,000 సంవత్సరాల నుండి కొనసాగింది. భారతదేశం మరియు పశ్చిమాసియాలో కేవలం

10,000 సంవత్సరాలు మాత్రమే మెసోలిథిక్ కాలం ఉంది. ఈ యుగంలో సాంకేతిక హాల్‌మార్క్ గల చిన్న రాతి పనిముట్లు (మైక్రోలిత్)లు ఉపయోగించారు. అదనంగా, మెసోలిథిక్ ప్రజలు రేకులతో తయారు చేయబడిన సూక్ష్మ శిలాయేతర సాధనాలను మరియు బ్లేడ్లు కూడా ఉపయోగించారు. మెసోలిథిక్ ప్రజలు వేట కోసం బాణం మరియు విల్లు వంటి అనేక సాంకేతిక ఆవిష్కరణలు చేశారు. క్వెర్న్, గ్రైండర్లు మరియు గ్రౌండింగ్ కోసం సుత్తి రాళ్ళు కూడా ఉపయోగించారు. భారతీయ మెసోలిథిక్ ప్రజలు మూలాలు, దుంపలు మరియు విత్తనాలను సేకరించేవారు. మాంసం కాల్చడానికి అగ్నిని క్రమం తప్పకుండా ఉపయోగించడం, అనేక వేల పెయింటింగ్‌లు చెక్కడం, కొత్త సాంకేతికతను వారి సామర్థ్యంను తెలియజేస్తున్నాయి. ఈ పెయింటింగ్స్ ద్వారా వారి జీవనాధార ఆర్థికవ్యవస్థ, సౌందర్య అభిరుచి, భౌతిక సంస్కృతి యొక్క అంశాలు, సామాజిక మరియు మతం మొదలైన అంశాల గురించి తెలుసుకోవచ్చు.

## 3.3 మధ్య రాతి యుగం - పనిముట్లు కనుగొనటం:

A.C.L. Carlleyle మొదట ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్ జిల్లాలో రాతి మండలాలలో మైక్రోలిత్‌లు, రాక్ పెయింటింగ్‌లు, గ్రౌండింగ్ మార్కులతో వర్ణద్రవ్యం ముక్కలు (Pigment Pieces with Marks of Grinding) మానవ అస్థిపంజరాలు, జంతువుల ఎముకలు, బూడిద మరియు బొగ్గు ముక్కలను కనుగొన్న మొదటి వ్యక్తి కార్లీలే. కార్లీలే అలెగ్జాండరీ కన్నింగ్ హామ్‌కు సహాయకుడు Cunningham ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ASI) వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్‌గా పేరు పొందాడు. జె.సి. కాక్‌బర్న్ మరియు రివెట్ కర్నాక్, రాక్ షెల్టర్‌లతో పాటు అదే ప్రాంతంలోని బహిరంగ ప్రదేశాలలో మైక్రోలిత్‌లు మరియు ఇతర మెసోలిథిక్ టూల్స్ కనుగొన్నారు. రాబర్ట్ బ్రూస్ ఫూట్ చరిత్ర పూర్వ పితామహుడు కర్నూలు గుహలలోని మైక్రోలిత్‌లు కనుగొన్నారు. ఇంకా దక్షిణ భారతదేశంలోని అనేక ఇతర ప్రదేశాలతోపాటు సబర్మతి నది మరియు గుజరాత్‌లో కనుగొనబడ్డాయి.




**Mesolithic Tools**

## 3.4 మధ్య రాతి యుగం - పనిముట్లు / పరికరాలు:

మెసోలిథిక్ అనే పదం సాధారణంగా పోస్ట్ ప్లీస్టోసీన్ (అనగా హెూలోసీన్) యుగంలో ఉపయోగించారు. మధ్య రాతి యుగంలో సూక్ష్మ పరికరాల పొడవు 1 సెంటీమీటర్ నుంచి 5 సెంటీమీటర్ల వరకు ఉండేవి. వీటికి అతుక్కొని పెచ్చులు / రేకులు ఉంటాయి. టూల్స్ ఎక్కువగా చిన్న సమాంతర సైడ్ బ్లేడ్‌లు క్రిప్టో స్ఫటికాకార సిలికా స్టోన్‌తో మరియు క్వార్ట్జైట్, చెర్ట్, చాల్సెడోనీ, జాస్పర్ మరియు అగేట్ వంటి వాటితో తయారు చేయబడ్డాయి. ఇవి చిన్న సాధనాలుగా తేలికగా ఉంటాయి. ఇది పర్యావరణ మరియు సాంకేతికతలో మార్పుకు సంకేతం. ఈ కొత్త సాంకేతికత విజ్ఞానం వల్ల జీవన విధానాలు, వేట మరియు సేకరణ, జంతువుల పెంపకం, ఉద్యానవనం మరియు ఆదిమ సంస్కృతిలో మార్పులు వచ్చాయి.

లూనేట్స్ (నెలవంకలు), త్రిభుజాలు, రోంబాయిడ్స్, ట్రాపెజెస్ మరియు ట్రాపెజాయిడ్స్ వంటి సాధారణ రేఖా గణిత ఆకృతులలో టూల్స్ ఉండేవి. సూక్ష్మ రాతి పరికరాలు సాధారణంగా క్రిప్టో-క్రిస్టల్ సిలికా, చాల్సెడోనీ లేదా చెర్ట్ రేఖా గణిత మరియు జ్యామితీయ ఆకారాలు రెండింటితో తయారు చేయబడ్డాయి. ఇది జంతువుల పై దాడి చేసే భయాన్ని తగ్గించింది. మైక్రోలిత్‌లు సాధారణంగా రేఖా గణిత మరియు జ్యామితీయేతర రకాలుగా వర్గీకరించబడతాయి. అవి ఉపకరణాలుగా మాత్రమే కాకుండా మిశ్రమ టూల్స్, స్పియర్ హెడ్స్, బాణం తలలు మరియు కొడవలిలను తయారు చేయడానికి కూడా ఉపయోగించబడ్డాయి. ఈ సూక్ష్మ శిలలు చిన్న జంతువులు మరియు పక్షులను వేటాడేందుకు ఉపయోగించబడ్డాయి. మొక్కలను కోయడానికి, కొడవళ్ళను తయారు చేయడానికి చెక్క మాతృకతో తయారు చేసిన సూక్ష్మ పరికరాలను ఉపయోగించారు. మైక్రోలిత్‌లను కూడా పొందుపరిచారు. మధ్య రాతి యుగ ఆర్థిక వ్యవస్థ వేట మరియు సేకరణ పై ఆధారపడి ఉండేది.

## 3.5 మధ్య రాతి యుగం - సంస్కృతి లక్షణాలు:

క్రీస్తు పూర్వం 7000-6000 B.C.E. కి చెందిన రాజస్థాన్‌లోని సాంబార్ సరస్సు వద్ద మొక్కల పెంపకం కనుగొనబడింది. ఈ యుగం ప్రజలు గుహలు మరియు బహిరంగ మైదానాలతో పాటు, సెమీ పర్మినెంట్ సెటిల్‌మెంట్‌లలో వేట, చేపలు పట్టడం మరియు ఆహార సేకరణ చేసి నివసించారు. తరువాత వారు జంతువులను మచ్చిక చేసుకోవడం, మొక్కల పెంపకం మరియు వ్యవసాయం చేయడం నెమ్మదిగా ప్రారంభించారు. పెంపుడు జంతువులలో మొదటిది కుక్క, గొర్రెలు మరియు మేకలు అత్యంత సాధారణ పెంపుడు జంతువులుగా ఉండేవి.

వేట సేకరించే దశ నుండి స్థిరపడిన వ్యవసాయం ప్రారంభానికి మారడం బెలన్ లోయలోని చోపాని మాండోలో చూడవచ్చు. ఈ యుగంలో గుజరాత్‌లోని లాంగ్‌నాజ్‌లో మరియు ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లోని కైమూర్ ప్రాంతంలో కుండలు (Pottery) కనుగొనబడ్డాయి. ఖననాలతో సంబంధం ఉన్న కుండలు వివిధ ప్రదేశాలలో కనుగొనబడ్డాయి. IIIవ దశలో కుండలు సహేతుకమైన పరిమాణంలో కనిపిస్తాయి. ఖననం చేసిన కుండలలో ఆహారం, నీరు, ఆభరణాలు, రాతి పూసలు, లోహ వస్తువులు మరియు మాంసం మొదలైనవి ఉన్నాయి. ఇవి అప్పటి భారతీయ మధ్య యుగ సంస్కృతులకి, స్థిరమైన ఆర్థిక వ్యవస్థకు నిదర్శనాలు.

మెసోలిథిక్ కాలం నుండి నాటి ప్రజలు గుడిసెల్లో నివసించారు. చోపాని మాండోలోని మెసోలిథిక్ ప్రజలు Wattle-and-Daub Huts లలో నివసించారు. వారు పెద్ద సంఖ్యలో రేఖాగణిత మైక్రోలిత్‌లను ఉపయోగించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్ జిల్లాలోని సరాయ్ నహర్ రాయ్‌లో షెల్స్‌తోపాటు రేఖా గణిత మైక్రోలిత్‌లు, బైసన్, ఖడ్గమృగం, స్టాగ్, చేప మరియు తాబేలు జంతువుల ఎముకలను కూడా కనుగొనబడ్డాయి. ఇక్కడి నివాస ప్రాంతంలో 11 మానవ ఖననాలు కనుగొనబడ్డాయి. మహాదహా త్రవ్వకాలలో 30 మంది వ్యక్తుల, 28 ఖననాలు కనుగొనబడ్డాయి. ఇందులో పురుషుడు మరియు స్త్రీ కలిసి ఖననం చేయబడ్డారు. దండమా వద్ద దొరికిన 41 మానవ ఖననాలలో సాగు చేసిన వరి మరియు నాలుగు బహుళ ఖననాలు లభించాయి. జంతువుల పెంపకం, వాటి ఎముకలను పి.కె. థామస్ కనుగొన్నారు. ఈ జంతువులు పశువులు, గొర్రెలు, మేక, అడవి పంది, పంది, గేదె, నల్లబక్క, గజెల్, మచ్చల జింక, సాంబార్, కుందేలు, ముంగూస్, నక్క మరియు ఇతర జాతులు, ఎలుక, తాబేలు, చేపలు మరియు కప్ప మొదలైనవి. మొదటిగా మధ్యప్రదేశ్‌లోని ఆడమ్‌గఢ్

మరియు రాజస్థాన్‌లోని బాగోర్‌లో మచ్చిక చేసిన జంతువులు, పెంకులు మరియు ఎముకలను కనుగొన్నారు. ఇది తొలి సాక్ష్యం. ఇది క్రీస్తు పూర్వం 5000 కాలానికి చెందినది.

తిల్వారా, బార్మర్ జిల్లా (రాజస్థాన్), కనేవాల్, లోటేశ్వర్ మరియు రతన్పూర్ (గుజరాత్), ఆడంగఢ్, భీంబెట్కా (మధ్యప్రదేశ్) ఇక్కడ వివిధ జంతువుల ఎముకలు, వృత్తాకార గుడిసెలు మరియు నివాస ప్రాంతాలను కనుగొన్నారు. చోపని మండో (ఉత్తరప్రదేశ్)లో అడవి పశువుల ఎముకలు కనిపిస్తాయి. పశువులు, గొర్రెలు మరియు మేకలు పెంపుడు జంతువులుగా ఉండేవి. U.P.లోని మీర్జాపూర్ జిల్లాలోని లేఖకియా త్రవ్వకాల్లో రాక్ షెల్టర్లు, బ్లేడ్ టూల్స్ మరియు Microliths లభించాయి. పశ్చిమ బెంగాల్‌లోని బీర్భన్ పూర్ సైట్‌లో క్వార్ట్జ్‌తో చేసిన మెసోలిథిక్ స్టోన్ టూల్స్, కొన్ని చెర్ట్ మరియు చాల్సెడోనీ కనుగొనబడ్డాయి. రాజస్థాన్‌లోని భిల్వారా జిల్లాలోని బాగోర్ డాక్యుమెంట్ చేయబడిన ఉత్తమ మెసోలిథిక్ సైట్‌లలో ఒకటి. ఇక్కడ మూడు వృత్తి స్థాయిలు 5,000 సంవత్సరాలకు పైగా నిరంతర మానవ జీవన క్రమాన్ని చూచిస్తుంది. తపతి, నర్మద, మహి మరియు సబర్మతి లోయలలో అనేక సూక్ష్మ పరికరాలు కనుగొనబడ్డాయి. ముఖ్యమైన ప్రదేశాలలో ఒకటి లాంగ్‌నాజ్, ఇక్కడ వృత్తిపరమైన నిక్షేపాలు మరియు మానవ ఖననాలు, ఖడ్గ మృగం, కృష్ణ జింక మొదలైన అడవి జంతువుల ఎముకలు మరియు కొన్ని కుండలు కన్పిస్తాయి. నివాస స్థలానికి దగ్గరో కొన్ని ఖననాలు ఉండేవి. మైక్రోలిత్‌లు, గుండ్లు మరియు అండాశయ లాకెట్టు వంటి వస్తువులు సమాధిలో ఉంచేవారు. కొన్ని ప్రదేశాలలో ఆడ మరియు మగ అస్థి పంజరాలు కనిపిస్తాయి. జనాభా చిన్న సమూహాలుగా ఉండేవారు, జనాభా పరిమాణం కూడా చిన్నది. కొంతమంది కుటుంబ సభ్యులు ఆహార సేకరణకు వలసలు వెళ్ళేవారు. జంతువుల చర్మంతో చేసిన దుస్తులు ధరించడం ప్రారంభించారు. చాలా మధ్య యుగ ప్రదేశాలలో కుండలు లేవు. కానీ గుజరాత్‌లోని లంఘనాజ్‌లో మరియు ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్ కైమూర్ ప్రాంతంలో కుండలు కనుగొనబడ్డాయి.

దక్షిణ భారతదేశంలో మైక్రోలిత్‌లు ఎక్కువగా పాల క్వార్ట్జ్‌తో తయారు చేయబడ్డాయి. అవి కర్ణాటకలోని జలహళ్లి మరియు కిబ్బనహళ్లి, గోవా మరియు ఆంధ్రప్రదేశ్‌లోని నాగార్జున కొండ, రేణిగుంటలలో కనుగొనబడ్డాయి. చెన్నై యొక్క దక్షిణాన కనిపించే టెరిస్ అని పిలువబడే పాత ఇసుక దిబ్బల పై చిన్న రాతి ఉపకరణాలు (ఎక్కువగా క్వార్ట్జ్ మరియు చెర్ట్) కనుగొనబడ్డాయి. విశాఖపట్టణం తీరంలో చంద్రం పాలెం, పరదేశి పాలెం మరియు ఋషికొండ (ఆం.ప్ర.)లో రాతి పలకలు మరియు రింగ్ రాళ్ళు కనుగొనబడ్డాయి. భారత ఉపఖండంలోని తిలారా, బాగోర్, గణేశ్వర్ (రాజస్థాన్) లంఘనాజ్, అఖజ్, వలసనా, హిర్పురా, అమ్రాపూర్, దేవ్‌నిమోరి, ధెక్వాడ్లో, తర్సాంగ్ (గుజరాత్) పట్నే పచద్, హత్తంబా వంటి అనేక ప్రాంతాలలో మెసోలిథిక్ క్యాంప్ సైట్‌లు ఉన్నాయి. మోర్హానా, లేఖహియా, బాఘై ఖోర్, సరాయ్ నహర్ రాయ్, మహదహా, దమ్దామా, చోపాని మండో, బైధా పుత్పురిహ్వా (ఉత్తరప్రదేశ్), పచ్‌మర్హి, ఆదామ్‌గఢ్, పుట్లి కరార్, భీం బెట్కా, బాఘోర్ II, III ఘుఘారియా (మధ్యప్రదేశ్), పైస్రా (బీహార్), కుచాయ్ (ఒరిస్సా), బీర్భన్పూర్ (పశ్చిమ బెంగాల్), ముచ్చట్ల చింతమను గవి, గౌరీ గుండం (ఆంధ్రప్రదేశ్), సంగనకల్లు (కర్ణాటక) మరియు తెన్మలై (కేరళ) మొదలైన ప్రదేశాలలో మధ్య యుగం నాటి మెటీరియల్ అవశేషాలు, టెక్నాలజీ, స్మశాన వ్యవస్థలు, శరీర నిర్మాణ సంబంధమైన అవశేషాలు, ఖననం, ఆచారాలు, కళ మరియు ఇతర వివరాల సమాచారాన్ని అందిస్తున్నాయి.

## 2.6 మధ్య రాతి యుగం - కళ - చిత్రకళ:

మెసోలిథిక్ ప్రజలు రాక్ ఆర్ట్ పెయింటింగ్‌లను ప్రారంభించారు. ఈ పెయింటింగ్స్‌లో ఎక్కువగా అడవి జంతువులు, వేట దృశ్యాలు, నృత్యం మరియు ఆహార సేకరణ వంటి చిత్రాలు చిత్రీకరించబడ్డాయి. ఈ రాక్ పెయింటింగ్స్ మతపరమైన ఆచారాల అభివృద్ధి గురించి ఒక ఆలోచనను ఇస్తాయి మరియు లింగం ఆధారంగా శ్రమ విభజనను కూడా ప్రతిబింబిస్తాయి. పోర్టబుల్ మెసోలిథిక్ ఆర్ట్ యొక్క ఉదాహరణలు చాలా తక్కువ. రాజస్థాన్‌లోని చంద్రావతి వద్ద ఆసక్తికరమైన రేఖాగణిత రూపకల్పనతో చెక్కిన కోర్ కనుగొనబడింది. భీం బెట్కా (మధ్యప్రదేశ్) వద్ద కొన్ని చెక్కిన ఎముక వస్తువులు కనుగొనబడ్డాయి. త్రవ్వకాలలో లభించిన మందమైన రేఖాగణిత గుర్తులు కలిగిన మానవ దంతాలు మరియు కొన్ని ఇతర దంతాలు పూణేలోని దక్కన్ కళాశాలలో ఉంచారు. 1867-68లో ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్ జిల్లాలోని కైమూర్ కొండలలో సోహాగిఘాట్ వద్ద భారతదేశంలో మొదటి రాక్ పెయింటింగ్‌లు ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ సర్వేయర్ A.C.L. కార్లైల్ కనుగొన్నారు. భారత ఉప ఖండంలోని వివిధ ప్రాంతాల్లో 150 మెసోలిథిక్ రాక్ ఆర్ట్ సైట్లు కనుగొనబడ్డాయి.

మధ్య రాతి యుగ చిత్రాలు ప్రజల జీవితాలకు సంబంధించిన ముఖ్యమైన సమాచార వనరు మరియు దేశవ్యాప్తంగా అద్భుతమైన నేపథ్య సారూప్యతను చూపుతాయి. ఉజ్జయిని విశ్వ విద్యాలయం, పురావస్తు శాస్త్రవేత్త వి.ఎస్. వాకంకర్ 1957లో మధ్యప్రదేశ్‌లో భీంబెట్కాను కనుగొన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యంత అద్భుతమైన రాక్ ఆర్ట్ సైట్‌లలో ఒకటి. అతను భోపాల్ నుండి ఇంటార్సీకి ప్రయాణిస్తున్నప్పుడు భీంబెట్కా రాళ్ళను రైలు కిటికీలోంచి గమనించి అన్వేషించడానికి సమీప రైల్వే స్టేషన్‌లో దిగాడు. వింధ్య కొండలలో ఉన్న భీంబెట్కాలో దాదాపు 1000 గుహలు, రాక్ షెల్టర్‌ల సముదాయం మరియు 500 ఆశ్రమాలలో రాతి యుగం నుండి మధ్య యుగ కాలం వరకు పెయింటింగ్‌లు ఉన్నాయి. వాటిలో కొన్ని లోయర్ పాలియోలిథిక్ నుండి ప్రారంభ చారిత్రక కాలం వరకు నివాస సాక్ష్యాలు కూడా ఉన్నాయి. భీంబెట్కా రాక్ పెయింటింగ్స్ అద్భుతమైన సంపదకు ప్రసిద్ధి చెందింది. 1973 నుండి 1977 వరకు అనేక ఆశ్రమాలను V.S. వాకేంకర్ మరియు V.N. మిశ్రా త్రవ్వకాలు చేశారు. త్రవ్వకాలలో దిగువ పాలియోలిథిక్ నుండి ప్రారంభ చారిత్రక కాలాలు మరియు మెసోలిథిక్ కాలం యొక్క జీవ సంబధమైన ఆధారాలు లభించాయి.



**Bhimbetka VAce Paintings / Rock Shelters**

భీంబెట్కా ఏడు కొండలలో ఒకటి. ఇది చాలా అందమైన ప్రకృతి వాతావరణంతో గుర్తించబడింది. రాతి ఉపరితలం పై పెయింటింగ్ మరియు చెక్కడాలతో మానవ నివాస స్థలాలు, ఊరేగింపులు, యుద్ధంలో గుఱ్ఱాలు, ఏనుగులను చిత్రీకరించే దృశ్యాలు, జింకల వేట, వేటగాళ్ళు సేకరించే వారి జీవితం మరియు వేట అద్భుతంగా చిత్రించారు. పెయింటిగ్స్‌లో అనేక రకాల అడవి జంతువులను చిత్రించారు. ప్రాచీన మానవులు కూర్చొని, నిలబడి, నడుస్తూ మరియు వ్యక్తిగతంగా లేదా సమూహాలలో నడుస్తున్నట్లు చిత్రీకరించబడ్డారు. ఈటెలు, కర్రలు, బాణాలు, ఉచ్చులు ఉపయోగించడంమరియు ఉచ్చులను ఉపయోగించి ఎలుకలు పట్టడం ఉన్నాయి. దుంపల మూలాలను తవ్వడం, తేనే సేకరించడం మరియు జంతువులను వేటాడే దృశ్యాలు ఉన్నాయి. అనేక Sheltersలో చిత్రీకరించహడిన అడవి పంది (Wild Boar) వంటి జంతువుల దృశ్యాలు కూడా ఉన్నాయి. భీంబెట్కా పెయిటింగ్స్‌ని V.S. వకాంకర్, యశోధర్ మఠ్‌పాల్ (1974) మరియు ఎర్విన్ న్యూమాయర్ (1983) అధ్యయనం చేశారు. వారి పరిశోధన ఫలితాలు చిత్రకారుల జీవితాల్లోని అనేక అంశాలను వెలుగులోకి తెచ్చాయి. భీంబెట్కాలో 642 రాక్ షెల్టర్‌లు ఉన్నాయి. వాటిలో దాదాపు 400 పెయింటింగ్‌లు Engravings and Bruisingని కలిగి ఉన్నాయి.



**Hunting Scene, Lakhajoar.**

## 2.7 సారాంశం:

1. హెూమోసేపియన్స్ మానవుడు మొదట సంచార జీవి, తర్వాత స్థిర నివాసం ఏర్పరచుకున్నాడు. మీసో అంటే మధ్య, లిథిక్ అంటే రాతి, అందుకే దీనిని మధ్య రాతి యుగం అని పిలుస్తారు. ఇది పాలియోలిథిక్ మరియు నియోలిథిక్ యుగం మధ్య పరివర్తన దశ.

2. మధ్య రాతి యుగంలో మానవుడు మైక్రోలిత్స్ (సూక్ష్మ పరికరాలు) అని పిలిచే చాలా చిన్న సాధనాలను తయారు చేయడం మరియు ఉపయోగించడం ప్రారంభించారు.

3. A.C.L. Carlleyle, J.C. Cockburn and Rivett Carnacలు అనేక రాక్ షెల్టర్‌లతో పాటు బహిరంగ ప్రదేశాలలో మైక్రోలిత్‌లు మరియు ఇతర మెసోలిథిక్ టూల్స్ కనుగొన్నారు. రాబర్ట్ బ్రూస్ ఫూట్ చరిత్ర పూర్వ పితామహుడు. కర్నూలు గుహలలోని మైక్రోలిత్‌లు కనుగొన్నారు. ఇంకా దక్షిణ భారతదేశంలోని అనేక ఇతర ప్రదేశాలతోపాటు, సబర్మతి నది మరియు గుజరాత్‌లో కనుగొనబడ్డాయి.

4. మధ్య రాతి యుగంలో సూక్ష్మ పరికరాల పొడవు 1 సెంటీమీటర్ నుంచి 5 సెంటీమీటర్ల వరకు ఉండేవి. వీటికి అతుక్కొని పెచ్చులు / రేకులు ఉంటాయి. లూనేట్స్ (నెలవంకలు), త్రిభుజాలు, రోంబాయిడ్స్, ట్రాపెజెస్ మరియు ట్రాపెజాయిడ్స్ వంటి సాధారణ రేఖాగణిత ఆకృతులలో టూల్స్ ఉండేవి.

5. ఈ యుగం ప్రజలు గుహలు మరియు బహిరంగ మైదానాలతోపాటు సెమీ పర్మినెంట్ సెటిల్‌మెంట్‌లలో వేట, చేపలు పట్టడం మరియు ఆహార సేకరణ చేసి నివసించారు. తరువాత వారు జంతువులను మచ్చిక చేసుకోవడం, మొక్కల పెంపకం మరియు వ్యవసాయం చేయడం నెమ్మదిగా ప్రారంభించారు.

6. గుహలు మరియు బహిరంగ మైదానాలలో నివసించారు. వేట, చేపలు పట్టడం మరియు ఆహార సేకరణ చేశారు. వారు జంతువులను మచ్చిక చేసుకోవడం, మొక్కల పెంపకం మరియు వ్యవసాయం చేయడం ప్రారంభించారు. కుక్క పెంపుడు జంతువులలో మొదటిది. గొర్రెలు మరియు మేకలు అత్యంత సాధారణ పెంపుడు జంతువులుగా ఉండేవి.

7. రాజస్థాన్, చోపాని మాండో, బెలన్ లోయ, కైమూర్, సరాయ్ నహర్ రాయ్, ఆడమ్ గఢ్, తిల్వారా, బార్మర్ జిల్లా (రాజస్థాన్), కనేవాల్, లోటేశ్వర్ మరియు రతన్పూర్ (గుజరాత్) భీంబెట్కా (మధ్యప్రదేశ్) లేఖకియా, బీర్భన్‌పూర్, తపతి, నర్మద, మహి మరియు సబర్మతి లోయలు, లంఘనాజ్, కర్ణాటకలోని జలహల్లి మరియు కిబ్బనహల్లి గోవా, మరియు ఆంధ్రప్రదేశ్‌లోని నాగార్జున కొండ, రేణిగుంట చెన్నై, గుజరాత్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఒరిస్సా, పశ్చిమబెంగాల్, కేరళ మొదలైన ప్రదేశాలు మధ్య రాతి యుగ సంస్కృతి లక్షణాలను సంస్కృతి లక్షణాలను తెలియ చేస్తున్నాయి.

8. పెయింటింగ్స్‌లో ఎక్కువగా అడవి జంతువులు, వేట దృశ్యాలు, నృత్యం మరియు ఆహార సేకరణ వంటి చిత్రాలు చిత్రీకరించబడ్డాయి. భీంబెట్కాలో ఎన్నో చిత్రాలు లభించాయి.

## 2.8 నమూనా ప్రశ్నలు:

**ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

1. మధ్య రాతి యుగం అనగానేమి? అర్థ వివరణ మరియు ప్రాముఖ్యత వివరించండి.
2. మధ్య రాతి యుగం - సంస్కృతి లక్షణాలను వివరించండి.
3. మధ్య రాతి యుగం పనిముట్లు ఏవి?
4. మధ్య రాతి యుదం - కళ - చిత్రకళ గురించి నీకు ఏమి తెలియును?

## 2.7 ఉపయుక్త గ్రంధాలు:


1. Allchin, B & R : The Rise of Civilisation in India and Pakistan
2. D.K.Chakrabarti : India: An Archaeological History
3. H.D.Sankalia : An Introduction to Indian Archaeology
4. H.D. Sankalia : Pre History and Proto History of India and Pakistan
5. R.S. Sharma : Ancient India
6. Upinder Singh : A History of Ancient and Medieval India (From Stone Age to 12th Century)



పాఠ్యభాగ రచయిత

డా॥ వి. రాజ్ మహమ్మద్

పాఠం - 4

# నవీన శిలా యుగం సంస్కృతి - లక్షణాలు

## 4.0 లక్ష్యం:

ఈ భాగాన్ని అధ్యయనం చేయడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోవచ్చు.

1. నవీన శిలా యుగం - భౌగోళిక విస్తరణ, పుట్టుక గురించి తెలుసుకోవచ్చు.
2. నవీన శిలా యుగం యొక్క సాధారణ లక్షణాలు గురించి తెలుసుకోవచ్చు.
3. నవీన శిలా యుగం ప్రదేశాలు ప్రాధాన్యత జీవన విధానం గురించి తెలుసుకోవచ్చు.
4. నవీన శిలా యుగం ప్రదేశాలు - పరికరాలు గురించి తెలుసుకోవచ్చు.
6. నవీన శిలా యుగం - దక్షిణ భారతదేశ సంస్కృతి లక్షణాలు గురించి తెలుసుకోవచ్చు.

## పాఠ్య నిర్మాణ క్రమం:

**4.1 పరిచయం**

**4.2 నవీన శిలా యుగం - సంస్కృతులు**

**4.3 నవీన శిలా యుగం - భౌగోళిక విస్తరణ**

**4.4 నియోలిథిక్ యుగం - పుట్టుక**

**4.5 నవీన శిలా యుగం యొక్క సాధారణ లక్షణాలు**

**4.5.1 నవీన శిలా యుగం - ప్రదేశాలు ప్రాధాన్యత - జీవన విధానం**

**4.5.2 నవీన శిలా యుగం - దక్షిణ భారతదేశ సంస్కృతి లక్షణాలు**

**4.6 సారాంశం**

**4.7 మాదిరి ప్రశ్నలు**

**4.8 ఉపయుక్త గ్రంథాలు**

## 4.1 పరిచయం:

నియోలిథిక్ అనే గ్రీకు పదం 'నియో' పదం నుండి వచ్చింది. నియో అంటే కొత్తది మరియు లిథిక్ అంటే రాయి. కాబట్టి నియోలిథిక్ యుగం అనే పదం కొత్త రాతి యుగం అని సూచిస్తుంది. ఈ కాలంలో మానవ సామాజిక మరియు ఆర్థిక జీవితంలో చాలా ముఖ్యమైన మార్పులు జరిగాయి. నియోలిథిక్ యుగంలో మనిషి ఆహార సేకరణదారు నుండి ఆహార ఉత్పత్తిదారుగా మారడం జరిగింది. ఈ యుగాన్ని నియోలిథిక్ రివల్యూషన్ అని కూడా అంటారు. నియోలిథిక్ యుగం స్టోన్ టూల్ టెక్నాలజీలో ఆవిష్కరణలతో ముడిపడి ఉంది. రాతిపనిముట్లలో మార్పులు జీవనాధార వ్యూహాలలో మార్పులను చూచిస్తుంది. నియోలిథిక్ సంస్కృతి దశ యొక్క ప్రధాన లక్షణం మొక్కలు మరియు జంతువుల పెంపకం.


## 4.2 నవీన శిలా యుగం - సంస్కృతులు (9000 B.C.E.):

లియోలిథిక్ అనే పదాన్ని సర్ జాన్ లుబ్బాక్ తన 'Pre Historic Times' పుస్తకంలో పొందుపరిచారు. ఇది 1865లో మొదటిసారి ప్రచురించబడింది. తరువాత వి. గోర్డాన్ చైల్డ్ నియోలిథిక్ చాల్‌కోలిథిక్ సంస్కృతిని స్వయం సమృద్ధిగా ఆహార ఉత్పత్తి చేసే ఆర్థిక వ్యవస్థగా నిర్వచించారు. భారత ఉప ఖండంలోని వివిధ ప్రాంతాల్లో కనుగొనబడిన ప్రదేశాల్లో, వ్యవసాయం, జంతువుల పెంపకం, రాతి పనిముట్ల గ్రైండింగ్, పాలిషింగ్ మరియు కుండల తయారీ మొదలైన లక్షణాలను కనుగొన్నారు. ఇది జనాభా పెరుగుదలకు మరియు నిశ్చల జీవితం ఆధారంగా స్వయం సమృద్ధిగా ఉండే గ్రామ సంఘాల ఆవిర్భావానికి దారి తీసింది. ఇతర లక్షణాలు వ్యవసాయ సాంకేతికత ప్రారంభం, మెరుగు పెట్టిన రాతి పనిముట్ల వాడకం, చక్రం సహాయంతో కుండల తయారీ, నిప్పు కనుగొనడం మరియు సహజ వనరుల దోపిడీ ద్వారా ప్రకృతి పై ఎక్కువ నియంత్రణ మొదలైనవి ఆచరణలోకి వచ్చాయి. అందుకే వి. గోర్డాన్ చైల్డ్ దీనిని 'నియోలిథిక్ విప్లవం' అని పిలిచారు. వ్యవసాయం, జంతువుల పెంపకం ద్వారానే సాధ్యమైంది. ఇది వివిధ ప్రాంతాలలలో విభిన్న లక్షణాలను కలిగి ఉంది. నియోలిథిక్ దశలో ఆహార ఉత్పత్తి అత్యంత ముఖ్యమైన అంశం. రెండవది, ఉప ఖండంలో ప్రారంభ ఆహార ఉత్పత్తి స్థావరాలలో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొన్నారు. నర్మద లోయ, సబర్మతి, కృష్ణ, సోన్, సుక్కర్ మరియు రోహ్రీ, కరాచీ, కాశ్మీర్ మరియు జోబ్ లోయలలో నియోలిథిక్ యుగం అభివృద్ధి చెందింది. వీటిని ప్రోటో నియోలిథిక్ ఫేజ్ అంటారు.

## 4.3 నవీన శిలా యుగం - భౌగోళిక విస్తరణ:

ఈ కొత్త రాతి యుగ సంస్కృతి భారతదేశంలోని వివిధ భౌగోళిక ప్రాంతాలలో వ్యాపించింది. ఉదాహరణకు

1. మధ్య మరియు పశ్చిమ భారతదేశం, చంబల్ లోయ మరియు రాజస్థాన్ నాగ్డా మరియు అహర్.
2. ఉత్తర - పశ్చిమ ప్రాంతం ఆఫ్ఘనిస్తాన్, పశ్చిమ పాకిస్తాన్ మరియు బలుచిస్తాన్.
3. నర్మద లోయ - మహేశ్వర్ మరియు నవదటోలి, మెహర్‌ఘర్, టెలోడ్ మరియు త్రిపురి.
4. తపతి లోయ - బహల్, టేక్వాడ మరియు ప్రకాష్.
5. గోదావరి లోయ - నాసిక్, జోర్వే మరియు నివాస.
6. కృష్ణా లోయ - మస్కీ నాగార్జున కొండ, ఇతర ప్రదేశాలు.
7. దక్షిణ భారతదేశం - కర్ణాటక మరియు సేలం, ఆం.ప్ర.
8. తుంగభద్ర లోయ - బ్రహ్మగిరి మరియు సంగనకల్లు
9. తూర్పు భారతదేశం - అస్సాం, బెంగాల్, బీహార్ మరియు ఒరిస్సా.
10. ఉత్తర ప్రాంతం - కాశ్మీర్ లోయ




**Neolithic Sites**




Neolithic sites of India.

**Neolithic Sites of India**

## 4.4 నియోలిథిక్ యుగం పుట్టుక:

నియోలిథిక్ యుగం అంటే కొత్త రాతి యుగం. రాతి యుగం యొక్క చివరి మరియు మూడవ భాగం. భారతదేశంలో ఇది సుమారు 7000 B.C. నుండి 1000 B.C. వరకు విస్తరించింది. ప్రపంచంలో నియోలిథిక్ యుగం క్రీ.పూ. 9,000లో ప్రారంభమైంది. దక్షిణ భారతదేశంలో నియోలిథిక్ స్థావరాలు సాధారణంగా క్రీ.పూ. 2,500 కాలానికి చెందినవి. వింధ్య పర్వతాలలో కనుగొనబడిన నియోలిథిక్ సైట్లు క్రీ.పూ. 5,000 కంటే పాతవి కావు. తూర్పు భారతదేశం మరియు దక్షిణ భారతదేశంలోని కొన్ని నియోలిథిక్ సైట్లు క్రీ.పూ. 1,000 నాటివి. నియోలిథిక్ యుగం ప్రధానంగా స్థిరపడిన వ్యవసాయం అభివృద్ధి మరియు మెరుగుపెట్టిన రాళ్ళతో చేసిన సాధనాలు మరియు ఆయుధాలను ఉపయోగించడం ద్వారా వర్గీకరించబడింది.

## 4.5 నవీన శిలా యుగం యొక్క సాధారణ లక్షణాలు:

ఈ కాలంలో పండించిన ప్రధాన పంటలు రాగులు, Horsegram, పత్తి, వరి, గోధుమలు మరియు బార్లీ. ఈ యుగపు ప్రజలు పశువులు, గొర్రెలు మరియు మేకలను పెంచుకున్నారు. వారు సరస్సు పక్కన ఉన్న గుహలలో నివసించారు. వేట మరియు చేపలు పట్టే ఆర్థిక వ్యవస్థను కలిగి ఉన్నారు. ప్రజలు పాలిష్ చేసిన రాళ్ళతో, ఎముకలతో తయారు చేసిన ఉపకరణాలతోపాటు, మైక్రోలిథిక్ బ్లేడ్‌లను ఉపయోగించారు. వారు గొడ్డలి, ఉలి మరియు సెల్ట్‌లను ఉపయోగించారు. కుండలు మొదట ఈ యుగంలో కనిపించాయి. ఇవి బూడిద రంగు మరియు నలుపు రంగులో ఉన్నాయి. వీటిని కాల్చారు. నియోలిథిక్ యుగం దాని ఆర్కిటెక్చర్‌కు ముఖ్యమైనది. ఈ కాలపు ప్రజలు వృత్తాకార లేదా దీర్ఘచతురస్రాకార ఇళ్ళలో నివసించారు. వీటిని మట్టి మరియు రెల్లుతో నిర్మించారు. కొన్ని చోట్ల మట్టి ఇటుకల ఇళ్ళలో నివసించేవారు. వారు ఆస్తి పై ఉమ్మడి హక్కులను కలిగి ఉన్నారు మరియు స్థిరమైన జీవితాన్ని గడిపారు. భారతదేశంలోని వాయువ్య భాగం (కాశ్మీర్), దక్షిణ భాగం (కర్ణాటక), తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్ ఈశాన్య సరిహద్దు మేఘాలయ మరియు తూర్పు భాగం బీహార్ మరియు ఒడిశాలో నియోలిథిక్ స్థావరాలు కనుగొనబడ్డాయి.

కొన్ని ముఖ్యమైన నియోలిథిక్ స్థావరాలు మెహర్‌ఘర్ (బెలుచిస్తాన్, పాకిస్తాన్‌లో ఉంది), బుర్జాహొమ్ (కాశ్మీర్), గుఫ్‌క్రాల్ (కాశ్మీర్), చిరాంద్ (బీహార్) మరియు ఉట్నూర్ (ఆం.ప్ర.) భారత ఉప ఖండంలోని పురాతన నియోలిథిక్ సెటిల్మెంట్ మెహర్ ఘర్. ఇది పాకిస్తాన్ ప్రావిన్స్‌లోని బెలుచిస్తాన్‌లో ఉంది. జార్ప్ ఎల్ అహ్మార్ మరియు టెల్ అబు హురేరా (రెండూ సిరియాలో) ఆసియాలోని ప్రధాన నియోలిథిక్ ప్రదేశాలు. నియోలిథిక్ యుగం చివరిలో ఉపయోగించిన మొదటి లోహం రాగి. నియోలిథిక్ యుగం మనిషి ఆహార సేకరణ నుండి ఆహార ఉత్పత్తిదారుగా మారడాన్ని చూసింది. ఇది మొదటిసారిగా కుండల వినియోగాన్ని కూడా చూసింది. ప్రజలు పాలిష్ చేసిన రాయితో చేసిన సాధనాలకు అదనంగా మైక్రోలిథిక్ బ్లేడ్‌లను ఉపయోగించారు. మెటల్ వాడకం తెలియదు.

**1. వ్యవసాయం:**

నియోలిథిక్ యుగం ప్రజలు రాగులు, ఉలవలు, పత్తి, వరి, గోధుమలు మరియు బార్లీని పండించారు. అందుకే ఆహార ఉత్పత్తిదారులుగా పిలువబడ్డారు. వారు పశువులు, గొర్రెలు మరియు మేకలను మచ్చిక చేసుకొన్నారు.

**2. పనిముట్లు:**

ప్రజలు పాలిష్ చేసిన రాళ్ళతో తయారు చేసిన సాధనాలకు అదనంగా మైక్రోలిథిక్ బ్లేడ్‌లను ఉపయోగించారు. నేలను తవ్వడానికి నాగలిని ఉపయోగించారు. ఈ డిగ్గింగ్ స్టిక్స్ చివర్లలో 1-1/2 కిలోల బరువున్న ఉంగరపు రాళ్ళను అమర్చారు. వారు ఎముకతో చేసిన సాధనాలు మరియు ఆయుధాలను బుర్జాహొమ్ (కాశ్మీర్) మరియు చిరాంద్ (బీహార్)లలో కనుగొన్నారు.

**3. ఆయుధాలు:**

ప్రజలు ప్రధానంగా గొడ్డళ్ళను ఆయుధాలుగా ఉపయోగించారు. నియోలిథిక్ సెటిల్‌మెంట్ యొక్క వాయువ్య భాగంలో వంపు కట్టింగ్ ఎడ్జ్‌తో దీర్ఘచతురస్రాకార అక్షాలను ఉపయోగించారు. దక్షిణ భాగం అండాకార భుజాలు మరియు కోణాల బట్‌తో గొడ్డలిని ఉపయోగించగా, ఈశాన్య భాగంలో దీర్గచతురస్రాకార బట్ మరియు భుజంతో కూడిన పాలిష్ చేసిన రాతి గొడ్డలిని ఉపయోగించారు.

**4. గృహాలు:**

నియోలిథిక్ యుగంలోని ప్రజలు దీర్ఘ చతురస్రాకార లేదా వృత్తాకార గృహాలలో నివసించారు. ఇవి మట్టి మరియు రెల్లుతో నిర్మించబడ్డాయి. మెహర్‌ఘర్ ప్రజలు మట్టి ఇటుక ఇళ్ళలో నివసించేవారు. కాశ్మీర్‌లో కనుగొనబడిన నియోలిథిక్ సైట్ అయిన బుర్జాహోమ్ నుండి గుంతల నివాసం (Pit-Dwelling) ఉన్నట్లు కనుగొన్నారు.

**5. కుండల తయారీ:**

వ్యవసాయం రావడంతో ప్రజలు తమ ఆహార ధాన్యాలను నిల్వ చేయడంతో పాటు వంట చేయడం, తాగునీరు ఏర్పాటు చేయడం మరియు తుది ఉత్పత్తిని తినడం వంటివి చేశారు. అందుకే కుండలు మొదట నవీన శిలా యుగంలో కనిపించాయి. ఆ కాలం నాటి కుండలను గ్రే వేర్, బ్లాక్ బర్నిష్ట్ వేర్ మరియు మ్యాట్ ఇంప్రెస్ట్ వేర్‌గా వర్గీకరించారు.

**6. ఆర్కిటెక్చర్:**

నియోలిథిక్ యుగం దాని మెగాలిథిక్ ఆర్కిటెక్చర్‌కు ముఖ్యమైనది.

**7. సాంకేతికత:**


నియోలిథిక్ యుగం యొక్క ప్రారంభ దశలో, చేతితో తయారు చేసిన కుండలు తయారు చేయబడ్డాయి. అయితే తరువాత పాదాల చక్రాల పై (foot - wheels) కుండలను తయారు చేశారు.

**4.5.1 నవీన శిలా యుగం - ప్రదేశాలు ప్రాధాన్యత - జీవన విధానం:** నియోలిథిక్ సంస్కృతి దశకు సంబంధించిన ఆధారాలు భారత ఉపఖండంలో అనేక ప్రాంతాలలో కనుగొనబడ్డాయి. ఈ ప్రాంతాలలోని సంస్కృతులు వివిధ సమయాలలో ఉద్భవించాయి మరియు వాటి కాల వ్యవస్థ కూడా భిన్నంగా ఉంటుంది. వాటి మధ్య ఉన్న వైవిధ్యాలను పురావస్తు శాస్త్రవేత్తలు వివిధ పురాతన ప్రదేశాలలో విస్తృతమైన త్రవ్వకాల ద్వారా కనుగొన్నారు. ఈ ప్రాంతాలు ప్రత్యేక లక్షణాలను కలిగి ఉన్నాయి. నియోలిథిక్ సంస్కృతి యొక్క సాధారణ లక్షణాలలో వేట/సేకరణ నుండి సాగుకు మారడం అనేక మార్పులను తీసుకువచ్చింది. ఇటీవలి సాక్ష్యాలు నైలు నది లోయలో మరియు పశ్చిమ ఆసియాలో ప్రారంభ వ్యవసాయ కార్యకలాపాలు కనుగొన్నారు. వ్యవసాయం యొక్క వ్యాప్తి పశ్చిమ ఆసియా నుండి వాయువ్య భారతదేశానికి వ్యవసాయం మారడాన్ని చూపుతుంది. భారత ఉపఖండంలో పర్యావరణ మార్పుల కారణంగా, పంటలు కూడా మారుతూ వచ్చాయి.

భారతదేశంలోని వాయువ్య ప్రాంతంలో బెలుచిస్తాన్‌లోని కాచి మైదానాలలో ప్రారంభ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ (Early Forming) మరియు జంతువుల పెంపకం కనిపించాయి. వ్యవసాయం మరియు పశు పోషణ ఈ దశలో పరస్పరం ఒక దాని పై మరొకటి ఆధారపడి ఉన్నాయి. వరి ఆధారాలు బేలాన్ లోయలోని కోల్దిహ్వాలో లభించాయి. కొత్త రాతి యుగ ప్రారంభంలో వ్యవసాయం మరియు జంతువుల పెంపకం ప్రధాన ఆర్థిక కార్యకలాపాలు. ఇండో - పాకిస్తాన్ ప్రాంతంలోని వాయువ్య భాగంలో క్వెట్టా, లోరలై మరియు జోబ్ నదుల లోయలలో వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థ ఆధారాలు కనుగొనబడ్డాయి. మెహర్‌ఘర్‌లో పరిపక్వ హరప్పా కాలానికి ముందు కుండలు, జంతువుల ఎముకలు, సిరామిక్, గోధుమ మరియు బార్లీ కనుగొనబడ్డాయి. ఈ ప్రాంతంలో దాదాపు 7000 B.C. లో నివాసాలు ప్రారంభమయ్యాయి. కాశ్మీర్ యొక్క ఈశాన్యంలోని బుర్జాహం బాగా అభివృద్ధి చెందినఎముక సాధన పరిశ్రమను (Bone Toll Industry) కలిగి ఉంది. ఇక్కడ పాయింట్లు ఈటెలు, సూదులు, ముద్దలు, ఈటెల తలలు, బాకులు మరియు స్క్రాపర్లు వంటి కళా ఖండాలు కనుగొనబడ్డాయి. కొత్త రాతి యుగ కాలం II దశ యొక్క ఆసక్తికరమైన లక్షణం ఏమిటంటే, అడవి జంతువులతో పాటుగా మనుషులు కొన్నిసార్లు ఖననం చేయబడ్డారు. బుర్జాహం వద్ద

నివాస ప్రాంతంలోని జంతువుల కోసం ప్రత్యేక గొయ్యి ఖననాలు కూడా ఉన్నాయి. కొత్త రాతి యుగం II దశలో చేతితో కుండలను ఎక్కువగా తయారు చేశారు. ఇవి కొన్ని కొత్త ఆకారాలలో మరియు నల్లని బూడిద రంగును (Black Burnished Pottery) కలిగి ఉన్నాయి, దీనిని డీలక్స్ వేర్ అని అంటారు. ఆకృతులలో బోలుగా ఉన్న స్టాండ్, గోళాకార కుండలు, జాడి, త్రిభుజాకార చిల్లులు ఉన్న కాండం మరియు గరాటు ఆకారంలో ఉన్నాయి.

బుర్జాహోమ్ యొక్క నియోలిథిక్ ప్రజల జీవితంలో వేట మరియు ఫిషింగ్ ముఖ్యమైన భాగాలుగా ఉండేవి. కొత్త రాతి యుగం యొక్క మరొక ప్రధాన ప్రదేశం గుఫ్క్రాల్ అనగా 'Cave of the Potter' అని అర్థం. ఇది కాశ్మీర్‌లో ఉంది. ఇక్కడ పాత కుండలు, అడవి జంతువుల ఎముకలు మరియు సాధనాలు కనుగొనబడ్డాయి. C-14 (కార్బన్ డేటింగ్) ఆధారంగా ఈ రెండు సైట్‌లు క్రీ.పూ. 2500-1500కి చెందినవి. గుఫ్క్రాల్ లో మూడు దశల ప్రారంభ వృత్తి (Three Stages of Early Occupation) మరియు సిరామిక్ సాధనాలు స్వాత్ లోయలో అనేక సమాధి ప్రదేశాలు (Grave Sites) అన్వేషించబడ్డాయి. బెలన్ లోయ (Belan Valley)లో రైతుల భూమిని సాగు చేసేవారు. కోల్డిహ్వా (Koldihwa) త్రవ్వకాలలో మూడు దశల సాంస్కృతిక క్రమం (నియోలిథిక్, చాల్‌కోలిథిక్ మరియు ఇనుప యుగం) కనుగొన్నారు. మహాగర మరియు కోల్డిహ్వా ప్రదేశాలలో మానవ నిశ్చల జీవితం (Sedentary Life), వరి సాగు, (ఒరిజా సాటివా), పశువులు, గొర్రెలు మరియు మేకల పెంపకంను సూచిస్తాయి. చోప్నీ-మాండో (Chopni-Mando)లో ప్రపంచంలోనే కుండలు వాడిన తొలి ఆధారాలను గుర్తించారు. వాయువ్య ప్రాంతంలోని నియోలిథిక్ టూల్స్ (Rectangular Axes With Curved Cutting Edge) దీర్ఘచతురస్రాకార కోన ఒంపు తిరిగిన సాధనాలు మరియు ఈశాన్య ప్రాంతంలో దీర్ఘచతురస్రార గొట్టాలతో పాలిష్ చేయబడిన రాతి గొడ్డలిని ఉపయోగించారు. దక్షిణ ప్రాంత నియోలిథిక్ ప్రజలు Axes with oval sides and pointed butt వంటి పదునైన సాధనను వాడేవారు.



**Bone Tools at Burzaham**



**Stone Tools at Burzaham**

నియోలిథిక్ యుగంలో, పాలిష్ చేసిన రాళ్ళతో తయారు చేసిన ఉపకరణాలతో పాటు మైక్రోలిథిక్ బ్లేడ్‌లు విస్తృతంగా ఉపయోగించబడ్డాయి. నేల మరియు పాలిష్ చేసిన చేతి గొడ్డలి కోసం సెల్ట్‌ల ఉపయోగం చాలా ముఖ్యమైనది. సూదులు, స్క్రాపర్‌లు, బోర్లు, బాణపు తలలు మొదలైన ఎముకలతో తయారు చేయబడిన ఆయుధాలను ఉపయోగించారు. కొత్తగా మెరుగుపెట్టిన సాధనాలను ఉపయోగించడం వల్ల మానవులు మంచి పద్ధతిలో సాగు చేయడం, వేటాడం మరియు ఇతర కార్యకలాపాలను చేయడం సులభతరం చేసింది. కొన్ని బ్లేడ్‌లు తారుతో మందపాటి పొరతో చెక్క హ్యాండిల్స్‌గా అమర్చబడ్డాయి. ధాన్యాన్ని కోయడానికి కొడవలిని ఉపయోగించారు. గ్రైండింగ్ రాళ్ళు (Grinding Stones) ఆహార ప్రాసెసింగ్‌ను సూచిస్తాయి. ఆఫ్ఘనిస్తాన్‌లోని ముండిగాక్‌లో చక్రాలతో తయారు చేసిన కుండలు దొరికాయి. ఇక్కడ మూగబోయిన

ఎద్దు (Humped Bull) టెర్రాకోట బొమ్మ దొరికింది. అంతేగాక అక్కడ ఎముకలు, అలబాస్టర్ కుండీలు, రాతి బ్లేడ్‌లు, రాయితో చేసిన పూసలు, లాపిస్ లాజులి (Lapis Lazuli) మరియు ఫ్రిట్ (Frit) కనుగొనబడ్డాయి.



**Neolithic Tools**



**Neolithic Pottery**


బీహార్‌లో చిరంద్‌లో ఎముకలతో తయారు చేసిన ఉపకరణాలు మరియు ఆయుధాలను కనుగొన్నారు. అంతేగాక వెదురు మరియు మట్టి ప్లాస్టర్‌తో చేసిన గుడిసెలు గల ఒక చిన్న గ్రామం కనుగొనబడింది.

ప్రపంచంలోని మొట్టమొదటి వ్యవసాయ గ్రామాలు 8000 BCE - 6000 BCE లో ఉద్భవించాయి. పశ్చిమాసియా గోధమ మరియు బార్లీ వ్యవసాయానికి ప్రారంభ కేంద్రంగా ఉండేది మరియు ఈ ప్రాంతంలో తొలి పెంపుడు జంతువులలో గొర్రెలు మరియు మేకలు ఉన్నాయి. బార్లీ మరియు గోధుమను సాగు చేశారు. పశువులు, గొర్రెలు మరియు మేకల పెంపకానికి సంబంధించిన బుజువులను అందించిన మెహర్‌ఘర్‌లోని త్రవ్వకాలు, దక్షిణాసియాలోని బలుచిస్తాన్ ప్రారంభ వ్యవసాయంలో మూడవ జోన్ అని సూచించాయి. భారతదేశంలోని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వింధ్య పర్వతాల ఉత్తర అంచుల నుండి వరి సాగు ఉండేది. మొక్కలు మరియు జంతువుల పెంపకం అనేది ప్రకృతిలో ఒక ప్రత్యేక రకమైన మానవ జోక్యాన్ని మరియు ప్రజలు, మొక్కలు మరియు జంతువుల మధ్య సంబంధంలో కొత్త సంబంధాన్ని చూచిస్తుంది.

ఉత్తరప్రదేశ్‌లోని కోల్డిహ్వా మరియు మహాగరాలో చేతితో తయారు చేసిన కుండలతోపాటు వృత్తాకార గుడిసెలు కూడా ఉన్నాయి. ఇళ్ళు చతురస్రాకారంలో లేదా దీర్ఘచతురస్రాకారంలో ఉండేవి. ఇవి మట్టి, ఇటుకలతో తయారు చేయబడ్డాయి. తొలి నియోలిథిక్ ప్రజలు ఎండలో ఎండబెట్టిన ఇటుకలతో నిర్మించిన ఇళ్ళలో నివసించారు. మెహర్‌ఘర్‌లో పత్తి మరియు గోధుమ వంటి పంటలను పండించారు. వ్యవసాయం మరియు ఆహార ఉత్పత్తి అభివృద్ధి కారణంగా జనాభా పెరిగింది. కోల్డిహ్వా మరియు దాని చుట్టుపక్కల ఉన్న ఇతర ప్రదేశాలు వింధ్యా పర్వత ఉత్తర అంచులు వరి పెంపకానికి కేంద్రంగా ఉండేవి. మధ్య గంగా మైదానంలో వ్యవసాయ నివాసాలు ఉండేవి. 7000 BCE లో రాజస్థాన్‌లోని దిద్వానా, లుంకరన్ సర్ మరియు సాంబార్ సరస్సులో తృణ ధాన్యాల రకం పుప్పొడిని కనుగొన్నారు. 8000 BCEలో ధాన్యపు పుప్పొడి దక్షిణ భారతదేశంలోని నీలగిరి కొండలలో కూడా కనుగొనబడ్డాయి. చిన్న బొగ్గు ముక్కలు దొరకడం వల్ల అడవులు నరికి వ్యవసాయం చేశారని చెప్పవచ్చు. ప్రజలు చిన్న, దీర్ఘచతురస్రాకార గదులలో చేతితో తయారు చేసిన మట్టి ఇటుకలతో చేసిన ఇళ్ళల్లో నివసించేవారు. బెలాన్ నది ఒడ్డున ఉన్న మహగరాలో ఇరవై గుడిసెలకు సంబంధించిన అంతస్తులు గుర్తించబడ్డాయి. బురద గుత్తుల పై రెల్లు లేదా వెదురు వాడేవారు. గుడిసె గోడలు వాటిల్ మరియు డౌబ్‌తో తయారు చేయబడ్డాయి. నియోలిథిక్ మానవులకు పడవలను ఎలా తయారు చేయాలో

కూడా తెలుసు మరియు పత్తి, ఉన్ని వాడేవారు. బట్టలు నేసేవారు. ప్రజలు ఒక నిర్దిష్ట ప్రదేశంలో స్థిర జీవితాన్ని ప్రారంభించారు. ఇది నాగరికత ప్రారంభానికి తొలి మెట్టు.

నియోలిథిక్ ప్రజలు కొండ ప్రాంతాలకు దూరంగా నివసించలేదు. వారు ప్రధానంగా కొండ నదీ లోయలు, రాక్ షెల్టర్లు మరియు కొండల వాలు ప్రాంతంలో నివసించేవారు. ఎందుకంటే వారు పూర్తిగా ఆయుధాలు మరియు రాతితో చేసిన పనిముట్ల పై ఆధారపడి జీవించేవారు. భారత ఉపఖండంలోని తొలి గ్రామ స్థావరాలు 7000 BCE నుండి 3000 BCE మధ్య కాలంలో అభివృద్ధి చెందాయి. సమాజాలు సంక్లిష్టంగా ఉండేవి. కార్మిక వ్యవస్థ ప్రారంభమైంది. బెలుచిస్తాన్‌లోని అనేక ప్రదేశాలు సెమీ సంచార (Semi Nomadic) జీవనం నుండి స్థిరపడిన వ్యవసాయం వైపు మార్పును వివరిస్తాయి. 7000 BCEలో మెహర్‌ఘర్ త్రవ్వకాలలో స్థిర నివాస, పురాతన స్థావరాల అవశేషాలు మరియు ఏడు వృత్తి స్థాయిలను గుర్తించారు. ఇంకా వేలాది మొక్కల నమూనాలు మరియు బార్లీ రకాలు కనుగొనబడ్డాయి. ఇవి అనేక సహస్రాబ్దాలుగా నిరంతర వృత్తి మరియు సాంస్కృతి కొనసాగింపుకు సాక్ష్యాలుగా నిలిచాయి.




**Neolithic Society**

మెహర్‌ఘర్ వేట నుండి జంతువుల పెంపకానికి మారడానికి స్పష్టమైన సాక్ష్యాలను ఇచ్చింది. పెంపుడు జంతువులు జింక, బ్లాక్‌బక్, సాంబార్, మేక, ఒనేజర్ (అడవి గాడిద), నీటి గేదె, గొర్రెలు, పశువులు పంది మరియు ఏనుగు. పశువులు ఇప్పుడు అత్యంత ముఖ్యమైన పెంపుడు జంతువులు. పికిలిహాల్లో పశువుల కాపరులు, బూడిద దిబ్బలు మరియు నివాసాలు కనిపిస్తాయి. ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ జిల్లాలో కోల్డిహ్వా మరియు మహాగరా రెండు ముఖ్యమైన త్రవ్వకాల ప్రదేశాలు. కోల్డిహ్వా నియోలిథిక్ నుండి ఇనుప యుగం వరకు సాంస్కృతిక కొనసాగింపును తెలుపుతున్నది. కాలిన మట్టి ముక్కల్లో బియ్యానికి మరియు వరి పొట్టుకు సంబంధించిన ఆధారాలు కనుగొనబడ్డాయి. నిప్పు కనుగొనడం వల్ల పచనం చేసిన ఆహారం తినేవారు. ఈ దశలో పెద్ద ఎత్తున కుండలు వాడకం, వ్యవసాయం చేయడం మరియు కుండలలో ఆహార ధాన్యాలను నిల్వ చేయడం చేసేవారు. ఈ కాలం నాటి కుండలను గ్రేవేర్ (Grey Ware), బ్లాక్ బర్నిష్డ్ వేర్ (Black - Burnished Ware) మరియు మ్యాట్ ఇంప్రెస్ట్ వేర్ (Mat Impressed Ware)గా వర్గీకరించారు. నియోలిథిక్ యుగం యొక్క ప్రారంభ దశలో, చేతితో కుండలు తయారు చేయబడ్డాయి. కాని తరువాత కుండల తయారీకి పాద చక్రాలను (Foot Wheel) ఉపయోగించారు.

ప్రజలు దీర్ఘచతురస్రాకారంలో లేదా వృత్తాకారంలో మట్టి మరియు రెల్లుతో చేసిన ఇళ్ళలో నివసించారు. గృహాల తయారీకి చతురస్రాకారపు రాయిని దిమ్మెలుగా ఉపయోగించారు. నల్ వద్ద కుండలు లభించాయి. కుంఝున్ కర్మాగారం మధ్యప్రదేశ్‌లోని సిధి జిల్లాలో సోన్ లోయలో ఉంది. ఇది రాతి కళాఖండాల (Stone Artefacts) తయారీలో ప్రత్యేకతను కలిగి ఉంది. మెహర్‌ఘర్‌లో క్రాఫ్ట్, పెయింటెడ్ డెకరేషన్‌లతో పెద్ద ఎత్తున చక్రాలతో తయారు చేసిన కుండల ఉత్పత్తి, కుండల తయారీ పద్ధతుల్లో ఆవిష్కరణలు కనుగొన్నారు. కిలి గుల్ మొహమ్మద్‌లో చేతితో తయారు చేసిన బుట్ట గుర్తు ఉన్న కుండలు, చక్రాలతో తయారు చేయబడిన కుండలు ఉన్నాయి. వాటి పై జ్యామితీయ డిజైన్‌లతో చక్కటి నలుపు ఎరుపు రంగుల్లో ఉన్నాయి. డాంబ్ సదాత్ మొదటిసారిగా కనుగొనబడిన ప్రదేశంలో కెచి బేగ్ వేర్ అని పిలువబడే ఒక విలక్షణమైన కుండలు నలుపు, ఎరుపు రంగులో రేఖాగణిత నమునాలతో పెయింట్ చేయబడ్డాయి. సుర్ జంగల్‌లో లభించిన కొన్ని కుండలు మూపురం మరియు మూపురం లేని పశువుల పెయింటెడ్ డిజైన్‌లతో అలంకరించబడ్డాయి. వంటను (ఆహారాన్ని) చేయడానికి మరియు ధాన్యాన్ని నిల్వ చేయడానికి కుండలను ఉపయోగించారు.

నియోలిథిక్ ప్రజలు వారి మృత దేహాలను వారి ఇళ్ళ మధ్య బహిరంగ ప్రదేశాల్లో గుండ్రని గోతిలో పాతి పెట్టారు. మృతదేహంతోపాటు సమాధిలో కొన్ని రాగి పూసలు, కుండలతో ఖననం చేసేవారు. కొన్ని సందర్భాలలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పాతిపెట్టిన వ్యక్తుల ఎముకలు ఉన్నాయి. కాలక్రమేణా స్మశానవాటికలు మారుతున్నాయి. ఉత్తర మరియు దక్షిణ బెలుచిస్తాన్ కలిపే ఖోజ్దార్ ప్రాంతంలో నల్‌లో **1925**లో త్రవ్వకాలు నిర్వహించగా, కొన్ని నిర్మాణాలు మరియు అనేక సమాధులు కనుగొనబడ్డాయి. కుండలలో పాక్షిక ఖననాలు కొన్ని స్పష్టంగా మరి కొన్ని సమాధులలో కొన్ని పూర్తి అస్థిపంజరాలు ఉన్నాయి. పెంపుడు కుక్కలు వారి యజమానులతోపాటు వారి సమాధులలో ఖననం చేయబడ్డాయి. కాశ్మీర్‌లోని బుర్జాహామ్‌లో ఎముకలతో పాటు పాలిష్ చేసిన రాళ్ళతో చేసిన పనిముట్లను కనుగొన్నారు. కాశ్మీర్‌లోని గుఫ్క్రాల్‌లో నివాస, రాతి పనిముట్లు మరియు ఇళ్ళలో స్మశాన వాటికలు కనుగొన్నారు.

భారత ఉపఖండంలోని వివిధ ప్రాంతాలలో అనేక నియోలిథిక్ సైట్లు ఉన్నాయి. అక్కడ పురావస్తు శాస్త్రవేత్తలు వివిధ పురాతన వస్తువులను కనుగొన్నారు. ఉదాహరణకు, క్వెట్టా లోయ (Quetta Valley), కిల్ - గుల్ - మొహ్మద్ (Kili - Gul - Mohammad) మరియు డాంబ్ సాదాత్ మొదలగున్నవి. కిలే గుల్ మొహమ్మద్ హన్నా నది ఒడ్డున క్వెట్టా నగరానికి దాదాపు **3.2** కి.మీ. దూరంలో ఉంది. ఇక్కడ వాల్టర్ ఎ. ఫెయిర్‌సర్విస్ **(1950)**లో ఒక చిన్న త్రవ్వకాన్ని నిర్వహించారు. ఈ త్రవ్వకంలో నాలుగు కాలాల జీవనం మరియు వృత్తులు, పెంపుడు పశువులు, గొర్రెలు, మేకలు మరియు గాడిద/గుర్రాల ఎముకలు

కనుగొనబడ్డాయి. రెండు కొడవలి బ్లేడ్‌లు, మట్టి ఇటుకల ఇండ్ల అవశేషాలు, గిలక్కాయలు, టెర్రాకోట ఇళ్ళు మరియు కొన్ని రాతి పునాదులు కనుగొనబడ్డాయి.

Damb Sadaa లో రాగితో చేసిన బాకు, గరిటె లాంటి ఎముక మరియు శుభ్రమైన సున్నపు తెల్ల రాయి లభించాయి. కలాట్ పీఠభూమిలోని అంజీరా మరియు సియాడంబ్‌లు బీట్రైస్ డి కార్డిచే అనే రైతు **1948 - 1957**లో త్రవ్వకాలు నిర్వహించగా, ఐదు కాలాల పని/వృత్తి క్రమం గుర్తించబడ్డాయి. ఆఫ్ఘనిస్తాన్‌లోని ముండిగాక్‌లో పెద్ద ఇళ్ళు, బావులు, రాగి వస్తువులు, మొక్కల అవశేషాలు, గోధుమలు మరియు పెంపుడు జంతువుల ఎముకలు (పశువులు, గొర్రెలు, మేకలు) దొరికాయి. బెలుచిస్తాన్‌లోని జోబ్ లోరలై ప్రాంతంలో జరిగిన అన్వేషణలు గోమల్, జోబ్, అనంబర్ మరియు థాల్ నదుల మైదానాలలో అనేక ప్రారంభ గ్రామ స్థలాలను గుర్తించారు. అనంబర్ లోయలో సుర్ జంగల్, దబర్ కోట్ మరియు థాల్ నదుల మైదానాలలో అనేక ప్రారంభ గ్రామ స్థలాలను గుర్తించారు. అనంబర్ లోయలో సుర్ జంగల్, దబర్ కోట్ మరియు రాణా ఘుండై మూడు ముఖ్యమైన ప్రదేశాలు. లోరలై లోయలో ఉన్న రాణా ముండైలో మొదట **1930**లో బ్రిగేడియర్ రాస్ చేత మరియు **1950**లో ఫెయిర్ సర్వీస్‌చే తిరిగి త్రవ్వకాలు నిర్వహించగా, ఐదు వృత్తిపరమైన స్థాయిలు గుర్తించబడ్డాయి. **1971**లో పెషావర్ యూనివర్శిటీకి చెందిన బృందం గుమ్లాను వెలికి తీశారు. ఇక్కడ ఆరు సాంస్కృతిక దశలు (అంటే కాలాలు) గుర్తించబడ్డాయి.

పోత్వార్ పీఠభూమి అంచున ఉన్న సరాయ్ ఖోలా స్థలం నియోలిథిక్‌ను గుర్తించారు (పంజాబ్) జలీల్‌పూర్. ఇక్కడ స్టోన్ బ్లేడ్ పరిశ్రమ, బోన్ పాయింట్లు, మట్టి ఇటుకల వాడకం (జంతువుల అవశేషాలు) మరియు కుండలు కనుగొన్నారు. బహవల్పూర్ చోలిస్థాన్ ఎడారిలో ఘగ్గర్ హక్రా నది ఒండ్రు మైదానంలో అనేక ప్రారంభ గ్రామ స్థావరాలు ఉన్నాయి. హక్రాలో మైక్రోలిత్‌లు గ్రైండింగ్ రాళ్ళు, టెర్రాకోట్‌తో చేసిన పశువుల బొమ్మలు, గాజులు, షెల్ మరియు రాగి ముక్కలు కనుగొనబడ్డాయి. వల్వాలి వద్ద రాగి బిట్స్ కనుగొనబడ్డాయి. ఇక్కడ 32 టెర్రాకోట బొమ్మలు మూపురం ఉన్న ఎద్దుతో సహా కనుగొనబడ్డాయి. హర్యానాలోని హిస్సార్ జిల్లాలోని, కునాల్‌లో కూడా హక్రాలో దొరికిన వస్తువులు దొరికాయి. భిర్రానా హర్యానాలోని ఫతేహాబాద్ జిల్లాలో ఇటీవల త్రవ్వకాలు జరపగా హక్రావేర్ సంస్కృతి ఆనవాళ్ళు తెలిశాయి. కోట్దిహ్వా, కుల్లి, బాలాకోట్, మహాగరా, పచోహ్ మరియు ఇందారి మొదలైన అనేక ప్రదేశాలలో త్రవ్వకాలు నిర్వహించగా నియోలిథిక్ సంస్కృతులు గుర్తించారు. బెలాన్ వ్యాలీలో పాలియోలిథిక్, మెసోలిథిక్ మరియు నియోలిథిక్ యుగాలు వరుసగా మూడు దశలు కనిపిస్తాయి.

**4.5.2 నవీన శిలా యుగం - దక్షిణ భారతదేశ సంస్కృతి లక్షణాలు:** దక్షిణ భారతదేశంలో సంగన కల్లు, నాగార్జున కొండ, మస్కి, బ్రహ్మగిరి, టెక్కల కోట, పిక్లీహాల్, కుప్గల్, హల్లూరు, పాలవోయ్, హెమ్మిగె మరియు టి. నర్సిపూర్ ప్రధాన ప్రదేశాలు. మిల్లెట్ (రాగి) దక్షిణ భారతదేశంలోని నియోలిథిక్ రైతులు సాగు చేసిన తొలి పంటలలో ఒకటి C-14 (కార్బన్ డేటింగ్) పద్ధతి తేదీల ఆధారంగా దక్షిణ భారతదేశంలోని నియోలిథిక్ సంస్కృతి 2600 BCE మరియు 1000 BCE మధ్య కాలానికి చెందినది. ఉట్నూర్, కోడెకల్ మరియు కుప్గల్ వంటి నవీన శిలా యుగ ప్రదేశాల పరిసరాల్లో అనేక బుజుగడ్డలు (బూడిదతో కూడినవి) కనిపిస్తాయి. Prof. Bendapudi Subba Rao, F.R., Alchinలు మచ్చిక చేసిన జంతువుల పెంటిక కుప్పలు దగ్ధం కావటం వల్ల ఈ బూడిద కుప్పలు రూపొందాయనీ అభిప్రాయపడ్డారు. కర్నాటకలోని పిక్లీహాల్, బ్రహ్మగిరి, మాస్కీ, తక్కల కోట, హల్లూరు. ఈ ప్రదేశాలు నియోలిథిక్ దశ II కి చెందినవి. ఈ ప్రాంతంలోని కొత్త రాతి యుగం ప్రజలు పశువుల కాపరులు, వారు గొర్రెలు మరియు మేకలను పెంచేవారు. ఇక్కడ బూడిద మట్టిదిబ్బలు, పూర్వ చారిత్రక కళ రాగి మరియు కాంస్య వస్తువులు మరియు బంగారం కూడా కనిపిస్తాయి. టెక్కలకోటలో బంగారం బయటపడింది. లాపిడరీ (రత్నాలు) ఆర్ట్ పూర్తిగా కొత్త లక్షణం. హల్లూరులో రాగి చేపల గొలుసు, పాయంపల్లిలో పెసలు మరియు ఉలవలు కనుగొనబడ్డాయి. నియోలిథిక్ చివరి దశకు చెందిన

హల్లూరులో గుర్రపు ఎముకలు, Rock Brushing, రాక్ పెయింటింగ్స్, స్మశాన ఆచారాలు మరియు సమాధిలో పెట్టే వస్తువుల శ్రేణి కనుగొనబడింది.

దక్షిణ భారతదేశంలోని కోడెకల్, ఉట్నూర్, నాగార్జున కొండ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని పాలవోయ్, టెక్కలి కోట, మస్కీ, నర్సీపూర్, సంగన కల్లు, హల్లూరు, కర్ణాటకలోని బ్రహ్మగిరి, తమిళనాడులోని పైయంపల్లి వంటి ముఖ్యమైన ప్రదేశాలు ఉన్నాయి. ఇక్కడ నియోలిథిక్ ప్రజలు ఆవు, ఎద్దు, గొర్రెలు మరియు మేక వంటి పెంపుడు జంతువులను పెంచుకున్నారు. వ్యవసాయం చేసి పెసర, మినుము మరియు రాగులను పండించారు. చేతితో మరియు చక్రంతో తయారు చేసిన వివిధ రకాల కుండలు ఉపయోగించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా పట్టుపాడులో, ఒక విలక్షణమైన పెద్ద సమూహం పెయింట్ చేసిన ఎరుపు రంగు వేసిన స్పౌట్‌బౌల్ ఒక ప్రత్యేక లక్షణం. ఇటీవలి కాలంలో రాయచూర్ దోయాబ్‌లోని వాట్‌గల్‌లో మరియు షోరాపూర్‌లోని బుడిహాల్‌లో దక్షిణ నియోలిథిక్ నాలుగు దశలు ఉన్నట్లు ఆధారాలు కనుగొనబడ్డాయి. బుదిహాల్ నాలుగు విభిన్న నివాస ప్రాంతాలు కనుగొనబడ్డాయి. కోటి డిజి, అమ్రి, కాళీబంగన్, కునాల్, బన్వాలి, గణేశ్వర్, గుజారత్, రాజ్‌సథన్, సింధు మైదానాలు, పంజాబ్ మరియు ధోలవీరాలో పూర్వ హరప్పా సంస్కృతి మరియు స్థావరాలు కనుగొనబడ్డాయి. ఈ కేంద్రాలలో నివాసాలు, జీవన విధానానికి సంబంధించిన విషయాలు, పట్టణాలు, పట్టణ కేంద్రాల అభివృద్ధి మరియు వాణిజ్యం మొదలైన లక్షణాలు కనిపించాయి. తరువాత ఇవన్నీ సింధు లోయ నాగరికతలో భాగంగా ఉన్నాయి.

నియోలిథిక్ యుగంలో నాగరికతపరంగా గణనీయమైన పురోగతి సాధించబడింది. ప్రజలు సాగు, జంతువుల పెంపకం, ఇళ్ళు నిర్మించడం, కుండలు చేయడం, నేత నేయడం, వ్రాయడం వంటి పద్ధతులను అభివృద్ధి చేశారు. ఇది మనిషి జీవితాన్ని విప్లవాత్మకంగా మార్చింది మరియు నాగరికత ప్రారంభానికి మార్గం సుగమం చేసింది. ఈ విధంగా మానవుడు నిప్పు, చక్రం, వేట, వ్యవసాయం, రాతి పనిముట్లు, జంతువులు, రవాణా, స్థిర నివాసం, కళలు, సాంకేతికత మానవ జీవితాన్ని మార్చి వేశాయి. మానవుడు కంచు యుగం మరియు ఇనుప యుగంలో రాగి, కంచు మరియు ఇనుము ఉపయోగించి అనేక రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు సృష్టించాడు. మానవుడు సాంకేతికత సాయంతో ప్రకృతి వనరులను శోధించి, లోహ యుగం వైపు అడుగులు వేశాడు.

## 4.6 సారాంశం:

1. నియోలిథిక్ అనే గ్రీకు పదం 'నియో' పదం నుండి వచ్చింది. అంటే 'కొత్తది' మరియు 'లిథిక్' అంటే రాయి. కాబట్టి, నియోలిథిక్ యుగం అనే పదం కొత్త రాతి యుగం అని సూచిస్తుంది. ఈ కాలంలో మానవ సామాజిక మరియు ఆర్థిక జీవితంలో చాలా ముఖ్యమైన మార్పులు జరిగాయి. నియోలిథిక్ యుగంలో మనిషి ఆహార సేకరణదారు నుండి ఆహార ఉత్పత్తిదారుగా మారడం జరిగింది. ఈ యుగాన్ని నియోలిథిర్ రివల్యూషన్ అని కూడా అంటారు.

2. భారత ఉప ఖండంలోని వివిధ ప్రాంతాల్లో కనుగొనబడిన ప్రదేశాల్లో, వ్యవసాయం, జంతువుల పెంపకం, రాతి పనిముట్ల గ్రైండింగ్, పాలిషింగ్ మరియు కుండల తయారీ మొదలైన లక్షణాలను కనుగొన్నారు.

3. వ్యవసాయ సాంకేతికత ప్రారంభం, మెరుగు పెట్టిన రాతి పనిముట్ల వాడకం, చక్రం సహాయంతో కుండల తయారీ, నిప్పు కనుగొనడం మరియు సహజ వనరుల దోపిడీ ద్వారా ప్రకృతి పై ఎక్కువ నియంత్రణ మొదలైనవి ఆచరణలోకి వచ్చాయి. అందుకే వి. గోర్డాన్ చైల్డ్ దీనిని నియోలిథిక్ విప్లవం అని పిలిచారు.

4. ఈ కాలంలో పండించే ప్రధాన పంటలు రాగులు, Horsegram, పత్తి, వరి, గోధుమలు మరియు బార్లీ ఈ యుగపు ప్రజలు పశువులు, గొర్రెలు మరియు మేకలను పెంచుకున్నారు.

5. ప్రజలు పాలిష్ చేసిన రాళ్ళతో, ఎముకలతో తయారు చేసిన ఉపకరణాలతోపాటు మైక్రోలిథిక్ బ్లేడ్‌లను ఉపయోగించారు. వారు గొడ్డలి, ఉలి మరియు మేకలను పెంచుకున్నారు.

6. ప్రజలు దీర్ఘచతురస్రాకార లేదా వృత్తాకార గృహాలలో నివసించారు. కుండలు మొదట నవీన శిలా యుగంలో కనిపించాయి.

7. వరి ఆధారాలు బేలాన్ లోయలోని కోల్డిహ్వాలో లభించాయి. మెహర్‌ఘర్‌లో పరిపక్వ హరప్పా కాలానికి ముందు కుండలు, జంతువుల ఎముకలు, సిరామిక్, గోధుమ మరియు బార్లీ కనుగొనబడ్డాయి. బుర్జాహం వద్ద నివాస ప్రాంతంలోని జంతువుల కోసం ప్రత్యేక గొయ్యి ఖననాలు కూడా ఉన్నాయి.

8. కోల్డిహ్వా త్రవ్వకాలలో మూడు దశల సాంస్కృతిక క్రమం (నియోలిథిక్, చాల్కోలిథిక్ మరియు ఇనుప యుగం) కనుగొన్నారు. చోప్ని-మాండోలో ప్రపంచంలోనే కుండలు వాడిన తొలి ఆధారాలను గుర్తించారు.

9. నిప్పు కనుగొనడం వల్ల పచనం చేసిన ఆహారం తినేవాడు. ఈ దశలో పెద్ద ఎత్తున కుఇాడలువాడకం, వ్యవసాయం చేయడం మరియు కుండలలో ఆహార ధాన్యాలను నిల్వ చేయడం చేసేవారు. మృతదైహంతోపాటు సమాధిలో కొన్ని రాగి పూసలు, కుండలతో ఖననం చేసేవారు.

10. దక్షిణ భారతదేశంలో సంగనకల్లు, నాగార్జున కొండ, మస్కి, బ్రహ్మగిరి, టెక్కలకోట, పిక్లీహాల్, కుప్గల్, హల్లూరు, పాలవోయ్, హెమ్మిగె మరియు టి. నర్సిపూర్ ప్రధాన ప్రదేశాలు. ఈ కేంద్రాలలో నివాసాలు, జీవన విధానానికి సంబంధించిన విషయాలు, పట్టణాలు, పట్టణ కేంద్రాల అభివృద్ధి మరియు వాణిజ్యం మొదలైన లక్షణాలు కనిపించాయి. నియోలిథిక్ యుగంలో సాంకేతికతపరంగా గణనీయమైన పురోగతి సాధించబడింది.

## 4.7 మాదిరి ప్రశ్నలు:

**ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

1. నవీన శిలా యుగం అనగానేమి? పుట్టుక - కాలం గురించి రాయండి.
2. నవీన శిలా యుగం - భౌగోళిక విస్తరణను వివరించండి.
3. నియోలిథిక్ విప్లవం అనగానేమి? ఎందుకు?
4. నవీన శిలా యుగం యొక్క లక్షణాలను వివరించండి.
5. నవీన శిలా యుగం యొక్క ముఖ్య ప్రదేశాలు వాటి ప్రాధాన్యత గురించి తెలపండి.
6. దక్షిణ భారతదేశ కొత్త రాతి యుగం సంస్కృతి గురించి ఒక వ్యాసం వ్రాయండి.

## 4.8 ఉపయుక్త గ్రంథాలు:


1. Allchin, B & Ro : The Rise of Civilisation in India and Pakistan
2. Allchin F & R : Neolithic Cattle - Keepers of South India. A Study of the Deccan Ashmounds.
3. D.K. Chakrabarti : India - An Archaeological History
4. D.N. Jha : Ancient India : An Introductory Outline
5. H.D. Sankalia : An introduction to Indian Archaeology
6. H.D. Sankalia : Prehistory and Protohistory of India and Pakistan
7. P.C. Venkatasubbaiah : South Indian Neolithic Culture
8. Rimila Thapar : History of India, Bol - I.
9. R.S. Sharma : Ancient India
10. Upinder Singh : A Histpry of Ancient and Medieval India (From Stone Age to 12th Century)



**పాఠ్యభాగ రచయిత**

**డా॥ వి. రాజ్ మహమ్మద్**

**పాఠం - 5**

# సింధులోయ నాగరికత

## 5.0 లక్ష్యం:

ఈ పాఠ్యాంశాన్ని చదవడం వల్ల ఈ క్రింది విషయాలు తెలుసుకోవచ్చు.

1. సింధూ నాగరికత ఏ విధంగా పుట్టింది, ఏ విధంగా వ్యాప్తి చెందిందో తెలుసుకోవడం.
2. సింధూ నాగరికత కాలాన్ని తెలుసుకోవడం.
3. నాగరికతలోని ముఖ్యమైన ప్రదేశాల గురించి తెలుసుకోవడం.
4. సింధూ నాగరికత ప్రధాన లక్షణాలను తెలుసుకోవడం.
5. సింధూ నాగరికత కాలం నాటి సామాజిక, ఆర్థిక, మత, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులను తెలుసుకోవడం.

## పాఠ్య నిర్మాణ క్రమం:


**5.1 ఉపోద్ఘాతము**

**5.2 సింధూ నాగరికత - పుట్టుక**

**5.3 నాగరికత విస్తరణ**

**5.4 నాగరికత కాలం**

**5.5 నాగరికతలోని ముఖ్య ప్రదేశాలు - నగరాలు**

**5.6 సింధూ నాగరికత లక్షణాలు**

- **5.6.1 సింధూ నాగరికత - పట్టణ నాగరికత**
- **5.6.2 నగర నిర్మాణం**
- **5.6.3 భూగర్భ మురుగు నీటి కాలువలు**
- **5.6.4 మహాస్నాన వాటిక**
- **5.6.5 ధాన్యాగారం**
- **5.6.6 ఓడరేవు**
- **5.6.7 సామాజిక పరిస్థితులు**
- **5.6.8 ఆర్థిక పరిస్థితులు**
- **5.6.9 రాజకీయ పరిస్థితులు**
- **5.6.10 మత పరిస్థితులు**
- **5.6.11 వర్తక వ్యాపారాలు**
- **5.6.12 సాంకేతిక పరిజ్ఞానం**

**5.7 సారాంశం**

**5.8 నమూనా ప్రశ్నలు**

**5.9 ఉపయుక్త గ్రంథాలు**

## 5.1 ఉపోద్ఘాతము:

'చారిత్రక పూర్వ యుగం' నుంచి 'చారిత్రక యుగం'లోకి అడుగుపెట్టిన మానవుడు, స్థిర నివాసాన్ని ఏర్పాటు చేసుకొని, నదీ లోయల్లో నివసించడం మొదలుపెట్టాడు. క్రమంగా వ్యవసాయ, పారిశ్రామిక, ఆర్థిక, సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెంది, చిన్న చిన్న జనావాసాలు పట్టణాలుగా అభివృద్ధి చెందాయి. కాలక్రమేణ అవి నాగరికతలుగా వెలిశాయి. ప్రపంచంలోని మెసపటోమియా నాగరికత, యూఫ్రెటీస్-టైగ్రీస్ అనే రెండు నదుల మధ్య, ఈజిప్టు నాగరికత 'నైలు నది' ఒడ్డున వెలసిల్లింది. అదే విధంగా భారతదేశంలో కూడా సింధూ నది పరివాహక ప్రాంతంలో ఒక గొప్ప నాగరికత ఆవిర్భవించింది, అదే సింధూ నాగరికత. ఈ నాగరికత ఏ విధంగా పుట్టింది, ఎలా వ్యాప్తి చెందింది, ఎలా అభివృద్ధి చెందిందో, దాని ప్రధాన లక్షణాలను గురించి తెలుసుకోవడమే ఈ పాఠ్యాంశము యొక్క ప్రధాన ఉద్దేశం.

## 5.2 సింధూ నాగరికత - పుట్టుక:


సింధూ నాగరికతకు ముందు చారిత్రక పూర్వ యుగానికి చెందిన 'లోహ యుగం'లో లోహాల వాడకం జరిగి, క్రమంగా నాగరికతలు అభివృద్ధి చెందాయి. ఈ శిథిలాల పై క్రీ.పూ. 3వ సహస్రాబ్ది ఆరంభంలో మరొక పెద్ద, గొప్ప నాగరికత ఆవిర్భవించింది. అదే 'సింధూ నాగరికత'. ఇది 'తామ్ర శిలా' యుగానికి చెందింది. ఈ నాగరికతను మొదట 'చార్లస్ మెర్సన్', 1820 సం॥లో హరప్పా మట్టి దిబ్బల్లో గుర్తించాడు.

1856లో బ్రిటీషన్ ఇంజనీర్లు 'జాన్ మరియు బ్రంటన్'లు ఈస్ట్ ఇండియన్ రైల్వే కంపెనీ కోసం కరాచి నుంచి లాహోర్‌కు రైలు పట్టాలు వేసే సమయంలో 'బ్రాహ్మినాబాద్' నగరంలో బాగా కాలిన దృఢమైన ఇటుకలను కనుగొన్నారు. 1872-75 సం॥ల మధ్య కాలంలో 'అలెగ్జాండర్ కన్నింగ్‌హామ్' హరప్పాకు సంబంధించిన ముద్రలను ప్రచురించగా, 1912లో జె. ఫ్లీట్ మరికొన్ని ముద్రలను కనుగొన్నారు.

తరువాత 1921లో దయారాం సహాని ఈ నాగరికతను పరిశీలించగా, 1921-22 సం॥ల మధ్య కాలంలో మొట్ట మొదటిసారి భారతదేశ పురావస్తు శాఖ డైరెక్టర్ 'సర్‌జాన్ మార్షల్' అధ్యక్షతన త్రవ్వకాలు నిర్వహించారు. 1921లో హరప్పాలో దయారాం సహాని, 1922లో మొహంజోదార్‌లో ఆర్.డి. బెనర్జీలు త్రవ్వకాలు (Trail Excavations) నిర్వహించగా ఒక గొప్ప నాగరికత బయటపడింది. 1924లో సర్‌జాన్ మార్షల్ 'లండన్ వీక్లీ'లో ఈ నాగరికతను కనుగొన్నట్లు వివరించాడు. దీనితో ప్రపంచ పురాతత్వ శాస్త్రవేత్తలు ఈ నాగరికత గురించి తెలుసుకోవడానికి ఉత్సాహం చూపారు. 1920-21 నుంచి ఎమ్.ఎస్. వాట్స్ హరప్పాలో, 1922-27 నుంచి మొహంజోదార్‌లో ఎస్.జె. మార్షల్ పరిశోధాత్మక త్రవ్వకాలు ప్రారంభించాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ నాగరికతకు సంబంధించిన అనేక ప్రాంతాలలో త్రవ్వకాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఈ మధ్య కాలంలో గుజరాత్‌లోని 'ధోలవీరా'లో ఆర్.ఎస్. బిస్త్ ఆధ్వర్యంలో త్రవ్వకాలు జరిగాయి.

1921లో మొదటిగా హరప్పాలో (పశ్చిమ పంజాబ్ రాష్ట్రంలో మౌంట్ గోమరి జిల్లా) ఈ నాగరికత స్థావరాలు బయల్పడడం వల్ల దీనిని 'హరప్పా నాగరికత' అంటారు. 1922లో మొహంజోదార్ (సింధ్ రాష్ట్రంలోని లార్కానా జిల్లా)లో ఈ నాగరికత అవశేషాలు కనుగొన్నారు. ఆర్యుల నాగరికత కంటే ముందుగా ఈ నాగరికత ఉన్నది కాబట్టి దీన్ని "మూల భారతీయ నాగరికత" అని, సింధూ నది లోయలో వర్థిల్లడం వల్ల దీన్ని 'సింధూ నాగరికత' అంటారు.

## 5.3 నాగరికత విస్తరణ:




## 5.4 నాగరికత కాలం:

సింధూ నాగరికత వివిధ ప్రాంతాలలో, వివిధ దశలలో విస్తరించడం వల్ల ఈ నాగరికత కాల నిర్ణయం విషయంలో చరిత్రకారుల మధ్య ఏకాభిప్రాయం లేదు. హరప్పాలో మొదట ఈ నాగరికతను కనుగొన్నప్పుడు క్రీ.పూ. 3250 - 2750 సం॥ల మధ్య విలసిల్లిందని పురావస్తు శాస్త్రజ్ఞుల అభిప్రాయం. ఆధునిక పరిశోధనల ప్రకారం క్రీ.పూ. 3500 - 1750 సం॥ల మధ్య ఈ నాగరికత అభివృద్ధి చెందింది. 'ఫిచీ' ప్రకారం క్రీ.పూ. 2800 - 2500, మార్టిమమ్ వీలర్ ప్రకారం క్రీ.పూ. 2300 - 1500 (C-14) రేడియో ధార్మిక పరిగణన ప్రకారం క్రీ.పూ. 2300 - 1750 మధ్య, రోమిల్లా థాపర్ ప్రకారం క్రీ.పూ. 3500 - 1750 వరకు, రాప్సన్ వ్రాసిన 'కేంబ్రిడ్జి హిస్టరీ ఆఫ్ ఇండియా' మొదటి సంపుటంలో క్రీ.పూ. 2750 - 1500 మధ్య ఈ నాగరికత విలసిల్లిందని అభిప్రాయపడ్డారు. ఎక్కువ మంది చరిత్రకారులు క్రీ.పూ. 2350-1750 సం॥ల మధ్య బాగా అభివృద్ధి చెందిందని అభిప్రాయపడ్డారు.

## 5.5 నాగరికతలోని ముఖ్య ప్రదేశాలు - నగరాలు:

సింధూ నాగరికతకు సంబంధించి దాదాపు 300 ప్రదేశాలలో త్రవ్వకాలు జరిగాయి. ఈ త్రవ్వకాలలో ఈ నాగరికతకు సంబంధించిన అవశేషాలు అనేకం కనుగొన్నారు. హరప్పా (పశ్చిమ పంజాబ్ 1921), మొహంజోదారో (సింధ్ 1922), సుక్తజెండర్ (బెలూచిస్తాన్ 1931), బాలాకోట్ (కరాచీకి దగ్గర్లో 1963 - 1979), అల్లాదిన్ (పాకిస్తాన్), లోథాల్ (గుజరాత్ 1954-62), కుందసి (సౌరాష్ట్ర), చాన్హుదార్ (సింధ్ 1931-36), కోటిడ్‌జి (సింధ్ 1955-57), సుర్కటోడా (గుజరాత్ 1972), దొలత్‌పూర్ (గుజరాత్), రోజ్‌డి (రాజ్‌కోట్), మాండ (జమ్ము), రోపార్ (పంజాబ్, 1955-65), కాళీబంగన్ (రాజస్థాన్ 1959), బన్వాలి (హర్యానా), కునాల్ (హర్యానా), అలంగీర్‌పూర్ (ఉత్తర ప్రదేశ్), రంగాపూర్ (గుజరాత్), అలిమురాద్ (సింధ్), ఢోలవీర (గుజరాత్ 1909), బగవాన్‌పూర (1954), దైమాబాద్ (మహారాష్ట్ర) ఇంకా అనేక ప్రాంతాలలో సింధూ నాగరికతకు సంబంధించిన త్రవ్వకాలు నిర్వహించారు. ఇప్పటికి కూడా ఈ నాగరికత ప్రదేశాలలో త్రవ్వకాలు జరుగుతున్నాయి. కోట్-డిజీ, అమ్రి, హరప్పా, కాళిబంగన్, బన్వాలిలు హరప్పా నాగరికత ముందు దశకు చెందినవి.

సుట్కాజెండార్, సుర్కటోడాలు పరిణితి చెందిన దశలు. రంగాపూర్, రోజ్డిలు తరువాత దశకు చెందినవిగా చరిత్రకారులు అభిప్రాయపడ్డారు. ఈ ప్రదేశాలలో కొన్ని ప్రస్తుత పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బెలూచిస్తాన్‌లో ఉన్నాయి.

**సింధు లోయ నాగరికతలోని ప్రధాన ప్రదేశాలు:**

| S.NO | Site | Location/State | Excavated by | Year | Major Findings/Importance |
|---|---|---|---|---|---|
| 1 | Harappa | Punjab (Pakistan) | Daya Ram Sahni | 1921 | * Sahiwal District<br>* రావి నది ఒడ్డున ఉంది.<br>* సింధు లిపితో గల పెంకు ముక్క<br>* బరువు గల క్యూబికల్ సున్నపురాయి<br>* ఫైయన్స్ స్లాగ్<br>* మానవ శరీర నిర్మాణం గల ఇసుకరాయి విగ్రహాలు<br>* రాగి ఎద్దుల బండి<br>* ఆరు ధాన్యాగారాలు<br>* స్మశానవాటిక H & R37<br>* శవపేటిక ఖననం<br>* కోట బయట ధాన్యాగారం<br>* ఫాలస్ ఆరాధన<br>* శ్మశానం, మాతృ దేవత మొదలైనవి కనుగొన్నారు.<br>* శవపేటిక ఖననం (హరప్పాలో మాత్రమే)<br>* టెర్రకోట బొమ్మలు<br>* వివరంగా అధ్యయనం చేయబడిన మొదటి పట్టణం |
| 2 | మొహెంజోదారో | సింధ్ (Pakistan) | R. D. బెనర్జీ | 1922 | * సింధు నది ఒడ్డున ఒర్కానా జిల్లాలో ఉంది. ఇక్కడ గొప్ప స్నానవాటిక, (Great Bath), ధాన్యాగారం (Granary), యునికార్న్ సీల్స్ (Unicorn |

| | | | | |
|---|---|---|---|---|
| | | | | Seals) నృత్యం చేసే అమ్మాయి విగ్రహం (Dancing Girl)<br>* పశుపతి ముద్ర (Pasupati Seal)<br>* గడ్డం మనిషి (Priest King)<br>* కాంస్య గేదె (Bronze Buffalo), Grid System, Seven times flood effected, Cotton Piece, Weaving Cloth etc. |
| 3 | సుత్కాగెండర్ | బలూచిస్తాన్ (Pak) | స్టెయిన్ | 1929 | * దస్త్ నదిపై ఉంది. హరప్పా మరియు బాబిలోనియా మధ్య వాణిజ్య స్థానం, ఫ్లింట్ బ్లేడ్లు, రాతి పాత్రలు, రాతి బాణపు తలలు, షెల్ పూసలు, కుండలు, రాగి-కాంస్య డిస్క్, Bangles of Clay etc. |
| 4 | చన్హుదారో | సింధ్ (Pakistan) | ఎన్ జి మజుందార్ | 1931 | * సింధు నదిపై ఉంది. బ్యాంగిల్ ఫ్యాక్టరీ, ఇంక్‌పాట్, పూసల తయారీదారుల దుకాణం, పిల్లిని వెంబడిస్తున్న కుక్క పాదముద్ర, కూర్చున్న డ్రైవర్ ఉన్న కార్ట్, కోట లేని ఏకైక నగరం ఇది. |
| 5 | కాళీబంగన్ | హనుమాన్‌గఢ్ జిల్లా, రాజస్థాన్ | అమలానంద్ ఘోష్ | 1953 | * ఘగ్గర్ నది ఒడ్డున ఉంది. దిగువ కోట పట్టణం, చెక్క పారుదల (Wooden Drainage), Wooden Plough, రాగి ఎద్దు (Copper Ox), భూకంపం యొక్క సాక్ష్యం, చెక్క నాగలి, ఒంటె ఎముక, అగ్ని మార్పులు, ఒంటె ఎముకలు, ఫర్రోడ్ భూమి. (Evidence of Earth quake) |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 6 | లోథాల్ | గుజరాత్ | S.R. రావు | 1953 | * భోగ్వా నది ఒడ్డున ఉంది. పోర్ట్ టౌన్, (ఓడరేవు), శ్మశానం, ఐవరీ బరువు సమతుల్యత, రాగి కుక్క, మొదటి మానవ నిర్మిత పోర్ట్, డాక్ యార్డ్, వరి పొట్టు, అగ్ని మార్పులు, చదరంగం ఆడటం etc. |
| 7 | సూర్కోటడ | గుజరాత్ | జె పి జోషి | 1964 | * గుర్రాల ఎముకలు, పూసలు, స్టోన్ కవర్ పూసలు |
| 8 | బనావాలి | హర్యానా | ఆర్ ఎస్ బిష్త్ | 1974 | * హిస్సార్ జిల్లాలో ఉంది. పూసలు, బార్లీ, ఓవల్ ఆకారపు పరిష్కారం, రేడియల్ వీధులు కలిగిన ఏకైక నగరం, నాగలి, అత్యధిక సంఖ్యలో బార్లీ గింజలు etc. |
| 9 | ధోలవీర | గుజరాత్ | R.S. బిష్త్ | 1985 | * రాన్ ఆఫ్ కచ్‌లో ఉంది. ప్రత్యేక నీటి నిర్వహణ, ఈ సైట్ మాత్రమే మూడు భాగాలుగా విభజించబడింది, జెయింట్ వాటర్ రిజర్వాయర్, ప్రత్యేక నీటి వినియోగం వ్యవస్థ, ఆనకట్టలు, కట్టలు, స్టేడియం, రాక్ - కట్ ఆర్కిటెక్చర్ ఉంది. |
| 10 | అమ్రి | బలూచిస్థాన్ | ఎన్ జి మజుందార్ | 1935 | * సింధు నది ఒడ్డున ఉంది. జింక సాక్ష్యం, ఖడ్గమృగం సాక్ష్యం లభించాయి. |

## 5.6 సింధూ నాగరికత లక్షణాలు:

సింధూ నాగరికత ఉత్తరం నుంచి దక్షిణానికి 1100 కి॥మీ॥, తూర్పు నుంచి పశ్చిమానికి 1550 కి॥మీ॥ వరకు విస్తరించింది. భౌగోళికంగా ఈ నాగరికత వాయువ్యంలో హిందూకుష్ పర్వతాల సమీపంలోని క్వెట్టా లోయ నుంచి, తూర్పు గంగా - యమునా అంతర్వేది వరకు, ఉత్తరాన సట్లెజ్ నది తీరంలోని రూపార్ వద్ద నుంచి దక్షిణాన నర్మదా నది

ముఖ ద్వారంలోని 'భగత్రావ్' వరకు విస్తరించి ఉంది. ఈ నాగరికత సుమారు 13 లక్షల చ.కి.మీ. విస్తరించి ఉంది. క్లుప్తంగా ఉత్తరాన మాండా (జమ్ము) నుండి దక్షిణాన దమయాబాద్ వరకు, ఈశాన్యంలో అలంగీర్‌పూర్ (ఉత్తరప్రదేశ్) నుండి పశ్చిమాన సుట్‌కాగిండార్ (బెలుచిస్తాన్) వరకు విస్తరించింది.

సింధూ నాగరికత త్రవ్వకాలలో లభించిన అవశేషాలను విశ్లేషించి, అధ్యయనం చేసిన తరువాత ఈ నాగరికతకు ఈ క్రింది లక్షణాలున్నాయని చరిత్రకారుల అభిప్రాయం.

**5.6.1 సింధూ నాగరికత - పట్టణ నాగరికత:** సింధూ నాగరికత త్రవ్వకాలలో వెలుచూసిన ప్రదేశాలలో పట్టణ నాగరికత లక్షణాలు కన్పిస్తాయి. ముఖ్యంగా నగర నిర్మాణాలు ఒక పద్ధతి, ప్రణాళిక ప్రకారం నిర్మించారు. గ్రామాలకు, పట్టణాలకు మధ్య మంచి వ్యవసాయ, వాణిజ్య సంబంధాలుండేవి. పల్లెలు తమకు కావలసిన వస్తువులను ఉత్పత్తి చేసి, మిగులును పట్టణాలకు చేరవేసేవారు. దీనికోసం రవాణా సౌకర్యాలు ఉండేవి. సింధూ నాగరికతలోని పట్టణాలన్నీ పురం, నగరం అని పిలిచేవారు. 'పురం' అనేది ఒక పెద్ద కోట లాంటిది. ఇందులోనే వివిధ నివాస గృహాలు ఉంటాయి. అదే విధంగా 'నగరం'లో కేవలం వాణిజ్య, వ్యాపార వర్గాలు నివసించే ప్రాంతం. పట్టణాలు చాలా వరకు నదుల తీరంలో ఉంటాయి. ఉదా॥ లోథాల్, హరప్పా (రావి నది), మొహంజోదార్ (సింధూ నది తీరంలో), లోథాల్, ధోలవీరాలలో విశాలమైన రహదారులు, వీధులు, మురుగు నీటి కాలువలు, పెద్ద పెద్ద గృహాలు, ధాన్యాగారం, స్నాన వాటిక, సాంకేతిక విజ్ఞానం, ప్రణాళికాబద్ధ నిర్మాణాలు అన్ని పట్టణ సంస్కృతికి చెందినవే. కాల్చిన ఇటుకలు వాడకం, ఇతర దేశాలతో వ్యాపార సంబంధాలు, కోట స్థలాలు, భారీ భవనాలు, జీవన విధానం, దుస్తులు, అలంకరణ సామాగ్రి, కళలు బాగా అభివృద్ధి చెందడం వల్ల సింధూ నాగరికతను 'పట్టణ లక్షణాలు' గల నాగరికతగా వర్ణిస్తారు. రోడ్లు విశాలంగా ఉండేవి. (9-30 అడుగుల వెడల్పు) పట్టణాన్ని దీర్ఘ చతురస్రాకారంగా విభజించారు.



Town Planning System of Indus Valley

సింధు లోయ నాగరికతను హరప్పా నాగరికత అని కూడా పిలుస్తారు. గ్రిడ్ వ్యవస్థ ఆధారంగా దాని క్రమబద్ధమైన ప్రణాళికకు ప్రసిద్ధి చెందింది. సింధు లోయ నాగరికత అనేది నేటి ఈశాన్య ఆఫ్ఘనిస్తాన్ నుండి పాకిస్తాన్ మరియు వాయువ్య భారతదేశం వరకు వ్యాపించిన కాంస్య యుగం నాగరికత. ఈ నాగరికత సింధు మరియు ఘగ్గర్-హక్రా నదీ పరివాహక ప్రాంతాలలో వృద్ధి చెందింది. ప్రపంచంలోని మొట్టమొదటి ప్రణాళికాబద్ధమైన నగరాలు సింధు లోయ నాగరికతలో కనుగొనబడ్డాయి. నాగరికత యొక్క నగరాలు గ్రిడ్ నమూనాలలో, లంబ కోణంలో వీధులు దాటడానికి ప్రణాళిక ప్రకారం నిర్మించారు. పట్టణ ప్రణాళిక యొక్క ఈ అద్భుతాలు హిప్పోడమస్ (Hippodamus of Miletus) కాలం కంటే వేల సంవత్సరాల పురాతనమైనవి. మిలేటస్‌ను Father of European urban Planning గా పిలుస్తారు. సింధు లోయ నగరాలు మరియు పట్టణాలు దీర్ఘచతురస్రాకార గ్రిడ్ నమూనాను కలిగి ఉన్నాయి. ప్రధాన వీధులు ఉత్తర-దక్షిణ దిశలో మరియు ద్వితీయ వీధులు తూర్పు- పశ్చిమ దిశ వైపున ఉన్నాయి.

వీధులు లంబ కోణంలో కలుస్తాయి. ఈ ఖచ్చితమైన నమూనా మతపరమైన లేదా ఖగోళ విశ్వాసాలు కారణంగా నమ్ముతారు. చక్కటి ప్రణాళికతో మరియు అద్భుతమైన డ్రైనేజీ వ్యవస్థలను కలిగి ఉండటమే కాకుండా, హరప్పా నగరాలు మరియు పట్టణాలు ప్రమాణీకరించబడ్డాయి. దాదాపు అన్ని త్రవ్వకాల స్థలాలు ఒకే విధమైన నిర్మాణం మరియు నమూనాను కలిగి ఉంటాయి. ఇళ్ల ఇటుకలకు కూడా ఇలాంటి కొలతలు ఉండేవి. మొహెంజో-దారో మరియు హరప్పాలోని వీధులు 10.5 మీటర్ల వెడల్పుతో ఉన్నాయి. చిన్న రోడ్లు కనీసం 1.5 మీటర్ల వెడల్పుతో ఉన్నాయి. విశాలమైన వీధులు, వాటి వెంట మార్కెట్ కార్యకలాపాలను సూచిస్తాయని పురావస్తు శాస్త్రవేత్తలు నమ్ముతారు. హరప్పా వీధులు ఎద్దుల బండ్లను సులభంగా తరలించడానికి కాలిన ఇటుకలతో సుగమం చేయబడ్డాయి. సింధు లోయ నాగరికత యొక్క నగరాలలో వీధుల వెంట మురుగునీటి పారుదల వ్యవస్థ ఉండేది. సింధు లోయ నాగరికతలోని నగరాలను ప్రత్యేక పొరుగు ప్రాంతాలుగా విభజించవచ్చు. ప్రతి పరిసరాల్లో ఒక నిర్దిష్ట వృత్తిలో నిమగ్నమైన నివాసితులు ఉన్నారు.

**5.6.2 నగర నిర్మాణం:** హరప్పా, మొహంజోదారో, కాళీబంగన్, చాన్హుదారో, లోథాల్ మొదలగున్నవి తొలి నగరీకరణ నిర్మాణాలుగా పేర్కొనవచ్చు. హరప్పాలో ఉత్తర, దక్షిణాలుగా 950 మైళ్ళ విస్తీర్ణంలో ఏక విధ నిర్మాణ పద్ధతి కనిపిస్తుంది. గృహ నిర్మాణానికి 'కాల్చిన ఇటుకలను' వాడారు. నగర నిర్మాణం ఒక ప్రణాళిక ప్రకారం జరిగింది. ప్రధాన వీధులు ఉత్తర-దక్షిణాలుగా, విశాలంగాను, తూర్పు-పడమరలు కొంచెం తిన్నగాను నిర్మించారు. వీధులు ఒకదానికొకటి లంబకోణంలో ఉంటాయి. చతురస్ర, దీర్ఘ చతురస్రాకారంగా గృహ నిర్మాణాలు ఉంటాయి. కొన్ని ఇండ్లను రెండు లేదా అంతకంటే ఎక్కువ అంతస్థులుగా, వారి స్థోమతను బట్టి నిర్మించుకొనేవారు. ఇళ్ళలో స్నానపు గదులు, మురుగునీటి కాలువలు, చెత్తకుండీలు, బావులు ఉండేవి. ప్రతి వీధిలోను ఒక 'ఉమ్మడి బావి' ఉంటుంది. నివాసగృహాలు సన్నటి వీధులకు అభిముఖంగా నిర్మించారు. స్నాన గదులు, వీధులకు దగ్గర్లో నిర్మించారు. నగరాల్లోని నివాస గృహాలు తూర్పు వైపుగా పల్లపు ప్రాంతంలో నిర్మించగా, వీధులకు ఇరువైపులా దుకాణాలుండేవి. చెత్త కుండీలు వీధి చివరన ఉండేవి. గృహాలలోకి వెలుతురు వచ్చేందుకు కిటికీలు అమర్చేవారు. ఇండ్ల సముదాయాలను సమాన బ్లాకులుగా విభజించేవారు. దుర్గ ప్రాంతంలో అతి ముఖ్యమైన ప్రభుత్వ భవనాలు నిర్మించారు. కోట గోడలు హరప్పాలో 45 - 50 అడుగుల ఎత్తులోను, మొహంజోదార్‌లో 26 అడుగుల ఎత్తు దక్షిణాన, 40 అడుగుల ఎత్తు ఉత్తరాన ఉండేలా నిర్మించారు. ఇక్కడి వీధులను పరిశీలిస్తే నగరమంతా అడ్డపూచల చట్రంతో బిగింపబడినట్లు ఉండేది. ఇళ్ళ నిర్మాణానికి ఇటుకలు 51.4 సెం.మీ. పొడవు, 26.67 సెం.మీ. వెడల్పు, 8.89 సెం.మీ. మందం ఉంటాయి. ఇళ్ళ గోడలు 3-7 అడుగల మందం ఉండేవి.




**Harappan Architecture and Town Planning**

**5.6.3 భూగర్భ మురుగు నీటి కాలువలు:** హరప్పా ప్రజలు పరిశుభ్రతను పాటించారు. నగరాల్లో మురుగు నీరు బయటకు పోవడానికి మురుగు నీటి కాలువల నిర్మాణం ఉండేది. ఇవి రోడ్డుకు ఇరువైపులా భూమి లోపల నిర్మించారు. ఇంటిలో నుండి మురుగు నీరు బయటికి పోవడానికి బానలు కాలువతో అనుసంధానించేవారు. స్నానపు గదులు కాలువకు దగ్గర్లో నిర్మించేవారు. గదులు నిర్మించడానికి కాల్చిన ఇటుకలు, వంకి తిరిగిన ఇటుకలు (L ఆకారపు) ఉపయోగించారు. కాలువలను శుభ్రం చేయడానికి తగిన రంధ్రాలుండేవి. రెండు లేదా ఎక్కువ అంతస్తులు ఉన్న గృహాల్లో నుంచి నిలువు గొట్టాల ద్వారా మురుగు నీరు వదిలేవారు. హరప్పా, మొహంజోదార్‌లలో ఈ వ్యవస్థ అద్భుతంగా ఉండేది. బన్వాలిలో కూడా వీధులు, కాలువల అవశేషాలు కనిపించాయి. ఇది వారి ఇంజనీరింగ్ నైపుణ్యానికి చక్కని నిదర్శనం.




**Drainage System**


**5.6.4 మహాస్నాన వాటిక** (Great Bath): ఇది మొహంజోదార్‌లో కనుగొనబడింది. 39 అడుగుల పొడవు, 23 అడుగుల వెడల్పు, 9 అడుగుల లోతు గల ఒక పెద్ద మహా స్నాన వాటిక బయల్పడింది. ఇది చతురస్రాకారంలో ఉంది. దీని అడుగుభాగాన 4 అడుగుల మందంతో గచ్చు (సున్నం) వేశారు. దీన్ని బహుశా ఉత్సవ లేదా పండుగ సందర్భాల్లో వాడేవారు. ఇది దుర్గంలోని చెరువులో ఒక భాగం. ఇది ఇటుకలతోనే నిర్మించబడింది. ఇరువైపుల నుంచి పైకి ఎక్కడానికి మెట్ల వరసలు ఉన్నాయి. నాలుగు వైపులా వరండాలుండి, విడివిడిగా గదులున్నాయి. నీరు బయటికి పోవడానికి, లోపలికి రావడానికి ఏర్పాట్లు చేశారు. వేడి నీటి సౌకర్యం ఉండేది. వేడి నీటి ఆవిరితో శరీరాన్ని కాచుకోవడానికి 'హమామ్'ను నిర్మించారు. స్త్రీ, పురుషులు వస్త్రాలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులుండేవి. స్నాన వాటిక మొత్తం నిడివి 180 అడుగులు, వెడల్పు 108 అడుగులు, నీరు ఇంకకుండా జిప్సమ్, బిటూమెన్ పదార్థాలు ఉపయోగించారు. ఈ స్నాన వాటికను "సింధూ నగర నిర్మాణంలో స్నాన వాటిక అద్భుతమైన కళా ఖండం'' అని సర్‌జాన్ మార్షల్ వ్యాఖ్యానించాడు.



**Great Bath**

**5.6.5 ధాన్యాగారం:** మొహంజోధార్‌లో అత్యంత పెద్ద ధాన్యాగారం కనుగొనబడింది. దీని పొడవు 45.71 మీటర్లు, వెడల్పు 51.23 మీటర్లు (150 × 75 అడుగుల) గల ధాన్యాగారం ఉంది. హరప్పాలో ఆరు ధాన్యాగారాలు ఉన్నాయి. వీటిలో ఇటుకలతో కట్టిన తిన్నెలున్నాయి. వీటి పొడవు, వెడల్పులు 15.23 × 6.09 మీటర్లు. ఇది నదీ తీరానికి కొన్ని మీటర్ల దూరంలోనే ఉన్నాయి. ఈ ఆరు ధాన్యాగారాలు కలిపి మొత్తం నేల వైశాల్యం 838.1025 చ.మీ. ఇవి దాదాపుగా మొహంజోదార్‌లోని పెద్ద ధాన్యాగారంకు సమానంగా ఉంటాయి. ఈ గిడ్డంగుల పరిమాణం, ఆనాటి ధాన్యపు నిల్వల ప్రాధాన్యతను తెలియజేస్తుంది. ఈ కట్టడాలకు ఆనుకొని వర్తులాకారపు కళ్ళాలు కనుగొన్నారు. వీటి సమీపంలో ధాన్యపు పొట్టు తీయడానికి ఉపయోగించే పరికరాలు లభ్యమయ్యాయి. ఈ పనులు చేయడానికి 2 గదులతో నిర్మించిన గృహ సముదాయం కనుగొన్నారు. వీటిలో బహుశా కూలీలు నివసించేవారు. కాళీబంగన్‌లో కూడా దక్షిణం వైపున ఇటుకలతో నిర్మించిన ప్లాట్ ఫారాలు బహుశా ధాన్యాగారాలని భావిస్తున్నారు.

**5.6.6 ఓడరేవు:** గుజరాత్ రాష్ట్రంలోని 'లోథాల్'లో ఒక కోటను, 'ఓడరేవు'ను గుర్తించారు. ఇది సమలంబ చతుర్భుజ ఆకారంలో ఉండి, ఉత్తరం నుండి దక్షిణానికి 213 మీటర్ల పొడవు, తూర్పు నుంచి పశ్చిమానికి 36 మీటర్ల వెడల్పు ఉంది. ఈ ఓడరేవుకు తూర్పు వైపు గోడలో 7 మీటర్ల వెడల్పు గల ద్వారం ఉంది. కాంబే సింధు శాఖకు కొద్ది దూరంలోనే ఉండటం వల్ల ఆ రోజుల్లో సబర్మతి నది దగ్గర ప్రవహించి ఉండవచ్చు. కావున వర్తక వ్యాపారాలు, ఎగుమతులు - దిగుమతులు ఈ ఓడరేవు ద్వారానే జరిగేవి. ఎస్.ఆర్. రావు ప్రకారం ఇక్కడ అంగళ్ళు వంటి నిర్మాణాల్లో పని వారు ఉత్పత్తికి వినియోగించే పనిముట్లను, ఉత్పత్తి చేసిన వస్తువులను చూడవచ్చు. ఓడరేవుకు ముందు భాగంలో వర్తకుల అంగడి వీధి ఉండేది.



**Lothal Dockyard**

**5.6.7 సామాజిక పరిస్థితులు:** సమాజంలో పేద, ధనిక వర్గాలుండేవని, వారు నివసించే భవనాల వల్ల తెలుస్తున్నది. నగరంలోని పెద్ద భవనాల్లో పాలకులు, మత గురువులు, వర్తక వ్యాపారాలు, ఉన్నత శ్రేణికి చెందిన వారు నివసించగా, నగరానికి బయట చిన్న గదుల్లో పేద ప్రజలు నివసించేవారు. సమాజంలో వివిధ రకాల వృత్తులుండేవి (కమ్మరి, కుమ్మరి, వఢ్రంగి మొదలగున్నవి). సంపన్నులు రత్నాలు, వెండి నగలు ధరించగా, పేదలు రాగి, మట్టితో చేసిన ఆభరణాలు ధరించేవారు. సింధూ ప్రజలు నూలు, ఉన్నితో తయారైన వస్త్రాలను ధరించేవారు. వీటిని అంతరీయం, ఉత్తరీయం అంటారు. స్త్రీలు శిరోజాలాలంకరణకు ప్రాధాన్యం ఇవ్వగా, పురుషులు గడ్డాలు పెంచుకొనేవారు. మొహంజోదార్‌లో రంగులు, పౌడర్, కాటుక, హరప్పాలో లోహం, మట్టి, దంతంతో చేసిన ముస్తాబు బరిణెలు, చాన్హుదార్‌లో మేజాలు, కంచు అద్దాలు, దంతపు దువ్వెనలు లభించాయి. కంటికి కాటుక, పెదాలకు రంగు, చర్మానికి పైనపు పూతలు వాడేవారని తెలుస్తున్నది. మొహంజోదార్‌లో లభించిన స్త్రీ నర్తకి కాంస్య విగ్రహం ఆధారంగా వారు వాడిన గాజులు, మెడలో మూడు లోలాకులు, వ్రేలాడదీసిన తాడు వంటి దండ లాంటి ఆభరణాలున్నాయి. సింధూ ప్రజలకు గోధుమలు, బార్లీ, వరి, జొన్న ప్రధాన ఆహారం కాగా, కోడి, గొర్రె, మేక, పంది, చేపలు, కూరగాయలు, పాలు, ఖర్జూరం కూడా ఆహారంలో భాగం. వంట పాత్రలు శిల, లోహం, దంతాలతో చేసిన వాటిని వాడేవారు. మట్టితో చేసిన ఆటబొమ్మలు ఖడ్గమృగం, పెద్దపులి, వానరం, కుక్క, పిల్లి, ఎలుగుబంటు, ముంగిస, ఉడుత, నెమలి, కోకిల రూపాల్లో గిలకలు, బొమ్మలు లభించాయి. ఇవి పిల్లల వినోదాలకి ఉపయోగించేవారు. చదరంగం, బాతులు, నృత్యం, సంగీతం, పాచికలాడడం ప్రధాన వినోదాలు. సింధూ ప్రజలకు తెలియని జంతువు 'గుఱ్ఱం'. పావురంను పూజించేవారు. కత్తులు, ఈటెలు, బల్లెములు, గొడ్డలి ప్రధాన ఆయుధాలు కాగా 'ఇనుము' గురించి వీరికి తెలియదు. తూనికలు, కొలతలను వీరు ఉపయోగించేవారు. మేక, పంది, గొర్రె, గాడిద, ఎలుక, ఆవు, కోళ్ళు మచ్చిక చేసుకొనేవారు. చనిపోయిన శవాలను మూత ఉన్న పేటికలో పెట్టి

వాటితో పాటు వస్తువులు, కానుకలు ఉంచి, ఇంటి ఆవరణంలో పూడ్చేవారు. సింధూ నాగరికతలో ప్రొటో ఆస్ట్రలాయిడ్, మెడిటేరినియన్, మంగోళాయిడ్, ఆల్పినాయిడ్ జాతుల సమ్మేళనంతో ద్రావిడ జాతి అవతరించిందని 'ఆచార్య భాష్యమ్' పేర్కొన్నాడు.

**5.6.8 ఆర్థిక పరిస్థితులు:** సింధూ ప్రజల ప్రధాన వృత్తి 'వ్యవసాయం', 'పశుపోషణ'. నాగలితో భూమిని దున్ని విస్తృతంగా వ్యవసాయం చేశారు. గోధుమ, బార్లీ, తృణ ధాన్యాలు, జొన్నలు, నువ్వులు పండించేవారు. పత్తి, నువ్వులు, బఠాణీలు, ఖర్జూరం వంటి వాణిజ్య పంటలు పండించేవారు. అయితే నాగలి గుర్తు ఎక్కడా కనిపించదు, సింధూ జలాల నుంచి సేద్యపు భూములకు ఒండ్రుమట్టిని సమకూర్చేవారు. నదులకు ఆనకట్టలు కట్టి, వరద నీటితో వ్యవసాయం చేసేవారు. వస్తువులను రవాణా చేయడానికి ఎద్దులను ఉపయోగించేవారు. సింధూ ప్రజలు ముళ్ళ కర్రతో భూమిని దున్ని వ్యవసాయం చేశారని డి.డి. కోశాంబి అభిప్రాయపడ్డాడు. కాళీబంగన్ వద్ద దుక్కి దున్నిన పొలం ఆనవాళ్ళు కనిపించాయి. లోథాల్‌లో వరిపొట్టుతో కూడిన మట్టి పెళ్ళలు లభించాయి. అధిక వ్యవసాయోత్పత్తులను గిడ్డంగులలో (ధాన్యాగారాల్లో) భద్రపరిచేవారు. దీన్ని బట్టి వరిని పండించారని తెలుస్తోంది. ఆవులు, దున్నపోతులు, మేక, గొర్రె, ఎద్దు, పెంపుడు జంతువులు. వ్యవసాయంతోపాటు, పశుపోషణకు ప్రాధాన్యం ఉంది. వివిధ ముద్రికల పై ఈ జంతువుల ప్రతిమలున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో రాగి కుండలు, కంచు లోహ ముద్రికలు, పూసలు, ఆభరణాల తయారీ వంటి పరిశ్రమలు ఉండేవి. వీటితోపాటు నేత పని, అద్దకం, ఇటుకల తయారీ, పోత పోయడం, రాతి పై ఆకృతులు చెక్కడం వంటి బహుముఖ కళలు, పరిశ్రమలుండేవి. ముద్రికల పై జంతు, స్త్రీ, పురుష దేవతా ప్రతిమలను ముద్రించేవారు. వీటి చిత్రీకరణలో సహజత్వం ఉట్టి పడుతుంది. స్త్రీ, పురుషులకు సంబంధించిన ఆభరణాలు తయారు చేసేవారు. ఇవేగాక ఇటుకల తయారీ, శిల్పాలు చెక్కడం, కంచుతో పోత పోయడం, పనిముట్లు, ఆయుధాల తయారీలో వారి సాంకేతిక పరిజ్ఞానం కనపడుతుంది. తాము తయారు చేసిన పారిశ్రామిక వస్తువులను, వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు తరలించేవారు. ఇరాక్, మెసపటోమియాతో వ్యాపారం చేసేవారు. వ్యవసాయ-వాణిజ్య-శ్రామిక వర్గాల మధ్య, నగరాలు, గ్రామాల మధ్య సమతౌల్యంతో కూడిన సమన్వయం ఈ నాగరికతలోని ఆర్థిక వ్యవస్థ యొక్క ముఖ్య లక్షణం.

**5.6.9 రాజకీయ పరిస్థితులు:** రాజకీయ పరిస్థితుల గురించి తెలుసుకోవడానికి స్పష్టమైన ఆధారాలు లేవు. కాని హరప్పా నగరం చుట్టూ నిర్మితమై ఉన్న కోట గోడ ఒక రాజకీయ వ్యవస్థకు చెందిందని అభిప్రాయం. ఉదా॥కు మొహంజోదార్‌లో లభించిన రాతి మీద చెక్కిన ఒక పురుషుని బొమ్మను మతాధికారిగా భావించారు. హరప్పా పూర్వ నాగరికతలో ముద్రికల పై అమ్మతల్లిని పోలిన మట్టి బొమ్మలు, తపస్సు చేస్తున్నట్లు చెక్కడం వల్ల 'మతాధిపతులు'లతో కూడిన పాలనా వ్యవస్థ ఉండేదని అభిప్రాయం. ఇది ఒక ప్రతిపాదన మాత్రమే. అయితే ప్రణాళికాబద్ధమైన నగర నిర్మాణం, మురుగు నీటి పారుదల సౌకర్యాలు, వీధుల శుభ్రం, రహదారులు వెడల్పుగా ఉండటం ఇవి అన్నీ పురపాలక సంఘం లాంటి ప్రభుత్వ వ్యవస్థ ఉండేదని చెప్పవచ్చు. రాజ భవనాలు గాని, బలమైన ఆయుధాలు గాని, శిరస్త్రాధారణ గాని ఎక్కడా లభించకపోవడం వల్ల రాజరికం లేదని చెప్పవచ్చు అని రాహుల్ సాంకృత్యాయన్ అభిప్రాయపడ్డాడు. ఈజిప్ట్, మెసపటోమియాలలో వలె హరప్పా ప్రాంతంలో ఎక్కడా దేవాలయాలు బయటపడలేదు. లోథాల్‌లో అగ్ని పూజలకు సంబంధించిన కొన్ని ఆనవాళ్ళు కనిపించాయి. పాలకులకు సామ్రాజ్య విస్తరణ చేయాలనే ఆసక్తి లేదు. కేవలం వ్యాపారం మీద ఆసక్తి ఉంది. కావున హరప్పాను సాంకేతిక నిపుణులు పరిపాలించి ఉండవచ్చని ఆర్.ఎస్. శర్మ అభిప్రాయపడ్డారు.

**5.6.10 మత పరిస్థితులు:** సింధూ ప్రజలు 'అమ్మతల్లి'ని ఆరాధించేవారు. అంతేకాక పశుపతిని, రావి చెట్టును, పాములను, పావురాలను పూజించేవారు. ముద్రికల పై మగ దేవుడు (బహుశా శివుడు లేదా పశుపతి) పద్మాసనం వేసుకొని కూర్చున్నట్లుగా, తల పై కొమ్ములు కలిగి, అతని చుట్టూ ఏనుగు, పులి, దున్నపోతు,

ఖడ్గమృగం ఉన్నాయి. 'యోని' చిహ్నాలు, భయంకర స్త్రీ రూపాలు గల ముద్రికలు, మట్టి ఫలకలు లభించాయి. కాబట్టి సింధూ ప్రజలు బహు దేవతారాధకులుగా చెప్పవచ్చు. స్నానవాటిక అనేది పుష్కరిణి అయి ఉంటుందని, ఉత్సవాలు, క్రీడల సమయంలో ఉమ్మడిగా ఉపయోగించేవారని డి.డి. కోశంబి వ్యాఖ్యానించాడు. పూజలో భాగంగా స్నానవాటిక ప్రక్కనే ఉన్న గదులలో సంభోగించేవారని, ఈ ఆచారం సుమేరియా, బాబిలోనియా దేవాలయాల్లోని 'ఇస్తార్' దేవతారాధనలో ఉండేదని చరిత్రకారుల అభిప్రాయం. జాన్ మార్షల్ అభిప్రాయంలో లింగపూజ, యోని పూజ జరిగేదని అభిప్రాయం. 'డెల్స్' దీనిని తిరస్కరించాడు. హరప్పాలో మూపురం కలిగి, ఒకే ఒక కొమ్ము కలిగిన ఎద్దు ముద్రికలు లభించాయి.

ఇంకా ముద్రికల పై స్వస్తిక్ చిహ్నాలు, ఎద్దు ముందు నాట్యం చేయడం, త్రిశూలం ఆరు కిరణాలు (బహుశా సూర్యుడు), నాట్యం వంటి బొమ్మలున్నాయి. కాళీబంగన్‌లో ఇటుకలతో నిర్మించిన యజ్ఞ వేదికల్లో (ఒక్కొక్కటి 75 × 75 సెం.మీ.) బూడిద, బొగ్గు, ఎముకలు లభించాయి. జంతు బలులుండేవి. చనిపోయిన వారిని మూడు రకాలుగా సంస్కారాలు జరిపేవారు. శవాన్ని గృహోపకరణాలు, కానుకలతో పాటు పూడ్చడం మొదటిది కాగా, శవాన్ని అడవి మృగాలకు, పక్షులకు వేసి, అస్తికలను భూస్థాపితం చేయడం రెండోది. పెట్టెలో శవాన్ని ఉంచి, దానితోపాటు కానుకలు, వస్తువులు (ఎముకలు, పూసలు, గాజులు, బొమ్మలు) ఉంచి, నివాస గృహాలకు దగ్గర్లో పూడ్చేవారు. ఇది మూడవది. లోథాల్‌లో రెండు అస్థి పంజరాలు ఒకే చోట పూడ్చటం కనుగొన్నారు. ఇవి హైందవ సాంప్రదాయాలను పోలి ఉన్నాయి.

**5.6.11 వర్తక వ్యాపారాలు:** సింధూ నాగరికత పట్టణ నాగరికత కావడం వల్ల, వర్తక వాణిజ్యాలు జీవనాడిగా ఉండేవి. హరప్పా ప్రజలు మెసపటోమియా, సుమేరియాలలో వ్యాపారం చేసేవారు. మెసపటోమియా ఆధారాల్లో సింధూను 'మెలుహ' అంటారు. మెసపటోమియా పురాణాల్లో 'తిల్మూన్' నేటి బహ్రేన్ ద్వీపం అని, ఇది గొప్ప వర్తక కేంద్రం అని ఆధారాలు చెపుతున్నాయి. 'వస్తుమార్పిడి' పద్ధతి (Barter System) ఉండేదని ఆర్.ఎస్. శర్మ అభిప్రాయం. సింధూ ప్రజలు మెసపటోమియాకు కలప, మట్టి, రాగి, బంగారం, కార్నిలియన్ వస్తువులు, పూసలు, రంగుల పక్షులు, దువ్వెనలు, దంతాలు, పత్తి, ముత్యాలను ఎగుమతి చేసేవారు. హరప్పా ప్రజలు ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్‌తో కూడా వాణిజ్యం చేశారు. మెసపటోమియాకు, సింధూకు మధ్య 'దిల్‌మున్, మకన్' అన్న వ్యాపార కేంద్రాలుండేవి. 'లోథాల్' ఓడరేవు ద్వారా వాణిజ్యం జరిగేది. హరప్పా వాసులు దక్షిణ భారతదేశం నుంచి బంగారం, ఇరాన్ నుండి వెండి, వైఢూర్యాలు, రాజస్థాన్, బెలుచిస్తాన్ నుంచి రాగిని, తూర్పు భారతదేశం నుండి సీసంను, ఆఫ్ఘనిస్తాన్ నుండి అగేట్, ఛాల్సిడోని, పశ్చిమ భారతం నుండి కార్నీయన్, మధ్యాసియా నుండి జెడ్‌రాయిని, మహారాష్ట్ర నుండి నీలమణిని (Amethyst) దిగుమతి చేసుకొనేవారు. సింధూ ఓడలు సముద్ర మార్గాన పర్షియాకు, అక్కడి నుండి మెసపటోమియాకు వస్తువులను చేరవేసేవారు. సింధూ వర్తకులు ఓడలకు దిక్సూచిగా 'పక్షిని' ఉపయోగించారు. మెసపటోమియాలోని 'ఫరా'లో ఒక ముద్రిక పై దిక్సూచి, పక్షి ఉన్న ఓడబొమ్మ కనిపించింది.

వ్యాపారంలో త్రాసులు, కొలతలు, తూనికలు దశాంశ పద్ధతిలో ఉపయోగించేవారు. తూనికలలో ఎక్కువగా కనిపించే తూనిక బరువు 13.64 గ్రాములు. ఇది నాటి ప్రామాణిక తూనికకు 1:16 నిష్పత్తిలో ఉండేది. సామాన్య ప్రజానీకరం తూనికలుగా గుజ్జురాళ్ళు ఉపయోగించేవారు. వాణిజ్యానికి సంబంధించిన ముద్రికలు మెసపటోమియాలో దొరికాయి. మట్టితో చేసిన ఎడ్లబండి లభించడం వల్ల రవాణాకు ఎడ్ల బండ్లను ఉపయోగించారని తెలుస్తుంది. మొహంజోదార్‌లో బయటపడిన ముద్రికల పై ఓడల బొమ్మలున్నాయి. 16 వస్తువులను ఒక ప్రమాణంగా ఉపయోగించారు. వస్తువుల తయారీలో ఖచ్చితత్వం, ప్రయోజకత్వం, సౌందర్య దృష్టి ఉండేవి.

**5.6.12 సాంకేతిక పరిజ్ఞానం:** హరప్పా సంస్కృతి కంచు యుగానికి చెందింది. వీరు అనేక రాతి, కంచు, ఎముకలతో తయారు చేసిన పనిముట్లను ఉపయోగించారు. రాగిని 'రాజస్థాన్'లోని 'ఖేత్ర గనులు', బీహార్‌లోని 'హజారిబాగ్'లో తగరపు కొలుములు కనిపించాయి. విగ్రహాలు, పాత్రలు, పనిముట్లు, గొడ్డళ్ళు, రంపాలు, చాకులు, బల్లాలు తయారు చేయడంలో సాంకేతిక పరిజ్ఞానం కనపడుతుంది. మొహంజోదార్‌లో పత్తితో నేసిన బట్ట లభించింది. ఇటుకల తయారీ, తాపి పని, ముద్రికల తయారీ, బట్టల పై డిజైన్లు, ఎర్రమట్టి బొమ్మల తయారీ, పూసల తయారీ, నగల తయారీలో చక్కని నైపుణ్యం ఉండేవి. తూనికలు, కొలతలు వారి సాంకేతిక పరిజ్ఞానానికి నిదర్శనం. వివిధ రకాల కళాకారులు, వృత్తుల వారు హరప్పా సమాజంలో ఉండేవారు. కుమ్మరి సారెను ఉపయోగించడంలో సిద్ధహస్తులు.

## 5.6 సారాంశం:

1. సింధు లోయ నాగరికత ప్రస్తుత భారతదేశం, పాకిస్తాన్‌లో గల గగ్గర్ హక్రా, సింధు నదుల పరీవాహక ప్రాంతంలో విలసిల్లిన అతి ప్రాచీన నాగరికత.
2. ఈ నాగరికతకు చెందిన హరప్పా నగరం మొదటగా వెలికి తీయుటచే ఇది సింధు లోయ హరప్పా నాగరికత అని పిలువబడుతున్నది. సింధు నాగరికత మెసపటోమియా, ప్రాచీన ఈజిప్టు కంచు యుగాలకు సమకాలికమైన అతి ప్రాచీన నాగరికతల్లో ఒకటి అత్యంత అభివృద్ధి చెందిన దశగా గుర్తించబడిన నాగరికతను హరప్పా నాగరికతగా పేర్కొంటారు.
3. బాగా అభివృద్ధి చెందిన పట్టణపు నాగరికత.
4. అనేక రకాలైన శిల్పాలు, ముద్రలు, పింగాణీ, మట్టి పాత్రలు, ఆభరణాలు, అనే టెర్రాకోట బొమ్మలు, ఇత్తడి వస్తువులు మొదలైనవి ఎన్నో త్రవ్వకాలు జరిపిన ప్రదేశంలో లభించాయి.
5. "మాగన్", "దిల్మన్", "మెలుహా" అనే మూడు ప్రాంతాలతో "వాణిజ్య సంబంధాలు కలిగి ఉండేవారు.
6. సింధు లోయ నాగరికత పశ్చిమాన పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ నుండి తూర్పున పశ్చిమ ఉత్తరప్రదేశ్ వరకు, ఉత్తరాన ఈశాన్య ఆఫ్ఘనిస్తాన్ నుండి దక్షిణాన గుజరాత్ రాష్ట్రం వరకు విస్తరించింది.
7. సింధు లోయ నాగరికతలో నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ ఆ కాలంలో చాలా అభివృద్ధి చెందినది.
8. ఇక్కడి ప్రజలు మృతులను పాతి పెట్టేవారు. అయితే వీరు ఇద్దరు, ముగ్గురులని కలిపి ఖననం చేసేవారు. హరప్పా ఇంజినీర్లు తమ కొలతలకు దశాంశ విధానాన్ని వాడినట్లు తెలుస్తున్నది.
9. బరువులను కొలవడానికి వాడిన షడ్భుజాకారపు కొలమానాలు కూడా దశాంశ విధానాన్నే సూచిస్తున్నాయి. వారు వాడిన బరువులు ఖచ్చితంగా 4:2:1 నిష్పత్తిలో ఉన్నాయి.
10. వ్యాపారం, రవాణా సౌకర్యాలు, హస్తకళలు, ఓడరేవు నిర్మాణం బాగా అభివృద్ధి చెందాయి.

## 5.8 నమూనా ప్రశ్నలు:

1. సింధూ నాగరికత పుట్టుక మరియు నాగరికత విస్తరణను వివరించండి.
2. సింధూ నాగరికతలోని ముఖ్యమైన ప్రదేశాలు, వాటి లక్షణాల గురించి చర్చించండి.
3. సింధూ నాగరికత యొక్క లక్షణాలను వివరించండి.
4. సింధూ నాగరికత కాలం నాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ, మత పరిస్థితులను తెలపండి.

## 5.9 ఉపయుక్త గ్రంథాలు:

1. Raymond Allchin & Bridget : The Rise of Civilization in India & Pakistan
2. R.S. Sharma : Mistery of Ancient India
3. D.D. Kosambi : The Culture and Civilization of Ancient Indian : An Historical Outline.
4. A.L. Basham : The Wonder that was India
5. B.B. Lal : Indus Valley Civilization
6. S.P. Gupta : Frontiers of the Indus Civilization
7. Romila Thapar : History of India

పాఠ్యభాగ రచయిత

డా॥ వి. రాజ్ మహమ్మద్

పాఠం - 6

# సింధులోయ నాగరికత - కళలు - పతనం

## 6.0 లక్ష్యం:

1. సింధు లోయ నాగరికత కళలు, కళా రూపాలలో శిల్పాలు, ముద్రలు, కుండలు, బంగారు ఆభరణాలు, టెర్రకోట బొమ్మలు మొదలైన వాటి గురించి తెలుసుకోవడం.
2. గడ్డం మనిషి, డాన్స్ గర్ల్, పశుపతి, అమ్మతల్లి, ముద్రికలు, కంచుతో పోత పోసిన అనేక మానవ మరియు జంతువుల బొమ్మలు, వాటిలోని కళలను తెలుసుకోవడం.
3. సింధు లోయ నాగరికతలో కుండలు, ముద్రికలు, పూసలు, ఆభరణాలు మరియు సౌందర్య సాధనాలు వంటి ముఖ్యమైన పరిశ్రమలు గురించి తెలుసుకోవడం ప్రధాన లక్ష్యాలు.
4. సింధు లోయ నాగరికత యొక్క పతనానికి గల కారణాలను తెలుసుకోవటం ప్రధాన లక్ష్యం.

## పాఠ్య నిర్మాణ క్రమం:


**6.1** **ఉపోద్ఘాతము**

**6.2** **శిల్ప కళ**

**6.3** **లిపి**

- **6.3.1** **గడ్డం మనిషి**
- **6.3.2** **మగ మొండెం**

6.4 Bronze Casting

- **6.4.1** **డాన్స్ గర్ల్**
- **6.4.2** **పశుపతి**
- **6.4.3** **అమ్మతల్లి**
- **6.4.4** **ముద్రికలు**
- **6.4.5** **కుండలు**
- **6.4.6** **పూసలు, ఆభరణాలు మరియు సౌందర్య సాధనాలు**

**6.4** **సింధూ నాగరికత పతనం**

**6.5** **సారాంశం**

**6.6** **పదకోశం**

**6.7** **నమూనా ప్రశ్నలు**

**6.8** **ఉపయుక్త గ్రంథాలు**

## 6.1 ఉపోద్ఘాతము:

సింధూ నాగరికత తామ్ర శిలా యుగ సంస్కృతుల్లో అతి విశిష్టమైన నాగరికత. ఈ నాగరికతను 'హరప్పా నాగరికత' అని కూడా అంటారు. ఈ నాగరికత సుమారు 13 లక్షల చ॥కి॥మీ॥ విస్తరించింది. ఈ నాగరికతకు చెందిన అనేక ప్రదేశాలలో త్రవ్వకాలు నిర్వహించడం వల్ల అనేక రకాల అవశేషాలు బయటపడతాయి. ఈ అవశేషాల ఆధారంగా ఆ కాలం నాటి సామాజిక, రాజకీయ, ఆర్థిక, మత పరిస్థితులను తెలుసుకోవచ్చును. అంతేగాక సింధూ నాగరికత కాలం నాటి వస్తు సంస్కృతి ఆధారంగా వారి వాస్తు, శిల్ప కళను అంచనా వేయవచ్చు. త్రవ్వకాల్లో లభించిన ప్రతిమలు, ముద్రికలు, కుండలు, పూసలు, ఆభరణాలు, ఇతర సౌందర్య సాధనాల్లో వారి శిల్ప కళ కనపడుతుంది. నర్తకి బొమ్మ (Dancing Girl), పశుపతి, అమ్మతల్లి, గడ్డం మనిషి, మగ మొండెం, కుండల పై అనేక రకాల ఆకృతులు వారి శిల్ప కళకు నిదర్శనాలుగా నిలుస్తాయి. ముద్రికలు, కుండలు, పూసలు, ఆభరణాల తయారీ వంటి పరిశ్రమలు సింధు నాగరికతలో వృద్ధి చెందాయి. పింగాణి, మట్టి పాత్రలు తయారు చేయడం, నగిషీలు చెక్కడం, ఆభరణాలకు మెరుగులు దిద్దటం హరప్పా నాగరికత శిల్ప కళను తెలియ చేస్తున్నాయి. అయితే కాలానుగుణంగా వాతావరణంలో మార్పులు రావటం, భూకంపాలు, ఆర్యుల దండయాత్ర, వరదల వల్ల సింధూ నాగరికత పతనమైంది.

## 6.2 శిల్ప కళ:

హరప్పా సంస్కృతిలో శిల్ప కళకు ప్రాధాన్యం ఉండేది. చిత్ర కళ ఎక్కువగా కుండలపై కనిపిస్తుంది. లోథాల్‌లో లభించిన మట్టి పాత్రపై అనేక రకాల డిజైన్లు గమనించవచ్చు. హరప్పా పాత్ర మీద వర్తులాకారంలో చెట్ల డిజైన్లను, మానవాకారాలు చిత్రించిన పాత్రలు కూడా లభించాయి. ఈ నాగరికతకు సంబంధించి 2000లకు పైగా ముద్రికలు లభించాయి. వీటిపై ఒంటికొమ్ము ఎద్దు, బర్రె, పులి, ఖడ్గమృగం, గొర్రె, ఏనుగును చిత్రించారు. లోహాలలో కంచుతో చేసిన నర్తకి విగ్రహం శిల్ప కళకు నిదర్శనం. హరప్పాలో రంగు రాతి విగ్రహం పై నగిషి చెక్కిన వస్త్రాన్ని, కుడి చేతి క్రింది నుండి ఎడమ భుజం మీద కప్పుకొన్నట్లుగా, పొట్టి వెంట్రుకల్ని రబ్బర్ బాండ్ లాంటి వస్తువుతో ముడి వేసుకొన్నట్లుగా చెక్కబడింది. ఎర్రమట్టి విగ్రహాలపై జంతువుల బొమ్మలు ముద్రించారు. మొహంజోదార్‌లో లభించిన అమ్మతల్లి, గడ్డం మనిషి విగ్రహాల్లో గొప్ప శిల్ప కళా నైపుణ్యం ఉంది. కాళీబంగన్‌లో లభించిన ముద్రికల పై ఖడ్గము, ఏనుగు, దున్నపోతు ముద్రించబడి ఉన్నాయి. 'గుఱ్ఱం' హరప్పా ప్రజలకు తెలియదు, కాని 'సుర్కటోడా'లో గుఱ్ఱపు గుర్తు గల ఆనవాళ్లు లభించాయి. మొహంజోదార్‌లో లభించిన వృషభ చిహ్నం ఉన్న ముద్రిక వారి సాంకేతిక, శిల్ప కళకు నిదర్శనం. చిత్ర కళలో జంతువులు, పక్షులేగాక H ఆకారంలోని సమాధుల్లో ప్రత్యేక చిత్రాలు ఉన్నాయి. చిత్రకళలో చుక్కలు, నక్షత్రాలు, ఆరు దళాల పద్మాలు, వక్రరేఖలు, గజిబిజి రేఖలు, కంకుల వంటి నమూనాలు, ఆకులు, కాడలు వంటి రేఖా గణిత యుక్త నమూనాలున్నాయి. కుండల పై వేరు వేరు రంగుల్లో నమూనాలు గీసేవారు. మొహంజోదార్‌లో లభించిన నృత్య భంగిమ గల నర్తకి విగ్రహం సర్ జాన్ మార్షల్‌ను ఆశ్చర్యానికి గురి చేసింది. అనేక రకాలైన శిల్పాలు, ముద్రలు, పింగాణి, మట్టి పాత్రలు, ఆభరణాలు, నత్త గుల్లలపై నగిషీలు, మెరుగులు దిద్దిన స్టీటైట్ పూసలు హరప్పా నాగరికత శిల్ప కళను తెలియజేస్తాయి.

## 6.3 లిపి:

సింధూ నాగరికత ప్రజల లిపి "చిత్రలిపి". కొన్ని ముద్రికలపై లిపి కుడి నుండి ఎడమ వైపుకు వ్రాయగా, మరి కొన్ని ముద్రికల్లో ఎడమ నుండి కుడి వైపుకు వ్రాశారు. కాబట్టి దీన్ని 'సర్పలేఖన లిపి' అని కూడా అంటారు. ఈ లిపికి సంబంధించి తొలి నమూనాలు 1853లో కనిపించినా, 1923 వరకు దాన్ని చదవటం సాధ్యం కాలేదు. కొందరు చరిత్రకారులు దీనికి, ద్రవిడ భాషకు దగ్గర సంబంధం ఉందని, మరి కొందరు ఈజిప్ట్, సుమేరియా లిపిలతో సంబంధం ఉందని వ్రాశారు. కాని ముద్రికల పై లభించిన చిత్రాలు, బొమ్మలు, గుర్తులు కేవలం అక్షరాలకు సంకేతాలని వాదించారు. ఇవి వారి

భావానికో, శబ్దానికో, వస్తువుకో సంకేతంగా ఉపయోగించారు,  ఈ లిపి పూర్తిగా స్వదేశీయమైనదని మరి కొందరు వ్యాఖ్యానించారు. సింధూ లిపి సంస్కృత భాషకు దగ్గరగా ఉందని ఎస్.ఆర్. రావు అభిప్రాయపడగా, సింధూ లిపి ద్రవిడమని ఫాదర్ హెన్రీ హిరాన్ అభిప్రాయపడ్డాడు. సోవియట్ పండితుడు 'డాన్ట్ గురోవ్' కూడా ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు. ఐరావతం మహదేవన్ ఈ లిపిని చదవడానికి ఎంతగానో కృషి చేశాడు.



**Script on Seals**



**Indus Script**

**6.2.1 గడ్డం మనిషి (ప్రీస్ట్ మ్యాన్, ప్రీస్ట్-కింగ్):** గడ్డం ఉన్న వ్యక్తి యొక్క రూపం మొహంజోదారోలో కనుగొనబడింది. ఇది స్టెటైట్‌తో తయారు చేయబడింది.



**ప్రీస్ట్ మ్యాన్ (మొహెంజోదారో)**

ఈ బొమ్మను పూజారి (ప్రీస్ట్ మ్యాన్) అని భావించారు. మొహెంజోదార్‌లో లభించిన ప్రౌఢ హరప్పా నాగరికత దశకు చెందిన శిల్పం, "మతాధికారి రాజు'' (Priest King) అని భావిస్తున్నారు. ఇది కరాచీ నేషనల్ మ్యూజియమ్‌లో ఉంది. కుడి చేయి కిందకు వచ్చి, ఎడమ భుజాన్ని కప్పుతూ శాలువా ఉంటుంది. శాలువా ట్రెఫాయిల్ నమూనాతో అలంకరించబడింది. ధ్యాన ఏకాగ్రతలో ఉన్నట్లుగా కళ్ళు పొడవుగా మరియు సగం మూసుకుని ఉంటాయి. ముక్కు పొడవుగా, షార్ట్ కట్ మీసం, చిన్న గడ్డం మరియు మీసాలు ఉంటాయి. జుట్టు మధ్యలో విడదీయబడింది మరియు తల చుట్టూ తల పాగా చుట్టబడి ఉంది.

**6.2.2 మగ మొండెం (Male Torso):** హరప్పాలో కనిపించే ప్రధాన కళా ఖండం మగ మొండెం. ఇది రెడ్ శాండ్‌స్టోన్‌తో తయారు చేయబడింది. తల మరియు చేతుల అనుసంధానం కోసం మెడ మరియు భుజాలలో సాకెట్ రంధ్రాలు ఉన్నాయి. కాళ్ళు, చేతులు విరిగి వున్నాయి. భుజాలు బాగా కాల్చబడి మరియు ఉదరం కొద్దిగా ముందుకు ఉంటుంది. బాగా చెక్కిన మరియు పూర్తి చేసిన శిల్పాలలో ఇది ఒకటి.



**Male Torso**

## 6.4 Bronze Casting:

కంచుతో పోత పోసిన అనేక మానవ మరియు జంతువుల బొమ్మలు ఉన్నాయి. సింధు నాగరికతలోని దాదాపు అన్ని ప్రధాన ప్రదేశాలలో విస్తృత స్థాయిలో ఇలాంటివి ఉన్నాయి. జంతువుల ఆకృతులలో గేదె, మేక, కుక్క, ఎద్దు మరియు పక్షి యొక్క అవశేషాలు లభించాయి.

**6.4.1 నర్తకి (Dancing Girl):** మొహెంజో-దారోలో Dancing Girl విగ్రహం కనుగొనబడింది. ఇది కంచుతో తయారు చేయబడింది. సింధు లోయ నాగరికత కళా ఖండాలలో ఇది ఒకటి. నృత్యం చేస్తున్న అమ్మాయి యొక్క ఎత్తు సుమారు 4.1 అంగుళాలు. డ్యాన్సింగ్ గర్ల్ అనేది లాస్ట్-మైనపు కాస్టింగ్‌లో చేసిన చరిత్రపూర్వ కాంస్య శిల్పం. నగ్నంగా ఉన్న యువతి లేదా అమ్మాయిని శైలీకృత ఆభరణాలతో, నమ్మకంగా, సహజమైన భంగిమలో నిలబడి ఉంది. డ్యాన్సింగ్ గర్ల్ ఒక కళా ఖండంగా గుర్తించబడింది మరియు ఇది సింధు లోయ నాగరికత యొక్క సాంస్కృతిక కళారూపం. 1926లో మొహెంజదారోలోని "HR ప్రాంతం"లో బ్రిటిష్ పురావస్తు శాస్త్రవేత్త ఎర్నెస్ట్ మాకే ఈ విగ్రహాన్ని మొదటిసారిగా కనుగొన్నారు. ఇది ఇప్పుడు నేషనల్ మ్యూజియం, న్యూ ఢిల్లీలో ఉంది. అమ్మాయి నగ్నంగా ఉంది, అనేక కంకణాలు మరియు నెక్లెస్ ధరించింది మరియు ఆమె తుంటిపై ఒక చేతితో సహజంగా నిలబడి ఉన్నట్లు చూపబడింది. ఆమె తన ఎడమ చేతికి 24 నుండి 25 కంకణాలు మరియు ఆమె కుడి చేతికి 4 కంకణాలు ధరించింది. ఆమె కుడి చేయి ఆమె తుంటి పై ఉంది మరియు ఆమె ఎడమ చేయి సాంప్రదాయ భారతీయ నృత్య సంజ్ఞలో ఉంది. రెండు చేతులు అసాధారణంగా పొడవుగా ఉన్నాయి. ఆమె నెక్లెస్‌లో మూడు పెద్ద పెండెంట్‌లు ఉన్నాయి. ఆమె పొడవాటి జుట్టును ఆమె భుజంపై ఉంచే పెద్ద బన్‌లో అమర్చారు. ఈ సున్నితమైన కాస్టింగ్ బన్‌లో పొడవాటి జుట్టును కట్టి, ఎడమ చేతికి కంకణాలు ఉన్నాయి. ఆమె మెడలో నెక్లెస్ కనిపిస్తుంది. ఆమెకు పెద్ద కళ్లు మరియు ఫ్లాట్ ముక్కు ఉంది.



**మొహెంజోదారో నర్తకి**

జాన్ మార్షల్ మొట్టమొదటి సారిగా మొహంజోదార్‌లో నృత్య భంగిమలో నిల్చున్న ఒక నర్తకి ఇత్తడి విగ్రహాన్ని చూడగానే ఈ విధంగా పేర్కొన్నాడు. "ఈ విగ్రహాలను చూసినపుడు అవి చరిత్ర పూర్వ యుగానికి చెందినవని నేను నమ్మలేకపోయాను. ఈ బొమ్మల ద్వారా పురాతన కళ, సంస్కృతులకు సంబంధించి మనకున్న అభిప్రాయాలు పూర్తిగా తల్లక్రిందులవుతాయి. గ్రీకుల హెల్లెనిస్ట్ నాగరికత కాలం వరకూ ఇలాంటి విగ్రహాలు నమూనాలు ఎవరూ రూపొందించలేదని అంతకు ముందు మనం అనుకొన్నాం. అందువల్ల ఎక్కడో ఏదో పొరపాటు జరిగి తరువాతి తరానికి చెందిన ఈ బొమ్మలు అంతకు ముందటి మూడువేల యేండ్ల క్రిందటి నాగరికతలో భాగంగా మనకు దొరికాయనుకొన్నాను. ఈ బొమ్మలలో చూపిన శరీర సౌష్టవత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. తరువాతి చాలా కాలానికి రూపొందిన గ్రీకు శిల్ప కళనూ ఈ సింధులోయ తీరపు నాగరికులు ముందే ఊహించారా? అని పేర్కొన్నాడు జాన్ మార్షల్."

**6.4.2 పశుపతి:** మొహెంజోదారోలో లభించిన ముద్రికలలో కొన్నింటి పై పద్మాసనంలో ఉన్న బొమ్మ (పశుపతి), తల్లక్రిందులుగా ఉన్న మనిషి బొమ్మ ఉన్నాయి.



**పశుపతి ముద్రిక**

మొహెంజోదార్‌లో పశుపతి ముద్రిక కనుగొనబడింది. ఇది 'స్టిటైట్' (Steatite) తో తయారు చేయబడింది. ఇందులో ఒక వేదిక మీద కూర్చుని ఉన్న మూడు ముఖాల మూర్తి (త్రిముఖ) ఉంటాడు. ఆ వేదికను ఆవరించి ఏనుగు, పులి, ఖడ్గ మృగం, దున్నపోతు, జింక ఉన్నాయి. పశుపతి కొమ్ములు కలిగి, చుట్టూ పశువులతో అలంకరించబడ్డాడు. కావున 'పశుపతి' అని భావించారు. పశుపతి అనగా పశువులను సంరక్షించువాడు అని అర్థం. ఇతడిని శివుని రూపంగా భావిస్తారు. ఇతడిని సింధు లోయ నాగరికతలో యోగ రూపంలో, లింగ రూపంలో పూజించేవారు. జాన్ మార్షల్ ప్రకారం శివునికి మూడు ముఖాలు ఉండటం, పశువులను పాలించడం (పశుపతి), యోగ ముద్రలో ఉండటం (యోగి)తో ఈ విగ్రహం చారిత్రపూర్వ యుగంలో శివుడిగా పశుపతిగా ఆరాధనలందుకొన్న దేవుని ప్రాచీన మూలమని అభిప్రాయపడ్డాడు. ఇతడు 'ప్రోటో శివుడిగా' గుర్తింపు పొందాడు. కొన్ని ముద్రలలో చిత్రించబడిన బూర లాంటి పరికరం, లోథాల్‌లో లభించిన రెండు శంఖం లాంటి వస్తువులు అప్పట్లో వారు తంత్రీ వాద్యాలను వాడి ఉండవచ్చునని నిరూపిస్తున్నాయి. పాచికల లాంటి అనేక ఆట వస్తువులు, బొమ్మలు వారు వాడినట్లు తెలుస్తున్నది.

మొహెంజోదార్‌లో ఎద్దు యొక్క చిత్రం కనుగొనబడింది. ఇది తన తలని కుడి వైపుకు తిప్పి నిలబడి, మెడ చుట్టూ త్రాడు ఉంది. గుజరాత్ మరియు కాలిబంగన్‌లో టెర్రకోట బొమ్మలు మరింత వాస్తవికమైనవి. టెర్రకోటలో, గడ్డం ఉన్న మగవారి యొక్క కొన్ని బొమ్మలు, వంకరగా ఉన్న వెంట్రుకలు, వారి భంగిమ దృఢంగా నిటారుగా, కాళ్లు కొద్దిగా దూరంగా మరియు చేతులు శరీర వైపులా సమాంతరంగా ఉంటాయి. ఈ బొమ్మను దేవత అని

భావించారు.




**టెర్రకోట బొమ్మలు**



**ఎడ్ల బండి**

కొమ్ముల దేవత యొక్క టెర్రకోట ముసుగు కూడా కనుగొనబడింది. చక్రాలు, ఈలలు, గిలక్కాయలు, పక్షి జంతువులు, మరియు బొమ్మల బండ్లు కూడా టెర్రకోటలో ఉన్నాయి. ఎడ్ల బండి రవాణాను చూచిస్తాయి. అత్యంత ముఖ్యమైన టెర్రకోట బొమ్మలు మాతృ దేవతను సూచిస్తాయి.

**6.4.3 అమ్మ తల్లి (Mother Goddess):** ప్రధానంగా మొహెంజోదార్‌లో కనుగొనబడింది. ఛాతీపై నెక్లెస్‌లు వేలాడదీయబడి మరియు నడుము వస్త్రం ధరించి ఉంది. శిరో వస్త్రంలు, మెడలో పూసలు, హారాలు, చెవి రింగులు ప్రతి వైపు ప్రొజెక్షన్ వంటి కప్పుతో ఫ్యాన్ ఆకారపు శిరస్త్రాణం అమ్మ తల్లి యొక్క ప్రత్యేక అలంకార లక్షణం. బొమ్మ యొక్క గుళికల కళ్ళు మరియు ముక్కు చాలా ముడిగా ఉంటాయి, త్రవ్వకాల్లో లింగా కృతులు లభించాయి. దీనిని బట్టి లింగ పూజ ఉండేది అని తెలుస్తున్నది.



Mother Goddess , Terracota
Indus Valley

**6.4.4 ముద్రికలు:** ఈ ముద్రికలు (సీల్స్) వివిధ ప్రదేశాల నుండి వేలాది కనుగొనబడ్డాయి, సాధారణంగా స్టీటిట్, మరియు అప్పుడప్పుడు అగేట్, చెర్ట్, రాగి, ఫైయెన్స్ మరియు టెర్రకోట, యునికార్న్ ఎద్దు, ఖడ్గమృగం, పులి, ఏనుగు, బైసన్, మేక, గేదె మొదలైన జంతువుల అందమైన బొమ్మలతో ప్రయోజనం ప్రధానంగా వాణిజ్యపరంగా ఉండేది. వారు తాయెత్తులుగా కూడా ఉపయోగించబడ్డారు, వారి యజమానుల వ్యక్తులపై, బహుశా ఆధునిక గుర్తింపు కార్డులు వలె తీసుకువెళ్లారు. ప్రామాణిక హరప్పా ముద్ర 2 x 2 చదరపు అంగుళాలు. ప్రతి ముద్ర ఇంకా చిత్రించబడని పిక్టోగ్రాఫిక్ స్క్రిప్ట్‌లో చెక్కబడింది. బంగారం మరియు ఐవరీలో కూడా కొన్ని ముద్రలు కనుగొనబడ్డాయి.



**Harappan Seals**

పశుపతి మహాదేవుని ముద్రలు మొహెంజోదార్‌లో కనుగొనబడింది. ఈ ముద్ర మానవ కాళ్లపై కూర్చొని క్రాస్ లెగ్‌గా చిత్రీకరించబడింది. ఒక ఏనుగు మరియు పులి మూర్తి యొక్క కుడి వైపున చిత్రీకరించబడ్డాయి, ఎడమవైపు ఒక ఖడ్గ మృగం మరియు ఒక గేదె కనిపిస్తాయి. సీటు క్రింద రెండు జింకలు (జింకలు) చూపించబడ్డాయి (అతని పాదాల దగ్గర) మూర్తికి మూడు కొమ్ముల తల ఉంది. మార్షల్ కొన్ని అండాకారపు సున్నపురాయి రాళ్లను యోని (Yonis)కు ప్రతీకగా సూచించడానికి ప్రతిపాదించాడు. దీనిని బట్టి యోనిని కూడా పూజించారు. స్వస్తిక్ ముద్రలు అత్యంత ప్రధానమైనవి మరియు ఈ ముద్రల సాపేక్ష పరిమాణం సామాజిక, ఆర్థిక, రాజకీయ మరియు మతపరమైన సోపాన క్రమాన్ని ప్రతిబింబిస్తుంది. వాణిజ్య లావాదేవీలో ముద్రలు ఉపయోగపడ్డాయి.

**6.4.5 కుండలు** (Pottery)**:** సింధు లోయ నాగరికతలో, కుండలు ఒక ముఖ్యమైన పరిశ్రమ. సింధు లోయ నాగరికతలో కుండలు చక్రంతో తయారు చేయబడినవి. కొన్ని కుండలు చేతితో తయారు చేయబడినవి. పెయింట్ చేసిన కుండల కంటే సాధారణ కుండలు సర్వ సాధారణం. ఇవి ఎరుపు బంకమట్టి, చక్కటి ఎరుపు లేదా బూడిద రంగులో ఉంటాయి. బ్లాక్ పెయింటెడ్ వేర్‌లో చక్కటి పూత, దానిపై రేఖాగణిత, వృక్ష, జ్యామితీయ రూపాలు మరియు జంతు ఆకృతి నిగనిగలాడుతూ ఉండేవి. మట్టితో కుమ్మరి చక్రంపై తయారు చేయబడిన పెయింట్ చేసిన మట్టి కూజా మొహెంజోదార్‌లో కనుగొనబడింది. కుమ్మరి చేతి వ్రేళ్ల ఒత్తిడి ద్వారా ఆకారం తయారు చేయబడింది. బంకమట్టి రకం కుండలని కాల్చిన తర్వాత, దానికి నలుపు రంగు వేసేవారు. ఫినిషింగ్ టచ్‌గా హై పాలిషింగ్ జరిగింది.

**సింధు లోయ నాగరికత కుండల లక్షణాలు:** పెయింట్ చేయబడిన అలంకరణలు వైవిధ్యమైన క్షితిజ సమాంతర రేఖలు, అదనంగా పక్షులు, చేపలు మరియు జంతువుల బొమ్మలు కుండల పై ఉండేవి. హరప్పా కుండలలో కనిపించే ముఖ్యమైన ఆకృతులలో పీఠం, గిన్నెలు, గోబ్లెట్‌లు, స్థూపాకార పాత్రలు మొత్తం చిల్లులు గల గిన్నెలు ఉన్నాయి. కొన్ని రింగ్ బేస్‌లు చేతితో తయారు చేసిన కుండల పై కనుగొనబడ్డాయి. కుమ్మరి చక్రం పై తయారు చేయబడిన కుండలు బట్టీలలో కాల్చేవారు. కుండల ముఖ్యంగా Glazed, (పురాతన ప్రపంచంలో ఈ రకమైన తొలి ఉదాహరణ), incised, polychrome, perforated and knobbed వంటి వివిధ రకాల కుండలను హరప్పా ప్రజలు ఉపయోగించారు. పాలీక్రోమ్ కుండలు (చేతితో నిర్మించిన సిరామిక్‌ను అలంకరించడానికి 3 లేదా అంతకంటే ఎక్కువ ఖనిజ రంగులను ఉపయోగించినప్పుడు సృష్టించబడతాయి) చాలా అరుదు. ఇవి ప్రధానంగా ఎరుపు, నలుపు మరియు ఆకుపచ్చ రంగులలో ఉన్నాయి. తక్కువ తెలుపు మరియు పసుపు రంగులలో రేఖా గణిత నమూనాలతో అలంకరించబడిన చిన్న కుండీలు కూడా చాలా అరుదు. గోడ అంతటా చిన్న రంధ్రాలు మరియు

దిగువన పెద్ద రంధ్రం ఉన్నందున చిల్లులు గల కుండలను బహుశా మద్యాన్ని వడకట్టడానికి ఉపయోగించారు అని చరిత్రకారులు భావించారు. కుండలు, కుండీలు వివిధ రకాల అలంకరణ, కొలతలతో ఉండేవి.



**హరప్పా కుండలు & కుండీలు**

పరిణతి చెందిన హరప్పా కుండలు చక్రాలతో తయారు చేయబడినవి. ఇది సరస్వతి మరియు సింధూ ప్రాంతం యొక్క పశ్చిమం రెండింటి యొక్క పూర్వ హరప్పా సంస్కృతి యొక్క సిరామిక్ సంప్రదాయం సమ్మేళనాన్ని సూచిస్తుంది. పరిపక్వ హరప్పా దశలో కుండలు, పెద్ద నిల్వ పాత్రలు రేఖాగణిత నమూనాలతో ప్రకాశవంతమైన ఎరుపు ఉపరితలం పై నల్ల రంగులో అద్భుతంగా పెయింట్ చేయబడ్డాయి. సౌరాష్ట్ర (సింధు ప్రాంతం)లో నలుపు మరియు ఎరుపు పాత్రల కుండలు కనుగొనబడ్డాయి.



**Burial Pottery**

హరప్పాలో ఒక స్మశానవాటికలో కనుగొన్న కుండలో రెండు జింకలు మరియు ఒక వేటగాడితో వేటాడే దృశ్యాన్ని చూడవచ్చు. లోథాల్‌లో కనుగొన్న ఒక కూజాపై రెండు పక్షులు చెట్టుపై కూర్చున్న దృశ్యం, ఒక చేపను పట్టుకొని ఉన్నట్టు చిత్రీకరించబడింది. హరప్పా కుండల జాడలు (క్రీ.పూ. 2300 నుండి 2000 వరకు) బహ్రెయిన్‌లోని పురావస్తు ప్రదేశాలలో మరియు గల్ఫ్ (Gulf) లోని కొన్ని తీర ప్రాంతాలలో కూడా కనుగొనబడ్డాయి. కుండల మీద ఓడలు మరియు పడవల బొమ్మలు ఉన్నాయి. గుజరాత్ మరియు రాజస్థాన్ వంటి ప్రాంతాల్లో హరప్పా కుండలతో పాటు అనేక రకాల కుండల రకాలు చూడవచ్చు. హరప్పా అనంతర కాలంలో కొన్ని విలక్షణమైన కుండలు (Ochre Coloured Pottery (OCP) (2000-1500 BC), Black and Red ware మరియు Painted Grey Ware

(c. 1200-600 B.C%.) ఉన్నాయి. క్రీ.పూ. 7వ శతాబ్దం నాటికి Northern Black Polished (N.B.P.) తయారు చేయడం ప్రారంభమైంది.

**6.4.6 పూసలు, ఆభరణాలు మరియు సౌందర్య సాధనాలు:** హరప్పా పురుషులు మరియు మహిళలు విలువైన లోహాలు మరియు రత్నాల నుండి ఎముక మరియు కాల్చిన మట్టి వరకు ప్రతి ఊహించదగిన పదార్థాల నుండి ఉత్పత్తి చేయబడిన అనేక రకాల ఆభరణాలతో తమను తాము అలంకరించారు. తెలుపు నెక్లెస్‌లు, ఫిల్లెట్లు, ఆర్మ్‌లెట్‌లు మరియు వేలి రింగులు సాధారణంగా ధరించేవారు. మొహంజోదార్ మరియు లోథల్‌లో దొరికిన ఆభరణాలలో బంగారు హారాలు మరియు లోహాలతో తయారు చేసిన విలువైన రాళ్ళు, రాగి కంకణాలు, పూసలు, బంగారు చెవిపోగులు మరియు తలకు ధరించే ఆభరణాలు ఉన్నాయి.



**హరప్పా లో పూసల పరిశ్రమ**

హరప్పాలో స్మశానవాటిక కనుగొనబడింది, అక్కడ మృత దేహాలను ఆభరణాలతో ఖననం చేశారు. చన్హుదారో (Chanhudarao) మరియు లోథల్‌లో బాగా అభివృద్ధి చెందిన పూస పరిశ్రమలు (Bead Industry) ఉన్నాయి. కొన్ని పూసలు రెండు లేదా అంతకంటే ఎక్కువ రాళ్లతో కలిసి చేయబడ్డాయి. పూసలుగా ఉపయోగించే జంతువుల నమూనాలు, ముఖ్యంగా కోతులు మరియు ఉడుతలు కూడా తయారు చేయబడ్డాయి. పత్తి మరియు ఉన్నితో నేసిన (ధనికులు మరియు పేదలు స్పిన్నింగ్ చేసేవారు). ధోతి మరియు శాలువను పురుషులు మరియు మహిళలు రెండు వేర్వేరు వస్త్రాలను ధరించారు. కుడి భుజం క్రింద నుండి ఎడమ భుజం పై భాగానికి శాలువ కప్పబడి ఉంది. వారికి ఫ్యాషన్‌పై అవగాహన ఉండేది. రకరకాల హెయిర్ స్టైల్స్ వాడుకలో ఉన్నాయి మరియు గడ్డం ప్రజాదరణ పొందింది. సింధూరం (Cinnabar) సౌందర్య సాధనంగా ఉపయోగించబడింది మరియు ఫేస్-క్రీమ్స్, లిప్‌స్టిక్ మరియు కొల్లిరియం (ఐలైనర్) కూడా వారికి తెలుసు.

## 6.4 సింధూ నాగరికత పతనం:

సుమారు వెయ్యి సంవత్సరాలకు పైగా వర్థిల్లిన నాగరికత ఏ విధంగా పతనమైనదో అన్న అంశం పై చరిత్రకారుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

1. సింధూ నాగరికత ఆర్యుల దండయాత్ర వల్ల పతనమైనదని 'మార్టిమమ్ వీలర్' అభిప్రాయపడ్డాడు. ఇదే అభిప్రాయాన్ని 'గార్డెన్ చైల్డ్' వెలిబుచ్చాడు.
2. హరప్పా నాగరికతలోని నగరాలన్నీ 'వరదల కారణంగా' మునిగిపోయి, నాగరికత అంతం అయింది. ఈ నగరాలన్నీ నదుల ఒడ్డునే ఉండటం ఒక కారణం.
3. భూకంపాలు రావడం వల్ల నాగరికత పతనం అయింది అని ప్రముఖ హైడ్రాలజిస్ట్ ఆర్. రైకస్ అభిప్రాయపడ్డాడు. సింధూ నదీ జలాన్ని సరస్సుగా ఏర్పడగా, ఇతర నగరాలు "వరదల తాకిడికి" నాశనం అయ్యాయి. సరస్వతి, ఘగ్గర్ నదులు వాతావరణ ప్రభావం వల్ల, ప్రవాహ్ దిశల్లో మార్పుల వల్ల ఎండిపోయి నాగరికత పతనం అయింది. మొహంజోదార్ ఐదుసార్లు వరద ముంపుకు గురైంది.
4. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అక్కడి వ్యవసాయ ఉత్పత్తులను పెంచలేకపోవడం ఈ నాగరికత పతనానికి కారణం అని 'ఫైర్ సర్వీస్' అభిప్రాయపడ్డాడు.
5. సింధూ ప్రజలు మార్పుకు ఇష్టపడని తత్త్వం, కొత్త సంస్కృతిని తమ సంస్కృతిలో ఇనుమడింప చేసుకోలేకపోవడం అనగా 'సాంప్రదాయక ప్రియత్వం' కారణంగా చివరికి నాగరికత పతనం అయినదని 'స్టువర్ట్ ఫిగట్' అభిప్రాయపడ్డాడు.
6. కరువు కాటకాలు, అంటువ్యాధులు ప్రబలడం, రక్షణపట్ల నిర్లక్ష్యం, పదునైన ఆయుధాలు ఉపయోగించడంలో విఫలమైనారు. ఈ నాగరికత అకస్మాత్తుగా పతనం కాలేదు. అది క్రమంగా అంతర్థానమవుతూ వచ్చింది.
7. వాతావరణంలో వచ్చిన మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు, నదులు ఎండిపోవడం వల్ల నాగరికత పతనం అయిందని 'డి.డి. కోశాంబి' పేర్కొన్నాడు.
8. ఋగ్వేదం ప్రకారం రావి నది ఒడ్డున ఉన్న 'హరియూపీయం', 'హరప్పా' అని దీన్ని పురందరుడు (ఇంద్రుడు) (అశ్వజిత్), పురా (పట్టణం)లను నాశనం చేశాడని, అంతేగాక అగ్నిదేవుడు 'నార్మిణే' అనే పట్టణాన్ని దహనం చేసినట్లు ఋగ్వేదం పేర్కొంటుంది. ఈ నార్మిణే పట్టణమే మొహంజోదార్.

ఏది ఏమైనా హరప్పా సంస్కృతి పతనం భారతదేశ చరిత్రలో ఒక విషాదకర సంఘటన. నగర జీవనం, సామాజిక, ఆర్థిక, మత, కళా విశ్వాసాలు తరువాత నాగరికతలకు మార్గదర్శకమయ్యాయి. సింధూ నాగరికత అంతరించిపోయిన తర్వాత దీనితో ప్రభావితమై అనేక ప్రాంతీయ నాగరికతలు పుట్టుకొచ్చాయి. హరప్పా ప్రాంతాలు ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా భారతీయ సంస్కృతిని, వారసత్వాన్ని ప్రజలకు అందించుతున్నది.

| City | River Bank | Current Day Location | Starting of Excavation | Lead Excavator |
|---|---|---|---|---|
| Harappa | Ravi | Punjab, Pakistan. | 1921 | Daya Ram Sahni |
| Mohenjo-daro | Indus | Sindh, Pakistan | 1922 | R.D. Banerji |
| Chanhu-daro | Indus | Sindh, Pakistan | 1930 | N. G. Majumdar |
| Lothal | Bhogavo | Gujara, India | 1955 | S.R. Rao |
| Kalibangan | Ghaggar | Rajasthan, India | 1960 | Amlanand Ghosh-Marker, B.B. Lal-Excavator |
| Banawali | Ghaggar | Haryana, India | 1973 | R.S. Bisht |

## 6.5 సారాంశం:

1. హరప్పా లేదా సింధు నాగరికత మొట్టమొదటి పట్టణ తామ్ర శిలా యుగ నాగరికత.
2. ఈ నాగరికత భారతదేశంలో అనేక ప్రాంతాలకు విస్తరించి గొప్ప నాగరికతను ప్రపంచానికి అందించింది.
3. క్రీ.పూ. 2300-1750ల మధ్య ఈ నాగరికత విలసిల్లింది.
4. సింధూ నాగరికతలో పట్టణ లక్షణాలతోపాటు, ప్రణాళికాబద్ధ నిర్మాణాలు, మురుగు నీటి పారుదల వ్యవస్థ, స్నానవాటిక, ధాన్యాగారం, ఓడరేవు, భవనాలు, కోటలు నాగరికత ప్రధాన లక్షణాలు.
5. వ్యవసాయం, పశుపోషణ ప్రధాన వృత్తులు కాగా, ఇటుకలు, పూసలు, నేత, తాపి, వివిధ రకాల వృత్తులుండేవి.
6. అమ్మతల్లి, పశుపతిని ఆరాధించేవారు. చనిపోయిన వారిని పూడ్చేవారు.
7. సుమేరియా, మెసపటోమియాతో వ్యాపారం చేసేవారు. 'లోథాల్' ఓడరేవు వాణిజ్యంలో ప్రముఖపాత్ర పోషించింది.
8. ముద్రికలు, కొలతలు, తూనికలు, లోహాల వాడకం, బొమ్మల తయారీలో వారి సాంకేతిక పరిజ్ఞానం కనపడుతుంది.
9. చిత్రలిపి లేదా సర్పలేఖన లిపి అని సింధు లిపిని అంటారు. ఇప్పటి వరకు ఎవరూ చదవలేదు. ఏస్.ఆర్. రావు, ఐరావతం మహదేవన్ వీటి పై పరిశోధనలు చేశారు.
10. సింధు లోయ నాగరికతలో కుండలు ఎరుపు బంకమట్టి, చక్కటి ఎరుపు లేదా బూడిద రంగులో ఉంటాయి. బ్లాక్ పెయింటెడ్ వేర్‌లో చక్కటి పూత, దానిపై రేఖా గణిత, వృక్ష, జ్యామితీయ రూపాలు మరియు జంతు ఆకృతి నిగనిగలాడుతూ ఉండేవి.
11. హరప్పాలో ఒక స్మశానవాటికలో కుండలో రెండు జింకలు మరియు ఒక వేటగాడితో వేటాడే చిత్రం, లోథాల్‌లో ఒక కూజా పై రెండు పక్షులు చెట్టు పై కూర్చున్న దృశ్యం, లక చేపను పట్టుకొని ఉన్నట్టు, చిత్రీకరింపబడింది. ఇవి కళకు నిదర్శనాలు.
12. పూసలు, ఆభరణాలు మరియు సౌందర్య సాధనాలు ఉండేవి.
13. చాన్హుదారో (Chanudaro) మరియు లోథాల్‌లో బాగా అభివృద్ధి చెందిన పూసల పరిశ్రమలు (Bead Industry) ఉన్నాయి. సింధూరం (Cinnabar) సౌందర్య సాధనంగా ఉపయోగించబడింది మరియు ఫేస్ క్రీమ్స్, లిప్‌స్టిక్ మరియు కొల్లిరియం (ఐలైనర్) కూడా వారికి తెలుసు. ఇవి ఆ కాలం నాటి కళకు అద్దం పడుతున్నాయి.
14. భారతదేశంలో వివిధ ప్రదేశాల త్రవ్వకాలలో గడ్డం మనిషి, మగ మొండెం (Male Tarso) (రాతి విగ్రహాలు), డాన్స్ గర్ల్ (నర్తకి), ఎద్దు, మానవ మరియు జంతువుల బొమ్మలు, టెర్రకోట బొమ్మలు, అమ్మతల్లి, సీల్స్, కుండలు, పూసలు, ఆభరణాలు మరియు సౌందర్య సాధనాలు లభించాయి.
15. గడ్డం ఉన్న వ్యక్తి యొక్క రూపం మొహంజోదారోలో కనుగొనబడింది. ఇది స్టైటైట్‌తో తయారు చేయబడింది. ఈ బొమ్మను పూజారి (ప్రీస్ట్ మ్యాన్) అని భావించారు.
16. హరప్పాలో కనిపించే ప్రధాన కళాఖండం మగ మొండెం. ఇది రెడ్ శాండ్‌స్టోన్‌తో తయారు చేయబడింది.
17. మొహంజోదార్‌లో Dancing Girl కనుగొనబడింది. ఇది కంచుతో తయారు చేయబడింది. సింధు లోయ నాగరికత కళా ఖండాలలో ఒకటి.

18. మొహంజోదార్‌లో పశుపతి ముద్రిక కనుగొనబడింది. ఇది స్టియాలైట్‌తో తయారు చేయబడింది. ఇక్కడ ఎద్దు, అమ్మతల్లి (Mother Goddess) చిత్రం కనుగొనబడింది.

19. సింధూ నాగరికత, ఆర్యుల దండ యాత్ర, వరదల వల్ల, భూకంపాల వల్ల, వాతావరణ మార్పులు వల్ల, సాంప్రదాయిక ప్రయత్నం వల్ల పతనమైనదని చరిత్రకారుల భావన.

## 6.6 పదకోశం:

| | | | |
|---|---|---|---|
| 1. | పురంధరుడు | = | ఇంద్రుడు/అశ్వజిత్ |
| 2. | మొహంజోదార్ అనగా | = | సింధి భాషలో మృతుల దిబ్బ |
| 3. | జిప్సమ్ | = | గచ్చు/సున్నం |
| 4. | గిడ్డంగులు | = | ధాన్యాగారాలు |
| 5. | స్టీటైట్ | = | మెత్తని శిలా పదార్థం |
| 6. | బూర్జువా | = | మధ్య తరగతి వర్గం |
| 7. | మొలుహ | = | సింధూను మెసపటోమియాలో 'మొలూహ' అందురు. |
| 8. | ఖత్రి | = | రాజస్థాన్‌లోని రాగి గనులు |
| 9. | బ్రగేడో ప్రిస్టాన్ | = | చిత్రలిపి/బొమ్మల లిపి |

## 6.7 నమూనా ప్రశ్నలు:

1. సింధూ నాగరికత కాలం నాటి శిల్పకళను అంచనా వేయండి.
2. సింధూ నాగరికత కాలంలోని కుండలు మరియు పూసల పరిశ్రమ గురించి వివరించండి.
3. మొహంజోదారోలో లభించిన నర్తకి బొమ్మ (Dancing Girl) యొక్క లక్షణాలను వివరించండి.
4. సింధూ నాగరికత పతనానికి గల కారణాలను వివరించండి.

## 6.8 ఉపయుక్త గ్రంథాలు:


1. Raymond Allchin & Bridget : The Rise of Civilization in India & Pakistan
2. R.S. Sharma : Mistery of Ancient India
3. D.D. Kosambi : The Culture and Civilization of Ancient Indian : An Historical Outline.
4. A.L. Basham : The Wonder that was India
5. B.B. Lal : Indus Valley Civilization
6. S.P. Gupta : Frontiers of the Indus Civilization
7. Romila Thapar : History of India



పాఠ్యభాగ రచయిత

డా॥ వి. రాజ్ మహమ్మద్

**యూనిట్ - 4**

**పాఠం - 1**

# ఆర్యుల జన్మస్థలం - సంస్కృతి - వేద వాఙ్మయము

## 1.0 లక్ష్యం:

ఆర్యుల జన్మస్థలం, సంస్కృతి, వాఙ్మయాల గురించి తెలియ చేయుటే ఈ పాఠం యొక్క లక్ష్యం.

## పాఠ్య నిర్మాణ క్రమం:


1.1 ఉపోద్ఘాతము

1.2 ఆర్యుల జన్మ స్థలం

1.3 ఇండో యూరోపియన్ భాషా సంబంధాలు

1.4 ఆర్యుల జన్మ స్థలం - స్వదేశీ సిద్ధాంతము

1.5 ఆర్యుల జన్మ స్థలం - విదేశీ సిద్ధాంతము

- ఎ) ఆర్కిటెక్ ప్రాంతం
- బి) మధ్య ఆసియా ప్రాంతం
- సి) ఐరోపా ఖండం
- డి) హంగేరి మైదానము

1.6 భారతదేశంలో ఆర్యుల ప్రవేశము

1.7 వైదిక వాఙ్మయము

- 1.7.1 ఋగ్వేదము
- 1.7.2 సామవేదము
- 1.7.3 యజుర్వేదము
- 1.7.4 అధర్వణ వేదము
- 1.7.5 బ్రాహ్మణములు
- 1.7.6 అరణ్యకములు
- 1.7.7 ఉపనిషత్తులు
- 1.7.8 వేదాంగాలు
- 1.7.9 ఉపవేదాలు
- 1.7.10 ఇతిహాసములు

1.8 సారాంశము

1.9 మాదిరి ప్రశ్నలు

## 1.1 ఉపోద్ఘాతము:

భారతదేశ చరిత్రలో ఆర్యులకు సముచితమైన స్థానం ఉన్నది. వీరి కాలంలో వ్రాయబడిన వైదిక సాహిత్యం ఆధారంగా భారత సంస్కృతి, సాంప్రదాయం స్థిరత్వాన్ని సంపాదించుకొన్నది. చరిత్రకారుల అభిప్రాయ భేదాల వలన ఆర్యుల జన్మస్థానం గుర్తించడం కష్టమైన సమస్యగా మిగిలి ఉంది. వేదాలను పవిత్ర గ్రంథాలుగా ఉపయోగించినవారు, సంస్కృత భాషను మొట్టమొదటగా మాట్లాడిన వారు ఆర్యులు. వీరు సంచార జీవులు, పశు పోషకులు కాబట్టి పట్టణాల శిధిలాలు గాని, పనిముట్లు లాంటి అవశేషాలు గాని లభ్యము కాలేదు. పురావస్తు పరిశోధనల ద్వారా వీరి చరిత్రను అధ్యయనం చేయటం కష్టం. అయితే హస్తనాపురం, అత్రంజిఖీర (ఉత్తరప్రదేశ్‌లోని పశ్చిమ ప్రాంతం) త్రవ్వకాలలో బయల్పడ్డ కొన్ని అవశేషాలు కొంత వరకు ఆర్యులకు సంబంధించిన సమాచారాన్ని అందించాయి.

## 1.2 ఆర్యుల జన్మ స్థలం:

'ఆర్యన్' అనే పదానికి 'ఉత్తమ జన్మ' అని అర్థం. కాని ఈ పదం భాష, జాతి రెండింటిని సూచిస్తున్నది. తత్వ శాస్త్రం, భాషా శాస్త్రం, పురావస్తు శాస్త్రం, మానవ శాస్త్రం వంటి విభిన్న ఆధారాలను పరిశోధనలోకి తీసుకొని చరిత్రకారులు ఆర్యుల జన్మస్థానాన్ని గురించి విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తారు. అయితే నేటికిని ఈ సమస్య అపరిష్కృతంగా మిగిలిపోయినది.

## 1.3 ఇండో యూరోపియన్ భాషా సంబంధాలు:

ఆర్యులు ఇండో-ఐరోపా భాషలను మాట్లాడే వారిలో ఒకరిని, వీరు క్రీ.పూ. 2000 ప్రాంతంలో, సమూహాలుగా భారత దేశానికి వలసొచ్చారనే గట్టి అభిప్రాయముంది. మన దేశీయ సంస్కృత సాహిత్యంలో వీరిని 'ఆర్యు'లని పిలుస్తోంది. ఈ అభిప్రాయాల కారణంగా 'ఆర్య' శబ్దం భాషాపరమైన సమూహాన్ని సూచించేదని, జాతిని కాదని, తత్కారణంగా జాతి లక్షణాల ప్రాతిపదికగా ఏర్పడిన ఆర్య, ద్రావిడ విభజన సరికాదనే భావాలను చరిత్రకారులు వ్యక్తం చేస్తున్నారు.

క్రీ.శ. 16వ శతాబ్దంలో ఇటలీ దేశస్థుడైన 'ఫిలప్పోససెత్తి' వివిధ భాషలకు సంబంధించి తులనాత్మక అధ్యయనం చేసి సంస్కృత భాషకు, గ్రీకు, లాటిన్, గోతిక్ (ట్యూటానిక్ లేదా జర్మానిక్), సెల్టిక్ (ఇంగ్లీషు) వంటి యూరోపియన్ భాషలకు, పర్షియన్ భాషకు మధ్య కొన్ని సన్నిహిత సంబంధాలను కనుగొన్నాడు. ఉదా॥ ఇంగ్లీషులోని 'మదర్' అనే పదం సంస్కృతంలో 'మాతృ'గాను పర్షియన్‌లో 'మధర్'గాను గ్రీకులో 'మెధర్'గాను, లాటిన్‌లో 'మాథర్'గాను, జర్మన్‌లో 'మత్తర్'గాను కనిపిస్తుంది. అదే విధంగా ఇంగ్లీషులోని 'ఫాదర్' అను పదం, సంస్కృతంలో 'పిత్ర'గాను పర్షియన్‌లో 'పితర్'గాను, గ్రీకులో 'పాతర్'గాను,లాటిన్‌లో 'ఫ్రాతర్' గాను, జర్మన్‌లో 'వాతర్' గాను కనిపెట్టింది. ఈ రకమైన పోలికలున్న పదాలను ఉపయోగించటం ద్వారా తమ పూర్వీకులు ఒకటిగా కలిసి జీవించి ఉన్నట్లు తెలుస్తుంది.

క్రీ.శ. 1786వ సం॥లో 'విలియమ్ జోన్స్' ఆర్యుల జన్మ స్థానాన్ని గురించి చర్చను ప్రారంభిస్తూ గ్రీక్, లాటిన్, గోథిక్, కెల్టిక్, సంస్కృత, పారశీక భాషలన్నింటికి మూల మొకటేనని, ఈ భాషలను మాట్లాడే ప్రజల పూర్వీకులు ఒకే భాష, ఒకే నివాసాన్ని కల్గి ఉన్నారనే విషయాలను, ఆయన ప్రకటించాడు. వారిని ఇండో-యూరోపియన్‌లని, వారి భాషను ఇండో-యూరోపియన్ భాషగా పిలిచారు. 'మాక్స్ ముల్లర్' అభిప్రాయం ప్రకారం ఈ భాషలు ఆర్య భాషలని, 'ఆర్యన్' అనే పదానికి అర్థం భాషేకాని, జాతి కాదని పేర్కొనెను. 'పెంకా' అనే జర్మన్ పండితుడు ఆర్యన్ అనే పదం భాష లేదా జాతిని సూచిస్తుందా లేదా రెండింటిని సూచిస్తుందా అనే ముగింపులేని వివాదానికి స్వస్థిపలుకుతూ జాతితో భాషను ఏకం చేశాడు.

## 1.4 ఆర్యుల జన్మ స్థలం - స్వదేశీ సిద్ధాంతము:

కొంతమంది భారతీయ చరిత్రకారులు ముఖ్యంగా ఆర్యులు భారతదేశంలో నివసించి, ఇక్కడ నుంచి ప్రపంచంలోని మిగతా ప్రాంతాలకు వలస పోయారని వాదించారు. ఆర్యుల నివాస స్థానం బ్రహ్మర్షి దేశమని 'జగన్నాథ్ ఝా', ముల్తాన్‌లోని దేవికా నది ప్రాంతమని డి.ఎస్. త్రివేది, కాశ్మీర్‌తోపాటు హిమాలయ ప్రాంతమని ఎల్.టి. కళ వాదించారు. వీరి అభిప్రాయములు ఈ క్రింది విధముగా తెలియచేసిరి.

1. ఆర్యులు స్వదేశీయులని, సప్త సింధూనది ప్రాంతం (సింధు, జీలం, చీనాబ్, రావి, సట్లైజ్, బియాస్, సరస్వతి) వారి ఆదిమ నివాస స్థానమని పేర్కొనిరి.
2. ఆర్యులు మన దేశానికి దండెత్తి రాలేదని, ఆర్యులు దాసదాస్యుల వైరము కేవలం మతపరమైనది.
3. భారతదేశము నుండియే ఆర్యులు బెలూచిస్థాన్, పశ్చిమ ఆసియా ప్రాంతాలకు, అచట నుండి ఐరోపాకు వలస వెళ్ళిరి.
4. ఋగ్వేద మండలి భౌగోళిక ప్రజ్ఞానం సప్త సింధు ప్రాంతమునకే పరిమితమైనది.
5. సంస్కృతానికి, ఇతర ఇండో-యూరోపియన్ భాషలకు మధ్య గల భాషాపరమైన సంబంధాలు ఆర్యులు భారతదేశానికి వలస వచ్చారనే విషయాన్ని ఋజువు చేయవు.

అయితే పైన పేర్కొన్న సిద్ధాంతాలను అనేక మంది పండితులు తీవ్రంగా వ్యతిరేకించిరి. వారి అభిప్రాయం ప్రకారం ఆర్యులు భారతదేశానికి వలస వచ్చిన తరువాత కొన్ని శతాబ్దాలకు ఋగ్వేదాన్ని కూర్చి ఉండవచ్చు. వాస్తవానికి ఋగ్వేదంలోని 'రుక్కులను' సప్త సింధు ప్రాంతంలో కూర్చోడం జరిగింది. భారతదేశానికి వచ్చే ముందు వీరు అనాగిరకులు. పశుపాలక వృత్తిలో ఉండేవారు. అందువలన తమ మాతృదేశాంలో వేద సాహిత్యం లాంటి సాహిత్యాన్ని సృష్టించి ఉండకపోవచ్చు. భారతదేశంలో స్థిర నివాసం ఏర్పరచుకొన్న తర్వాత వీరు మరింత నాగరీకులై వేద సాహిత్యాన్ని సృష్టించారు. ఋగ్వేదమున దాసదస్యుల నిర్మూలనను కోరుతూ ఆర్యులు తమ ఇష్టదేవుడైన ఇంద్రుని ప్రార్థించటం ద్వారా వారు మన దేశం పై దండెత్తి వచ్చిన విదేశీయులని తెలియచున్నది.

ఆర్యుల జన్మస్థానం భారతదేశమే అయి ఉన్నట్లయితే వారు మొత్తం ఉప ఖండాన్నే ఆర్యీకరణం చేసేవారు. దక్షిణ భారతదేశంలోను, ఉత్తర భారతదేశంలోను కొన్ని ప్రాంతాలలో ఆర్యేతర భాషలు ప్రభలంగా ఉండటమనేది భారతదేశం ఆర్యుల జన్మ స్థానం అనే సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఉన్న వాదము. పైగా సంస్కృత భాషలో ఇండో-యూరోపియన్ భాషకు చెందిన పెక్కు పదజాలములు ముఖ్యముగా ఆస్ట్రిక్, ద్రావిడపరమైనవి పెక్కు గలవు. వీటిన్నంటిని బట్టి అర్యులు స్వదేశీయులు అనుట హాస్యాస్పదం. ఏది ఎట్లున్నను ఇండో యూరోపియన్ భాషలు మాట్లాడు ప్రజలు కొంత కాలం ఒక చోట నివసించి, తదుపరి శాఖోపశాఖలుగా చీలి వివిధ ప్రాంతములకు వలస వెళ్ళారు. ఇట్టి ఇండో-యూరోపియన్ భాషలోని సంస్కృత భాష మాట్లాడేవారే ఆర్యులు.

## 1.5 ఆర్యుల జన్మ స్థలం - విదేశీ సిద్ధాంతము:

చాలా మంది పండితులు ఆర్యులు జన్మస్థానం ఆర్కిటిక్ ప్రాంతం, జర్మనీ, మధ్య ఆసియా, దక్షిణ రష్యా, ఐరోపా, హంగేరి మొదలగు వివిధ ప్రాంతాలను గుర్తించారు.

ఎ) **ఆర్కిటిక్ ప్రాంతం:** ఆర్కిటిక్ తీరము ఆర్యుల జన్మస్థలమని, బాల గంగాధర్ తిలక్ నుడివెను. ఇతని అభిప్రాయం ప్రకారం వేద సాహిత్యంలో కనిపించే ఖగోళ శాస్త్ర వివరాల ఆధారంగా హిమానీనది విరామ యుగం ఆర్యుల జన్మస్థానం అని ప్రకటించెను. కాని నేడు ఈ సిద్ధాంతం మరుగున పడినది.

**బి) మధ్య ఆసియా ప్రాంతం:** రోడ్స్, లాసెన్, మాక్స్ ముల్లర్, కీత్ మొదలగు పండితులు ఆర్యుల జన్మస్థానం మధ్య ఆసియాగా పేర్కొనిరి. వీరి అభిప్రాయం ప్రకారం సంస్కృత భాష యూరోపియన్ భాషల కంటే ప్రాచీనమైనది. ఆసియా భాషలకు, ఆర్యుల మాతృ భాషకు పెద్ద వ్యత్యాసములు లేవు. దీనిని బట్టి ఆసియా భాషలు మాట్లాడు ప్రజలు ఆర్యుల పరిసర ప్రాంతములో నివసించినట్లు చెప్పవచ్చు. కనుక మధ్య ఆసియాలోని ఏదో ఒక ప్రాంతము ఆర్యుల జన్మభూమియై ఉండవచ్చు. ఈ సిద్ధాంతము కూడా తీవ్ర విమర్శలకు గురైనది. కేవలం సంస్కృత భాష పై ఆధారపడిన సిద్ధాంతం కాబట్టి ఎక్కువ మంది శాస్త్రవేత్తలు దీనిని అంగీకరించలేదు. మధ్య ఆసియా ఆర్యుల జన్మభూమి అని చెప్పిన చరిత్రకారులలో అసలు ఆర్యుల జన్మస్థలిని గూర్చి భిన్నాభిప్రాయాములు కలవు.

**సి) ఐరోపా ఖండం:** యూరప్‌లోని జర్మానిక్ ప్రాంతాలే ఆర్యుల జన్మస్థలమని నిర్ధారించడానికి కొంతమంది ప్రయత్నం చేశారు. పెంకా, జి.కొస్సినా, హెచ్. హర్త్ లాంటి అనేక మంది పండితులు జర్మానిక్ ప్రాంతాలు ఆర్యులకు కేంద్ర ప్రాంతాలుగా ఉన్నాయని, ఆ ప్రాంతాల నుంచే వారు ఇతర ప్రాంతాలకు విస్తరించారని వాదించిరి. ఇండో-యూరోపియన్ భాషలలో సంస్కృత భాషకు ఆర్యుల మాతృ భాషకంటే ఇటాలియన్ భాషకు అత్యంత సాన్నిహిత్యము కలదు. ఇండో-యూరోపియన్ భాషలోని పెక్కు భాషలు పరిమిత ప్రవేశము కలిగిన ఐరోపా ఖండమందే మాట్లాడెదరు. ఆసియాలో ఈ భాషలు మాట్లాడు వారు స్వల్పం. అంతేగాక ఐరోపాలోని ప్రాంతం ఆర్యులచే జయింపబడినట్లు ఎచ్చటా కానరాదు. కపడోషియాలోని భోగజ్ కోయ్ శాసనములు ఆర్యుల ఆసియా వలసకు నిదర్శనములు. దీని ఆధారముగా ఐరోపా ఖండము ఆర్యుల జన్మభూమియని తలచిరి. అయితే మరలా వీరిలో ఐరోపా ఖండములోని ఏ ప్రాంతం ఆర్యుల జన్మభూమియను వివాదము తలెత్తెను. కొందరు జర్మనీయని, మరి కొందరు స్కాండినేవియా అని, దక్షిణ రష్యా అని బాల్టిక్ తీరమని భిన్న అభిప్రాయములు తెలియచేసిరి.

**డి) హంగేరి మైదానము:** ఐరోపా వాసులలో నేడు బహుజన ఆమోదం పొందిన సిద్ధాంతం ఐరోపాలోని హంగేరి మైదానం ఆర్యుల జన్మభూమి. గైల్స్, బ్రాన్‌డన్ స్టీన్ మొదలగు వారు ఈ సిద్ధాంతాన్ని ప్రభోదించిరి. ఇండో-యూరోపియన్ భాషలలోని సమానములైన శబ్దములను పరిశీలించి హంగేరీ మైదానము ఆర్యుల జన్మభూమియని నిర్ధారణకు వచ్చిరి. ఇండో - యూరోపియన్ భాషలో భీచ్ వృక్షములను గూర్చి విపులంగా పేర్కొనిరి. అందువలన ఆర్యులు బీచ్ చెట్టు విస్తారముగా పెరుగు ప్రాంతమున అనగా హంగేరి ప్రాంతమున నివసించి యుండవచ్చును. ఆర్యులకు ఆవు, ఎద్దు, గుఱ్ఱము, గొర్రె, కుక్క, పంది మొదలగు జంతువులు తెలుసునని ఇండో-యూరోపియన్ భాషలోని పదజాలమును బట్టి తెలుస్తుంది. ఒంటె, గాడిద, పెద్దపులి, ఏనుగు లాంటి జంతువులు తెలియవు. అందువలన ఆర్యులు మన దేశమునకు వచ్చినప్పుడు ఒంటె, గాడిద, ఏనుగు లాంటి జంతువలను చూసి విస్తుపోయారని ఋగ్వేదం చాటుచున్నది.

ఈ నాడు యూరోప్‌లోను, భారత ఉపకండములోని ఎక్కువ భాగములోను మారినీయన రూపములో ఉపయోగిస్తున్న ఇండో-యూరోపియన్ భాషలను ఆర్యులు మాట్లాడేవారు. దక్షిణ రష్యా నుంచి మధ్య ఆసియా వరకు విస్తరించి ఉన్న స్టెప్పీలలో ఎక్కడో ఆర్యులు మొదట నివసించి యుండవచ్చు. ఆ ప్రాంతం నుంచి ఆర్యులు ఆసియా, యూరప్‌లోని వివిధ ప్రాంతాలకు తరలిపోయారు. ఆర్యుల ప్రారంభ జీవితం పశు పాలకులుగానే ఉన్నట్లు అనిపిస్తుంది. వ్యవసాయం వారి రెండో వృత్తి మాత్రమే. ఆర్యులు స్థిరమైన జీవితాన్ని జీవించలేదు. అందుచేత వారు తాము నివసించిన ప్రాంతాలలో గట్టి సాక్ష్యాధారాలను వదలి వెళ్ళలేదు. ఆర్యుల జీవితంలో గుఱ్ఱము ప్రధాన పాత్రను నిర్వహించింది. క్రీ.పూ. 2000 నాటి నుంచి గుఱ్ఱము ద్వారా పశ్చిమాసియా దేశాల మీద దండయాత్రలు చేయడానికి దోహదం చేసింది.

## 1.6 భారతదేశంలో ఆర్యుల ప్రవేశము:

క్రీ.పూ. 2000 ప్రాంతంలో ప్రారంభమైన ఇండో-యూరోపియన్ల వలసలు క్రీ.పూ. 1500 నాటికి కొత్త ప్రాంతాలలో బాగా స్థిరపడ్డారు. ఆర్యులు భారతదేశానికి వస్తూ మొదటిసారిగా ఇరాన్‌లో కనిపిస్తారు. ఇచట ఇరానియన్‌లలో కలిసిమెలసి ఉండిరి. అందువలననే పారశీకుల మత గ్రంథమైన జెండ్ అవెస్తాకు, ఆర్యుల ఋగ్వేదంకు చాలా పోలికలు గలవు. ఆర్యులు హిందూకుష్ పర్వత శ్రేణులు దాటి భారతదేశంలో మొట్టమొదట పంజాబ్ (సప్త సింధు) ప్రాంతంలో తమ స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. వీరు ఆ ప్రాంతంలో నివాసమున్న దాసులతో లేదా దాస్యులతో సంఘర్షణ పడవలసి వచ్చింది. భరత తెగకు నాయకుడైన దివోదాసు చేతిలో శంబరుడన్న వ్యక్తి ఓడిపోవడాన్ని ఋగ్వేదం వర్ణిస్తుంది. ఇక్కడ దివోదాసు అన్న పేరుల్లో 'దాసు' అన్న మాట ఋగ్వేదంలో కనిపించె దాస్యులు. ఈ దేశంలోని ఆదిమ నివాసులు కావచ్చు. వారిని ఓడించిన ఆర్య నాయకుని పేరు 'త్రాసదస్యు' ఈ విధముగా తొలి ఆర్యులు సప్త సింధూనదీ ప్రాంతంలో తమ స్థావరాలను ఏర్పరచుకొనిరి.

## 1.7 వైదిక వాఙ్మయము:

ఆర్యుల చరిత్రకు ముఖ్య ఆధారములు వైదిక వాఙ్మయము. వేద అను పదము సంస్కృత భాషలోని 'విద్' అను ధాతువు నుంచి ఉద్భవించినది. 'విద్' అనగా తెలుసుకొనుట అని అర్థం. వేదమనగా జ్ఞానమని అర్థం. వేదములు అపౌరుషేయములు. వేద సాహిత్యంలో నాలుగు భాగాలున్నాయి. అవి ఋక్, సామ, యజుర్, అధర్వణ వేదములు. ప్రతి వేదమునందు సంహితలు, బ్రాహ్మణములు, అరణ్యకములు, ఉపనిషత్తులు అను నాలుగు భాగములు కలవు. ఈ వేదముల తరువాత సూత్ర వాఙ్మయము తయారైనది. ఇందులోని భాగములే వేదాంగములు. శ్రౌత, గ్రహ్య, దర్మ సూత్రములు, ఉపవేదములు, ఇతిహాస గ్రంథాలైన రామాయణ, మహాభారతములు ముఖ్యమైన వైదిక వాఙ్మయము.

వైదిక సాహిత్యం భారతదేశంలో మొట్టమొదటిది మాత్రమే గాక, వైదిక యుగాన్ని గూర్చి తెలుసుకొనడానికి అది ప్రాథమిక ఆధారము కూడా. వేదాల నాల్గింటిలో ఋగ్వేదం మొదటిది.

**1.7.1 ఋగ్వేదము:** ఋగ్వేదము అత్యంత ప్రాచీనమైన వైదిక గ్రంథము. దీని ఆధారంగానే తొలి వేద యుగాన్ని తెలుసుకోవచ్చు. ఇందులో ఋక్కులను ప్రార్థనా శ్లోకములు కలవు. ఇవి 10 మండలములుగా విభజింపబడినవి. ఇందులో 1028 శ్లోకాలు కలవు. ఈ శ్లోకాలన్నీ ప్రకృతి దేవతల ప్రార్థనకు సంబంధించినవి. వీటిని యజ్ఞాలను చేసేటప్పుడు చదువుతారు. ఋగ్వేదము ఈ నాల్గు వేదాలలో ఎంతో ప్రాచీనమైందే గాక, ప్రస్తుతమున్న ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ భారతదేశంలోని పంజాబ్ ప్రాంతాల్లోని జనజీవన పరిస్థితులను వివరించడంలో ప్రముఖ స్థానాన్ని పొందింది. ఇవన్నీ క్రీ.పూ. 1500-900 మధ్య సంకలితమైనాయని భావించబడుతుంది.

**1.7.2 సామవేదము:** గానం కోసం ఋగ్వేద మంత్రాలకు స్వరాన్ని అమర్చారు. ఈ క్రొత్త సంకలనానికి సామవేద సంహిత అని పేరు. ఇందులో 1549 ఋక్కులు గలవు. ఈ ఋక్కులు (శ్లోకాలు) శ్రావ్యమైన స్వర సంకలనం కలిగియున్నవి. వీనిని యజ్ఞ క్రతువులందు పాడెదరు.

**1.7.3 యజుర్వేదము:** యజుర్వేదము మంత్రాలు మాత్రమే కాకుండా అవి చదివేటప్పుడు అనుసరించాల్సిన నియమాలను, కర్మకాండలను గురించిన విశేషాలను తెలుపుతుంది. ఈ కర్మకాండలకు సంబంధించిన ఆచారాలు, అవి ఆవిర్భవించిన సామాజిక, రాజకీయ వాతావరణానికి అద్దంపడతాయి. ఇది పద్య గద్య సంకలనము. మొదటి రెండూ కేవలం శ్లోకాల రూపంలో ఉంటే ఇది వాటికి పూర్తి విరుద్ధంగా కొంత శ్లోకంలోనూ, కొంత వచనంలోనూ ఉండటం ఒక విశేషం. దీన్ని రెండు భాగాలుగా విభజించడమైంది. ఒకటి కృష్ణ (నల్లని) యజుర్వేదం, రెండు శుక్ల (తెలుపు) యజుర్వేదం.

**1.7.4 అథర్వణ వేదము:** అథర్వణ వేదములో 731 ఋక్కులు (శ్లోకాలు) కలవు. ఇది 20 భాగాలుగా విభజించబడినది. ఇందు భూత, పిశాచములను పారద్రోలు మంత్ర, తంత్రములు గలవు. అథర్వణ వేదములో వ్యాధులను దూరం చేసుకోవడానికి పనికి వచ్చే తాంత్రిక ప్రక్రియలు ఉన్నాయి. అథర్వణ వేదములోని విషయం అనార్యుల నమ్మకాలను గురించి, ఆచారాలను గురించి తెలియచేస్తుంది. ఇది కాల, ప్రజాపతి, పురుషు, బ్రహ్మలతో పాటు ఉపనిషత్తుల్లోని కొన్ని అంశాలను గురించి వివరిస్తున్నప్పటికీ, ఇది ప్రధానంగా గ్రంథంగానే ఉండిపోయింది. ఇందులో సరళమైన జానపదాలు కొన్ని కనిపిస్తాయి.

**1.7.5 బ్రాహ్మణములు:** యజ్ఞ యాగాదులు, ప్రార్థనలు మొదలైన వాటికి సంబంధించిన వివరణాత్మకమైన వ్యాసాలుగా పేర్కొనవచ్చు. సంహితలో ఉన్న ప్రార్థనలు మొదలైన వాటికి చాలా సంప్రదాయబద్ధమైన వివరణ ఇవ్వడానికి ఇవి ప్రయత్నించాయి. ఇంకా వీటి నిండా కర్మకాండ సూత్రాలున్నవి. ఆ సూత్రాలు, కర్మకాండలనెనుకనున్న సామాజిక, మత విషయాలను వివరిస్తాయి. ఇందులో యజ్ఞాల ప్రశస్తి, అవి ఎట్లా నిర్వహింపబడునో తెలియజేయు విధము విపులంగా చెప్పబడినది. అనార్యులు ఆర్య సంఘములో చేర్చుకొను విధము, కర్మ మార్గమున మోక్షమును పొందు విధమును తెలుపును. బ్రాహ్మణములలో ఋగ్వేదమునకు ఐతరేయ, కౌస్తిక బ్రాహ్మణములు, సామవేదమునకు తాండ్య, జైమినీయ బ్రాహ్మణములు, యజుర్వేదమునకు తైతరేయ, శతపద బ్రహ్మణములు, అథర్వణ వేదమునకు గోపద బ్రహ్మణములు ముఖ్యమైనవి.

**1.7.6 అరణ్యకములు:** వనాల్లో ఏకాంతంలో చదువుకొనేవి. ఇందులో పౌరోహిత్యతత్వము, బలితంతు, మార్మికత్వము, ప్రతీకవాదము అన్న అనేక అంశాలు కనిపిస్తాయి. ఇవి ఆర్యుల జీవితములో మతపరమైన క్రతువులలో ప్రాధాన్యము కనపరుస్తాయి. ఆర్యులు వృద్ధాప్యములో అడవులకు వెళ్ళి, తపో మార్గమును అవలంబించి, మోక్షము పొందు విధము ఇందులో చర్చింపబడెను. బ్రహ్మణములోని కర్మ మార్గమునకు, ఉపనిషత్తులలోని జ్ఞాన మార్గమునకు ఈ అరణ్యకములు సంధాన కర్తలు. అరణ్యకములలో ఐతరేయ, తైతరీయ అరణ్యకములు ముఖ్యమైనవి. బ్రాహ్మణాలు ప్రబోధించే కర్మమార్గానికి, ఉపనిషత్తులు ప్రవచించే జ్ఞానమార్గానికి మధ్య ఉండే అగాధాన్ని పూడ్చి వేయడానికి ఇవి సహాయపడ్డాయి.

**1.7.7 ఉపనిషత్తులు:** గురుశిష్యుల మధ్య ఆధ్యాత్మిక విషయాలను గూర్చి జరిగిన చర్చలే ఉపనిషత్తులు. ఉపనిషత్ అనే పదం ఒకరి వద్ద కూర్చొను అనే అర్థాన్నిచ్చే 'ఉపనిషత్' అణే ధాతువు నుండి ఉత్పన్నమైనది. గురువు వద్ద లేదా ఉపాధ్యాయుని వద్ద విద్యార్థి కూర్చొని చదువు నేర్చుకోవడాన్ని ఈ పదం సూచిస్తుంది. కొన్ని సందర్భాలలో విద్యార్థికి ఒక సిద్ధాంతాన్ని గాని, ఒక రహస్య అంశాన్నిగాని బోధించడం అనే ప్రత్యేక అర్థం ఈ పదానికి ఏర్పడింది. ఈ ఉపనిషత్తులన్నీ తత్వ సంబంధమైన గ్రంథాలు. వీటిలో విశ్వాత్మ, పరమ భావన, వ్యక్తి ఆత్మ, ప్రపంచం పుట్టుక, ప్రకృతి రహస్యాలు మొదలగువాటిని వివరించడం జరిగింది. భక్తి, జ్ఞాన, వైరాగ్య మార్గమును గురించిన చర్చలు ఇందులో కలవు. భారతీయ ఆధ్యాత్మిక చింతన ఉపనిషత్తులలో పరాకాష్టను పొందినది. ఉపనిషత్తులు 108 ఉన్నాయి. అందులో ఈశా, కేనా, కథా, చాందోగ్య, బృహదారణ్యక, ముండక, మాండుక్య, మైత్రేయిని ఉపనిషత్తులు ముఖ్యమైనవి.

భారతీయ ఆలోచన సరళిని, తత్వ శాస్త్రాన్ని ఉపనిషత్తులు బాగా ప్రభావితం చేశాయి. భారతదేశంలోని అన్ని మతాలు, తాత్విక వ్యవస్థలు, వారసత్వంగా, సంప్రదాయబద్ధంగా, సంప్రదాయేతరంగా అనేక రకాలుగా ఉపనిషత్తుల్లోంచే ఉద్భవించాయి. శంకర, రామానుజ మొదలైన ప్రసిద్ధమూర్తులు భాదారాయణ, వేదాంత సూత్రాల మీద ఆధారపడి నిర్మించిన వేదాంత, తాత్విక సిద్ధాంతాలు రూపొందించారు.

**1.7.8 వేదాంగాలు:** వేదాంగాలు ఆరు. అవి - (1) శిక్ష (ఉచ్చారణ), (2) కల్ప (క్రతువులు), (3) వ్యాకరణము, (4) నిరుక్త (శబ్ద ఉత్పత్తి శాస్త్రం), (5) ఛందస్సు (గణ విభజన), (6) జ్యోతిష్యం. ఇవన్నీ

వేదాలను సరిగ్గా అధ్యయనం చేసేందుకు, అర్థం చేసుకొనేందుకు బలి, కర్మాది క్రియలలో వాటిని వినియోగించేందుకు ఉపయోగపడే విషయాలను బోధిస్తాయి. జ్ఞాపకం ఉంచుకోవడానికి వీలుగా క్లుప్తీకరించిన వచన వాక్యాలే సూత్రాలు.

సూత్ర గ్రంథాలలో కల్ప సూత్రం అందుబాటులో ఉంది. వీటిని మరలా మూడు తరగతులుగా విభజించడమైనది. అవి 1. శ్రుత సూత్రాలు - అగ్నికి, సోముడికి సంబంధించి యజ్ఞ, యాగాదులను వివరిస్తుంది. 2. గృహ్య సూత్రాలు - ఇళ్ళలో చేయాల్సిన క్రతువులు, ఇంటి యజమాని నిర్వహించాల్సిన క్రతువుల వివరాలు తెలియజేస్తుంది. 3. ధర్మ సూత్రాలు - మను స్మృతి వంటి ధర్మ శాస్త్రాలు పుట్టుటకు ఇదే మూలం.

**1.7.9 ఉపవేదాలు:** ఉపవేదాలు శాస్త్రీయ గ్రంథములు. ఇందు మంత్ర ప్రస్తక్తి కనిపించదు. ఇందు ధనుర్వేదము, యుద్ధ తంత్రమునకు సంబంధించిన విద్య గురించి, ఆయుర్వేదము ఔషధముల గురించి, గాంధర్వ వేదము సంగీత శాస్త్రముల గురించి, శిల్ప వేదము శిల్ప కళ గురించి వివరించును.

**1.7.10 ఇతిహాసములు:** రామాయణ, భారతములు ఇతిహాసములు, ఆర్య గణముల మధ్య ఉత్తర దేశ సార్వభౌమత్వమునకు జరిగిన పోరాటమును గూర్చి మహాభారతము వివరించును. దక్షిణ భారత దేశమునకు ఆర్య సంస్కృతి విస్తరించిన విధమును గురించి రామాయణము వివరించును. ఇవి ప్రాచీన గ్రంథములైనప్పటికీ ఒకే యుగములో తయారైనవి కావు. ఇతిహాసములు కాల గమనములో అనేక అంశములు ప్రక్షిప్తించబడినందున ఇవి ఉద్గ్రంథములైనవి. వీని ద్వారా అనేక చారిత్రాత్మక విషయములు తెలియును.

## 1.8 సారాంశము:

నాలుగు వేదాల్లోను ఋగ్వేదం తొలి వేదకాలం నాటి రాజకీయ వ్యవస్థ గురించి, చరిత్ర ఎంతో సమాచారమందిస్తుంది. విజ్ఞానమూర్తులు అయిన మునుల తాత్విక చింతనలను పొందుపరచిన అరణ్యాకాలు, ఉపనిషత్తులు, మలి వేద కాలం నాటి మతపరమైన చింతనా స్వరూపాన్ని మనకు అందిస్తాయి. వేదాంగాల్లోని కల్ప సూత్రాలు ముఖ్యంగా అందులోని ధర్మ సూత్రాలు ప్రాచీన భారతదేశ శాసన, న్యాయ వ్యవస్థనూ, చరిత్రను అధ్యయనము చేయటానికి ముఖ్యమైనవి.

## 1.9 మాదిరి ప్రశ్నలు:

1. ఆర్యుల జన్మస్థలం - విదేశీ సిద్ధాంతం గూర్చి వ్రాయుము.
2. ఆర్యుల చరిత్రకు ముఖ్య ఆధారములు వైదిక వాఙ్మయము అని ఏ విధంగా చెప్పవచ్చును?

**పాఠ్యభాగ రచయిత**

**డా॥ జి. సోమశేఖర**

పాఠం - 2

# ఋగ్వేద కాలం నాటి ఆర్యుల నాగరికత

## (క్రీ.పూ. 1500 - 1000)

### 2.0 లక్ష్యం:

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు తొలి వైదిక యుగం నాటి రాజకీయ, సాంఘీక, ఆర్థిక, మతాచారాలను వివరించగలుగుతారు.

### పాఠ్య నిర్మాణ క్రమం:


2.1 ఉపోద్ఘాతము

2.2 రాజకీయ వ్యవస్థ

2.2.1 గణ రాజ్యం

2.2.2 రాజు

2.3 ప్రజా సభలు

2.4 న్యాయపాలన

2.5 సాంఘీక వ్యవస్థ

2.5.1 సమాజంలో స్త్రీ స్థానం

2.5.2 ఆహార పద్ధతి

2.5.3 దుస్తులు మరియు ఆభరణములు

2.5.4 వినోదములు

2.5.5 కుల వ్యవస్థ

2.6 ఆర్థిక వ్యవస్థ

2.6.1 వ్యవసాయం

2.6.2 పశుపోషణ

2.6.3 వర్తక వ్యాపారములు

2.6.4 ఇతర వృత్తులు

2.7 మతము

2.8 సారాంశము

2.9 మాదిరి ప్రశ్నలు

## 2.1 ఉపోద్ఘాతము:

భారతీయ సమాజం పరిణామ క్రమంలో వైదిక యుగం ఒక మైలురాయి అని చెప్పవచ్చు. క్రీ.పూ. 1500 నుండి క్రీ.పూ. 600 సంవత్సరాల మధ్య కాలాన్ని 'వైదిక యుగం'గా పరిగణిస్తారు. వేదాలు ఆధారంగా తెలియబడే సంస్కృతిని వైదిక సంస్కృతి అని పిలుస్తాము. వాటి సాంఘీక, ఆర్థిక, రాజకీయ, మతాచారాలను సులువుగా అవగాహన చేసుకోవడం కోసం ఈ యుగాన్ని నాలుగు వేదాలలో మొదటిదైన ఋగ్వేదం ఆధారంగా తెలియబడే సంస్కృతిని తొలి వైదిక యుగం అని మిగిలిన మూడు వేదాల ఆధారంగా తెలియబడే సంస్కృతిని మలివేద యుగం అని రెండు భాగాలుగా విభజించారు. క్రీ.పూ. 1500 నుంచి క్రీ.పూ. 1000 వరకు గల కాలాన్ని తొలి వైదిక యుగం అంటారు.

## 2.2 రాజకీయ వ్యవస్థ:

ఆర్యులు సప్త సింధులోయ లోకి వచ్చినపుడు సంచార జీవితాన్ని గడుపుతూ ఉండేవారు. ఇంకా జవ యుగాన్నుంచి, గణతంత్రం నుంచి బయటపడలేదు.

**2.2.1 గణ రాజ్యం:** ఆర్యులు సామాన్య జీవితం గడిపేవారని ఋగ్వేదం వివరిస్తుంది. ఆర్యులది గణవ్యవస్థ గల సామాన్య వ్యవస్థ. వీరిది పితృస్వామికం, ఋగ్వేదపు ఆర్యుల్లో వర్ణవ్యవస్థ లేదు. కుటుంబం నాటికి, నేటికి సమాజ నిర్మాణానికి గ్రామ ఆవిర్భావానికి పునాది. కొన్ని కుటుంబాలు గ్రామాలు గాను, కొన్ని గ్రామాలు 'విశ్'లు గాను వ్యవహరించారు. విశే అంటే ప్రజలు. ఈ విశ్‌లు జనపదములుగా ఏర్పడెను. ఇట్ట జనపద రాజ్యమే లేదా గణ రాజ్యము ఋగ్వేద రాజ్యము. ఋగ్వేద గణాలు ఐదు. ద్రుష్యు, యదు, తుర్వశ, పురు, భరత మున్నగునవి. ప్రతి గణం ఒక నాయకుడిని ఎన్నుకొన్నది. ఇలా ఎన్నుకోబడిన వారి ముఖ్య ధర్మం గణరక్షణ. ఇతడే గణ పెద్ద లేదా రాజన్. సామ్రాట్, స్వరాట్, భూపతి, ఏలి అని కూడా అంటారు. అప్పుడప్పుడు ఈ రాజ్యముల మధ్య తగవులుత్పన్నమయ్యేడివి. దశ రాజ గణ యుద్ధము "బాటిల్ ఆఫ్ టెన్ కింగ్స్"లో యదు, పురు, తుర్వస మొదలగు గణముల రాజులు భరత వంశాదీశుడైన సుధామునితో పోరాడి పరాజితులైరి. ఈ యుద్ధం పరుష్ణీ నదీ తీరంలో (ఆధునిక రావీ నది) జరిగింది.

ఈ యుద్ధంలో సుదాసు జయించి భరతుల ఆధిపత్యాన్ని స్థాపించాడు. ఓడిపోయిన తెగలలో ప్రధానమైన తెగ పేరు 'పురు' కాలక్రమేణ భరతులు, పురులతో చేయి కలిపి "కురు" అన్న పాలక తెగను స్థాపించారు. 'కురు' తెగకు చెందిన వీరు పాంచాల తెగకు చెందిన వారితో కలసి ఉత్తర గంగా మైదానంలో, తమ పరిపాలన స్థాపించి వేద యుగం చివరి దశలో గొప్ప పాత్రను వహించారు. రాజరికం వంశ పారంపర్యం. కొన్ని తెగల యందు రాజులను ఎన్నుకొను ఆచారము కలదు. ఈ విధముగా ఎన్నుకొన్న రాజులు "గణపతి" అంటారు. ప్రజాస్వామ్యం శిష్టు రాజ్యం మొదలగు ప్రభుత్వాలు ఆర్య గణము నందు కలవు. ఆర్యులు ఋగ్వేదంలో ఉన్న శ్లోకాల ద్వారా ఇంద్రుని ప్రసన్నం చేసుకోవడం ద్వారా ఇంద్రుడు దాస్యులను అణచివేసాడని, అలాగే సింధులోయ నాగరికతలోని పురాలన్నింటిని ఆర్యులు అణచివేసారని చరిత్రకారులు వ్రాశారు. ఇలా ఆర్యులు, ఆర్యేతరుల మధ్య నిరంతరం సంఘర్షణలు జరుగుతుండేవని తెలుస్తుంది.

**2.2.2 రాజు:** తెగల అత్యున్నత అధికారి రాజు. అతని అధికారం తెగలకు మాత్రమే పరిమితము. ఋగ్వేదం చివరి కాలంలో రాజరికం వారసత్వమైనది. ప్రజల యొక్క క్షేమ సమాచారమును కాంక్షిస్తూ రాజు దేవతారాధనలు, యజ్ఞయాగాదులు, క్రతువులు నిర్వహించును. పరిపాలనా కార్యక్రమములో రాజుకు పురోహితుడు, సేనాని, ఇంకా కుటుంబ పెద్దలు, తెగల యుద్ధ నాయకులు తోడ్పడేవారు. ప్రధానమైన విషయమేదైనా చర్చించవలసి వచ్చినపుడు రాజు సకల గణ సభ్యుల అభిప్రాయాన్ని స్వీకరించేవాడు. గణ

సభ్యులు రాజుకు బలి (పన్ను) అను దానిని చెల్లించేవారు. రాజు ధర్మ పరిపాలన చేయవలెనని శతపథ బ్రాహ్మణము చెప్పుచున్నది.

## 2.3 ప్రజా సభలు:

రాజు సర్వాధికారియైనను నిరంకుశుడు కాదు. అతడు ప్రజారంజకుడు. వైదిక గ్రంథాలు మూడు రకాల ప్రజా సభలను పేర్కొన్నవి. అవి - 1. సభ, 2. సమితి, 3. విధాత అనేవి ప్రధాన సంస్థలు. అవి రాజు యొక్క కార్యక్రమాలను అదుపులో ఉంచును. సైనిక, ధార్మిక కార్యక్రమాలను కూడా నిర్వహించేవి. సభ, తెగలోని అనుభవజ్ఞులైన వృద్ధులతో కూడిన సంస్థ. సభ కొంత విస్తృతమైనది. బహుశా దానిలో స్త్రీలు కూడా పాల్గొనెడి వారు. సభ, సమితి న్యాయ సంబంధమైన, రాజకీయ సంబంధమైన కార్యకలాపాలను నిర్వహించడం గుర్తించదగినది. సమితి అంటే చిన్న సభ అని అర్థం. ఇది దేశానికి సంబంధించిన అంశాలను చర్చించును. ఈ సభ, సమితికి రాజే అధ్యక్షత వహించేవాడు. రాజ్యాంగబద్ధమైన రాజరిక వ్యవస్థ ఆనాడు ఉన్నదని చెప్పవచ్చు. ఈ సభల మధ్య సమన్వయాన్ని గూర్చి ఋగ్వేదం చెప్పుచున్నది.

## 2.4 న్యాయపాలన:

రాజ్యమున అత్యున్నత న్యాయాధికారి రాజు. పురోహితుడు న్యాయపాలనలో రాజుకు ముఖ్య సలహాదారుగా వ్యవహరించును. దొంగతనం, దారిదోపిడి, బంధిపోటు, మోసం, గోగ్రహణం, సర్వ సాధారణమైన విషయాలు, శిక్షలు కూడ కఠినంగా ఉండేవి. యుద్ధంలో చేజిక్కిన సంపదను వైదిక సమావేశాలలో పంచేవారు. న్యాయ నిర్ణేతల తీర్పు (ట్రయిల్ బై జ్యూరీ), దివ్య పరీక్షలు ద్వారా తీర్పు (ట్రయిల్ బై ఆర్టియల్) చెప్పెడి వారు. క్రిమినల్ నేరములకు 'రక్తపు పైకమును' అనగా హతుని కుటుంబమునకు నష్టపరిహారము చెల్లించుట అను విశిష్టమైన శిక్ష కలదు. అంగచ్ఛేదము, దేశ బహిష్కరణ లాంటి శిక్షలు కూడా కలవు.

## 2.5 సాంఘిక వ్యవస్థ:

కుటుంబానికి తండ్రి పెద్ద. విపులంగా చెప్పాలంటే అందరికన్నా వృద్ధుడైన పురుషుడు కుటుంబ పెద్దగా వ్యవహరించును. కుటుంబ పెత్తనం యావత్తు అతని మీద ఆధారపడి ఉంటుంది. కుటుంబంలోని వారందరికి ఆయన మాట శిరోధార్యము. ఋగ్వేదములో తండ్రి మాట లెక్క చేయని పుత్రుని కండ్లు పీకించినట్లు తెలుస్తుంది. సాధారణంగా ఏకపత్నీ వ్రతం ఆచారం. రాజ కుటుంబాలందు బహు భార్యాత్వము కలదు. వివాహములు పవిత్ర బంధములుగా నెంచబడెను. గృహ యజమాని మత సంబంధ ఉత్సవాలను భార్యతో కలసి నిర్వహించే వాడు.

**2.5.1 సమాజంలో స్త్రీ స్థానం:** గృహానికి సంబంధించినంత వరకు స్త్రీకి గృహిణిగా ఉన్నత స్థానముండేది. మత సంబంధమైన కర్మకాండలలో స్త్రీ పాల్గొనేది. సంఘ సభ్యురాలిగా సభ, సమితుల యందు సభ్యురాలుగా స్త్రీకి సంఘము నందు గౌరవ స్థానం కలదు. బాల్య వివాహాలు, సతీ సహగమనం, పరదా పద్ధతి, లేక ఘోషా పద్ధతి ఆనాడు లేవు. వితంతు వివాహాలు నిషేధింపబడలేదు. బాలికలు, యుక్తవయసు వచ్చిన తరువాత వివాహాలు జరిగేవి. స్త్రీలకు వరున్ని ఎన్నుకొనుటలో పూర్తి స్వేచ్ఛ కలదు. స్త్రీల యందు నైతిక ప్రమాణములు హెచ్చు. వారిలో గొప్ప విద్యావేత్తలు కూడా కలరు. విశ్వవర, ఘోషా, అపాళ గొప్ప విద్యావేత్తలు. వీరు ఋగ్వేదములోని కొన్ని ప్రార్థనా శ్లోకములను సంతరించిరి.

**2.5.2 ఆహార పద్ధతి:** పాలు, పెరుగు, వెన్న, నెయ్యి, మొదలగు వాటిని ఆర్యులు ఎక్కువగా ఉపయోగించెడి వారు. ధాన్యాలలో గోధుమలు, యవలు (బార్లీ), కాయగూరలు, పండ్లు, మాంసము, చేపలు వారి ముఖ్య ఆహారం. ఋగ్వేదంలో యవలను (బార్లీ) గురించి ఎక్కువగా చెప్పడం జరిగింది. అడవి రేగు, బేటరికాయ, నేరేడు, సీతాఫలం, మామిడి మొదలగు పండ్లు ఎండ బెట్టుకొని ఇతర సమయాలలో తినేవారు. పానీయాలలో

సోమ పానం ఆర్యులకు అత్యంత ప్రియమైనది. దీనిని గురించి ఋగ్వేదంలో 9వ మండలములో అనేక శ్లోకాలు చెప్పబడ్డాయి. సోమాన్ని తాగి సాయంకాలం నృత్యం చేసేవారు. 'సుర' అనే మత్తు పానీయం కూడా ఆకాలంలో కలదు. 'మధు' (తేనె) కూడా వాడుకలో కలదు.

**2.5.3 దుస్తులు మరియు ఆభరణములు:** వస్త్రధారణలో హరప్పా ప్రజలకు, ఆర్యులకు మధ్య అట్టే తేడా లేదు. పైన ఉత్తరీయం (అదివస) కప్పుకునే వారు. క్రింద ధోవతీ (వస) ధరించేవారు. తలపాగా ధరించడం కూడా వాడుకలో ఉంది. నూలు, ఉన్ని, చర్మపు దుస్తులు ధరించడం వారికి ఇష్టం. బట్టల పై బుట్టాలు కుట్టడం, వివిధ రంగుల వాడకం, ఆకర్షణీయమైన వస్త్రధారణ వారికి తెలుసు. యజ్ఞయాగాదుల క్రతువులందు పట్టుబట్టలు ధరించెడి వారు. జుట్టును అలంకరించుకోవడం వారికి తెలుసు.

ఆర్యులకు ఆభరణాలంటే ప్రీతి. స్త్రీ, పురుషులిరువురు ఆభరణాలు ధరించేవారు. చెవులకు 'కర్ణ శోభన' అనే ఆభరణాన్ని ధరించెడి వారు. స్త్రీలు చేతి గాజులు, మురుగులు, కంఠాభరణాలు ధరించేవారు. బంగారముతో గాని, తదితర లోహాలతో తయారైన ఆభరణాలు ధరించేవారు. వెండి ఉన్నప్పటికీ వాడకం తక్కువ. స్త్రీలకు శిరోజాలంకరణ ప్రత్యేక కళ. ఆర్య పురుషులు కూడా స్త్రీల వలె పొడవైన జుట్టు పెంచుకొనెడివారు.

**2.5.4 వినోదములు:** ఆర్యులు ఉల్లాసవంతమైన జీవితము గడిపినట్లు తెలుస్తుంది. సంగీతము, నృత్యము, పాచికలాట, చదరంగము, వేట, గుఱ్ఱపు పందెములు, రథ పందెములు వారి ముఖ్య వినోదములు. సప్త సింధు ఆర్యులలో జూదమాడుట ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది. రథాల పందాలు ఆర్యుల అభిమాన వినోదం. అంగీరస, సవ్య ఋషి నృత్యాన్ని పేర్కొన్నాడు. సంగీతములో గాత్రము, వాయిద్యాలు రెండూ ఉండేవి. వేణువు, వీణ, మద్దెల వారి ముఖ్య వాయిద్యాలు.

**2.5.5 కుల వ్యవస్థ:** నాడు వర్ణ వ్యవస్థ లేదా కుల వ్యవస్థ లేదు. చరిత్రకారులు కుల వ్యవస్థ మీద అనేక అభిప్రాయాలు తెలియజేశారు. సమాజంలో ఆర్యులు, ఆర్యేతరులు లేక దస్యులు అను రెండు జాతులు కలవు. ఋగ్వేదంలోని పదవ మండలంలోని పురుష సూక్తంలో ఉన్న శ్లోకాన్ని అనుసరించి సృష్టికర్త నుదుట నుండి బ్రాహ్మణుడు, భుజ స్కంధముల నుండి క్షత్రియులు, తొడల నుండి వైశ్యులు, పాదముల నుండి శూద్రులు ఉద్భవించినారు. ఈ పురుష సూక్తం ఋగ్వేదమందు లేదని తరువాత ఇది చేర్చబడినదని చరిత్రకారుల అభిప్రాయం. కేవలం శ్రమ విభజన మీద ఆధారపడి చేసిన విభాగాలు. ఇందులో పురోహితులు, విద్యావంతులు బ్రాహ్మణులు. యుద్ధము చేయు వారు క్షత్రియులు, రైతు లేక వ్యాపారి వైశ్యులు, సేద్యపు బానిసలుగా శూద్రులను చూపించడం జరిగింది. తదుపరి యుగమున ఇతి చతుర్వర్ణ వ్యవస్థగా రూపుదిద్దుకుంది. చివరి వర్గం శరీర శ్రమచే శ్రామికులతో కూడుకున్న వర్గం ఐతే వీరు నిరాదరణకు గురికాలేదు. వర్ణాంతర వివాహములు, సహపంక్తి భోజనములు నిషేధింపబడలేదు.

బ్రహ్మచారిన్ అనే పదం ఋగ్వేదంలో కనిపిస్తున్నప్పటికీ ఋగ్వేద కాలంలో ఆశ్రమ వ్యవస్థ అమల్లో ఉన్నట్లు కనిపించదు. విద్యను మౌఖికంగానే నేర్పడం జరిగింది. బాల బాలికలు గురువు వద్ద కాని, లేదా కుటుంబంలో వయో వృద్ధుల వద్ద కాని విద్యను అభ్యసించేవారు.

## 2.6 ఆర్థిక వ్యవస్థ:

ఆర్యులది గ్రామీణ జీవితం. స్వయం సమృద్ధి ద్వారా వారి యొక్క అవసరాలను తీర్చుకొనేవారు. నిత్య అవసరాలను తీర్చుకొనుటకు ఎవరి మీదా ఆధారపడేవారు కాదు.

**2.6.1 వ్యవసాయం:** ఆర్యులకు పూర్వమే నాగరికతలో పొలం దున్ని, విత్తనం వేసి, పంట కోసి, కడుపు నింపుకోవడం తెలుసు. యుద్ధాల ఫలితంగా పొలాలు, పంటలు,నగరాలు ధ్వంసమయ్యేవి. ఋగ్వేద సాహిత్యంలో

కృషీవల (రైతు) శబ్దాన్ని బట్టి ఆర్యులు వ్యవసాయం చేసినట్లు స్పష్టమవుతుంది. వీరు మొదట పశుపాలకులు. తరువాత కాలంలో వ్యవసాయం వారికి ప్రధాన వృత్తి అయినది. కాని తొలి దశలో పశుపాలనా కార్యకలాపాలు ప్రాముఖ్యం వహించాయి. నాగలితో భూమిని ఎద్దుల సహాయంతో దున్నెడివారు. వ్యవసాయానికి నీటి పారుదల సౌకర్యాలుండేవని తెలుస్తుంది. యవలు, గోధుమలు వీరి ముఖ్యమైన పంటలు. వరి గురించి మలి వేద కాలము వరకు వారికి తెలియదు. వ్యవసాయ భూమిని 'ఉరవర' లేదా 'క్షేత్ర' అని పిలిచెడివారు. సమాజం పై పెత్తనం చేసే యంత్రాంగం మారినప్పటికీ రైతాంగం శ్రమించి అదనపు సంపదను ఉత్పత్తి చేయడం ఆగలేదు.

**2.6.2 పశుపోషణ:** ఆర్యులు పశువులను ముఖ్యమైన ఆస్తిగా భావించెడివారు. ఒక వ్యక్తి వద్ద ఉన్న ఆవులు, ఎద్దుల సంఖ్యను బట్టి అతని ఆర్థిక స్థాయిని అంచనా వేయడం జరిగేది. క్రతు దక్షిణగా సాధారణంగా గోవు ఉండేది. 'గవిషి' అనే పదాన్ని యుద్ధాన్ని సూచించడానికి వాడేవారు. సాహిత్యపరంగా దీనికి 'గోవుల కోసం అన్వేషణ' అనే అర్థం. పశుపాలకులకు గోవు చాలా విలువైనది. కాబట్టి ఋగ్వేద ఆర్యులకు గోవు ఎంత పవిత్రమైనదో మనం సులభంగానే అర్థం చేసుకోవచ్చు. ఆవులు రోజుకు మూడుసార్లు పాలిచ్చేవి. యజ్ఞయాగాలలో ఆవును బలి ఇచ్చెడివారు. ఎద్దు, ఆవు, గుఱ్ఱము, గొర్రె, కుక్క, గాడిద, గేదె, మేక మొదలగు జంతువలను మచ్చిక చేసెడివారు.

**2.6.3 వర్తక వ్యాపారములు:** వైదిక సాహిత్యం ఆర్యుల యొక్క వర్తక, వాణిజ్యం గురించి వివరించింది. ఆనాడు వర్తక, వ్యాపార కార్యక్రమములు ఒక ప్రాంతం నుండి ఇంకొక ప్రాంతానికి నిర్వహించుచుండెడి వారు. వాణిజ్యం ఆనాడు 'ఫణి' అను అనార్య జాతులలో నుండెడిది. ఆర్యులకు బాబిలోన్, పశ్చిమాసియా దేశములతో వాణిజ్య సంబంధాలుండినట్లు తెలుస్తున్నది. ప్రధానంగా వస్తు మార్పిడి విధానము అమలులో ఉండేది. వస్తువు మూల్యాన్ని నిర్ణయించుటకు యూనిట్ విలువగా సగటు ఆకృతులో ఉన్న గోవును ఉపయోగించేవారు. ఇంకా వెండి నాణెములు, నిష్కయను బంగారు నాణెములు మారక ద్రవ్యముగా నెంచెడివారు.

**2.6.4 ఇతర వృత్తులు:** వృత్తిపరమన ప్రత్యేకీకరణ కనిపిస్తుంది. వడ్రంగులు, నేత పనివాండ్రు, అల్లిక పనివారు, కుమ్మరి వారు, బంగారు పనివారు, జాలరులు, తోళ్ళ పనివారు, కంసాలి మొదలగు వృత్తుల పనివారున్నారు. కుటీర పరిశ్రమలు కూడా కలవు. నాట్యకారులు, క్షురక వృత్తులు కలవు. పురోహితులకు, సంఘములో గౌరవ స్థానము కలదు.

ఆర్యులు యుద్ధ ప్రియులు కాబట్టి వారికి అవసరమైన రథములు, విల్లంబులు, గొడ్డళ్ళు, ఈటెలు, కత్తులు, విషపూరిత బాణములు కూడా తయారు చేసెడివారు. రక్షణాయుధాలైన డాలు, కవచము, శిరస్త్రాణము వంటి రక్షణాయుధములను కూడా ధరించెడి వారు.

## 2.7 మతము:

ఋగ్వేదములో ఆర్యులు పితృస్వామికులు. కాబట్టి వీరి దేవతలంతా పురుషులే. అయితే ఋగ్వేదములో ఆర్యులు ప్రకృతి శక్తులకు దైవత్వము ఆపాదించి, ఆరాధించిరి. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, పృథ్వి, వాయువు, నదులు, పర్వతాలు ఇత్యాధిక ప్రకృతి శక్తుల్ని ఆర్యులు పూజించేవారు. అధితి, పృథ్వి అను స్త్రీ దేవతలు కూడా కలరు. జ్యూపీటర్‌కు సమానమైన 'ద్యూష్'అనే ఆకాశ దేవతను ఆర్యులు కొలిచారు. 'ఉషా' దేవతను ఆరాధించారు. అందరిలో ఎక్కువ ప్రాధాన్యం కలవాడు ఇంద్రుడు. ఇతడు తన వజ్రాయుధంతో దాశదాస్యులను నిర్మూలించి ఆర్యులకు సిరిసంపదలు చేకూర్చిన యుద్ధాధినేతని వారి విశ్వాసము.

దేవతలకు కూడా మానవుల వలే ఆకలిదప్పులు,కామక్రోదములు, ఆగ్రహ అనుగ్రహములు ఉండునని వారి నమ్మకం. దేవతలను సంతృప్తిపరచుటకు యజ్ఞములు, బలి సమర్పణ జరిగేది. యజ్ఞములో పాలు, ధాన్యాలు,

నెయ్యి లాంటివే కాకుండా మేక, గుఱ్ఱం, ఆవు, ఎద్దు, పెద్ద జంతువులను ఇంకా మాంసం, సోమరసం లాంటివి దేవతలకు నైవేథ్యంగా సమర్పించేవారు. నరబలులు కూడా ఆచారములో ఉండేవి. మరణించిన వారిని దహనము చేయడం, పూడ్చిపెట్టడం ఆ కాలము నందు ఆచారము.

గణంలోని జనం యొక్క ప్రార్థనల్ని పురోహితుడు దేవతలకు నివేదిస్తాడని, పురోహితుల నోట వెంట వెలువడే గణ విన్నపాలను దేవతలు ఆలకించి, వాటిని తీరుస్తారని ఆర్య ప్రజల విశ్వాసం. పురోహితుడు దేవతలకు, మనుషులకు మధ్య దేవుని ప్రతినిధిగా రూపొందాడు. అందుచేత సమాజంలో పురోహిత వర్గం సహజంగా శక్తి సంపన్నమైనది.

## 2.8 సారాంశము:

ఆర్యుల రాజకీయ, సామాజిక, ఆర్థిక, మత జీవన విధానం భారతీయ నాగరికతలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. రాజు కొన్ని పరిమితులకు లోబడి ఉండాలనే భావాన్ని ప్రసాదించారు. ప్రాంతీయమైన, పాలనా వ్యవస్థను, దాని ప్రాముఖ్యాన్ని మనకు తెలియ చెప్పారు. ఆర్యులు జీవించిన ఉన్నతమన, సంపన్నమైన సామాజిక, ఆర్థిక జీవనం ఒక ప్రమాణంగా మన ఆధునిక జీవితం కనిపిస్తుంది.

## 2.9 మాదిరి ప్రశ్నలు:

1. ఋగ్వేదంలో వర్ణించబడిన తొలి ఆర్యుల రాజకీయ వ్యవస్థను పేర్కొనండి.
2. తొలి ఆర్యుల కాలంలోని సాంఘీక, ఆర్థిక వ్యవస్థను వర్ణించండి.
3. ఋగ్వేద కాలంలో నెలకొన్న ఆర్యుల మత నమ్మకాలను గురించి క్లుప్తంగా పేర్కొనండి.

పాఠ్యభాగ రచయిత

డా॥ జి. సోమశేఖర

పాఠం - 3

# మలివేద కాలపు నాగరికత

## (క్రీ.పూ. 1000 - 600)

## 3.0 లక్ష్యం:

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు మలివేద కాలము నాటి రాజకీయ, సాంఘీక, ఆర్థిక, మత పరిస్థితులను వివరించగలుగుతారు.

## పాఠ్య నిర్మాణ క్రమం:


3.1 ఉపోద్ఘాతము

3.2 రాజకీయ వ్యవస్థ

3.3 రాజ్యాధికారము పై గల ఆంక్షలు

3.4 న్యాయపాలన

3.5 సాంఘీక పరిస్థితులు

3.6 సమాజంలో స్త్రీ స్థానము

3.7 ఆర్థిక పరిస్థితులు

3.8 వర్తక వ్యాపారములు

3.9 మతం

3.10 సారాంశము

3.11 మాదిరి ప్రశ్నలు


## 3.1 ఉపోద్ఘాతము:

మలి వేద యుగం చరిత్ర ప్రధానముగా ఋగ్వేదం తరువాత సంకలము చేయబడిన వేద గ్రంథాల పై ఆధారపడి ఉంది. అవి సామ, యజుర్, అధర్వణ వేదములు, ఉపనిషత్తులు, సూత్ర వాఙ్మయములు. క్రీ.పూ. 1000-600 సం॥ల మధ్య మలి వేద నాగరికత ఉన్నదని చరిత్రకాలు అభిప్రాయం. అప్పటికి ఆర్యులు గంగానదీ లోయలో పూర్తిగా పరిచితులైనారు. గంగానదీ లోయ పశ్చిమ ప్రాంతమైన గంగా-యమునా తీర భూముల్లో దొరికే పురావస్తు అవశేషాల వల్ల, బ్రాహ్మణ మతస్తుల కీలక పాత్ర తెలుస్తున్నది. గ్రంథాల్లో కూడా ఈ ప్రదేశాన్ని చాలా పవిత్రమైనదిగా పేర్కొనడం ఈ ప్రదేశాల్లో నివసించిన కురు, పాంచాల ప్రజలను పేర్కొనడం కనిపిస్తుంది. ఆర్యులు ఋగ్వేద అనంతర కాలము నాటికి సప్త సింధు ప్రాంతము నుండి ఉత్తరా పథమున తూర్పు, దక్షిణ దిశలకు విస్తరించినది. శతపద బ్రహ్మణంలో గంగానదికి, దక్షిణాన ఆర్య విస్తరణకు సంబంధించిన ప్రసిద్ధ గాధ ఒకటి ఉంది.

అందులో అగ్ని, భూమిని దగ్ధం చేస్తూ, సదానీర నది వరకు తూర్పు వైపు సాగాడట. తరువాత విదేహ యాధవుడనే నాయకుడు అగ్నిని నది దాటించాడు. అందే అడవుల్ని కొట్టివేసి, కొత్త నివాస స్థలాలను ఆర్యులు

ఆక్రమించికోవడం, సూచిస్తున్నందున ఈ గాథకు ప్రాముఖ్యం వచ్చింది. గంగానదీ లోయలో జరిగిన పురావస్తు త్రవ్వకాలలో బయల్పడిన బొమ్మలు చిత్రించిన బూడిద రంగు మట్టి పాత్రలు సంస్కృతి కలిగిన ప్రజలు ఇనుమును ఉపయోగించినట్లు తెలుస్తుంది.

గంగానది లోయలో నివసించిన తెగలు వారి కార్యకలాపాల గురించి ఆ కాలపు వాఙ్మయాధారాల ద్వారా తెలుస్తుంది. ఆ కాలంలో భరతులు, పురులు అను రెండు ముఖ్య తెగలు కలసి కురు ప్రజలేర్పడ్డారు. ఈ కురు తెగ నేటి ఢిల్లీ ప్రాంతంలో గంగా - యమునాల ఉత్తర ప్రాంతంలో నివసించేవారు. మహాభారత యుద్ధంలో ప్రముఖ పాత్ర విహించినవారు వీరే. ఈ పరివాహక ప్రాంతంలో నివసించిన మరియొక తెగ పాంచాలురు. వైదికర్మలను చక్కగా పాటించినట్లు వీరు పేర్కొనడం జరిగింది. వీరు నివసించిన ప్రదేశంలోనే ప్రఖ్యాతులైన తత్త్వవేత్తలు, మత బోధకులు వెలశారు. ఉత్తరప్రదేశ్ తూర్పు భాగంలో విలసిల్లిన ముఖ్య రాజ్యాలు కోసల, విదేహ.

## 3.2 రాజకీయ వ్యవస్థ:

ఇనుప సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టటం వలన వచ్చిన ఆర్థికాభివృద్ధి వలన మలివేద కాలంలో కలిగిన రాజకీయ మార్పులను స్పష్టంగా చూడవచ్చును. ఋగ్వేదము కాలము నాటికి ఉన్న జాతులు, తెగల మధ్య నిరంతర యుద్ధాల వలన కొన్ని నశించి మరికొన్ని బలపడినాయి. రాజకీయంగా అనేక మార్పులు జరిగినవి. ఈ క్రమంలో రాజరిక వ్యవస్థ స్పష్టత సంతరించుకొన్నది. అనేక గణరాజ్యాలు నశించి సువిశాల సామ్రాజ్యాలు ఏర్పడడమే. అవి కురు, పాంచాల, కోసల, విదేహ మొదలగు విశాలమైన రాజ్యములు ఏర్పడడము చేత నాయకునికి లేదా రాజుకు అధికారాలు పెరిగాయి. రాజులు పట్టాభిషేక మహోత్సవాలు, దిగ్విజయ యాత్రలు సందర్భంగా యజ్ఞాలు, రాజసూయ, అశ్వమేథ, వాజపేయ మొదలగు యాగాలను బ్రాహ్మణుల సహాయంతో నిర్వహించెడి వారు. ఇవన్నీ తమ అధికారాలను సుస్థిరపరచుకోవడానికి చేసినవి. రాజు, మహారాజు, ఏకరాట్, సామ్రాట్, సార్వభౌమ, రాజాధిరాజ లాంటి బిరుదులను ధరించేవాడు. రాజ్యరక్షణ, ప్రజారక్షణ రాజు యొక్క ముఖ్యమైన బాధ్యతలు, రాజరికము వంశ పారంపర్యం. కొన్ని గ్రంథాలలో రాజు ఎన్నుకొన్నట్లు సాక్ష్యాధారాలు కనిపిస్తాయి. శతపద బ్రాహ్మణము రాజు ధర్మపాలన చేయవలెనని చెప్పుచున్నది.

## 3.3 రాజ్యాధికారము పై గల ఆంక్షలు:

రాజు సర్వాధికారియైనను అతని అధికారము పై కొన్ని హద్దులు కలవు. ఋగ్వేద కాలము నుంచి కొనసాగుతూ వచ్చిన సభ, సమితి, మొదలగు పురాతన సంస్థలు, వాటి అధికారాలు విస్మరింపబడి, క్షీణ దిశగా ప్రయాణించాయి. అయినప్పటికీ ఈ ప్రజా సంస్థలకు, రాజుకు ఏకాభిప్రాయం ఉండవలెనని ఆనాటి ప్రతీక. బ్రాహ్మణులు రాజు పై మిగుల అధికారము చెలాయించిరి. పట్టాభిషేక మహోత్సవములందు బ్రాహ్మణులను గౌరవించి, వారి యొక్క ఆశీర్వచనం తీసుకొని సింహాసనం అధిష్టించెడి వారు.

సామ్రాజ్యపరిధి పెరగడంతో పరిపాలన యంత్రాగాన్ని కూడా విస్తృతపరచటం తప్పనిసరి అయినది. అధికార యంత్రాంగపు ప్రథమ దశ ఈ కాలంలోనే కనిపిస్తుంది. వీరు రాజు యొక్క విద్యుక్త దర్మ నిర్వహణలో తోడ్పడేవారని తెలుస్తుంది. ఋగ్వేదకాలం నాటి సేనాని, పురోహిత్, గ్రామణిలతోపాటు భాగదుఘ (పన్నుల వసూలు అధికారి), యువరాజు, పట్టమహిషి, సంగ్రాహల్ (ట్రెజరర్), సంధి విగ్రహ (విదేశ వ్యవహారాలు), సూల్, అక్షవాస (ఆటపాటలను పర్యవేక్షించువాడు), ఇంకా క్షేత్ర, గోవికర్తన, వార్తావహ, స్తపతి వంటి ఉద్యోగుల పేర్లు నాటి వాఙ్మయములో పేర్కొనడం జరిగింది. రాజు తన చుట్టూ పాలనా యంత్రాంగం పేరుతో ఒక ప్రత్యేకమైన వర్గాన్ని మద్దతుదారులుగా ఏర్పరచుకున్నాడు. ఈ విధముగా తన గౌరవాన్ని, అధికారాన్ని విస్తృతపరచుకొన్నాడు.

పరిపాలనా సౌలభ్యం కొరకు రాజ్యాన్ని అనేక భాగములుగా విభజించినట్లు తెలుస్తున్నది. స్తపతి లేక సతపతి లాంటి ఉద్యోగుల పేర్ల ద్వారా వీరు రాష్ట్రాధికారులై ఉండవచ్చునని తెలుస్తుంది. గ్రామాలలో గ్రామణి ముఖ్య

అధికారి. అధీకృత అను మరియొక ఉద్యోగి కూడా గ్రామపాలనలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తున్నది. స్థానిక పరిపాలన గ్రామసభలు నిర్వహించేవి.

## 3.4 న్యాయపాలన:

రాజు ఉన్నత న్యాయాధికారి. కొన్ని సందర్భాలలో ఈ కార్యక్రమాన్ని రాజన్యుడు అను ఉద్యోగి ద్వారా నిర్వహించేవారు. రాజద్రోహము, వ్యభిచారము, గర్భస్రావము, హత్య, దొంగతనము వంటివి పెద్ద నేరాలు. రాజద్రోహానికి శిక్ష మరణమే. గ్రామాలలో గ్రామణి అను ఉద్యోగి నేర విచారణ చేసి నిందుతులను శిక్షించేవాడు. దివ్య పరీక్షల ద్వారా తీర్పులు చెప్పడం కూడా ఆ కాలంలో కలదు. మొత్తం మీద శిక్ష కఠినం.

## 3.5 సాంఘీక పరిస్థితులు:

దేశంలో సామాజిక నిర్మాణము వర్ణ వ్యవస్థ రూపంలో జరిగింది. ఋగ్వేదం చివరి మండలమైన పురుషసూక్తం మొదటిసారిగా వర్ణవ్యవస్థను ప్రస్తావిస్తుంది. చతుర్వర్ణ వ్యవస్థ ప్రాతిపదికగా, సమాజ విభజన, పూర్వం కంటే ఎక్కువ బలపడింది. విరాట పురుషుని ముఖం నుంచి బ్రాహ్మణులు, భుజాల నుంచి క్షత్రియులు, తోడల నుంచి వైశ్యులు, పాదాల నుంచి శూద్రులు జన్మించారని తెలుపుచున్నది. ఐతే వాటి ఆర్థిక, సాంఘీక, రాజకీయ పరిస్థితులను బట్టి వర్ణ విభజన జరిగినదని చాలా మంది చరిత్రకారుల అభిప్రాయము. వారిలో బ్రాహ్మణులు సాంఘీక హోదానే గాక, సామాజికమైన హక్కులను కూడా సాధించటం జరిగింది. యజ్ఞ యాగాది క్రతువుల ఆచరణ వల్ల వచ్చిన ప్రాముఖ్యత కారణంగా, మతపరమైన శక్తేకాక, ఆర్థికపరమైన లాభాలు కూడా వారికి చేకూరాయి. బ్రాహ్మణుడు అశ్రమ ధర్మాలు అనగా బ్రహ్మచర్యము, గృహస్థ, వానప్రస్త, సన్యాసం లాంటివి ఆచరించేవారు. దేవతారాధన, విద్యాబోధన బ్రాహ్మణుల కర్తవ్యం. ఉత్సవాలలో, పట్టాభిషేకం లాంటి కార్యక్రమాలలో వీరు ప్రధాన స్థానం వహించారు. రెండవ వర్ణమైన క్షత్రియులతో కలిసిమెలిసి బ్రాహ్మణులు పని చేసేవారు. ఈ క్షత్రియులు ముఖ్యంగా యోధులు, వీరు ప్రజారక్షణ కార్యాన్ని నిర్వహించేవారు. వీరిలో నుండే రాజు ఎన్నుకోబడేవాడు. కొన్నిసార్లు అనేక రాజకీయపరమైన విషయాల్లో బ్రాహ్మణులకు, క్షత్రియులకు విభేదాలు వచ్చేవి. మూడవ వర్ణం వైశ్యులు. వీరు వర్తక వాణిజ్యముతోపాటు వ్యవసాయం, పశుపోషణ వీరి ముఖ్య వృత్తి. వీరు రాజుకు కప్పం చెల్లించేవారు. వీరిలో కొందరు చేతి వృత్తులు కూడా అనుసరించారు. పై మూడు వర్ణాల వారికి, యజ్ఞోపవీత దారణార్హత ఉండేది. వారిని ద్విజులు అనేవారు. వారు వైదిక యజ్ఞయాగాదులను కూడా నిర్వహించేవారు. వేద మంత్రోచ్చారణ చేసేవారు.

ఈ ముందు వర్ణాలే గాక ఆర్యులకు లొంగిపోయిన ఆర్యేతరులు (దాసులు, ఇతర ఆటవికులు) శూద్ర వర్ణముగా మారారు. దాసుడు మొదట అనగా ఋగ్వేద కాలమునాడు ఆర్యేతరుడుగా గుర్తింపబడి మలివేద కాలంలో శూద్రుడై పైనున్న వర్గాల వారికి సేవలందించే వాడుగా మార్చబడ్డాడు. ఈ వృత్తులే తదుపరి వంశ పరాగతమైనవి. వీరు యజ్ఞోపవీతధారణ కనర్హులు. అనేక ఇతర నిర్బంధాలు వారిపై ఉంచబడ్డాయి. కార్మిక తరగతులలో అధిక భాగం వీరిదే. అయితే, అగ్రవర్ణాల వారిలో ఎవరూ అధిక సంఖ్యలో బానిసలను కలిగి ఉండే వారనడనాకి సాక్ష్యమేమిలేదు. వారిని ఇంటి పనివారుగాను, వ్యవసాయ కార్మికులుగాను ఉపయోగించుకొనేవారు. ఈ యుగాంతమునకు వర్ణములు బాగుగా బలపడి వర్ణాంతర వివాహాలు, సబపంక్తి భోజనము పూర్తిగా తగ్గి వర్ణ వైషమ్యములు చెలరేగుట ప్రారంభమయ్యెను.

ధర్మసూత్రాలు, సమాజానికి సంబంధించిన నియమాలను నిర్వచించాయి. ఈ విధంగా వర్ణ విభేదాలకు బలాన్ని ప్రసాదించినదే. ప్రత్యేక సదుపాయాల వలన బ్రాహ్మణ, క్షత్రియుల స్థాయి పెరిగింది. ఇండో-ఆర్యుల వలన చరిత్రలో మొట్టమొదటిసారిగా ఈ నియమాల రూపకల్పన జరిగింది. కాబట్టి సంచార జీవితం నుంచి వచ్చిన మార్పులు, ఈ విషయాలలో ప్రతిఫలిస్తాయి.

## 3.6 సమాజంలో స్త్రీ స్థానము:

ఋగ్వేద కాలంలో స్త్రీలకు గల గౌరవ మర్యాదలు, స్వేచ్ఛా స్వాతంత్ర్యములు పూర్తిగా క్షీణించినవి. ఉదాహరణకు అగ్రవర్ణాలు శూద్ర వనితను వివాహమాడవచ్చు. కాని, తక్కువవర్ణపు పురుషులు అగ్రవర్ణ స్త్రీలను వివాహమాడుటకు అనుమతి లేకుండెను. గోత్ర వ్యవస్థ ఈ కాలములోనే రూపొందినది. పితృస్వామ్య కుటుంబ వ్యవస్థ కొనసాగింది. పుత్రిక కంటే పుత్రుని స్థాయి పెరిగింది. అంటే పుత్రికలు దుఃఖ కారణంగా పరిగణింపబడుట వలన, పుత్ర సంతాన్ని ఎక్కువగా వాంచించే వాళ్ళు. రాజులు ఎక్కువ మంది స్త్రీలను వివాహమాడవచ్చు. బహు భర్తృకత ఇంకా తెలియదు. ఈ యుగంలో స్త్రీలు తమ గురువులతో చర్చల్లో పాల్గొనడం కనిపిస్తుండటం వల్ల, ఆ విధంగా భావించే అవకాశం ఉంది. గార్గి ఆమె తన నిశితమైన ప్రశ్నలతో యాజ్ఞవల్క్యున్ని చికాకు పెట్టింది.

సభ, సమితి యందు వారికి సభ్యత్వము లేదు. వివాహ బంధములు కఠినతరము చేయబడినవి. క్షత్రియులలో తప్ప మిగిలిన వారిలో స్త్రీ వివాహములను తల్లిదండ్రులే నిర్ణయించిరి. సమాజములో వరకట్నములు, సతీసహగమనములు, బాల్య వివాహములు లాంటి సాంఘీక దురాచారములు ఆచరణలోకి వచ్చెను. స్త్రీలకు ఆస్తిలో హక్కులేదు. కొంత మంది రాణులు పట్టాభిషేకోత్సవములలో పాల్గొనేవారు.

## 3.7 ఆర్థిక పరిస్థితులు:

ఋగ్వేద కాలం నుండి మలి వేద కాలానికి అకస్మాత్తుగా వచ్చిన భౌతికమార్పులు ఆర్యుల జీవన విధానంలో ఎక్కువ ప్రభావాన్ని చూపెట్టాయి. వీరి సామాజిక - ఆర్థిక భూమిక, పశుపోషణ, వ్యవసాయము అనే ఆర్థిక స్థితి నుండి, పూర్తిగా వ్యవసాయమై, స్థిర నివాసాలలో కూడుకున్నదయింది. కొన్ని మలి యుగపు వేద గ్రంథాలు ఆరు, ఎనిమిది, పన్నెండు, ఇరవై నాలుగు ఎద్దులను పూన్చిన నాగళ్ళను గూర్చి వర్ణించాయి. బహుశ ఇది అతిశయోక్తి కావచ్చు. కర్ర నాగలితో భూమిని దున్ని వ్యవసాయం చేయడం మాత్రం బాగా ఉపయోగంలో ఉండేది అనేది సత్యం. శతపద బ్రాహ్మణంలో ఒక విభాగం పూర్తిగా దున్నడం, ఇతర వ్యవసాయ పనులకు సంబంధించిన విషయాలతో నిండి ఉంది. బార్లి, గోధుమలతోపాటు తిలలు కూడా ముఖ్యమైన పంటగా ఉండింది. వరి బియ్యాన్ని 'వ్రీహి' అని పిలవడం మనకు మొదట ఈ కాలంలోనే కనిపిస్తుంది. పంజాబ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని ప్రజలకు గోధుమ ప్రధాన ఆహారమైనది. మలి వేద కాలపు ప్రజలు మొదటిసారిగా గంగా మైదానములోని వరి పంటను గురించి తెలుసుకొన్నారు. వ్యవసాయకాభివృద్ధి వల్ల, అంతకు ముందున్న పశుపోషణాధార ఆర్థిక వ్యవస్థ క్షీణించినా పశువులను ఆస్థిగా పరిగణించడం కొనసాగుతూనే ఉంది. భూమిని వ్యక్తిగత ఆస్థిగా పరిగణించడం, ఇప్పుడే మొదలైంది.

ఋగ్వేదంతో పోలిస్తే, మలి వేద కాల సాహిత్యంలో పేర్కొనబడ్డ వృత్తులు ఎన్నో ఎక్కువగా ఉన్నాయి. ఈ అభివృద్ధికి కారణం, నూతన లోహ సాంకేతిక పరిజ్ఞానం ఆయుదాల తయారీకే కాక, వ్యవసాయ పనిముట్ల తయారీకి కూడా వినియోగించటం. వాటి వాజ్మయాధారాల్లో కమ్మరి, వడ్రంగి, సాలె, చర్మకారుడు, స్వర్ణకారుడు, కుమ్మరి మొదలగు వృత్తుల గురించి వివరించబడ్డాయి. బట్టలు నేయటం, స్త్రీలకు మాత్రమే పరిమితంగా ఉన్న విస్తృత పరిధిలో జరిగేది. ఋగ్వేద కాలంలో వలె కాక, ఈ కాలంలో అధిక వస్తూత్పత్తి జరిగింది. వేద కాలానికి సంబంధించిన త్రవ్వకాలలో ఎలాంటి నాణెలు దొరకలేదు గాని, శతపద బ్రాహ్మణములో డబ్బు అప్పివ్వడాన్ని గూర్చి ఉటంకించబడింది.

## 3.8 వర్తక వ్యాపారములు:

కొత్త వృత్తులు, కళలు అభివృద్ధి గాంచడం, ప్రాథమిక వ్యాపార దశకు దారి తీసింది. మలి వేద కాలపు గ్రంథాలలో, పట్టణానికి 'నగర' అనే మాటను వాడటం కనిపిస్తుంది. 'పనిజులు' అను ప్రత్యేక తరగతి దేశీయ, విదేశీయ వ్యాపారమును నిర్వహించుచుండెను. వ్యాపారములో వస్తుమార్పిడి విధానము తగ్గి కార్షపణము, శతమాన,

నిష్కయను బంగారు నాణెములు వాడుకలోకి వచ్చెను. పరిశ్రమలకు, వాణిజ్యాలకు ఆ నాడు కౌశాంబి, కాంపిల్య, తక్షశిల, హస్తినాపురం మొదలగు నగరములు ముఖ్యమైనవి.

## 3.9 మతం:

మత విధానములో యుగము యొక్క ముఖ్య లక్షణం యజ్ఞయాగాదులను నిర్వహించటం. వీటిని అనుసరించి పలు కర్మకాండలు, మంత్రాలు ప్రభలినాయి. బ్రహ్మణాలు ముఖ్యంగా యజ్ఞయాగాల నిర్వహణా విధానం గురించే తెలుపుతాయి. ఇవి నిర్వహించడానికి, వీటికి సంబంధించిన ప్రత్యేక జ్ఞానము అవసరం. కేవలం పురోహిత వర్గానికి మాత్రమే అలాంటి జ్ఞానముండేది. రాజు నిర్వహించే యజ్ఞలాలో గోవులు, ఇతర జంతువులను అధిక సంఖ్యలో వధించేవారు. ఋగ్వేద కాలంలో వరుణడికి వ్యతిరేకంగా ప్రాముఖ్యత పొందిన ఇంద్రుని ఆరాధన తగ్గినది. మలి వేద కాలంలో సృష్టికర్తయిన ప్రజాపతికి అత్యున్నత స్థానం ఇవ్వబడినది. విష్ణువు అతని ప్రతిరూపాలైన కృష్ణుడు లాంటి దేవతల ఆరాధన పెరిగింది. సృష్టి, స్థితి, లయములకు ముఖ్య కారకులయిన త్రిమూర్తుల(బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను) ఆరాధించసాగిరి.

సమాజంలోని నాలుగు వర్ణాల వారు సామాజిక విభజన ఎక్కువ దృడమవడంలో తమ తమ ప్రత్యేక దేవతలన్నీ ఆరాధించడం మొదలు పెట్టారు. పశు రక్షకుడైన పూషన్ శూద్ర దేవతయ్యాడు. ఋగ్వేద కాలపు దశలో జనులు ఏ భౌతిక కారణాల దృష్ట్యా దేవతలాధారాధించారో అవే అవసరాలకు ఇప్పటి ప్రజలు కూడా దేవతలను ఆరాధించినా వారి ఆరాధనా పద్ధతుల్లో అనేక మార్పులొచ్చాయి. మంత్రోచ్చారణ, ప్రార్థనలు సాగినప్పటికీ, యజ్ఞయాగాలు ప్రముఖ ఆరాధనా పద్దతి కావడం వలన బ్రాహ్మణులు ఆధికత్యను సంతరించుకొన్నారు. మలి వేదయుగపు చివరి కాలంలో కర్మ, పునర్జన్మ సిద్ధాంతాలు ఉపనిషత్తుల్లో తలెత్తాయి. బ్రాహ్మణాధిక్యతకు, కర్మకాండకు, యజ్ఞాలకు వ్యతిరేకంగా వచ్చిన సిద్ధాంతాలవి ఉపనిషత్తులు దార్శనిక శాస్త్రాలు, అవి కర్మకాండను, యజ్ఞయాగాలను నిరసిస్తూ, సమ్యక విశ్వాసాన్ని, జ్ఞానాన్ని ప్రబోధించాయి. ఆత్మజ్ఞాన ప్రాముఖ్యం పెరిగింది. ఆర్యుని వ్యక్తిగత జీవితాన్ని నాలుగు భాగాలుగా దర్మ సూత్రాలు వర్గీకరించాయి. మొదటిది బ్రహ్మచర్యాశ్రమం, (విద్యార్థి జీవితం), రెండవది గృహస్థాశ్రమం, మూడవదైన వాన ప్రస్థాశ్రమంలో వ్యక్తి సమాజం నుండి దూరంగా తొలగిపోతాడు. నాలగవదైన సన్యాసాశ్రమంలో కుటుంబాన్ని కూడా త్యజిస్తాడు. శూద్రులకు ఈ నాలుగు ఆశ్రమాలతో సంబంధం లేదు. ఆత్మ విశ్వాత్మలో లీనమగుటయే మోక్షము. ఈ జ్ఞాన మార్గములో జాతి, మత, వర్ణ భేదములు కృత్రిమములని, మానవులందరు సమానమని నూతన సాంఘీక వికాసము ప్రజ్వరిల్లెను. పైథాగరస్, థీల్స్ లాంటి గ్రీకు తత్త్వవేత్తలందరూ విద్యాలయాలు, అకాడమీలు, పరిశోధనాలయాలు స్థాపించి సంవత్సరాల తరబడి బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా తదేక ధ్యానంలో తాత్త్విక పరిశోధన చేసి క్రొత్త సత్యాలను వెలువరించిరి. భారతీయ ఉపనిషత్తు కార్యకర్తలు అడవులకు వెళ్ళి యజ్ఞయాగాదులు కర్మకాండలను నిరసించి నారేగాని రాజకీయ, సామాజిక సమస్యల జోలికి పోలేదు.

## 3.10 సారాంశము:

మలి వేద కాలంలో ఆర్యుల జీవితపు వాస్తవిక సంపూర్ణ చిత్రణను ఇచ్చాం. వేద కాలంలో వ్యక్తి జీవితం ఆటంకరహితంగా, సుఖంగా గడిచేదని అనుకుంటారు. అయితే పురావస్తు శాస్త్రం ద్వారా లభ్యమైన వస్తువులు, వాఙ్మయాధారాల వాఖ్యానాలలో, శతాబ్దాల గత చరిత్రను పునర్నిర్మించగలిగారు. స్థూలంగా సామాజిక, ఆర్థిక జీవితాన్ని, వ్యవస్థలను స్పష్టంగా చెప్పడం జరిగింది. గ్రంథాల కాల నిర్ణయం, రాజకీయ సంఘటనల కాల నిర్ణయము, ఖచ్చితంగా చెప్పలేకపోయాం. ఇలా ఆర్య జీవన విధానం తరువాతి శతాబ్దిలో ఆధిక్యతను సంతరించుకున్నప్పటికీ, ఆర్యులకు పూర్వం లేక అనార్యుల భావాలు, వ్యవస్థలు, ఆర్య సంస్కృతిని మార్చాయని ఆ విధంగా వైదిక మత విలువలను నిరంతరం పునరాలోచించుకొనే అవకాశాన్ని కలిగించాయని చెప్పవచ్చు.

## 3.11 మాదిరి ప్రశ్నలు:

1. మలి వేద కాలంలో రాజకీయ వ్యవస్థలో వచ్చిన ప్రధాన పరిణామాలేవి?
2. మలి వేద ఆర్యుల కాలంలో కుల విధానము ఎందుకు కఠినమైందో, కారణాలను విశ్లేషించండి?
3. మలివేద ఆర్యుల కాలంలో మత వ్యవస్థలో కలిగిన ప్రముఖ మార్పులను సూచించండి.

**పాఠ్యభాగ రచయిత**

**డా॥ జి. సోమశేఖర**

**పాఠం - 4**

# దక్షిణ భారతదేశంలో బృహత్శిలా యుగం

## 4.0 లక్ష్యం:

చరిత్ర పూర్వయుగంలో కొత్త రాతి యుగంలో మానవ సమాజం పాటించిన ఖనన సంస్కృతిని సూచించే బృహత్శిలా యుగం గురించి, దక్షిణ భారతదేశంలో ఉన్న ఆధారాల్ని చర్చించడం ఈ పాఠం లక్ష్యం.

## పాఠ్య నిర్మాణ క్రమం:


4.1 ఉపోద్ఘాతము

4.2 దక్షిణ భారతదేశంలో బృహత్శిలా యుగ సంస్కృతి

4.3 బృహత్శిలా యుగ సమాధులు - రకాలు

4.4 ఆంధ్రప్రదేశ్

4.5 తెలంగాణ

4.6 కర్ణాటక

4.7 కేరళ

4.8 తమిళనాడు

4.9 ముగింపు

4.10 మాదిరి ప్రశ్నలు


## 4.1 ఉపోద్ఘాతము:

రాతియుగం అనగానే రాతితో చేసిన పనిముట్లు గుర్తుకు వస్తాయి. అయితే బృహత్శిలా యుగం (మెగాలిథిక్) అనే పేరు రాతి పనిముట్లకు సంబంధం లేకుండా శవ ఖనన పద్ధతిని సూచించే సంస్కృతి కొత్త రాతి యుగంలో చివరి ఘట్టమైన శిలా యుగం నాటికి రాతి పనిముట్ల దశ నుండి దాటి వ్యవసాయంలో మిగులు కుండల తయారీ నిర్మాణ రీతులలో అభివృద్ధి, లోహ పరిజ్ఞానం ముందు రాగి ఆ తర్వాత ఇనుము మానవ సమాజ ప్రగతికి బాటలు వేసినాయి.

చనిపోయిన తర్వాత మనుషులు ఏమవుతారు? ఎక్కడికి పోతారు? చావంటే ఏమిటి? బతుకుకు చావుకు మధ్య ఏముంది? ఆత్మ అంటే ఇదేనా? ఈ ప్రశ్నలు ఇప్పటివి కావు. మనిషి స్పృహ తెలిసినప్పటి నుండి వేసుకుంటూ ఆ తర్వాత తత్వ శాస్త్రంలో మతంలో ఈ రోజుకూ వెతుక్కుంటున్న ప్రశ్నలు. అందుకే మన సామాజిక జీవనం సంస్కృతి ఎదుగుతున్న దశలో జనన మరణాలకు సంబంధించిన భావాలే మానవ సమాజపు తొలినాళ్ళ మత భావనలుగా ఏర్పడ్డాయి. అందుకే ఈ భూమి మీద మనిషి మొట్టమొదట కట్టిన కట్టడం చనిపోయిన వారి సమాధి సమాధుల నిర్మాణంలో కూడా ఒక పద్ధతి సమాధులలో నిర్దిష్ట దిశలో మృత దేహాల అమరిక. ఇవన్నీ మానవ మేధస్సులో జరుగుతున్న మార్పుకు సంకేతాలు ఈ అంశాలతో కూడినదే బృహత్శిలా యుగ సంస్కృతి ఈ సమాధులు స్థిర నివాసం ఏర్పడిన తర్వాత ఎదుగుతున్న రాజకీయ ఆర్థిక పరిస్థితికి సూచిక అంటారు.

ఆర్కియాలజిస్ట్ రవి కోరిసెట్టర్ ఈ సమాధుల్లో ఖననం చేసిన శవాలు సాధారణ ప్రజలవి కావనీ, ఎదుగుతున్న మిగులు ఆర్థికవ్యవస్థ పై అధికారం ఉన్న పాలక వర్గ వ్యక్తులు లేదా వారి కుటుంబ సభ్యులవని ఆయన అభిప్రాయం ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన ఈ బృహత్ శిలా యుగ సంస్కృతి కొత్త రాతి యుగంలోనే లక అభివృద్ధి మెసొపొటేమియా ఈజిప్టు ఉత్తర ఆఫ్రికా, బలూచిస్తాన్, స్పెయిన్, ఫ్రాన్స్, స్కాట్లాండ్, ఐర్లాండ్ ఇలా అన్ని దేశాల్లోనూ మన భారత ఉప ఖండంలో అన్ని ప్రాంతాల్లో కూడా ఈ సమాధులు నిర్మించే సంస్కృతి కనిపిస్తుంది.

## 4.2 దక్షిణ భారతదేశంలో బృహత్శిలా యుగ సంస్కృతి:

దక్షిణ భారతదేశంలో ఈ సంస్కృతి క్రీ.పూ. 1500 నుండి 300 వరకు ఇంకా చెప్పాలంటే క్రీ.శ. 1వ శతాబ్దం వరకుఉందని పురాతత్త్వవేత్తలు భావిస్తున్నారు. అయితే హైదరాబాద్ లోని సెంట్రల్ యూనివర్శిటీ ప్రాంగణంలో ప్రొఫెసర్ పి. రావు చేసిన తవ్వకాల్లో దొరికిన సమాధి క్రీ.పూ. 2795 నుండి 2145 మధ్య కాలానికి చెందినదని థెర్మోల్యూమినిసెన్స్ అనే శాస్త్రీయ పరీక్షల ద్వారా నిర్ణయించారు. దీంతో దక్కన్లో బృహత్శిలా యుగ సంస్కృతి సుమారు క్రీ.పూ. మూడు వేల సంవత్సరాల ముందే మొదలైనదని భావించాలి. ప్రజలు రాక్షస గూళ్ళు లేక పాండవుల గుళ్ళుగా పిలుచుకునే ఈ సమాధులు వెయ్యికి పైగా ఏళ్ళ మానవ సమాజ భౌతిక తాత్త్విక జీవనానికి పురాతత్త్వ ఆధారాలు. ఈ కాలంలోనే ఇనుము వాడకం కుమ్మరి సారె పై కుండలు చేయడం వంటి అంశాలు కూడా అభివృద్ధి చెందినాయి.

## 4.3 బృహత్శిలా యుగ సమాధులు - రకాలు:

చనిపోయిన వారిని రకరకా పద్ధతుల్లో ఖననం చేసేందుకు పెద్ద పెద్ద రాళ్ళను వాడటం అమర్చడం చేసేవారు. పెద్దపెద్ద రాళ్ళ వాడకం వల్ల ఈ సంస్కృతికి బృహత్శిలాయుగ సంస్కృతి అనే పేరు వచ్చింది. శవాలను రాళ్ళతో చేసిన శవ పేటికలో కానీ, గుంతలో కానీ పూడ్చి పెట్టి వాటిపై శిలలను ఒక ప్రత్యేక పద్ధతిలో అమర్చేవారు. ఈ సమాధులు ప్రధానంగా రెండు రకాలు. ఒకటి శవాలను ఖననం చేసినవి, రెండోది మరణించిన తర్వాత స్మారకంగా ఏర్పాటు చేసింది ఖననం చేసే పద్ధతుల్లో కూడా వైవిధ్యం ఉండింది. పెద్ద వారు చనిపోతే పూర్తిగా పాతి పెట్టడం, చిన్న పిల్లలైతే కుండల్లో పెట్టడం కనిపిస్తుంది. కొన్ని సందర్భాల్లో పెద్ద వారిని సైతం మొత్తం ఖననం చేయకుండా పార్థివ శరీరాన్ని బయటే ఉంచి జంతువులు, క్రిమి కీటకాలు హరించిన తర్వాత ఎముకల్ని సేకరించి, సమాధుల్లో మళ్ళీ మనిషి ఆకారంలో అమర్చి ఖననం చేసే వాళ్ళు. వీటి నిర్మాణ పద్ధతిని బట్టి వేర్వేరు పేర్లతో పిలుస్తారు.

ఈ సమాధుల్లో ముఖ్యమైన రకాలు -

1. గుంత సమాధులు లేదా కెయిర్న్లు (Pit Burials or Cairns)
2. గూడు సమాధులు (Cist burials)
3. డాల్మెన్లు (Dolmens)
4. రాతిని తొలిచి కట్టిన సమాధులు (rock - cut burials)

ఖననం చేసిన తర్వాత దాని పై వలయాకారంలో అమర్చిన రాళ్ళను కెయిర్న్ సర్కిల్స్ అని, గుంత సమాధుల్ని సిస్ట్లు అని, రాతిని చెక్కి ఏర్పాటు చేసిన సమాధుల్ని రాక్ కట్ అని అంటారు. నాలుగు రాతి పలకలను గూడు లాగా కట్టి దానిపై రాతి కప్పును పెట్టిన గూడు సమాధుల్ని డాల్మేన్స్ అని అంటారు. శవాన్ని లేదా ఎముకల్ని కుండల్లో లేదా ప్రత్యేకంగా చేసిన మట్టి శవపేటికలో పెట్టే వాళ్ళు.

సమాధుల నిర్మాణం కూడా ఎన్నో తేడాలతో భిన్నంగా ఉండటం చూస్తాం. సమాధి చేసిన తర్వాత దాని పై ఒక పెద్ద బండను పెట్టేవారు. ఈ రాయి సమాధికి మూతలాగా పని చేసేది దీనిని ఇంగ్లీష్లో క్యాప్స్టోన్ (Capstone) అని అంటారు. సమాధుల పైన పెద్ద పెద్ద గుండ్రటి బండరాళ్లను అమర్చేవాళ్ళు వర్తులాకారంలో పేర్చిన ఈ

శిలలను కెయిర్న్స్ (Cairns) అంటారు. కొన్ని సమాధుల దగ్గర పొడవాటి చివరలు సన్నగా ఉండే నిలువు రాతిని పెట్టేవాళ్ళు వీటిని మెన్హిర్ (Menhir) అని అంటారు. ఈ నిలువు రాళ్ళు అన్ని సమాధుల పై ఉండవు. దీనిని బట్టి ఈ మెన్హిర్లను ఆ గుంపు సమూహ గ్రామ లేక ఇంటి పెద్ద వ్యక్తి సమాధిగా భావించవచ్చు.

ఈ సమాధులలో శవంతోపాటు వివిధ రకాలైన ఖనన సామాగ్రి (Funerary Objects), మట్టి కుండలు రోజు వారీ పనులకు ఉపయోగించే వస్తువులు ఇనుము, రాగి, కంచుతో చేసిన పనిముట్లు బొమ్మలు, పూసలు కొన్ని సందర్భాల్లో పెంపుడు జంతువులు కూడా లభ్యమైనాయి. విలువైన రాళ్ళు కాల్చిన మట్టితో చేసిన పూసలు దీనిని బట్టి మరణానంతర జీవితం పై వారికి ఉన్న అభిప్రాయం తెలుస్తుంది.

## 4.4 ఆంధ్రప్రదేశ్:

చరిత్ర పూర్వ యుగ పరిశోధనల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక స్థానం ఉంది. రాబర్టు బ్రస్పూట్వంటి పరిశోధకులు 19-20వ శతాబ్దాల్లో చేసిన పరిశోధనలు దేశంలోనే తొలినాళ్ళ పరిశోధనలు రాష్ట్రంలోని అనంతపూర్ కర్నూల్, కడప, చిత్తూరు, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో వందల సంఖ్యలో బృహత్శిలా యుగ సమాధులు ఉన్నాయి. 1757లోనే కల్నల్ర్ఫోడ్ నెల్లూరు జిల్లాలోని పెన్నేరు ఒడ్డున ఎన్నో కాళ్ళున్న మట&టటతో చేసిన శవపేతికాను గుర్తించారు. కడప పట్టణానికి 16 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎల్లటూరులో మెగాలిథిక్ సంస్కృతికి చెందిన ఆధారాలు రాబర్టు బ్రూస్పుట కనుగొన్నారు. ఇదే జిల్లాలో కదిరి మండలం మండ్ల వారి పల్లిలో పాపాగ్ని ఒడ్డున ఈ కాలం నాటి పాత్రలు లభించాయి. కర్నూలు జిల్లాలో ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా రాష్ట్ర పురావస్తు శాఖలు అల్లూరు, బుగ్గవాని పల్లె, డోర్నాల, దిగువ మెట్ట, నిలుగొండ్ల, ఔకు పాణ్యం, వీరాపురం వంటి ఎన్నో గ్రామాల్లో బృహత్శిలా యుగానికి చెందిన ఆధారాలు దొరికాయి.

ఇదే జిల్లాలో పాతపాడులో రాబర్ట్బా స్రూట్టిన్న ఆకృతుల్లో ఉన్న పాత్రలు జావెలిన్ (ఈటె), ములుకులు, కత్తులు, బాణపు ములుకులు వంటి లోహ వస్తువులు దొరికినాయి. అనంతపురం జిల్లాలో కళ్యాణ దుర్గం వందల మెగాలిథిక్ సమాధురలకు నిలయం. ఇక్కడ కెయిర్న్ డొల్మేన్లు వంటి సమాధుల రకాలు అక్కమ్మ గుట్ట, ముదిగల్లు, మూతలబండ, రామప్ప కొండ ప్రాంతాల్లో వేలకొద్దీ ఉన్నాయి. రాయదుర్గం దగ్గర గాళ్ళపల్లి కాళ్ళమేడూరు, అడ్డగుప్ప అటవీ ప్రాంతంలో విస్తరించి ఉన్నాయి. చిత్తూరు జిల్లాలోని మెగాలిథిక్ సమాధుల్ని సైతం బ్రూస్పూట్ బ్రాన్ఫిల్ వంటి పురా తత్త్వవేత్తలు రికార్డు చేశారు. పలమనేరు దగ్గరి ఈర్లబండలో సుమారు 600 మెగాలిథిక్ సమాధుల్ని బ్రాన్ఫిల్ ఆ తర్వాత జరిగిన తవ్వకాలు వెలుగులోకి తెచ్చాయి.

కృష్ణా లోయలోని కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలో సైతం బృహత్ శిలా యుగ సమాధులు గుర్తించారు. ప్రకాశం జిల్లాలోని చింతల చెఱువు, మాణికేశ్వరం, మార్కాపురం, గిద్దలూరు, గుంటుపల్లి, అమ్ములపల్లి, యర్రగొండ పాలెం వంటి గ్రామాలు మెగాలిథిక్ ఆధారాలను అందిస్తున్నాయి. కృష్ణాజిల్లాలో ఆగిరిపల్లి ఒక ముఖ్యమైన మెగాలిథిక్ కేంద్రం. ఇక్కడ గుంత సమాధులు, శవపేటికలు వేర్వేరు ఖనన పద్ధతుల్ని సూచిస్తున్నాయి. బుదవాడ అన్నా సాగర్కొక్కిరేణి రావిరేవుల, ముక్యాల, జగ్గయ్యపేట, తెన్నేరు వంటి ప్రదేశాల్లో సమాధులు దొరికాయి. గుంటూరు జిల్లా పల్నాడు ప్రాంతంలోని కారంపూడిలో బోస్వేల్ అనే ఆర్కియాలజిస్టుకు డొల్మేన్ రకపు సమాధులు కనిపించాయి. నాగార్జున కొండ లోయలో దొరికిన సమాధిని కేంద్ర పురావస్తు శాఖ పునర్నిర్మించింది. కృష్ణానది మధ్యలో ఉన్న నాగార్జున కొండ పై ఈ మెగాలిథ్ సమాధిని ఇప్పటికీ చూడవచ్చు. అమరావతి లామ్ చేవపాడు, ముక్కెళ్ళపాడు, గందిగనమల, చిలకలూరి పేట దగ్గర ఎడ్లపాడు, నెమలి పురం గుంటూరు జిల్లాలోని కొన్ని ఉదాహరణలు నెల్లూరు జిల్లాలో పెన్నేరు ఒడ్డున జొన్నవాడలో రాష్ట్ర పురావస్తు శాఖ అధికారి సూర్యనారాయణ రాజు జరిపిన తవ్వకాల్లో రాతిని తొలిచి ఏర్పాటు చేసిన సమాధులు (రాక్కట్) దొరికాయి.

## 4.5 తెలంగాణ:

దక్కను విశిష్టత అయిన బండలు పెద్ద పెద్ద గుట్టలు ఉండటం బృహత్శిలా యుగానికి తోడ్పడ్డాయి. తెలంగాణాలో కొన్ని వందల బృహత్శిలా యుగ ఆధారాలున్న గ్రామాలున్నాయి. తెలంగాణాలో ఈ పరిశోధన నిజాం కాలంలోనే మొదలైంది. మౌలాలి ప్రాంతంలో 1916లో గులాం యాజ్దాని, 1926లో ఈ హెచ్ హంట్ జరిపిన తవ్వకాల్లో వర్తులాకారపు రాళ్ళ మధ్య ఆరు రాతి పలకలతో చేసిన సమాధులలో రాగి ఇత్తడితో చేసిన రెండు గంటలు నలుపు ఎరుపు రంగు కూడాలు లభ్యమైనాయి. హష్మత్ పేట్‌లో అప్పటి బ్రిటీష్ రెసిడెంట్ మెకంజీ నేతృత్వంలో జరిపిన తవ్వకాల్లో కత్తి లేదా బాకు వంటి వస్తువు, కొడవలి దొరికినాయి. ఆ రోజుల్లోనే ఈ సమాధిని పునర్నిర్మించి ప్రజల కోసం సంరక్షించారు. ఆ తర్వాత రాష్ట్ర పురావస్తు శాఖ చేపట్టిన తవ్వకాల్లో కదంబాపూర్, పెద్దబంకూరు, చాగటూరు, పెద్దమారూరు, చిన్న మారూరు, జానంపేట, పాలమాకుల, నర్మెట, మూడుమాల వంటి స్థలాల్లో జరిపిన తవ్వకాల్లో బృహత్శిలా యుగపు ఆధారాలు 1917-18 లలో జరిగిన తవ్వకాల్లో జానంపేటలో మానవాకృతిలో చెక్కిన శిలువను పోలిన సమాధి రాళ్ళు అందులో ఒక శిల పై స్త్రీ సమాధిగా సూచిస్తూ వక్షోజాల వంటివి చెక్కి ఉండటం ఒక విశేషం. నర్మెటలో సమాధి పై కప్పు బండ (క్యాప్ స్టోన్) మానవాకృతితో 6.70 × 4.00 × 0.65 మీటర్లు, 40 టన్నుల బరువు ఉంది. ఇది ఇప్పటి వరకు దక్షిణ భారతదేశంలో దొరికిన అన్ని క్యాప్‌స్టోన్‌ల కంటే పెద్దది. ఇంత పెద్ద రాతిని తొలిచి తెచ్చి పెట్టడం ఒక అద్భుతమై. ఇక్కడి సమాధుల్లో మూడు కాళ్ళున్న ఒక పాత్ర డైమండ్ ఆకారములో ఎముకతో చేసిన ఆభరణ భాగాలు దొరికినాయి. అప్పాజిపేటలో ఉన్న 17 అడుగుల ఎత్తైన మెన్హిర్ ఇప్పటి వరకు దక్షిణ భారతదేశంలో కనిపించిన అన్ని మెన్హిర్‌ల కంటే పొడవైనది. ముడుమాలలోని నిలువురాళ్ళు నాటి ఖగోళ శాస్త్ర పరిశీలనకు ఆధారంగా నిలుస్తాయి.

## 4.6 కర్ణాటక:

1835లోనే ఫిలిప్మ్ డోస్టేల చారిత్రక ప్రదేశం హంపికి దగ్గర్లో హీరెబెనకల్ అనే ప్రాంతంలో ఉన్న మెగాలిథిక్ సమాధుల్ని గుర్తించాడు. ఈ ఒక్క స్థలంలోనే సుమారు 400 డాల్మెన్ సమాధులు కనిపించాయి. ఆ తర్వాత నిజాం ప్రభుత్వంలో భాగమైన లియోనార్డ్‌మున్ 20వ శతాబ్దం మొదట్లో చేసిన పరిశోధనలు ఇంకొన్ని మెగాలిథిక్ స్థలాల్ని వెలుగులోకి తెచ్చాయి. కర్ణాటకలో కూడా ఎన్నో బృహత్శిలా యుగపు ప్రాంతాలు వేల కొద్దీ సమాధులు ఆధారాలతో కూడి ఉన్నాయి. జడిగెనహళ్ళి టీ నర్సిపుర్, చంద్రవల్లి, మాస్కి బ్రహ్మగిరి, హల్లూరు , సంగనకల్లు, కుప్గల్ ఆనెగుంది వంటి ప్రదేశాల్లో బృహత్శిలాయుగపు ఆనవాళ్ళు లభ్యమైనాయి.

## 4.7 కేరళ:

ఈ రాష్ట్రంలోని కూడక్కళ్ళు పరంబు అనే ప్రదేశం బృహత్శిలా యుగానికి మ్యూజియం వంటిది. టోపిక్కల్ కూడక్కల్ కూతుక్కల్ వంటి వేర్వేరు పేర్లతో పిలిచే వివిధ రకాల 69 సమాధుల్ని కేంద్ర పురావస్తు శాఖ సంరక్షిత స్థలంగా ప్రకటించింది. వీటిని క్రీస్తు పూర్వం 2000 సంవత్సరాల నాటివిగా నిర్ధారించారు. పాలక్కాడ్ జిల్లాలోని వెల్లార్కోడు, అనక్కర, మల్లపురం చేర మనం గడ్డదితర ప్రాంతాల్లో మెగాలిథ్స్ ఉన్నాయి.

## 4.8 తమిళనాడు:

తిరునల్వేలి జిల్లాలోని ఆదిచన్నలూరు తమిళనాడులోని బృహత్శిలా యుగానికి చెందిన ముఖ్యమైన ప్రదేశం 1899-1905 మధ్య బ్రిటీష్ ఆర్కియాలజిస్టు అలెగ్జాండ్రియా చేసిన పరిశోధనతో ఇక్కడ చరిత్ర పూర్వ యుగపు ఆధారాలు వెలుగులోకి వచ్చినాయి. తామ్రపర్ణి నది ఒడ్డున ఉన్న ఈ స్థలంలో దొరికిన పాత్రలు క్రీస్తు పూర్వం 800 నాటివిగా నిర్ధారణ అయినాయి. ఇక్కడ వారు పండించిన ఆధారాలు కూడా దొరకటం విశేషం. ఇక్కడ ఇతర ఖనన సామాగ్రితోపాటు కంచుతో చేసిన ఏనుగు, గేదె, పులి వంటివి వివిధ జంతువుల బొమ్మలు తవ్వకాల్లో దొరికినాయి.

తమిళనాడులో సుమారు 160 స్థలాల్లో మెగాలిథిక్ సంస్కృతికి చెందిన ఆధారాలు దొరికాయి. పైయం పల్లి, కొడుమనాల్,మల్లచంద్రం, మయిలాందుమ్పరై వంటివి ముఖ్యమైన బృహత్శిలాయుగపు ఆధారాలున్న స్థలాలు.

## 4.9 ముగింపు:

కొత్త రాతి యుగం నాటి ఆవిష్కరణలు బృహత్శిలా యుగంలో సమాజ పురోగతికి కావల్సిన బట్టలు పరిస్తే బృహత్ శిలా యుగం ఆ తర్వాత వచ్చిన తొలి చారిత్రక యుగానికి మార్గం వేసింది. బృహత్శిలా యుగపు సమాధులు ఖనన సంస్కృతి నుండే ఆ తర్వాతి కాలంలో వచ్చిన బౌద్ధ స్థూపాల ఆవిష్కరణ జరిగింది. మెన్హిర్లు (నిలువు రాళ్ళు), వీరగల్లులైనాయి నాటి భౌతిక సంస్కృతి (Material Culture) తర్వాతి కాలంలో ఇంకా అభివృద్ధి చెందిన జనపదాలు, మహా జనపదాలు ఆ క్రమంలో రాజ్యాలు, సామ్రాజ్యాలు ఏర్పడ్డాయి. అయితే మానవ సమాజం దాని బాల్య అవశేషాల్ని ఏదో ఒక రూపంలో కొన సాగిస్తూనే ఉంటుంది. దానికి ఉదాహరణే ఇప్పటికీ మనం కూడా పాటిస్తున్న బృహ్యత్శిలా యుగ ఖనన సంస్కృతి పద్ధతులూ ఆచారాలు.

## 4.10 మాదిరి ప్రశ్నలు:

1. దక్షిణ భారతదేశంలో బృహత్శిలా యుగ సంస్కృతిని గురించి వివరించింది.
2. ఆంధ్రప్రదేశ్‌లో బృహత్శిలా యుగ సంస్కృతిని గురించి తెలియజేయండి.

పాఠ్యభాగ రచయిత

డా॥ జి. సోమశేఖర

**యూనిట్ - 5**

**పాఠం - 1**

# మహా జనపద రాజ్యాల ఆవిర్భావం - మగధ రాజ్య విజృంభణ

## 1.0 లక్ష్యాలు:

* భారతదేశంలో మొట్టమొదటి రాజ్యాల గురించి తెలుసుకొనుట.
* మహాజనపద రాజ్యాల ఏర్పాటుకు దారి తీసిన పరిస్థితులు తెలుసుకొనుట.
* మగధ రాజ్య విజృంభణకు కారణాలు తెలుసుకొనుట.
* మగధను పాలించిన తొలి రాజుల గురించి తెలుసుకొనుట.
* మగధ రాజ్య ఆర్థిక, వ్యాపారాభివృద్ధి తెలుసుకొనుట.

## పాఠ్య నిర్మాణ క్రమం:


**1.1 ఉపోద్ఘాతము**

**1.2 ఆధారాలు**

**1.3 తొలి రాజ్యాలు**

**1.4 మహాజనపదరాజ్యాల లక్షణాలు**

**1.4.1 మగధ**

**1.4.2 అవంతి**

**1.4.3 కోసల**

**1.4.4 వత్స**

**1.4.5 కాంభోజ**

**1.4.6 గాంధార**

**1.4.7 కురు**

**1.4.8 పాంచాల**

**1.4.9 మత్స్య**

**1.4.10 శూరసేన**

**1.4.11 మల్లి**

**1.4.12 వజ్జి**

**1.4.13 అంగ**

**1.4.14 కాశి**

**1.4.15 ఛేది**


**1.4.16 అస్మక**

1.5 మగధ రాజ్య విజృంభణ - కారణాలు
1.5.1 భౌగోళిక కారణాలు
1.5.2 ఆర్థిక కారణాలు
1.5.3 రాజకీయ కారణాలు
1.5.4 సామాజిక కారణాలు
1.6 మగధ రాజ్య రాజకీయ పరిస్థితులు
1.6.1 హర్యాంక వంశం
1.6.1.1 బింబిసారుడు
1.6.1.2 అజాతశత్రువు
1.6.1.3 ఉదయనుడు
1.6.2 శిశునాగ వంశం
1.6.2.1 శిశునాగుడు
1.6.2.2 కాలాశోకుడు
1.6.3 నంద వంశం
1.6.3.1 మహా పద్మనందుడు
1.6.3.2 నవనందులు
1.6.4 నంద వంశ రాజ్య పాలన
1.7 క్రీ.పూ. 6వ శతాబ్ద ఆర్థిక పరిస్థితులు
1.7.1 వ్యవసాయం
1.7.2 వృత్తులు
1.7.3 వ్యాపారం
1.7.4 శ్రేణి వ్యవస్థ
1.8 సారాంశము
1.9 మాదిరి ప్రశ్నలు
1.10 ఉపయుక్త గ్రంథాలు

## 1.1 ఉపోద్ఘాతము:

క్రీ.పూ. 6వ శతాబ్ద ప్రాచీన భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టము. ఈ కాలంలో తొలి రాజ్యాలు ఏర్పడటం, నగరాలు అభివృద్ధి చెందటం, దేశీయ వ్యాపారం జరగటం మొదలగున్నవి సంభవించినవి. ఈ అభివృద్ధికి నాంది క్రీ.పూ. 1500 సం॥లో ఋగ్వేద కాలంలోనే ఏర్పడినది. ఋగ్వేద కాలంలో తెగలు ఏర్పడి తెగ నాయకుడిగా 'రాజన్' ఉండేవాడు. మలి వేద కాలం నాటికి అనగా క్రీ.పూ. 1000 సం॥నికి తెగలు జనపద రాజ్యాలుగా రాజన్ 'భూపతి'గా మారి, వేద అనంతర కాలంలో అనగా క్రీ.పూ. 6వ శతాబ్దం నాటికి మహాజనపద రాజ్యాలుగా మారి, 'రాజు', 'రాజ్యం' అనే వ్యవస్థల ఏర్పాటుకు దారి తీసినది. ఈ విధంగా క్రీ.పూ. 6వ శతాబ్దం నాటికి ఏర్పడిన మహాజనపద రాజ్యాలు 16. వీటినే 'షోడశ మహాజనపద రాజ్యాలు' అని అంటారు. ఈ 16 మహాజనపద రాజ్యాలు

రెండు రకాలుగా ఏర్పడినవి. ఎ) రాజరిక రాజ్యాలు, బి) గణతంత్ర రాజ్యాలు. ఎ) రాజరిక రాజ్యాలలో రాజు సర్వాధికారాలు కలిగి ఉండి, మంత్రివర్గ సహచరులచే పరిపాలన కొనసాగిస్తాడు. సభ, సమితి ఈ రాజ్యాలలో కనుమరుగైపోయినాయి. బి) గణతంత్ర రాజ్యాలలో 'సభ', 'సమితి' అనే వ్యవస్థలు బలంగా ఉంటూ, రాజును నియంత్రిస్తూ, పరిపాలనలో రాజుకు సహాయం చేస్తూ ముందుకు సాగుతాయి. అయితే మహాజనపదాలలో గణతంత్ర రాజ్యాలు తక్కువ, రాజరిక రాజ్యాలు ఎక్కువ. ఈ రాజరిక రాజ్యాలలో మగధ ఇతర రాజ్యాలను అధిగమించి విజృంభించినది.




## 1.2 ఆధారాలు:

క్రీ.పూ. 6వ శతాబ్దం కాలం నాటి మహాజనపద రాజ్యాల గురించి వైదిక సాహిత్యం ఎలాంటి సమాచారం ఇవ్వటం లేదు. కేవలం జైన, బౌద్ధ సాహిత్యాలే పేర్కొంటున్నాయి. బౌద్ధ సాహిత్యం 16 మహాజనపదాల గురించి తెలియచేయగా, జైన సాహిత్యం కొంత తేడాతో భిన్నమైన 16 రాజ్యాల గురించి పేర్కొన్నది.

* బౌద్ధ గ్రంథమైన 'అంగుత్తరనికాయ' 16 రాజ్యాల గురించి వివరిస్తుంది.
* కౌటిల్యుని అర్థశాస్త్రము నాటి పరిస్థితులను తెలియజేస్తుంది.
* Northern Black Polished Ware మృణ్మయ పాత్రలు, ఎముకలు, రాగి, ఇనుము మొదలగున్న పురావస్తు ఆధారాలు.
* విద్ధాంక నాణేలు మొదలగున్నవి ఆధారాలు.

## 1.3 తొలి రాజ్యాలు:

ఋగ్వేద కాలంలో ఆర్యులు 'సప్త సింధు' (సింధు, జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లైజ్, సరస్వతి మొదలగు నదులు ప్రవహించే ప్రాంతం) ప్రాంతంలో సంచరిస్తూ, పశుపోషణతో జీవనాన్ని కొనసాగిస్తూ, తెగలుగా ఉన్న ప్రజలు తమ ప్రాణ, పశు రక్షణ కొరకు తెగ నాయకుడిగా 'రాజన్'ను ఎన్నుకున్నారు. ఇతనికి అధికారాలు కట్టబెట్టకుండా సభ, సమితి అనే సంస్థలు కీలకంగా మారి రాజన్‌ను నియంత్రించేవి. రాజన్ తెగలోని ప్రజలిచ్చే 'బలి' (కానుకలు)తో జీవించేవాడు. ఈ కాలంలో తరచుగా గోవుల కొరకు యుద్ధాలు జరుగుతూ ఉండేవి. ఈ యుద్ధాలను 'గవిష్ఠి' అని అంటారు. ఈ కాలంలో ప్రజలు తెగకు విధేయులుగా ఉండేవారు. ఈ విధంగా దాదాపు 500 సంవత్సరాలు తెగ రాజ్యాలుగా కొనసాగినాయి.

మలి వేద ఆర్యుల కాలంలో క్రీ.పూ. 1000 సంవత్సరంలో ఋగ్వేద ఆర్యులు తూర్పు దిశగా అనగా 'ఆర్యావర్తము' (నేటి పంజాబ్, ఉత్తరప్రదేశ్, బీహార్, బెంగాల్, మధ్యప్రదేశ్, గుజరాత్.) ప్రాంతమునకు చేరుకొని గంగా-యమునల సారవంతమైన ప్రదేశంలో స్థిర నివాసాలు ఏర్పరచుకున్నారు. క్రీ.పూ. 800 సంవత్సరం నాటికి వ్యవసాయములో ఇనుము పనిముట్టుగా వాడటంతో వ్యవసాయ ఉత్పత్తులు అధికమయ్యాయి. దీనికి తోడు ఆర్యావర్తము పంటలకు సరిపడ వర్షపాతం లభించే ప్రాంతం. ఎప్పుడైతే వ్యవసాయంలో ఉత్పత్తులు అధికమయ్యాయో దానికి సంబంధించిన వృత్తులు పెరిగాయి. దీని ఫలితంగా వ్యాపారం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి విస్తరించి, దేశీయ వ్యాపారంగా మారి నాణేలు అవసరం ఏర్పడింది. ఉదా॥ విద్ధాంక నాణేలు. ఈ విధంగా మారిన ఆర్థిక పరిస్థితుల వల్ల రాజకీయ పరిస్థితులు మారిపోయాయి. మలి వేద కాలంలో రాజన్ బాధ్యతలు పశుపోషణ, రక్షణ నుండి పంటల రక్షణగా మారినది. ఈ కాలంలో ఇతనిని 'భూపతిగా' పిలిచారు. భూపతి తన ప్రాంతంలోని ప్రజల, పంటల రక్షణ తన ప్రథమ కర్తవ్యంగా చేస్తూ, అవకాశం లభించినపుడు ఇతర ప్రాంతాలను ఓడించి, ఆక్రమించి రాజ్య విస్తరణ చేయటం జరిగింది. ఇలాంటి పరిస్థితులలో భూపతికి కొందరి ఉద్యోగుల సహాయ, సహకారాలు అవసరమైనాయి. పురోహితుడు, యువరాజు, సేనాని, కోశాధికారి మొదలగువారు రాజు నిర్ణయాలను అమలుపరచేవారు. భూపతి యుద్ధాలలో విజయం సాధించటంతో ప్రజలలో ఒక వైపు గౌరవము, మరొక ప్రక్క అతని బల పరాక్రమాల వల్ల భయం ఏర్పడినాయి. దీనిని గమనించిన భూపతి బలి స్థానంలో 'పన్నులు' విధించటం ప్రారంభించాడు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ పేరుతో ప్రజలను దండించే న్యాయ, పోలీసు అధికారాన్ని సంపాదించాడు. అయితే సభ, సమితులు బలంగా ఉన్న రాజ్యాలలో రాజు నామమాత్రం. గణతంత్ర రాజ్యాలు ఏర్పడగా, రాజు బలంగా ఉన్న రాజ్యాలు సభ, సమితులు కనుమరుగై రాజరిక రాజ్యాలు ఏర్పడ్డాయి. ఈ విధంగా క్రీ.పూ. 6వ శతాబ్ధం నాటికి ఆర్యావర్త ప్రాంతంలో జనపద రాజ్యాలు స్థిరమైన ప్రదేశము, ప్రజలు, ప్రభుత్వము, రాజు సర్వాధికారాలతో సార్వభౌముడిగా, రాజ్యరక్షణ కొరకు సైన్యం (సేనాధిపతి), కోశాగారము, కోట రాజ్య లక్షణాలు ఏర్పడ్డాయి. కౌటిల్యుని అర్థశాస్త్రంలో పేర్కొన్నట్లు 16 మహాజనపద రాజ్యాలకు ఏర్పడ్డాయి. హెన్రీ జె.యం. క్లాసిక్ ప్రకారంగా ఒక రాజ్యానికి 7 లక్షణాలు ఉండాలి. అవి: 1) ప్రదేశము, 2) ప్రజలు, 3) ప్రజలలో వర్గ సమూహాలు, 4) కేంద్రీకృత అధికారం, 5) స్థిర సైన్యము, 6) పన్నులు విధింపు, 7) కావ్య నిర్వాహక వర్గము.

వాస్తవానికి 16 మహా జనపద రాజ్యాల పేర్లన్ని ఋగ్వేద కాలంలో తెగల పేర్లు. ఈ తెగల పేర్లు తరువాతి కాలంలో ప్రాంతాల పేర్లుగా మారిపోయాయి. ఈ 16 మహా జనపద రాజ్యాలలో ఎక్కువ భాగం వింధ్య పర్వతాలకు ఉత్తరంగా గంగా మైదాన ప్రాంతంలో వెలిశాయి. అంగ, మగధ, మల్ల, కాశి, కోసల, వత్స, ఛేది, కురు, పాంచాల, మత్స్య, శూరసేన, అవంతి, వజ్జి మొదలగున్నవి. గాంధార, కాంభోజ, పశ్చిమోత్తర ప్రాంతంలో, అస్మక మాత్రం దక్కన్ భారతదేశంలో వెలిసింది. ఈశాన్య భారతదేశంలో ఒక్క జనపద రాజ్యం రాలేదు. దీనికి కారణం భౌగోళిక పరిస్థితులే. మహా జనపద రాజ్యాలలో ఎక్కువ భాగం రాజరిక రాజ్యాలు గంగా మైదాన ప్రాంతంలో ఏర్పడగా, గణతంత్ర రాజ్యాలు పర్వత ప్రాంతాలలో వెలిశాయి. కురు, పాంచాల, మగధ రాజ్యాలు కీలకంగా మారగా, వజ్జి

ఎనిమిది రక్తసంబంధ సమూహాలతో కలసి ఏర్పడింది. కాశీ రాజ్యం శాక్య తెగతో ఏర్పడిన బలమైన రాజ్యంలో కలిసిపోయింది. కోసల రాజ్యానికి సమీపంగా కుశి నగరం రాజధానిగా మల్ల అనే గణ రాజ్యం ఏర్పడింది. దీనికి పశ్చిమంగా కౌశాంబిని రాజధానిగా చేసుకొని 'వత్స' అనే రాజ్యం ఏర్పడింది. నేటి మధ్యప్రదేశ్ పరిసర ప్రాంతాలలో అవంతి రాజ్యం వెలసింది. దీనికి రాజధాని ఉజ్జయిని.

ఈ కాలంలో మహాజనపద రాజ్యాలలో ఆధిపత్యం కొరకు తరచూ ఘర్షణలు, అంతర్యుద్ధాలు జరుగుతూ ఉండేవి. గణతంత్ర రాజ్యాలలో తెగకు విధేయత చూపటం వల్ల ప్రజాస్వామ్య పరిపాలనకు ప్రాముఖ్యత ఏర్పడింది. రాజరిక రాజ్యాలు రాజుకు విధేయత చూపటం వల్ల వ్యక్తుల స్వేచ్ఛ దెబ్బతిన్నది.

## 1.4 మహా జనపద రాజ్యాల లక్షణాలు:

జనపదాలు అంటే ఒక స్థిరమైన ప్రదేశంలో ఉండే (తెగల) ప్రజా సమూహం. ఈ పదం సంస్కృతంలో, ప్రాకృతంలో ఉపయోగించబడినది. వీటి ముఖ్య లక్షణాలు:

* ప్రతి మహా జనపదానికి ఒక రాజధాని నగరం. ఆ నగరం కోటలతో నిర్మింపబడి ఉండటం.
* నగరాల నిర్వాహణకు ఆర్థిక వనరులు అవసరం. దీని కొరకు వృత్తులు, వ్యాపారాల పై పన్నులు విధించుట.
* రాజధాని నగరాన్ని రక్షించుటకు సైన్యం యొక్క అవసరం.
* ప్రజలకు కార్యక్రమాలకు అందించేందుకు ఉద్యోగుల అవసరం.

16 మహాజనపద రాజ్యాలలో 4 ప్రముఖ మహా జనపద రాజ్యాలుగా అవతరించినవి. (1) మగధ, (2) అవంతి, (3) కోసల, (4) వత్స.

**1.4.1 మగధ:** దీని రాజధాని రాజ గృహము. జరాసంధుడు మరియు బృహద్రుడు దీని రాజ్య స్థాపకులు. అయితే బింబిసారుడు, అజాత శత్రువు కాలంలో మగధ రాజ్య విజృంభణ ప్రారంభమైనది.

**1.4.2 అవంతి:** డా॥ డి.ఆర్. భండార్కర్ ప్రకారంగా అవంతి రెండు భాగాలుగా ఉండేది. ఉత్తర భాగం ఉజ్జయిని రాజధానిగా, దక్షిణ భాగం మహిష్మతి రాజధానిగా ఉండేది. అవంతి రాజైన చంద్రప్రద్యోత బలమైనవాడు. ఇతడు గౌతమబుద్ధుని సమకాలీనుడు. చివరకు ఈ రాజ్యం మగధ చేతిలో ఓడిపోయి ఆక్రమింపబడినది.

**1.4.3 కోసల:** కోసల కూడా ఒక బలమైన మహాజనపద రాజ్యం. దీని రాజధాని అయోధ్య. ప్రసేనజత్తు బలమైన రాజు. ఇతడు గౌతమబుద్ధుని సమకాలీనుడు. ప్రసేనజత్తు సోదరియైన కోసల దేవిని మగధ రాజైన బింబిసారునికిచ్చి వివాహం చేసారు. బింబిసారున్ని అతని కుమారుడైన అజాతశత్రువు వధించటంతో ప్రసేనజిత్తు అజాతశత్రువు పైకి దండెత్తి ఓడిపోయి, కాశీ రాజ్యాన్ని కానుకగా ఇచ్చాడు.

**1.4.4 వత్స:** వత్స భౌగోళికంగా కీలకమైన ప్రదేశంలో ఉన్న ప్రాంతం. దీని రాజధాని కౌశాంబి. ఈ రాజ్యానికి చెందిన ఉదయనుడు బుద్ధుని సమకాలీనుడు.

**1.4.5 కాంభోజ:** ఇది నేటి భారతదేశ పశ్చిమోత్తర ప్రాంతం ఆఫ్ఘనిస్తాన్‌లోని కాబూల్ లోయ ప్రాంతం. భోజధరం దీని రాజధాని. బౌద్ధ సాహిత్యం ప్రకారం ఇది గణతంత్ర రాజ్య వ్యవస్థలో కొనసాగినది. ఎక్కువగా పర్షియన్ రాజ్య అకమనీడ్ వారి ప్రభావానికి గురి అయినది.

**1.4.6 గాంధార:** నేటి ఇస్లామాబాద్ (పాకిస్తాన్) ఆ నాటి గాంధార రాజ్యము, తక్షశిల రాజధాని. బౌద్ధ సాహిత్యం, చరిత్ర పితామహుడు హెరిడోడస్ పేర్కొన్న విధంగా (క్రీ.పూ. 484-425) ఈ ప్రాంతము గణతంత్ర రాజ్యంగా ఉంటూ, డిరియస్-I అధికారానికి లోబడి 170 వెండి నాణేలు పన్నుగా చెల్లించినట్లు చెబుతున్నాయి.

**1.4.7 కురు:** హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్ ప్రాంతాలు కలసి నేటి ఢిల్లీ (హస్తినాపూర్, ఇంద్రప్రస్థ) కురు రాజ్యంగా ఏర్పడింది. పాళీ గ్రంథాలలో కురు - పాంచాలలు జంట రాజ్యాలుగా పేర్కొనబడినది. దీని రాజధాని ఇంద్రప్రస్థము. రాజరికంగా ఉన్న రాజ్యము తరువాత గణతంత్ర రాజ్యంగా మారినది.

**1.4.8 పాంచాల:** నేటి పశ్చిమ ఉత్తరప్రదేశ్ ప్రాంతమే పాంచాల దేశము. ఉత్తర పాంచాలకు అహిచ్ఛత్ర (బరైలీ జిల్లా), దక్షిణ పాంచాలకు కాంపిలియలు రాజధానులుగా ఉండేవి. ఈ రాజ్యము కూడా ప్రారంభంలో రాజరిక రాజ్యంగా ఉండి, తరువాత గణతంత్ర రాజ్యంగా మారినది.

**1.4.9 మత్స్య:** తూర్పు రాజస్థాన్‌లోని నేటి జైపూర్ ప్రాంతమే మత్స్య రాజ్యము. విరాట్ నగరం దీని రాజధాని.

**1.4.10 శూరసేన:** గ్రీకులు దీనిని 'శౌరసెనై' అని పిలిచిరి. మధుర దీని రాజధాని (తూర్పు ఉత్తరప్రదేశ్). ఇది రాజరిక రాజ్యానికి చెందినది.

**1.4.11 మల్ల:** ఈశాన్య ఉత్తరప్రదేశ్ ప్రాంతానికి చెందిన రాజ్యము. కాశీ నగరం దీని రాజధాని. కుశినర, పావ ముఖ్య పట్టణాలు. 9 తెగలు కలసి ఏర్పరచుకున్న గణతంత్ర రాజ్యము.

**1.4.12 వజ్జి:** ఉత్తరప్రదేశ్‌లోని నేటి అలహాబాద్ వజ్జి రాజ్య ప్రాంతము. కోశాంబి (వైశాలి) దీని రాజధాని. రాజరిక రాజ్య శ్రేణికి చెందినది. ఈ రాజ్యానికి చెందిన ఉదేనుడు బలమైన రాజు. తరచు అవంతి రాజ్యంతో ఘర్షణ పడుతూ ఉండేది.

**1.4.13 అంగ:** తూర్పు బీహార్‌లోని భగల్‌ఫర్ ప్రాంతము. చంప దీని రాజధాని. రాజరిక రాజ్యము, మగధ దీనిని ఓడించి, కలుపుకున్నది.

**1.4.14 కాశి:** దక్షిణ ఉత్తరప్రదేశ్ ప్రాంతానికి చెందినది. వారణాసి దీని రాజధాని. దిగనికాయ బౌద్ధ సాహిత్యం ఈ రాజ్యాన్ని కోసల రాజ్యాన్ని జంట రాజ్యాలుగా పేర్కొనింది.

**1.4.15 ఛేది:** నేటి ఉత్తర ప్రాంత మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాంతం. దీని రాజధాని సుక్తిమతి.

**1.4.16 అస్మక:** గ్రీకు రచనలో దీనిని 'అసకెనోయ్' అని పేర్కొనబడినది. పోటాన్ (బోధన్) దీని రాజధానిగా చెప్పబడింది. దక్కన్ భారత దేశంలో వెలసిన ఒకే ఒక జనపద రాజ్యము.

**మహా జనపద రాజ్యాలు - రాజధానులు**

**16 మహాజనపద రాజ్యాల పట్టిక**

| క్రమ సంఖ్య | మహాజనపద రాజ్యం | రాజధాని | ప్రస్తుత ప్రాంతం | ఇతర వివరములు |
|---|---|---|---|---|
| 1 | కాంభోజ | భోజధరం | హజారా జిల్లా (పాకిస్తాన్) | - |
| 2 | గాంధార | తక్షశిల | రావల్పిండి, పెషావర్ (పాకిస్తాన్) | ఆనాడు విద్య, వర్తకానికి కేంద్రం |
| 3 | కురు | ఇంద్రప్రస్థ | ఢిల్లీ | మొదట రాజరికంగా ఉండి, తరువాత గణతంత్ర రాజ్యంగా మార్పు. |
| 4 | మత్స్య | విరాట్ నగరం | జైపూర్ | కొంతకాలం ఛేది రాజ్యంలో భాగంగా ఉండి, చివరకు మగధలో విలీనమైనది. |
| 5 | శూరసేన | మధుర | మధుర | వీరు యాదవులు, చివరకు మగధలో కలిసిపోయింది. |
| 6 | పాంచాల | అహిచ్ఛత్ర | బరైలీ జిల్లా | మొదట రాజరిక వ్యవస్థగా ఉండి, తరువాత మార్పు చెందింది. |
| 7 | మల్ల | కాశీ నగరం | గోరఖ్‌పూర్ | బుద్ధుని మరణానంతరం మగధలో కలిసిపోయింది. |
| 8 | కోసల | శ్రావస్తి | అయోధ్య | అజాతశత్రు కాలంలో మగధలో కలిసిపోయింది. |
| 9 | వజ్జి | వైశాలి | ఉత్తర బీహార్ | ఈ గణ రాజ్యంలో 8 తెగలు ఉండేవి. అజాతశత్రువు వీటిని పతనం చేశాడు. |
| 10 | అంగ | చంప | చందన్ (తూర్పు బీహార్) | చివరకు ఇది బింబిసారుని కాలంలో మగధలో విలీనమైనది. |
| 11 | మగధ | రాజగృహ/ పాటలీపుత్ర | పాట్నా (దక్షిణ బీహార్) | 16 మహా జనపదాలలో కెల్లా ఇది అతి బలీయమైనది. |
| 12 | కాశీ | వారణాసి | బెనారస్ | కోసలలో విలీనమైనది. |
| 13 | వత్స | కేశాంబి | అలహాబాద్ | చివరకు ఇది అవంతి రాజ్యంలో విలీనమైంది. |
| 14 | ఛేది | సుక్తిమతి | బుందేల్‌ఖండ్ (ఉత్తరప్రదేశ్) | - |
| 15 | అవంతి | ఉజ్జయిని | మాళ్వా (మధ్య ప్రదేశ్) | శిశునాగుని కాలంలో అవంతి కూడా మగధలో విలీనమైంది. |
| 16 | అస్మక | పోటాన్ | గోదావరి నదీ లోయ | |

## 1.5 మగధ రాజ్య విజృంభణ - కారణాలు:

16 మహా జనపద రాజ్యాలలో 4 ప్రముఖమైన మహా జనపదాలలో ఒక్క మగధ ఎలా విజృంభించింది? అనే ప్రశ్నకు కారణాలు:

**1.5.1 భౌగోళిక కారణాలు:** మగధ భౌగోళికం గానే కీలక ప్రదేశంలో ఉండటం.

* మగధకు తూర్పున చంపా, పడమర శోణ, ఉత్తరమున గంగా నదులు, దక్షిణాన వింధ్య పర్వతాలు ఉంటూ శత్రు దుర్భేద్యంగా ఉండినది.
* మగధకు చెందిన రెండు రాజధానులు భౌగోళికంగా రక్షిత ప్రదేశంలో ఉండినవి. మొదటి రాజధాని 'గిరివ్రజము' చుట్టూ కొండలతో గిరి దుర్గంగా ఉండగా, రెండవ రాజధాని 'పాటలీపుత్రం' గంగా, శోణ నదులు కలిసే ప్రదేశంలో నిర్మితమై జల దుర్గంగా ఉండి సహజ రక్షణ కలిగి ఉండినాయి.
* మగధలో విస్తృతంగా అడవులు ఉండేవి. భవనాలు, కోటలు నిర్మించుకోవటానికి అవసరమైన కలప విరివిగా లభించేది.

**1.5.2 ఆర్థిక కారణాలు:**

* మగధ గంగా మైదాన ప్రాంతంలో ఉండటం వల్ల అతి సారవంతమైన నేలలు కలిగి ఉండి పంటలు విస్తృతంగా పండేవి.
* ఫలితంగా రాజ్యానికి భూమి శిస్తు రూపంలో అత్యధిక ఆదాయం సమకూరేది.
* రాగి, ఇనుప నిక్షేపాలు విస్తృతంగా ఉన్నందున నాణ్యమైన కొత్త, కొత్త యుద్ధ పరికరాలు తయారు చేసుకొని పాలకులు బలంగా తయారైనారు.
* ముఖ్యమైన వర్తక రహదారులు అన్నీ కూడా మగధ మీదుగా వెళ్ళేవి. దీనివల్ల మగధకు ఆదాయం లభించేది.

**1.5.3 రాజకీయ కారణాలు:**

* యుద్ధాలలో ఏనుగులను ఉపయోగించిన తొలి రాజ్యం మగధ. అందువల్ల మగధ పాలకులు యుద్ధాలలో విజయాలను పొంది, తమ రాజ్య విస్తరణ చేసుకోగలిగారు.
* హర్యాంక, శిశునాగ, నంద వంశాలలో వచ్చిన బలమైన, తెలివైన రాజుల వల్ల మగధ క్రీ.పూ. 3వ శతాబ్దం నాటికి రాజకీయ కేంద్రమైనది.

**1.5.4 సామాజిక కారణాలు:**

* సామాజిక అసమానతలను వ్యతిరేకించిన జైన, బౌద్ధ మతాల ఆవిర్భావం వల్ల మగధ పాలకులు ఈ నూతన మతాలను ఆదరించటం వల్ల మగధ సమాజంలో పెను మార్పులు జరిగి, మగధ అభివృద్ధి చెందింది.

## 1.6 మగధ రాజ్య రాజకీయ పరిస్థితులు:

మగధను పాలించిన తొలి రాజవంశాలు:

* హర్యాంక వంశం క్రీ.పూ. 546 - 413
* శిశునాగ వంశం క్రీ.పూ. 413 - 362
* నంద వంశం క్రీ.పూ. 362 - 322

**1.6.1 హర్యాంక వంశం:** హర్యాంక వంశంలోని రాజులు - బింబిసారుడు, అజాతశత్రువు, ఉదయనుడు.

**1.6.1.1 బింబిసారుడు (క్రీ.పూ. 546 - 494):** బింబిసారుడు చాలా శక్తివంతమైన రాజు. ఇతని కాలంలో మగధకు రాజధాని రాజగృహము. మగధ రాజ్యం చుట్టూ వజ్జి, కోసల, అవంతి మొదలగు బలమైన రాజ్యాలు ఉండేవి. అందువల్ల బింబిసారుడు తన రాజనీతి చతురతను ప్రదర్శించి, వివాహ సంబంధాలు, స్నేహ సంబంధాలు చివరకు యుద్ధాలు చేసి మగధను పటిష్టపరచినాడు.

**వివాహ సంబంధాలు:**

* కోసల రాకుమార్తె అయిన కోసలా దేవిని (ప్రసేనజిత్తు సోదరి) వివాహం చేసుకొని, కానుకగా కాశి ప్రాంతాన్ని పొందినాడు. ఈ వివాహం కోసల, మగధ రాజ్యాల మధ్య మంచి సంబంధాలు ఏర్పడుటకు దోహదం చేసినది.
* రెండవ వివాహం వైశాలి రాజ్యం, లచ్ఛవీ రాకుమార్తె అయిన చెల్లినతో జరిగినది. తనకు భవిష్యత్తులో ఏర్పడే సమస్యలకు సహాయం ఉంటారని ఈ వివాహం చేసుకున్నాడు.
* మూడవ వివాహం భద్రదిశ (పశ్చిమ పంజాబ్) రాకుమార్తె అయిన ఖేమతో జరిగినది.

పై వివాహాలన్నీ బింబిసారుడు బలమైన రాజుగా మారటానికి దోహదం చేశాయి.

**స్నేహ సంబంధాలు:**

* మగధకు పోటీగా నిలిచిన అవంతి రాజైన ప్రద్యోతతో స్నేహ సంబంధాలు ఏర్పరచుకున్నాడు. గాంధార, మద్ర రాజులతో కూడా స్నేహ సంబంధాలు నెరపినాడు.

**యుద్ధాలు:**

* బింబిసారుడు చేసిన యుద్ధాలలో ప్రముఖమైనది అంగ రాజ్యంతో యుద్ధం. అంగ రాజైన బ్రహ్మదత్తును ఓడించి, ఆ రాజ్యాన్ని ఆక్రమించాడు.
* బింబిసారుడు గొప్ప రాజనీతిజ్ఞుడే కాక, మంచి పాలనాదక్షుడు. ఇతని కాలంలో పరిపాలనలో ఉపరాజు, మాండలిక రాజు, సేనాపతి, సేనాపతి మహామాత్ర, వ్యవహారిక మహామాత్ర, గ్రామ భోజక మొదలగు అధికారులు సహాయపడినారు. న్యాయ విధానం ఖచ్చితంగా ఉండేది. శిక్షలు కఠినంగా ఉండేవి. మగధలో అనేక అందమైన కట్టడాల నిర్మాణం జరిగింది. ఇతడు చివరి దశలో తన కుమారుడైన అజాతశత్రువుచే వధింపబడినాడని తెలుస్తుంది.

**1.6.1.2 అజాతశత్రువు (క్రీ.పూ. 494 - 462):** అజాతశత్రువుకు 'కునిక' అనే పేరు కలదు. ఇతడు హర్యాంక వంశంలో గొప్పవాడు. ఇతని కాలంలో హర్యాంక వంశ ప్రాభవం తారా స్థాయికి చేరుకున్నది.

**కోసలతో యుద్ధం:** బింబిసారుని మరణాన్ని జీర్ణించుకోలేని కోసల రాజైన ప్రసేనజిత్తు తాము కానుకగా ఇచ్చిన కాశీ రాజ్యాన్ని వెనుకకు తీసుకున్నాడు. దీనితో కోసలకు, మగధకు యుద్ధం మొదలైనది. యుద్ధం చివరకు రాజీతో ముగిసినది. ప్రసేనజిత్తు తిరిగి కాశీ రాజ్యంతో పాటు తన కూమార్తె అయిన వజ్రను ఇచ్చి వివాహం చేశాడు.

**లిచ్ఛవులతో యుద్ధం:** లిచ్ఛవులు గంగానది పై వ్యాపారం చేసుకునే వర్తకుల నుండి బలవంతంగా పన్నులు వసూలు చేస్తూ ఉండేవారు. ఫలితంగా ఈ వర్తకులు మగధ పాలకులతో పాటు లిచ్ఛవులకు కూడా పన్నులు చెల్లించాల్సి వచ్చేది. దీనితో కోపోద్రిక్తుడైన అజాతశత్రువు లిచ్ఛవుల పై యుద్ధం ప్రకటించాడు. అయితే

లిచ్ఛవుల సమాఖ్యను బలహీనపరచుటకు తన మంత్రి అయిన వస్సారకను వైశాలికి పంపినాడు. వస్సారక ఈ సమాఖ్యలో విభేదాలు సృష్టించి బలహీనపరచగా, మరొక వైపు అజాతశత్రువు యుద్ధంలో విజయం సాధించటానికి వస్సారక, సన్నిధుని పర్యవేక్షణలో పాటలీపుత్రం అనే నూతన పట్టణాన్ని దానిలో ఒక కోటను నిర్మించి చివరకు విజయం సాధించి వైశాలిని ఆక్రమించాడు. ఇతడు మొదట జైన మతాభిమానిగా వుండి చివరి రోజుల్లో బౌద్ధ మతం స్వీకరించినట్లు తెలుస్తుంది. ఇతని కాలంలో జరిగిన మరొక గొప్ప సంఘటన మొదటి బౌద్ధ సంగీతి సమావేశం జరగటం.

**1.6.1.3 ఉదయనుడు (క్రీ.పూ. 461 - 413):** ఇతని కాలంలో మగధ రాజధాని రాజగృహం నుండి పాటలీపుత్రానికి మార్చబడినది. సింహళ బౌద్ధ గ్రంథాలైన దీప వంశం, మహా వంశం ప్రకారం ఉదయనుని తరువాత అనిరుద్ధుడు, ముండరాజు, నాగాదసకుడు పరిపాలించినట్లు తెలుస్తుంది.

### 1.6.2 శిశునాగ వంశం:

**1.6.2.1 శిశునాగుడు (క్రీ.పూ. 413 - 395):** హర్యాంక వంశంలోని చివరి రాజైన నాగాదసకుడు మంత్రి వర్గం చేత తొలగించబడి, ఆస్థానంలో శిశునాగుడు అనే అమాత్యులు ఎన్నుకోబడినాడు. ఇతని కాలంలో మగధ రాజధాని తాత్కాలికంగా వైశాలికి మారినది. శిశునాగుని కాలంలో జరిగిన గొప్ప విషయం అవంతి ప్రాభవాన్ని నాశనం చేయటం. దీనితో ఎప్పటి నుంచో అవంతి - మగధల మధ్య జరుగుతున్న పోరాటము ముగిసినది. ఈ విధంగా అవంతి, మగధ రాజ్యంలో కలిసిపోయినది.

**1.6.2.2 కాలాశోకుడు (క్రీ.పూ. 395 - 367):** శిశునాగ వంశంలో గొప్పవాడు కాలాశోకుడు. ఇతని కాలంలో మరల రాజధాని వైశాలి నుండి పాటలీపుత్రానికి మార్చబడినది. ఇతని కాలంలో జరిగిన గొప్ప సంఘటన రెండవ బౌద్ధ సంగీతి వైశాలిలో జరగటం. ఇతని మరణం పై పురాణాలు ఒక విధంగా బౌద్ధ సాహిత్యం మరొక విధంగా పేర్కొంటున్నాయి. ఏది ఏమైనప్పటికీ ఇతని అసమర్థ కుమారులను అంతమొందించి మహా పద్మనందుడు మగధకు రాజైనాడు.

### 1.6.3 నంద వంశం:

**1.6.3.1 మహా పద్మనందుడు (క్రీ.పూ. 362 - 322):** పురాణాల ప్రకారం శిశునాగ వంశంలో చివరి రాజైన కాలాశోకుని వధించి, రాజ్యానికి వచ్చిన మహా పద్మనందుడు ఒక శూద్ర కులం (మంగలి)నకు చెందినవాడని పేర్కొనగా, బౌద్ధ సాహిత్యం మగధలో ఉగ్రసేనుడు అనే పేరుగల రాజు నంద వంశాన్ని స్థాపించినట్లు పేర్కొంటున్నాయి. ఉగ్రసేనుడు, మహా పద్మనందనుడు ఒకే వ్యక్తికి ఉన్న వివిధ పేర్లని తెలుస్తుంది. మహా పద్మనందనుడు 'ఏకీరాట్' అనే బిరుదు వహించినట్లు ఆధారాలు తెలుపుతున్నాయి. ఇతడు కురు, పాంచాల, శూరసేన, హైహేయ, కాశి, అస్మక, మిథిల మొదలగు రాజ్యాలను జయించాడు. కళింగ ఖారవేలుని హతియగుంఫా శాసనం ప్రకారం ఇతడు కళింగను కూడా జయించినట్లు తెలుస్తుంది. తన విజయానికి చిహ్నంగా కళింగ నుండి జైన తీర్థంకరుని విగ్రహాన్ని తీసుకొని వచ్చినాడు.

క్రీ.శ. 13వ శతాబ్దం మైసూరు శాసనం ప్రకారం దక్కన్ భారత దేశంలోని మైసూరు ప్రాంతాన్ని కూడా ఆక్రమించినట్లు తెలుస్తుంది. వీటన్నింటిని బట్టి మహా పద్మనందుడు ఉత్తర భారత దేశంలో అత్యధికంగా దక్కన్ భారతదేశంలో కొంత భాగాన్ని ఆక్రమించినట్లు తెలుస్తుంది. ఆర్.కె. ముఖర్జీ అనే చరిత్రకారుని ప్రకారంగా "ఉత్తర భారతదేశ మొదటి గొప్ప చక్రవర్తి. శూద్ర కాలానికి చెందిన వ్యక్తి ఎప్పటి నుండో రాజ్యాధికారము క్షత్రియులకే అన్న ఆచారాన్ని కూడా భగ్నం చేసిన వ్యక్తి" అని శ్లాఘించాడు.

**1.6.3.2 నవనందులు:** నవ నందులు ఎంత కాలం పరిపాలించారు అనే విషయం పై ఖచ్చితమైన సమాచారము లేదు. అయితే పురాణాలు వీరు 8 మంది సంతతి అని, 12 సంవత్సరాలు పాలించారని పేర్కొనగా, బౌద్ధ

గ్రంథమైన మహా వంశం, ధన నందనుడు చివరి రాజు అని, ఇతడు అలెగ్జాండర్ సమకాలీనుడని తెలుపుతున్నది. దీప వంశం ప్రకారం నవనందులు ఈ క్రింది విధంగా పేర్కొనబడినారు.

1) ఉగ్రసేనుడు, 2) పండుక, 3) పండుగటి, 4) భూతపాల, 5) రాష్ట్రపాల, 6) గోవిశంకర్, 7) దశసిద్ధక, 8) కైరవత, 9) ధననంద.

చివరి రాజైన ధననందనుడు సైనికపరంగా 2,00,000 కాల్బలం, 20,000 అశ్వికదళం, 6,000 గజదళం, 2,000 రథ దళం కలిగిన బలమైన రాజైనప్పటికీ ప్రజల పై విపరీతంగా పన్నులు విధించటం వల్ల ప్రజా వ్యతిరేకత ఎక్కువగా ఉండేదని దీప వంశం తెలియ చేస్తుంది.

**నంద వంశ పతనానికి కారణాలు:**

* శూద్ర వర్ణానికి చెందినవారు కావటం వల్ల సమాజంలో వీరి పై వ్యతిరేక భావం ఉండటం.
* మహా పద్మనందనుడు అనేక మంది క్షత్రియ రాజులను ఓడించటం, క్షత్రియులకు - బ్రాహ్మణులకు నచ్చలేదు.
* ధన నందనుడు ప్రజల పై విపరీతంగా పన్నులు విధిస్తూ ఖజనాను నింపుకోవటం.
* మంత్రి వర్గంలో ఉన్న చాణుక్యుని ధన నందనుడు అవమానపరచటం.

ఏది ఏమైనప్పటికీ నంద వంశం మౌర్యులకు ముందు గొప్ప రాజ్యాన్ని ఏర్పరచినది. ధన నందనుని వద్ద ఉన్న అపార సైన్యం చూసి అలెగ్జాండర్ వెనుకకు మరలినట్లు తెలుస్తుంది.

**1.6.4 నంద వంశ రాజ్య పాలన:** ఇంతకు ముందు మనము చెప్పుకున్నట్లు ఆనాడు రెండు రకాలైన ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. (1) రిపబ్లిక్‌లు (గణతంత్ర), (2) రాజరికాలు. రిపబ్లిక్ ప్రభుత్వాలకు ఉదా॥ మల్ల, వజ్జి, గాంధార, కాంభోజ. రిప్లబిక్ రాజ్యాలు. ఋగ్వేద కాలం నాటి ప్రజాస్వామిక సాంప్రదాయాలను కొనసాగించాయి. గ్రీకుతత్త్వ శాస్త్రవేత్త అయిన అరిస్టాటిల్ ప్రకారం ప్రభుత్వ పాలన 3 రకాలుగా ఉంటుంది. రాజరికం, కులీనపాలన, రాజ్యపాలన, రిపబ్లిక్ రాజ్యాలలో తెగ నుండి ప్రతినిధులు కాని, కుటుంబ పెద్దలు కాని రాజధాని నగరంలో జరిగే సమావేశాలకు హాజరవుతారు. సమావేశానికి రాజు నామ మాత్రంగా అధ్యక్షత వహిస్తాడు. ఈ పద్ధతి వంశపారంపర్యంగా వచ్చేది కాదు. ఏ విషయమైనా సమావేశంలోని ప్రతినిధుల ముందుంచి, చర్చించి, అవసరమైతే ఓటింగ్ విధానంతో నిర్ణయాలు తీసుకుంటారు. ఈ విధమైన పద్ధతి ప్రజాస్వామ్యానికి సూచిక అయితే, నిర్ణయాలు వెంటనే తీసుకొన వీలు లేక దీర్ఘకాలం వల్ల అభివృద్ధి త్వరగా జరగటానికి అవకాశము ఉండదు.

నంద వంశం కాలంలో అంతకు ముందు కాలంలో మగధ రాజరిక పద్ధతిని అనుసరిస్తూ ఉండటం వల్ల నంద రాజులు తాము తీసుకున్న నిర్ణయాలను ప్రతినిధుల ముందు చర్చకు పెట్టటం, ఓటింగ్ విధానం ఉండటం అనేవి ఉండలేదు కాబట్టి నంద వంశ రాజులు తమ నిర్ణయాలను త్వరగా తీసుకోవటం కారణంగా రాజ్య అభివృద్ధి త్వరగా జరిగినది. అయితే ఇక్కడ ప్రజాభిప్రాయానికి తావు లేదు. రాజే సర్వాధికారి. అతనిని ప్రశ్నించే వ్యవస్థలు లేవు. కాబట్టి ప్రజలు అప్పుడప్పుడు ఇబ్బందులకు గురి అయ్యే అవకాశము ఉంది. ఉదా॥ ధన నందనుడు ప్రజల పై విపరీతంగా పన్నులు విధించి, కష్టాలకు గురి చేశాడు. అయితే ఎక్కువ మంది రాజులు ప్రజా సంక్షేమం దృష్టిలో ఉంచుకొని పరిపాలించారు. మగధ ముఖ్యంగా మహా పద్మనందుని కాలంలో త్వరత్వరగా అభివృద్ధి చెందింది.

మహా పద్మనందుని కంటే ముందు మగధను పాలించిన బింబిసారుడు పటిష్టమైన పరిపాలనకు ప్రాధాన్యత ఇచ్చాడు. దీనిని నంద వంశ రాజులు కొనసాగించారు. రాజు లేక పరిపాలన అధికారులచే

మగధ రాజ్య అభివృద్ధికి తోడ్పడినాడు. ఆనాటి పరిపాలనలో రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరిగినది. పరిపాలనకు గ్రామము ప్రాతిపదికగా ఉండినది. మహా పద్మనందనుడు పాటలీపుత్రంలో అందమైన భవనాలు, ఉద్యానవనాలు, రహదారులు మొదలగు వాటితో తీర్చిదిద్దినట్లు మెగస్తనీస్ ఇండికా వల్ల తెలియచున్నది. నంద రాజులు మగధ మహా సామ్రాజ్యాన్ని కాపాడుకొనవలెనన్న అపార సైన్యం అవసరం. అదే విధంగా విశాల సామ్రాజ్యంలో ప్రజలకు సేవ చేయవలెనన్న పటిష్టమైన పరిపాలన యంత్రాంగం అవసరం. ఒక వైపు అపార సైన్యం, మరొక వైపు గొప్ప పరిపాలన యంత్రాంగాన్ని నిర్వహించవలెనన్న పన్నులు ప్రజల నుండి పొందవలెను. కాబట్టి పన్నుల విధింపు, వసూలు కొరకు నంద రాజులు క్రమబద్ధమైన వ్యవస్థను ఏర్పరచుకున్నారు.

## 1.7 క్రీ.పూ. 6వ శతాబ్ద ఆర్థిక పరిస్థితులు:

క్రీ.పూ. 6వ శతాబ్దం నాటికి సమాజంలో ఆర్థికంగా అనూహ్యమైన మార్పులు సంభవించినవి. వ్యవసాయ ఉత్పత్తులు, అధికంగా పెరగటం, వృత్తులు పెంపొందటం, పర్యవసానంగా వ్యాపారం అభివృద్ధి జరగటం చోటు చేసుకున్నవి.

**1.7.1 వ్యవసాయం:** ఆనాటి గ్రామాలలో పంట భూములు కుటుంబ పెద్దల ఆధ్వర్యంలో ఉండేవి. విస్తారమైన భూములు అరుదుగా ఉండేవి. విస్తారమైన భూముల్లో కూలీలను, బానిసలను ఉపయోగించుకునేవారు. గ్రామ ప్రజలే గ్రామంలోని వ్యవసాయ పనులు, రహదారులు, భవనాలు, చెఱువులు, నీటిపారుదల సౌకర్యాలను ఏర్పాటు చేసుకునేవారు. పాళీ గ్రంథాల ప్రకారంగా ప్రజలందరు తమ పంటలకు సమీప ప్రాంతంలో స్థిర నివాసాలు ఏర్పరచుకున్నారు. వాటికి కేంద్రంగా పట్టణం ఉండేది. గ్రామమే సామాజిక, ఆర్థిక వ్యవస్థకు మూలం. పాళీ గ్రంథాల ప్రకారంగా ఆనాడు మూడు రకాల గ్రామాలు ఉండేవి. భోజక, పట్టణ, సరిహద్దు గ్రామాలు. కొన్ని అటవీ ప్రాంత గ్రామ పరిసరాల చుట్టూ పచ్చిక బయళ్ళు, బీడు భూములు ఉండేవి. వీటిని రాజు అనుమతి లేకుండా క్రయ, విక్రయాలు చేయుటకు వీలు లేదు. కారణం ఇవి ప్రభుత్వ భూములుగా పరిగణింపబడినవి. శూద్రులు అటవీ ప్రాంతాలను చదును చేసి, వ్యవసాయ యోగ్యంగా మార్చుకునేవారు. శూద్రులు ఎక్కువగా వ్యవసాయ కూలీలుగా ఉండటం వల్ల సమాజంలో వారి స్థాయి తక్కువగా ఉండేది. శూద్రుల కంటే క్రింది స్థాయిలో అంటరానివారుగా పరిగణింపబడే ఒక వర్ణం ఉండేది. వీరు వేట, జంతు చర్మాలతో వస్త్రాలు, పాదరక్షలు మొదలగు పనులు చేయటం వల్ల వీరిని నీచంగా చూసేవారు. ధర్మశాస్త్రాల ప్రకారంగా రాజ్యంలోని భూమి అంతా రాజుకు చెందినదిగా పరిగణింపబడినది. అదే సమయంలో సమాజంలోని ఉన్నత వర్గ వ్యక్తులు కూడా స్వంత భూములను కలిగి ఉండేవారు. ఇది ఆనాటి సమాజ అంతరాలను తెలియజేస్తుంది.

**1.7.2 వృత్తులు:** పట్టణాలలో ఈ కాలం నాటికి అనేక వృత్తులు అభివృద్ధి చెందాయి. ఈ కాలంలో దాదాపు 64 రకాల వృత్తులు ఉన్నట్లు తెలుస్తుంది. అయితే కొన్ని వృత్తులు ఉన్నత స్థాయిగా భావింపబడినాయి.

ఉదా॥ వడ్రంగులు, నేత పనివారు, కుమ్మరులు, దంతపు వస్తువులు తయారీవార్లు, కంసాల మొదలైనవారు. వేటగాళ్ళు, చేపలు పట్టేవారు, కటిక వృత్తి, చెప్పులు కుట్టటం మొదలగు వారిని తక్కువ వృత్తులుగా భావించేవారు. ఈ వృత్తులన్నీ శ్రేణులుగా ఏర్పడినవి. దాదాపు 18 రకాల వృత్తుల వారు శ్రేణులుగా ఏర్పడినట్లు తెలుస్తుంది.

**1.7.3 వ్యాపారం:** ఈ కాలం నాటికి ఆర్థిక రంగంలో నాణేల అవసరం ఏర్పడింది. ఉదా॥ విద్ధాంక నాణేలు (Punch - Marked Coins) అనేక వృత్తుల వారు తయారు చేసిన వస్తువులను ప్రక్క ప్రాంతాలలోనే కాక దూర ప్రాంతాలకు వర్తకులు తీసుకొని వెళ్ళేవారు. దాదాపు 500 ఎద్దుల బండ్ల మీద వస్తు రవాణా జరిగినట్లు తెలుస్తుంది. ముఖ్యమైన రహదారులుగా గంగా-మైదాన ప్రాంతంలో ఉండేవి. (1) రాజగృహం నుండి

కోశాంబి, ఉజ్జయిని ద్వారా బరుకచ్ఛం వరకు (ముఖ్యమైన రేవు పట్టణం), (2) కోశాంబి నుండి పంజాబు మీదుగా తక్షశిల వరకు మరొక రహదారి మార్గాలు ఉండేవి. ఆనాడు ముఖ్యంగా వస్త్రాలు, దంతపు వస్తువులు, మట్టి పాత్రలు మొదలైనవి రవాణా అయ్యేవి. ముఖ్యమైన వర్తక పట్టణాలన్నీ నదీ తీరాలలో ఉండేవి. శ్రావస్తి, చంపా, రాజగృహ, అయోధ్య, కోశాంబి, కోసల మొదలగున్నవి ప్రముఖ నగరాలు. వైశాలి, ఉజ్జయిని, తక్షశిల, బరుకచ్ఛం మొదలైనవి మరింత ఆదాయాన్నిచ్చే ప్రముఖ ప్రాంతాలు.



**1.7.4 శ్రేణి వ్యవస్థ:** క్రీ.పూ. 6వ శతాబ్దం తరువాత ఆర్థిక రంగంలో ఏర్పడిన మరొక గొప్ప వ్యవస్థ శ్రేణి వ్యవస్థ. చేతి వృత్తులలో నిపుణులైన వారు వారి వృత్తుల అవసరాలను బట్టి నగర సరిహద్దులలో స్థిరపడి వస్తువులను నగరాలకు అందించేవారు. ఈ క్రమంలో గ్రామం నుండి వచ్చిన ఏ వృత్తి వారు ఆ వృత్తి వారితో కలసి ఒకచోట ఉండటం వల్ల వారి వృత్తులలో ఎదురయ్యే కష్టనష్టాలు సమిష్టిగా పంచుకోవటం, కాపాడుకోవడం కొరకు సంఘాలుగా ఏర్పడినారు. ఈ సంఘాలనే శ్రేణులు (Guilds) అని, సంఘంలోని సభ్యులను 'శ్రేష్టి' అని (తరువాత కాలంలో ఉచ్చారణలో శెట్టి, చెట్టియార్‌గా మారింది) పిలిచారు. ఇదే శ్రేణి వ్యవస్థ (Guild System) వర్తక వ్యాపారాలలో కూడా ఏర్పడినది.

ఈ శ్రేణులు వృత్తులలో, వ్యాపారంలో వ్యక్తికి లేదా వ్యక్తులకు నష్టాలు ఏర్పడినప్పుడు శ్రేణి ద్వారా వారిని ఆర్థికంగా ఆదుకుంటాయి. అందువల్ల ప్రతి సభ్యుడు శ్రేణిలో ప్రాథమిక సభ్యత్వం కలిగి ఉండి, శ్రేణి నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలి. సాధారణంగా శ్రేణి సభ్యులు తమ దగ్గర నిల్వ ఉన్న ఆదాయాన్ని నామమాత్రపు వడ్డీకి శ్రేణిలో దాచుకోవచ్చు, అవసరమైనపుడు అదే విధంగా నామమాత్రపు వడ్డీకి అప్పు పొందవచ్చు. తరువాతి కాలంలో శ్రేణి కేవలం ఆర్థిక విషయాలకే పరిమితం కాక, వ్యక్తిగత విషయాలలో కూడా జోక్యం చేసుకున్నది. శ్రేణి కుటుంబ సభ్యుల వివాహ విషయంలో కాని, శ్రేణి మరణిస్తే వారి కుటుంబాన్ని ఆదుకోవటం కాని శ్రేణి ధర్మము నెరవేర్చినది. ఈ శ్రేణి వ్యవస్థ క్రీ.శ. 3వ శతాబ్దం వరకు కొనసాగినది. ముఖ్యంగా క్రీ.శ. 3వ శతాబ్దం నుండి విదేశీ వ్యాపారం కూడా జరగటం వల్ల శ్రేణి స్వతంగా నాణేలు ముద్రించుకునే స్థాయికి ఎదిగి, రాజులకు అప్పు ఇచ్చే స్థితికి చేరుకున్నవి. క్రీ.శ. 6వ శతాబ్దం నుండి చోటు చేసుకున్న ఆర్థిక అభివృద్ధి ఈ శ్రేణి వ్యవస్థకు కారణం.

## 1.8 సారాంశము:

16 మహా జనపద రాజ్యాలు క్రీ.పూ. 6వ శతాబ్దంలో ఆవిర్భవించుటకు ఋగ్వేద కాలం లోని తెగ రాజ్యాలు మలివేద కాలానికి స్థిర (ప్రాదేశిక) రాజ్యాలు ఏర్పడి, వేద అనంతర కాలానికి అనగా క్రీ.పూ. 600 సంవత్సరం నాటికి మహా జనపద రాజ్యాలుగా రూపొందినవి. ఒక జనపదాన్ని మహా జనపదంగా లేక రాజ్యంగా పేర్కొనాలంటే మూడు లక్షణాలు తప్పనిసరిగా ఉండాలి అని కౌటిల్యుడు వివరించాడు. ఒకటి క్రమంగా పన్ను విధింపు, రెండు స్థిర సైన్యము, మూడు ఉద్యోగ వర్గము. ఇవన్నీయు వేట, పశుపోషణ కాలంలో సాధ్యము కాదు, కారణం స్థిరమైన ఆదాయం ఉండదు. వ్యవసాయం, వ్యాపారాలు అభివృద్ధి చెంది నగరాలు వెలసి రాజ్య ఆదాయం క్రమంగా వచ్చినప్పటికీ సైన్యాన్ని, ఉద్యోగ వర్గాన్ని నిర్వహించగలుగుతారు. ఈ కార్యక్రమం క్రీ.పూ. 600 సంవత్సరంలో కనిపిస్తుంది. ఈ

16 మహా జనపద రాజ్యాలలో రాజరిక రాజ్యాలు వేగంగా అభివృద్ధి చెందినాయి. వాటిలో మగధ రాజ్యం వివిధ కారణాలతో విజృంభించి, గొప్ప రాజ్యంగా విలసిల్లినది.

## 1.9 మాదిరి ప్రశ్నలు:

1. 16 మహా జనపద రాజ్యాలు, రాజధానులను పేర్కొనండి.
2. క్రీ.పూ. 6వ శతాబ్దంలో భారతదేశంలో జరిగిన రాజ్యావతరణమును వివరించుము.
3. మగధ రాజ్య విజృంభణకు కారణాలు తెలుపుము.
4. మహా పద్మనందనుడు.

## 1.10 ఉపయుక్త గ్రంథాలు:


1. Shrimali, K.M. : the Age of Iron and The Relisioones Revolution c 700- c 350 B.C.
2. Svarna, R.S. : Ancient India, NCERT XII STd.
3. Thapar, R. : History of India, Vol. I.


**పాఠ్యభాగ రచయిత**
**డా॥ జె. కృష్ణప్రసాద్**

**పాఠం - 2**

# తొలి విదేశీ దండయాత్రలు

## 2.0 లక్ష్యం:

* ఒకవైపు భారతదేశంలో జనపద రాజ్యాలు, మహా జనపద (16) రాజ్యాలుగా ఏర్పడుతూ ఉండటం.
* పశ్చిమోత్తర భారతదేశంలో గాంధార, కాంభోజ మహా జనపద రాజ్యాల పై పర్షియన్లు, గ్రీకులు దండయాత్రలు చేసి ఆక్రమించుట, పరిపాలించుట, దాని ప్రభావ ఫలితాలు.

## పాఠ్య నిర్మాణ క్రమం:


2.1 ఉపోద్ఘాతము
2.2 తొలి విదేశీ దండయాత్రలు
2.2.1 పర్షియన్ దండయాత్రలు
2.2.1.1 సైరస్
2.2.1.2 సెరిక్సెస్
2.2.1.3 IIIవ డేరియస్
2.2.1.4 ఫలితాలు
2.2.2 గ్రీకుల దండయాత్రలు
2.2.2.1 అలెగ్జాండర్ దండయాత్ర - పరిస్థితులు
2.2.2.2 అలెగ్జాండర్ దండయాత్ర
(ఎ) జీలం యుద్ధం
(బి) ఇతర దండయాత్రలు
2.2.3 అలెగ్జాండర్ దండయాత్ర ఫలితాలు
2.3 సారాంశము
2.4 మాదిరి ప్రశ్నలు
2.5 ఉపయుక్త గ్రంథాలు


## 2.1 ఉపోద్ఘాతము:

క్రీ.పూ. 6వ శతాబ్దం నాటికి అఖండ భారతదేశంలో 16 మహా జనపద రాజ్యాలు ఏర్పడి గంగా-మైదాన ప్రాంతంలో పలు రాజ్యాలు అభివృద్ధి చెందుతూ, మగధ రాజ్య విజృంభణ ఒక వైపు జరుగుతుండగా, పశ్చిమోత్తర భారతదేశంలో గాంధార, కాంభోజ ప్రాంతంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి.

తూర్పు తీర భారతదేశంలో మగధ రాజ్య నాయకత్వంలో రాజకీయ ఏకీకృతం కొరకు ప్రయత్నాలు జరుగుతుండగా, పశ్చిమోత్తర సరిహద్దు ప్రాంతంలో మాత్రం తమను తాము రక్షించుకోలేక విదేశీ రాజులకు స్వాగతం పలికాయి.

- ఆర్.కె. ముఖర్జీ

పశ్చిమోత్తర ప్రాంతం పర్షియాకు దగ్గరగా ఉండటం వల్ల పర్షియా ప్రభావానికి గురి అయినాయి. అకమనీడ్ సామ్రాజ్య చక్రవర్తి అయిన సైరస్ క్రీ.పూ. 530లో భారతదేశం పైకి దండెత్తి వచ్చినాడు.

## 2.2 తొలి విదేశీ దండయాత్రలు:

ఈ విదేశీ దండయాత్రలు రెండు - (1) పర్షియన్ దండయాత్ర, (2) గ్రీకుల దండయాత్ర.

### 2.2.1 పర్షియన్ దండయాత్రలు:

**2.2.1.1 సైరస్ (క్రీ.పూ. 558 - 530):** సైరస్ ఆనాటి గాంధార, కాంభోజ ప్రాంతాలలో జరుగుతున్న అంతర్గత కలహాలను అవకాశంగా తీసుకొని భారతదేశం పైకి దండెత్తి వచ్చాడు. సైరస్ గొప్ప పరాక్రమవంతుడు. స్ట్రాబో ప్రకారం సైరస్ భారతదేశం పైకి దండెత్తి వచ్చాడు, కాని ఓడిపోయినాడు. అయితే కాబుల్‌లోని పలు ప్రాంతాలను జయించాడు. దీనిని జినోఫోన్ అనే చరిత్రకారుడు సమర్థించాడు. గ్రీకు చరిత్రకారులు, మెగస్తనీస్, ప్లినీ, అరియన్లు మాత్రం సైరన్ ప్రాంతాలు దాటి కాబూల్ లోయలోని కొన్ని ప్రాంతాలను ఆక్రమించాడు అని వాదిస్తున్నారు. సైరస్ క్రీ.పూ. 530లో మరణించాడు. సైరస్ తరువాత క్యాంబసీ 8 సంవత్సరాలు శాంతియుతంగా పరిపాలించాడు.

అకమనీడ్ వంశంలోని మూడవ రాజైన మొదటి డేరియస్ 36 సంవత్సరాలు పరిపాలించాడు. బెహిస్తుక, పెర్సిపోలిస్, నక్షి - రుస్తుం శాసనాల ప్రకారంగా మొదటి డేరియస్ పంజాబు వరకు ఆక్రమించి, అక్కడి వరకు ఉన్న భూభాగాలను తన 23 క్షేత్రపులలో (రాష్ట్రాలు) 20వ క్షాత్రపిగా చేసుకొని పరిపాలించినట్లు తెలుస్తుంది. ఈ విజయాల గురించి చరిత్ర పితామహుడైన హెరిడోడస్ పేర్కొన్నట్లు, "క్రీ.పూ. 518లో మొదటి డేరియస్ సముద్ర మార్గం ద్వారా సైన్యాన్ని పంపించాడు. మొదటి డేరియస్ క్రీ.పూ. 486లో మరణించాడు.

**2.2.1.2 సెరెక్సెస్ (క్రీ.పూ. 486 - క్రీ.పూ. 465):** సెరెక్సెస్ కూడా పశ్చిమోత్తర భారతదేశ ప్రాంతాన్ని తన ఆధీనంలో ఉంచుకున్నాడు. ఇతడు భారతీయ సైనికులను పర్షియా - గ్రీకు రాజ్యాల మధ్య జరిగిన యుద్ధంలో పాల్గొనేటట్లు చేశాడు. ఈ విషయం మనకు హెరిడోడస్ వల్ల తెలుస్తుంది. "భారత సైనికులు నూలు వస్త్రాలు ధరించి, చేతిలో విల్లంబులు, మొనదేలిన ఇనుప కత్తులతో ఫార్నాజిత్రిస్ నాయకత్వంలో యుద్ధానికి నడిచారు. ఈ కాల్బలంతో పాటు సెరెక్సెస్ భారతీయ అశ్వక, రథ దళాలను కూడా పెద్ద సంఖ్యలో పంపిచాడు."

**2.2.1.3 IIIవ డేరియస్ (క్రీ.పూ. 366 - క్రీ.పూ. 330):** పర్షియన్ల పాలన క్రీ.పూ. 330తో ముగిసినది. ఈ వంశంలో చివరివాడు అయిన మూడవ డేరియస్ భారతదేశ సైనికుల వీరోచిత పోరాటం, బలం తెలిసినవాడై తాను చేపట్టిన గ్రీకు మాసిడోనియా రాజైన అలెగ్జాండర్‌తో జరిగిన యుద్ధానికి పంపిచాడు.

**2.2.1.4 పర్షియన్ దండయాత్ర ఫలితాలు:**

* గాంధార రాజధాని అయిన తక్షశిల వైదిక మరియు పర్షియన్ భాషల అధ్యయనానికి కేంద్రమైనది.
* సనాతన బ్రాహ్మణ వర్గం ఈ ప్రాంతాలను అపవిత్రమైనవిగా భావించారు.

* పర్షియన్ నాణేలు, వారి రాతి శాసనాల ప్రభావం మన భారతీయులపై పడింది. ఈ రాతి శాసనాలనే తరువాతి కాలంలో అశోకుడు ఎక్కువగా అనుసరించాడు.

* పర్షియనుల లిపి అయిన అరామిక్ నుండి పుట్టిన ఖరోష్ఠి లిపిని గాంధార, కాంభోజ ప్రాంతాలలో వాడటం జరిగినది.

* బౌద్ధమత ప్రభావం పర్షియా పైన, పర్షియనుల మతమైన, జొరాస్ట్రియన్ మత ప్రభావం బౌద్ధమతం మీద చూపించినది. బహుశా మహాయాన బౌద్ధ మత తత్త్వం పర్షియన్ మత ప్రభావం అయి ఉండవచ్చు.

* భారతదేశానికి, పర్షియన్ ప్రాంతానికి మధ్య రాకపోకలు సులభతరంగా ఏర్పడటం వల్ల వర్తక వ్యాపారాలు అభివృద్ధి చెందాయి.

* భారతీయ ఆస్థాన గౌరవ మర్యాదలు ప్రభావితమైనాయి. కథియవాడ్ గవర్నర్‌గా నియమింపబడిన తుషస్ప తన ఆంతరంగిక మంత్రులతో సమావేశమైనపుడు పవిత్రమైన అగ్ని వెలుగుతూనే ఉండాలి. ఈ అగ్ని తరువాత భారతీయ సాంప్రదాయంలో పవిత్రమైన స్థానాన్ని అలంకరించినది.

* పర్షియన్ - భారతీయ వైవాహిక సంబంధాలు వల్ల కలిగిన సంతతితో నూతన కులాలు ఏర్పడినవి.

* పర్షియన్లతో సంబంధాలు ఏర్పడటం వల్ల వారి తాత్త్విక, సాంస్కృతిక భావాలు భారతదేశం పై ప్రభావం చూపించినవి.

  ఉదా॥ అశోకుడు తన స్తంభాల పైన చెక్కించిన సింహము మొదలగు ఇతర జంతువుల బొమ్మలు పర్షియన్ ప్రభావమే.

* స్త్రీలను అంగ రక్షకులుగా నియమించుకోవటమనే పద్ధతి పర్షియా వారి ప్రభావం వల్లే వచ్చింది.

**2.2.2 గ్రీకుల దండయాత్రలు - ఫలితాలు:** క్రీ.పూ. 336లో మాసిడోనియా రాజైన రెండవ ఫిలిప్ మరణానంతరము అలెగ్జాండర్ మాసిడోనియా రాజైనాడు. ఇతడు అరిస్టాటిల్ శిష్యుడు. ఆసియా మైనర్, సిరియా, ఈజిప్టులను జయించిన తరువాత అలెగ్జాండర్ పర్షియా పై దండెత్తి క్రీ.పూ. 331లో జరిగిన అరబేలా యుద్ధంలో పర్షియా రాజైన మూడవ డేరియస్‌ను ఓడించాడు. తదనంతరం ఇరాన్ నుండి భారతదేశానికి వచ్చే మార్గంలో బాక్ట్రియా, కాబూల్‌లను జయించాడు. చివరకు కైబర్ కనుమల ద్వారా భారతదేశంలోనికి ప్రవేశించి ఇక్కడ 19 నెలలు గడిపాడు.

**2.2.2.1 అలెగ్జాండర్ దండయాత్ర - భారతదేశ పరిస్థితులు:** అలెగ్జాండర్ దండయాత్ర నాటికి వాయవ్య భారతదేశం చిన్నచిన్న రాజ్యాలుగా విభజింపబడి వాటి మధ్య కూడా రాజకీయ ఐక్యత కొరవడి ఉండేది. సింధూ - జీలం నదుల మధ్య గల తక్షశిల రాజ్యాన్ని అంభి రాజు పరిపాలిస్తూ ఉండేవాడు. తక్షశిల ఎగువ భాగాన అభిసారుని రాజ్యం ఉండేది. జీలం - జీనాబ్‌ల నదుల మధ్యలో పురుషోత్తముడు (పోరస్) ఆధీనంలో పూరూరవ రాజ్యం ఉండేది. మగధలో నంద వంశంలో చివరివాడైన ధననందుడు పరిపాలించేవాడు. వీటన్నింటితో పాటు మరికొన్ని రాజ్యాలలో అస్పాసియో, కథులు, అస్సాకేనాయ్, మాసాకేనోస్ అను గిరిజన తెగల పాలన ఉండేది.

**2.2.2.2 అలెగ్జాండర్ దండయాత్ర:** అలెగ్జాండర్ తన సైన్యాన్ని రెండుగా విభజించి, ఒక విభాగాన్ని తన సైనికాధికారుల నాయకత్వంలో ఉంచి, మరొక విభాగానికి తానే నాయకత్వం వహించాడు. ఈ క్రమంలో ఆస్పాసియో, అస్సాకేనాయ్ తెగ ప్రజలు ఎంతో ధైర్యసాహసాలను ప్రదర్శించి పోరాడినప్పటికి చివరకు అలెగ్జాండర్ వాటిని అణచి వేశాడు. ఆ తరువాత అలెగ్జాండర్ తనొక గ్రీకు సైన్య విభాగంతో కలిసి ఓ హిందూ, సింధు నదిని దాటెను. ఇది తెలిసిన అంభి ఎటువంటి ప్రతిఘటన ఇవ్వకుండా అలెగ్జాండర్‌కు ఎంతో విలువైన

కానుకలు సమర్పించి దాసోహమై, తన చిరకాల శత్రువైన పురుషోత్తముణ్ణి ఓడించటానికి తగు సహాయాన్ని అందించి సమ్మతిని అలెగ్జాండర్ నుండి పొందాడు.

**(ఎ) జీలం యుద్ధం లేక హైడాస్పెస్ యుద్ధం (క్రీ.పూ. 326):** గ్రీకుల ఆధిపత్యాన్ని అంగీకరించకపోవటంతో అలెగ్జాండర్ పురుషోత్తముని పై యుద్ధం ప్రకటించాడు. ఈ క్రమంలో ఇరువురు తమ తమ సైన్యాలను జీలం నది ఒడ్డున నిలువరించారు. జీలం నది హోరుగా వరదలతో ప్రవహిస్తున్నందున గ్రీకు సైన్యం నదిని దాటలేకపోయింది. అయితే కొద్ది రోజుల తరువాత ఒకనాటి అర్థరాత్రి వేళ నది లోతు, ఉదృతి తక్కువగా ఉన్న దగ్గర నదిని దాటి పురుషోత్తముని రాజ్యాల పై గ్రీకు సైన్యాలు దాడి చేశాయి. ఊహించని ఈ అకస్మాత్తు దాడిని పురుషోత్తముడు, అతడి సైన్యం వీరోచితంగా ఎదుర్కొనింది. అయినా అలెగ్జాండర్ విజయం సాధించాడు. పురుషోత్తముడు గ్రీకులకు బందీ అయ్యాడు. కాని పురుషోత్తముని ధైర్యసాహసాలకు మెచ్చుకొని అలెగ్జాండర్ అతని రాజ్యాన్ని అతనికే తిరిగి ఇచ్చి వేశాడు.

**(బి) అలెగ్జాండర్ - ఇతర దండయాత్రలు:** జీలం యుద్ధం తరువాత అభిసారుడు కూడా అలెగ్జాండర్‌కు దాసోహమైనాడు. గ్రీకు సైన్యం తూర్పు వైపు వెళ్ళి రావి నదిని దాటి సియాల్ కోటను కేంద్రంగా గల కథల పై దాడి చేసింది. కథలు గట్టి ప్రతిఘటనను ఇచ్చినప్పటికి చివరకు గ్రీకుల చేతిలో ఓటమి పాలైనారు. చివరకు అలెగ్జాండర్ బియాస్ నదీ తీరానికి చేరాడు. అప్పటికే తమ కుటుంబాలను వదలి వచ్చి చాలా రోజులైందని, తమ సహచర సైనికులను కోల్పోయిన బాధలో ఉన్నామని, ఇక ముందుకు వెళ్ళలేమని, మాతృ దేశానికి వెళ్ళిపోదామని గ్రీకు సైనికులు అలెగ్జాండర్‌తో పట్టుబట్టారని, చివరకు అలెగ్జాండర్ భారత్‌ని వదలి వెళ్ళాడు అని కొందరి అభిప్రాయం. మరి కొంత మంది చరిత్రకారుల అభిప్రాయం ప్రకారంగా బియాస్ నది ఆవల ఉన్న మగధ సైన్యాలతో యుద్ధం చేయటం కష్టమని తలచిన గ్రీకు సైన్యాలు తిరుగు ప్రయాణం కోసం అలెగ్జాండర్ పై ఒత్తిడి తెచ్చారని తెలుస్తుంది. ఏది ఏమైనా చివరకు క్రీ.పూ. 325లో అలెగ్జాండర్ తిరుగు ప్రయాణం మొదలుపెట్టాడు. అయితే ఈ తిరోగమనంలో కూడా శిబి, మాళవ, క్షుద్రక, మౌసికేనాస్ తెగలను ఎదుర్కోవలసి వచ్చింది. వీరితో పోరాటంలో గ్రీకుల సైన్యాలు చాలా నష్టపోయాయి. చివరకు అలెగ్జాండర్ క్రీ.పూ. 325లో మరణించాడు.

### 2.2.3 అలెగ్జాండర్ దండయాత్ర ఫలితాలు:

* అలెగ్జాండర్ దండయాత్రలు ఉత్తర భారతదేశానికి మాత్రమే పరిమితమైనది.
* ఈ దండయాత్ర వల్లనే మనం దేశ చరిత్ర యొక్క కాల నిర్ణయాన్ని నిర్దేశించుకో గలుగుతున్నాము.
* భారతీయులు గ్రీకుల నుండి యుద్ధ విధానాలు, ఆయుధాలు తెలుసుకో గలిగినారు.
* ఈ దండయాత్ర వల్ల ఉత్తర భారతదేశ రాజ్యాలు కొన్ని బలహీనమైనాయి.
* ఈ దండయాత్ర వల్ల భారత్, గ్రీకు దేశాల మధ్య భూమార్గాలు, సముద్ర మార్గం గుండా వాణిజ్య, వ్యాపార సంబంధాలు విస్తృతంగా అభివృద్ధి చెందాయి.
* క్రీ.పూ. 6వ శతాబ్దం నుండి అమలులో ఉన్న విద్ధాంక నాణెములకు ఒక నిర్దిష్ట రూపం ఇవ్వటాన్ని భారతీయులు గ్రీకుల ద్వారా నేర్చుకున్నారు.
* హెలెనిక్ లేదా గ్రీకు శిల్పకళా సాంప్రదాయ ప్రభావం వల్ల గ్రీకు భారతీయ శిల్ప కళా మిళితమైన గాంధార శిల్పకళ అను నూతన సాంప్రదాయం రూపొందినది.
* గ్రీకులు కూడా భారతీయుల నుండి వైద్య, గణిత, తత్త్వ, విజ్ఞాన, కళా శాస్త్రాలు తెలుసుకోగలిగారు.

పై విధంగా చారిత్రకంగా, రాజకీయంగా, ఆర్థికంగా మరియు సాంస్కృతికంగా అలెగ్జాండర్ దండయాత్ర భారతదేశ చరిత్రలో చాలా ప్రముఖమైనది.

## 2.3 సారాంశము:

క్రీ.పూ. 6వ శతాబ్దం నుండి - క్రీ.పూ. 3వ శతాబ్దం వరకు భారతదేశంలో విభిన్నమైన పరిస్థితులు నెలకొన్నవి. 16 మహాజనపద రాజ్యాల ఏర్పాటు, ఈ మహా జనపదాలు రాజకీయ ఏకీకృతం కొరకు యుద్ధాలు చేసుకుంటూ రాజ్యాలను ఆక్రమిస్తుండగా వీటికి దూరంగా పశ్చిమోత్తర భారతదేశంలో ఉన్న గాంధార, కాంభోజ రాజ్యాలు తరుచూ ఘర్షణపడుతున్న తరుణంలో సరిహద్దు ప్రాంతంలో ఉన్న పర్షియన్ సామ్రాజ్యం ఈ వాయవ్య ప్రాంతంలో తమ అధికారాన్ని ఏర్పరచి, దానిని తమ విశాల సామ్రాజ్యంలో 20వ క్షాత్రపిగా చేసుకొని పరిపాలించినది. ఈ పరిపాలన వల్ల భారతదేశ రాజకీయ, ఆర్థిక, సాంఘీక, మత రంగాలలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. ఆ తరువాత భారతదేశ గొప్ప తనాన్ని తెలుసుకొని దానిని ఆక్రమించుకుని వచ్చిన ప్రపంచ ప్రఖ్యాత యుద్ధ వీరుడు అలెగ్జాండర్ వాయవ్య భారతదేశంలోనికి ప్రవేశించి కొంత ప్రాంతం వరకు ఆక్రమించి తూర్పున ఉన్న మగధ యొక్క బలం, గొప్పతనాన్ని విని వెనుకకు తిరిగి వెళ్ళటం జరిగింది.

ఈ విధంగా పర్షియన్, గ్రీకు దండయాత్రల వల్ల ఈ రెండు ప్రాంతాలతో భారతీయులకు పరస్పరం అనేక విషయాలు తెలుసుకోవటం వల్ల ముఖ్యంగా భారత సమాజంలో నూతన పోకడలు, అలవాట్లు చోటు చేసుకొని భారతదేశ అభ్యున్నతికి దోహదం చేసినది.

## 2.4 మాదిరి ప్రశ్నలు:

1. క్రీ.పూ. 6వ శతాబ్దం రాజకీయ పరిస్థితులు, మగధ రాజ్య విజృంభణను తెలుపుము.
2. పర్షియా, గ్రీకు దండయాత్రలను వివరించుము.

## 2.5 ఉపయుక్త గ్రంథాలు:


1. Romula Thapar : History of India
2. Sharma R.S. : History of Ancient India
3. Aqnihotri V.K. : Indian History and Culture
4. Majundar, R.C., Rajchandnuri H.C., Kalikinkar Dalta : An Advanced History of India
5. Khurana H.L. : Ancient India



పాఠ్యభాగ రచయిత
డా॥ జె. కృష్ణప్రసాద్

పాఠం - 3

# మతోద్యమాలు - జైన మతము

## 3.0 లక్ష్యం:

* క్రీ.పూ. 6వ శతాబ్దం నాటి నూతన మత ఆవిర్భవానికి దారి తీసిన పరిస్థితులు - వివరించుట.
* మహావీరుని జీవితం, జైన మతతత్వాన్ని అర్థం చేసుకొనుట.
* జైన మత ప్రభావాన్ని తెలుసుకొనుట

## పాఠ్య నిర్మాణ క్రమం:

3.1 ఉపోద్ఘాతము

3.2 నూతన మతోద్యమాల ఆవిర్భవానికి కారణాలు

3.3 జైన మతం

3.3.1 జైన మత గురువులు - గుర్తులు

3.3.2 పార్శ్వనాథుడు

3.3.3 వర్ధమాన మహావీరుడు

(ఎ) బోధనలు

3.3.4 జైన మతతత్త్వము

3.3.5 త్రిరత్నములు

3.3.6 జైన మత వ్యాప్తి

3.3.7 జైన మతం - కళాభివృద్ధి

3.4 సారాంశము

3.5 మాదిరి ప్రశ్నలు

3.6 ఉపయుక్త గ్రంథాలు

## 3.1 ఉపోద్ఘాతము:

క్రీ.పూ. 6వ శతాబ్దంలో ప్రారంభమైన మార్పులు ముఖ్యంగా సాంఘీక, ఆర్థిక రంగాలలో వచ్చిన పురోభివృద్ధి మానవ జీవితం పై అవగాహనము మార్చి వేసినవి. నగరాభివృద్ధి, నూతనంగా పుట్టుకొని వచ్చిన వృత్తులు, దేశీయ వర్తక వ్యాపారాల వల్ల కొత్తగా పుట్టుకొని వచ్చిన నూతన వర్గాలు, సనాతన ధర్మము, కర్మ సిద్ధాంతము, అతీంద్రియ శక్తులు పై విశ్వాసం సన్నగిల్లి మానవుని అభివృద్ధికి, సుఖ సంతోషాలకు మానవుడే కారణమనే ఆలోచనలు మొదలయ్యాయి. ఉదా॥ అజనికులు, చార్వాకులు, జైన, బౌద్ధులు మానవ జీవితంలో జరిగే విషయాలన్నీ ముందే నిర్ణయింపబడి ఉంటాయని, వాటిని మానవులము మార్చలేము అని అజవికులు భావింపగా, ప్రకృతి నుండి వచ్చిన మానవుడు మరల ప్రకృతిలో కలసిపోతాడని చార్వాకులు భావించారు. వీరు సనాతన వైదిక మతాన్ని తీవ్రంగా

వ్యతిరేకించారు. క్రీ.పూ. 6వ శతాబ్దం నాటికి యిటువంటి మత శాఖలు 62 ఉన్నట్లు తెలుస్తుంది. వీటిలో ప్రముఖమైనవి జైన, బౌద్ధ మతాలు.

## 3.2 నూతన మతోద్యమాల ఆవిర్భవానికి కారణాలు:

* వైదిక మతంలోని సమాజంలో నాలుగు వర్ణాలు ఉండేవి. అవి - బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర. ఈ సమాజం బ్రాహ్మణ, క్షత్రియ వర్ణాలతో అధికారాలు కలిగిన ఉన్నత వర్గంగా, వైశ్య, శూద్ర అధికారాలు లేని వర్ణంగా విభజింపబడి ఉండేది. అయితే వైశ్యులు ఒకే ఒక విషయం 'ద్విజులు'లో మాత్రం ఉన్నత వర్గాలతో సమానంగా చూడబడినారు. శూద్రులు మూడు వర్ణాల వారి గృహాలలో, పంట పొలాల్లో పని చేసే వారుగా, గౌరవ మర్యాదలు లేకుండా, తక్కువ స్థాయిలో చూడబడినారు. సుదీర్ఘకాలం తరువాత తక్కువ స్థాయిలోని వైశ్య, శూద్ర వర్ణాల వారి నుండి ఉన్నత స్థాయిలోని క్షత్రియ వర్ణం నుండే సనాతన వైదిక సమాజం పై తిరుగుబాటు వచ్చినది.

  ఉదా॥ వర్ధమాన మహావీరుడు, గౌతమ బుద్ధుడు, ఇద్దరు క్షత్రియ వర్ణం నుండి వచ్చిన వారే.

* జైన, బౌద్ధ మతాల ఆవిర్భవానికి ప్రధాన కారణం ఆర్థికపరమైనది. క్రీ.పూ. 6వ శతాబ్దం నాటికి గంగా మైదాన ప్రాంతంలో తూర్పు బీహార్ వరకు ఉన్న ప్రాంతం వ్యవసాయానికి అత్యుత్తమైనది. దీనికి తోడు ఈ ప్రాంతంలో దొరికిన అపార ఇనుప నిక్షేపాలు వ్యవసాయ పనిముట్లుగా ఉపయోగపడి వ్యవసాయ ఉత్పత్తుల్లో అనూహ్యమైన మార్పులకు కారణమైనవి. ఇంతటి వ్యవసాయానికి అవసరమయ్యే ఆవులు, ఎద్దులు, మొదలగు పశువులను వైదిక మతం యజ్ఞాలు, యాగాలు, క్రతువులు అనే పేర్లతో విపరీతంగా జంతు బలులు ఇచ్చేవారు. ఇంతేకాక చుట్టు ప్రక్కల ఉన్న గిరిజన ప్రాంతాలలో ఉన్న గిరిజన ప్రజలు తమ ఆహారం కొరకు జంతువులను చంపేవారు. ఈ విధంగా ఆనాటి వ్యవసాయానికి ఆధారమైన పశు సంపద క్షీణించటం ఆ నాటి ఆర్థికవ్యవస్థకే పెను ప్రమాదంగా మారింది. దీనిని తీవ్రంగా ఖండిస్తూ జైన, బౌద్ధ మతాలు తమ ప్రధాన దృష్టిని జీవహింస మీద కేంద్రీకరించి, పశుసంపదను కాపాడే ప్రయత్నం చేశాయి.

* క్రీ.పూ. 500 సంవత్సరాల నాటికి ఉత్తర భారతదేశంలో వ్యాపారం దేశీయ వ్యాపారంగా మారి నాణేల అవసరం ఏర్పడింది. ఇవే ఈ కాలం నాటి విద్ధాంక నాణేలు (Punch - Marked Coins). ఈ వ్యాపార అభివృద్ధి వల్ల నూతనంగా వ్యాపార కేంద్రాలు, నగరాలు ఏర్పడ్డాయి. దీనినే 'రెండవ నగరీకరణ' (Second Urbanisation) అని అంటారు. ఆ నాటి ప్రముఖ నగరాలు - కౌశాంబి, కుశి, వైశాలి, వారణాసి, చిరాండ్, పాటలీపుత్రము, రాజగృహము, చంపా మొదలైనవి. ఈ విధంగా విజృంభిస్తున్న ఆర్థిక కార్యకలాపాలలో ముఖ్యపాత్ర పోషిస్తున్న వైశ్య వర్గానికి సామాజకంగా బ్రాహ్మణ, క్షత్రియ వర్ణాలతో సమానంగా అధికారాలు కాని, గౌరవ మర్యాదలు కాని లేవు. పైగా రాజ్యానికి పన్నులు చెల్లించేది, చెల్లించ గలిగేది వారు మాత్రమే. అంతేకాక సనాతన ధర్మ శాస్త్రాలు, ధర్మ సూత్రాలు వడ్డీ వ్యాపారం చేయటం అపవిత్రమైనదిగా వర్ణించినది. ఇది వైశ్యుల అభివృద్ధికి ఆటంకము. కారణం వారు మాత్రమే వడ్డీ వ్యాపారం చేయగలిగేవారు. వీటన్నింటితో వైశ్యవర్ణం తమ గౌరవానికి, అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న వైదిక మతాన్ని వ్యతిరేకించి, విడిపోవాలనుకున్నారు. ఆ సమయంలో వారి అభీష్టానికి, కోరికలకు సరియైన జైన, బౌద్ధ మతంపట్ల ఆకర్షితులైనారు. ఈ జైన, బౌద్ధ మతాలు భారతదేశంలో సుదీర్ఘకాలం కొనసాగడానికి కారణం వైశ్యుల సహకారం ఎంతో ముఖ్యమైనది.

* సనాతన వైదిక మతంలోని మరొక ప్రధాన లోపం భాషా సమస్య, బ్రాహ్మణులు పేర్కొనే మత, నైతిక, సాంఘీక, ధర్మ విషయాలన్నీ సంస్కృతంలోనే వివరించేవారు. ఆనాటి ప్రజల భాష పాళీ. అందువల్ల ఈ సంస్కృతంలో చెప్పబడే విషయాలు సామాన్య ప్రజలకు అర్థమయ్యేవి కావు. అర్థం కాని మతం కంటే అర్థమయ్యే జైన, బౌద్ధ మతాలలో చేరటం మంచిదని భావించారు.

* వైదిక మతంలో చాలా చిన్న చూపుతూ చూడబడే శూద్రులు, తమను గౌరవించే జైన, బౌద్ధ మతంలో చేరటం మంచిదని అభిప్రాయపడ్డారు. కారణం జైన, బౌద్ధ మతాలు వర్ణ వ్యవస్థను నిరసిస్తూ, సమ సమాజమును బోధించినది.

* వైదిక మతంలో స్త్రీలను రెండవ పౌరులుగా చూడటం జరిగినది. స్త్రీలు ఇంటికి పరిమితమై, గృహ సంబంధ కార్యక్రమాలలో పాల్గొనాలే తప్ప, ఎటువంటి ఇతర విషయాలలో పాల్గొనకూడదు. కాని జైన, బౌద్ధ మతాలలో వీరికి పురుషులతోపాటు సమాన స్థాయి ఇవ్వటం వల్ల స్త్రీలు జైన, బౌద్ధ మతాలకు ఆకర్షితులైనారు.

పై కారణాల వల్ల జైన, బౌద్ధ మతాలు ఆవిర్భవించాయి.

## 3.3 జైన మతం:

జైన మతం చాలా ప్రాచీనమైనది. జైన మతంలో మత గురువులను తీర్థంకరులు అని అంటారు. తీర్థంకరులు అనగా 'జీవితము అనే నదిని దాటించేవారు' అని అర్థం. జైన తీర్థంకరులు అయిన వృషభ నాథుడు, అరిష్టనేమి మొదలగు వారి పేర్లు ఋగ్వేదంలో పేర్కొనబడినాయి. వృషభనాథుడు జైన మత స్థాపకుడుగా జైనులు విశ్వసిస్తారు. విష్ణు పురాణం వృషభనాధుని 'నారాయణుని'గా పేర్కొన్నాయి. వీరు బోధించిన బోధనలే జైన మత సిద్ధాంతాలుగా ప్రచారంలోనికి వచ్చాయి. వర్ధమాన మహావీరుని కంటి ముందు 23 తీర్థంకరులు బోధనలు చేశారు. 23వ తీర్థంకరుడు పార్శ్వనాథుడు. జైన తీర్థంకరులందరూ ప్రత్యేక గుర్తులతో ప్రకటింపబడినారు.

### 3.3.1 జైన మత గురువులు - గుర్తులు:

| క్రమ సంఖ్య | తీర్థంకరులు | గుర్తులు |
|---|---|---|
| 1 | వృషభనాథుడు | ఎద్దు |
| 2 | అజిత | ఏనుగు |
| 3 | సంభావ | గుఱ్ఱం |
| 4 | అభినందన | కోతి |
| 5 | సుమతినాథ్ | కొంగ |
| 6 | పద్మప్రభ | ఎర్రగులాబి |
| 7 | సుపరస్య | స్వస్తిక్ |
| 8 | చంద్రప్రభ | చంద్రుడు |
| 9 | సువిధి | డాల్ఫిన్ |
| 10 | శీతల | కుచం |
| 11 | శ్రేయంశ | నీటి ఏనుగు |
| 12 | వసుపూజ్య | బర్రె |
| 13 | ఎమలనాథ్ | అడవి పంది |
| 14 | అనంతనాథుడు | రాబందు |
| 15 | ధర్మ | ఉడుము |
| 16 | శాంతి (హస్తిన రాజు) | దుప్పి |
| 17 | కుంతు | మేక్ |
| 18 | అర | చేప |

| | | |
|---|---|---|
| 19 | మల్లి (మిథిల రాజు కూతురు) | కూజ |
| 20 | సువ్రత | తాబేలు |
| 21 | నామ/నేను నాథుడు | నీలి గులాబి |
| 22 | అరిష్టనేమి | శంఖం |
| 23 | పార్శ్వ | పాము |
| 24 | వర్ధమాన మహావీర | సింహం |

**3.3.2 పార్శ్వనాథుడు:** పార్శ్వనాథుడు కాశీ రాజైన అశ్వసేనుని కుమారుడు. పార్శ్వ నాథుని భార్య ప్రభావతి. ఈమె నరవర్మన్ రాజు కుమార్తె. ఇతడు తన 30వ ఏట సన్యసించాడు. 84 రోజులు ధ్యానం చేసిన తరువాత 'కైవల్య జ్ఞానాన్ని' పొందినాడు. 70 సంవత్సరాలు జైన మత ప్రచారం చేసి, తన నూరవ ఏట ఒక కొండ పై నిర్యాణం చెందినాడు. పార్శ్వనాథుని బోధనలు జైన మత సాహిత్యం ద్వారా తెలుస్తున్నాయి. పార్శ్వనాథుడు దేవుడు, యజ్ఞాలు, క్రతువులు మొదలగు వాటిని వ్యతిరేకించాడు. వర్ణ వ్యవస్థను నిరసించినాడు. ఇతని ప్రకారంగా వర్ణ, వర్గ భేదం లేకుండా ప్రతి వ్యక్తి మోక్షమును పొందవచ్చు. ఇతని బోధనలు:

(1) జీవహింస చేయరాదు

(2) సత్యమునే పలుకవలెను

(3) దొంగతనము చేయరాదు

(4) ఆస్తిని కలిగి ఉండకూడదు

**3.3.3 వర్ధమాన మహావీరుడు:** ఇతడు క్రీ.పూ. 540లో వైశాలి వద్ద గల కుంద అనే గ్రామంలో జన్మించాడు. తల్లి త్రిశల, తండ్రి సిద్ధార్థుడు, మహా వీరుడు క్షత్రియ వర్ణానికి చెందినవాడు. తండ్రి జ్ఞాత్రిక తెగకు పెద్ద, తల్లి వైశాలి రాజ్యంలోని బలమైన తెగ అయిన లిచ్ఛవీ రాజైన చేతకుని చెల్లెలు. వర్ధమాన మహావీరుడు ప్రారంభంలో గృహస్థాశ్రమ జీవితాన్ని గడిపినాడు. యశోద అనే రాకుమార్తెను వివాహం చేసుకున్నాడు. ఇతనికి ఒక కుమార్తె కలిగినది. మహా వీరుడు తన 30వ సంవత్సరంలో సన్యసించాడు. 12 సంవత్సరాలు కఠోర నియమాలు పాటించి, జృంభిక గ్రామంలో సాల వృక్షం క్రింద 42వ సంవత్సరంలో కైవల్యాన్ని (సంపూర్ణ జ్ఞానం) పొందాడు. 30 సంవత్సరాలు బోధన చేసి, తన 72వ ఏట రాజగృహం దగ్గర (బీహార్) పావపురిలో క్రీ.పూ. 468లో నిర్యాణం చెందినాడు. వర్ధమాన మహావీరుడు తాను పొందిన జ్ఞానాన్ని మగధ, విదేహ మొదలగు రాజ్యాలలో ప్రచారం చేశాడు. అవంతి రాజైన ప్రద్యోత, మగధ రాజైన బింబిసారుడు మొదలగువారు జైన మతాన్ని ప్రోత్సహించారు. అజాతశత్రువు జైన మతాన్ని స్వీకరించాడు.

**(ఎ) ఇతని బోధనలు:** పార్శ్వనాథుని బోధనలకు తోడుగా మహావీరుడు బ్రహ్మచర్యత్వమును బోధించాడు. దీనితో జైన మత సిద్ధాంతాలు పంచ వ్రతాలుగా మారినాయి.


1. జీవ హింస చేయరాదు
2. సత్యమునే పలుకవలెను
3. దొంగతనము చేయరాదు
4. ఆస్థిని కలిగి ఉండకూడదు
5. బ్రహ్మచర్యత్వమును పాటించాలి

పై నియమాలన్నీ మనస్సు ద్వారా, వాక్కు ద్వారా, కర్మల ద్వారా ఆచరించవలెను.

**3.3.4 జైన మత తత్త్వము:** జైన మతము 'దేవుడు' అనే భావమును విశ్వసించదు. ఈ మతం ప్రకారంగా ఈ సృష్టి అంతా స్వయంకృతంగా నడుస్తుంది. ఇది ఎవరి ఆధీనంలో ఉండదు. సృష్టిలో ఉన్న చేతన, అచేతన పదార్థలన్నింటికీ 'ఆత్మ' ఉంటుంది, అనే 'సర్వాత్మ సిద్ధాంతము'ను విశ్వసిస్తుంది. ఆత్మకు కర్మల నుండి విముక్తి చేసి, పవిత్రంగా చేసుకొని ఆనంద స్థాయిలో ఉంచుకోవటమే మోక్షము అని వివరిస్తుంది.

కర్త - ఆత్మ = మోక్షము

జైన మతం కర్మ సిద్ధాంతాన్ని విశ్వసిస్తుంది. ప్రతి జీవి ఈ సృష్టిలో జన్మిస్తుంది. మరణించే లోపల అనేక కర్మలను చేస్తుంది. ఈ కర్మల ఫలితాలను మరణించిన తరువాత తీర్చటానికి మరల జన్మిస్తుంది (పునర్జన్మ). ఈ విధంగా జన్మ, పునర్జన్మల మధ్య జీవి తిరుగుతూ ఉంటుంది. దీని నుండి విముక్తి పొందటమే మోక్షం.




కర్మల నుండి ఆత్మను విముక్తి చేయవలెనన్న వైదిక మతంలో చెప్పినట్లు కేవలం జ్ఞానం సరిపోదు లేక కర్మకాండలను ఆచరించటం తగదు. జైన మతంలో చేరి 'జినుడు'గా మారినప్పుడే సాధ్యమౌతుంది. అయితే జినుడు కావలెనన్న త్రిరత్నాలను పొందాలి.

**3.3.5 త్రిరత్నములు:**

1. సరియైన నమ్మకం
2. సరియైన జ్ఞానం
3. సరియైన నడవడిక

ఈ త్రిరత్నాలను పొందవలెనన్న పంచ వ్రతాలను పాటించాలి. ఈ పంచ వ్రతాలను మనోవాక్కాయ కర్మల ద్వారా ఆచరించాలి. జైన మతం ప్రాథమికంగా, వాస్తవానికి నాస్తికత వాదానికి చెందినది. దేవుడు ఉన్నాడా? లేడా? అనేది చర్చించదు. సరియైన జీవితాన్ని గడపాలి అని మాత్రమే చెబుతుంది.


**జైన మత సమావేశాలు**

| సమావేశాలు | కాలము | జరిగిన స్థలము | అధ్యక్షులు | ముఖ్యాంశాలు |
|---|---|---|---|---|
| మొదటి సమావేశం | క్రీ.శ. 3వ శతాబ్దం | పాటలీపుత్రం | స్థూల భద్ర | 14 పర్వాల స్థానంలో 12 అంగాల సంకలనం |
| రెండవ సమావేశం | క్రీ.శ. 5వ శతాబ్దం | వల్లభి | దేవార్షి కమ్రరణ | 12 అంగాలను చివరిగా సంకలనం 12 క్రమాశ్రమణ అపాంగాలు |

**3.3.6 జైన మత వ్యాప్తి:** వర్ధమాన మహావీరుడు తన శిష్యులను పశ్చిమ, దక్షిణ భారతదేశానికి ప్రచారం నిమిత్తం పంపించాడు. జైన మతానికి రాజుల ఆదరణ విస్తారంగా లభించినది. కర్ణాటకలో జైన మత ప్రచారానికి చంద్రగుప్త మౌర్యుడు సహాయం చేశాడు.

* కళింగ ఖారవేలుడు, గాంగులు, కదంబులు, రాష్ట్రకూటులు, చాళుక్యులు జైన మతాన్ని పోషించారు.
* హర్యాంక వంశస్థులైన అజాతశత్రువు, ఉదయనుడు జైన మతాన్ని స్వీకరించారు.
* సంప్రతి తన ప్రతినిధులను జైన మత వ్యాప్తి కొరకు ఆంధ్ర ప్రాంతానికి పంపించాడు.
* జైన మతం తమిళనాడు, ఒరిస్సా, కర్ణాటక, గుజరాత్, మాళ్వా ప్రాంతాలకు వ్యాపించింది.
* జైన మతంలో శ్వేతాంబరులు, దిగంబరులుగా చీలిక వచ్చి, మగధ ప్రాంతంలో కరువు కాటకాలు వచ్చినపుడు భద్రబాహు నాయికత్వంలో దిగంబరులు కర్ణాటక ప్రాంతానికి వచ్చి స్థిరపడినారు. శ్రావణబెళగొళ దక్కన్ ప్రాంతానికి జైన మత కేంద్రం కాగా, ఉజ్జయిని ఉత్తర ప్రాంత కేంద్రములైనవి.

**3.3.7 జైన మతం - కళాభివృద్ధి:** జైన సాహిత్యాన్ని మూడు భాగాలుగా విభజించవచ్చు. అవి మత గ్రంథాలు, తత్త్వ గ్రంథాలు, లౌకిక సాహిత్యం. ముఖ్యమైన సాహిత్య గ్రంథాలు - అంగాలు, ఉపాంగాలు, ప్రకరణలు, భేద సూత్రాలు, మూల సూత్రాలు, రాజగిర్, గిర్నార్, మౌంటు అబు, బుందేల్ ఖండ్‌లలోని జైన దేవాలయాలు జైనుల వాస్తు నిర్మాణ కౌసల్యాన్ని తెలియ చేస్తాయి. భువనేశ్వర్‌లోని చంద్రగిరి గుహల్లో కూర్చొన్న జైన బొమ్మ, నెత్తవలోని మలచిన జైన బొమ్మలు జైన మత శిల్ప కలకు మంచి ఉదాహరణలు. కళింగ ఖారవేలుని భార్యలు జైన సన్యాసులు కొరకు ఒక గుహలయాన్ని దానంగా ఇచ్చారు.



క్రీ.శ. 14వ శతాబ్దికి చెందిన జైన రాతప్రతి



క్రీ.శ. 3వ శతాబ్ది కాలం నాటి మధురకు చెందిన తీర్థంకరుడు

## 3.4 సారాంశము:

మహావీరుడు ద్వైత సిద్ధాంతాన్ని విశ్వసించాడు. దీనిని 'స్యాదవాదం' అని అంటారు. దీని ప్రకారం పదార్థం, ఆత్మ అనేవి సృష్టిలో ఉంటున్న అంశాలు. పదార్థం నశించి పోతుంది, కాని ఆత్మ కోరికల వల్ల జన్మ, పునర్జన్మ అనే చక్రంలో బంధింపబడి స్వేచ్ఛను పొందలేదు. మహావీరుని 11 మంది శిష్యులను 'గాంధారులు' అనే వారు వీరిలో 'ఆర్య సుధారామక' అనే శిష్యుడు మాత్రమే మహావీరుడు మరణించిన తరువాత జైన దేవాలయంలో పూజారి

అయ్యాడు. మహావీరుని నిర్యాణం తరువాత జైన మతం శ్వేతాంబరులు, దిగంబరులుగా విడిపోయినది. శ్వేతాంబరులు తెల్లని వస్త్రాలు ధరించగా, దిగంబరులు ఏ వస్త్రాలను ధరించక నగ్నత్వాన్ని పాటించారు. జైన మతము సమాజ అభివృద్ధికి తోడ్పడినది.

1. వైదిక మతంలోని వర్ణ విభజన, కర్మకాండలను ఖండించిన మొట్టమొదటి మతం జైన మతం.
2. ప్రారంభంలోనే జైనులు సంస్కృతాన్ని నిషేధించారు. ప్రజల భాష అయిన ప్రాకృత భాషలో బోధనలు చేశారు.
3. ప్రాకృత భాష వల్ల ప్రాంతీయ భాషలు ఆవిర్భవించాయి.

   ఉదా॥ శూరసేని, దీని నుండే మరాఠి భాష ఉద్భవించింది.

## 3.5 మాదిరి ప్రశ్నలు:

1. జైన మత సిద్ధాంతాలను, తత్త్వమును వివరింపుము.
2. జైన మత ఆవిర్భావానికి కారణాలను తెలుపుము.
3. వర్ధమాన మహావీరుడు గురించి వివరింపుము.

## 3.6 ఉపయుక్త గ్రంథాలు:

1. Basham, A.L. : The Wonder that was India
2. Jha, D.N. : Ancinet India, An Introduction Out line
3. Shsimali, K.M. : The Age of Iron and the Religious Revolution C 700 - C 350 B.C.
4. Thapar R. : History of India, Vol. I

పాఠ్యభాగ రచయిత
డా॥ జె. కృష్ణప్రసాద్

## పాఠం - 4

# మతోద్యమాలు - బౌద్ధ మతము

### 4.0 లక్ష్యం:

* గౌతమ బుద్ధుని జీవిత విశేషాలను తెలుసుకొనుట.
* బౌద్ధ మత సిద్ధాంతము, వ్యాప్తిని తెలిసికొనుట.
* భారతదేశ సంస్కృతికి బౌద్ధ మత సేవను అర్థం చేసుకొనుట
* జైన, బౌద్ధ మతాల పోలికలు, భేదాలు తెలిసికొనుట

### పాఠ్య నిర్మాణ క్రమం:

**4.1 ఉపోద్ఘాతము**

**4.2 గౌతమ బుద్ధుని జీవిత విశేషాలు**

- **4.2.1 మహా జననము**
- **4.2.2 మహాభినిష్క్రమణము**
- **4.2.3 సంయక్ సంబోధిని**
- **4.2.4 ధర్మచక్ర పరివర్తనము**
- **4.2.5 మహాపరి నిర్వాణము**

**4.3 బౌద్ధ మత సిద్ధాంతాలు - నాలుగు ఆర్య సత్యాలు**

- **4.3.1 ప్రపంచమంతా దుఃఖమయము**
- **4.3.2 దుఃఖానికి కారణం కోరికలు**
- **4.3.3 కోరికలు అదుపులో ఉంచుకోవటం**
- **4.3.4 దుఃఖానికి పరిష్కారం**

**4.4 అష్టాంగ మార్గము**

**4.5 బౌద్ధ మత వ్యాప్తి**

- **4.5.1 సరియైన సమయం**
- **4.5.2 బౌద్ధ మత నిరాడంబరత**
- **4.5.3 ప్రజల భాషలో బోధన**
- **4.5.4 సమానత్వము**
- **4.5.5 బుద్ధుని వ్యక్తిత్వము**
- **4.5.6 రాజుల పోషణ**

**4.6 బౌద్ధ మత సంగీతులు**

**4.7 బౌద్ధ మతం - సాంస్కృతిక సేవ**

4.8 వాస్తు నిర్మాణము
4.8.1 స్థూపము
4.8.2 చైత్యము
4.8.3 విహారము
4.8.4 సాహిత్యం
4.9 స్త్రీల స్థితి గతులు
4.10 జైన, బౌద్ధ మతాల ప్రాముఖ్యత
4.10.1 గోప్య నైతిక విలువలు బోధించుట
4.10.2 సమానత్వ బోధన
4.10.3 విగ్రహారాధనను తిరస్కరించుట
4.10.4 ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుట
4.10.5 ప్రాంతీయ భాషల అభివృద్ధి
4.10.6 భారతదేశంలో కళలకు సేవ
4.10.7 చరిత్రకు సేవ
4.11 జైన, బౌద్ధ మతాల భేదాలు - పోలికలు
4.12 కాలమాన పట్టిక
4.13 భాగవతము
4.14 సారాంశము
4.15 మాదిరి ప్రశ్నలు
4.16 ఉపయుక్త గ్రంథాలు

## 4.1 ఉపోద్ఘాతము:

బౌద్ధం ప్రసిద్ధి గాంచిన ప్రపంచ మతాలలో ఒకటి. 2,500 సంవత్సరాల నుండి ఆసియా నాగరికతను ప్రభావితం చేసింది. బౌద్ధం క్రీ.పూ. 6వ శతాబద్ధం చెందిన గౌతమ బుద్ధుని బోధనల మీద స్థాపించబడినది. ఇది తరువాత కాలంలో ఆసియా దేశాలన్నింటికి విస్తరించింది. అనేక కారణాల వల్ల బౌద్ధ మతం సామాన్య ప్రజానీకానికి దగ్గరైంది. బహుళ ప్రచారంలో ఉన్న సామాజిక పూజా విధానాలను బౌద్ధం ఆమోదించింది. బుద్ధుని వ్యక్తిత్వం, మూర్తిమత్వం బోధనలు బౌద్ధం ప్రజలకు సన్నిహితమైనప్పటికీ ప్రజాదరణ పొందిన మతంగా ప్రపంచంలోనే ముందంజలో ఉంది.

## 4.2 గౌతమ బుద్ధుని జీవిత విశేషాలు:

బౌద్ధ సాహిత్యమైన జాతక కథల ద్వారా లభించిన ఆధారాలను బట్టి బుద్ధుని జీవిత విశేషాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. మహాజననము - తామర పుష్పంలో ఎద్దు
2. మహాభినిష్క్రమణము - గుఱ్ఱం

3. సంయక్ సంభోదిని - బోధి వృక్షం

4. ధర్మ చక్రపరివర్తన - చక్రం

5. మహాపరి నిర్వాణము - స్థూపం

**4.2.1 మహా జననము:** గౌతమ బుద్ధుడు క్రీ.పూ. 563లో లుంబినీ (నేపాల్) వనంలో జన్మించాడు. ఇతని తండ్రి కపిలవస్తు నగరానికి చెందిన శుద్ధోధనుడు, తల్లి మాయాదేవి (రాకూమార్తె). బాల్యం నుండి గౌతముడు ఒంటరిగా ఉండటం ఐహిక విషయాలపట్ల ఆసక్తిగా ఉండకపోవటం గమనించిన తండ్రి యుక్తవయసు రాగానే యశోధర అనే రాకుమార్తెతో వివాహం జరిపించాడు. వీరికి రాహులుడనే కుమారుడు కలిగాడు. అయినా బుద్ధుని జీవితంలో ఎటువంటి మార్పులు రాలేదు. ఒకనాడు బుద్ధుడు చూసిన నాలుగు దృశ్యాలతో కలత చెంది ఇల్లు విడిచి వెళ్ళాడు.

**బుద్ధుడు చూసిన నాలుగు దృశ్యాలు:**

* మొదటి దృశ్యంలో ఒక ముదుసలిని చూశాడు. చర్మంతా ముడుతలు పడి, వంగిపోయి భారంగా జీవించటం.
* రెండవ దృశ్యంలో ఒక కుష్ఠురోగిని చూడటం, ప్రజాదరణ లేకుండా చాలా నీచంగా బ్రతకటం.
* మూడవ దృశ్యంలో ఒక చనిపోయిన వ్యక్తి, అతని గురించి బంధువులు, స్నేహితులు రోధించటం.
* నాల్గవ దృశ్యంలో ఒక సన్యాసి చాలా ఆనందంగా, ఉల్లాసంగా ఉండటం.

పై మూడు దృశ్యాలలో మానవ జీవితం కనిష్టంగా, దుర్లభంగా, దుఃఖమయంగా ఉన్నది. చివరి దృశ్యం ఆనందంగా గోచరించినది.

**4.2.2 మహాభి నిష్క్రమణము:** తాను చూసిన నాలుగు దృశ్యాలతో కలవరం చెందిన బుద్ధుడు మానవులంతా దుఃఖముతో జీవిస్తున్నారని, దీనికి పరిష్కార మార్గం తెలుసుకోవాలని తన 30వ సం॥లో చెన్నుడు అనే రథసారధి సహాయంతో ఇల్లు వదిలి వెళ్ళాడు. దీనినే మహాభి నిష్క్రమణము అని అంటారు. మార్గ మధ్యంలో రాజగృహంలో బ్రాహ్మణ ఉపాధ్యాయుల వద్ద శిక్షణ తీసుకున్నాడు. ఉపవాసంతో జీవితం గడుపుతూ తన లక్ష్యం కొరకు సాధన చేయసాగాడు. బలహీనంతో ఒకనాడు సొమ్మసిల్లి పడిపోయినపుడు సుజాత అనే ఒక పశువుల కాపరి ఇచ్చిన పాలతో తేరుకున్నాడు. ఈ సంఘటనతో తనతో వచ్చిన తన సహచరులు ఐదుగురు అతనిని వదిలి వెళ్ళిపోయారు.

**4.2.3 సంయక్ సంబోధిని:** ఆ తరువాత మొగలి పుత్తతిస్స అనే గురువు వద్ద సాంఖ్య యోగ శిక్షణ తీసుకున్నాడు. అది ఎటువంటి ప్రయోజనం ఇవ్వలేదు. చివరకు గయ అనే చోట బోధి వృక్షం క్రింద 35వ ఏట జ్ఞానోదయం పొందినాడు. ఈ విధంగా జ్ఞానోదయం పొందిన తరువాత ఇతడు తథాగతుడు, బుద్ధుడు అనే పేర్లతో పిలువబడినాడు.

**4.2.4 ధర్మచక్ర పరివర్తనము:** తాను గయలో పొందిన జ్ఞానాన్ని ప్రచారం చేయాలనే ఉద్దేశ్యంతో మొదటిసారిగా తన సహచరులైన ఐదు మందికి సారనాథ్‌లో బోధన చేశాడు. దీనినే బౌద్ధ మతములో (Turning of the wheel of Dharma) 'ధర్మ చక్ర పరివర్తన' అంటారు. గౌతముడు శారీరకంగా చాలా ధృడమైనవాడు. 45 సంవత్సరాలపాటు ప్రతి సంవత్సరంలో ఎనిమిది నెలలు వివిధ ప్రాంతాలలో భిక్ష స్వీకరిస్తూ బౌద్ధ ప్రచారం గావిస్తూ నాలుగు నెలలు (వర్షా కాలం) ఒక ప్రదేశంలో స్థిరంగా ఉంటూ బౌద్ధం ప్రచారం చేశాడు. రోజుకు 20 నుండి 30 కి.మీ. వరకు నడచి వెళ్ళేవాడు. తన ప్రచార కార్యక్రమంలో, సమావేశాలలో ఎటువంటి ధనిక, పేద, వర్ణం, లింగ భేదం లేకుండా అందరితో కలిసి ఉండేవాడు.

**4.2.5 మహాపరి నిర్వాణము:** గౌతముడు 45 సంవత్సరాల పాటు వివిధ రాజ్యాలు తిరిగి ఎంతో మంది రాజులను, ప్రజలను బౌద్ధమతంలోనికి ప్రభావితం చేశాడు. గౌతముడు చాలా బుద్ధి కుశలత కలిగినవాడు. ఎటువంటి క్లిష్ట ప్రశ్నకైనా చతురంగా సమాధానమిచ్చేవాడు. ఒక పర్యాయము బుద్ధుడిని ఒకడు విపరీతంగా విమర్శిస్తూ అనేక మాటలు అంటున్నప్పుడు బుద్ధుడు అతనితో "మిత్రమా నీవు ఆకాశం పైకి ఉమ్మి వేసినప్పుడు ఆకాశం దానిని స్వీకరించదు. అప్పుడు అది ఏమౌతుందో, నేను కూడా నీ విమర్శలను స్వీకరించటం లేదు'' అని అతని నోరు మూయించ గలిగినాడు. ఈ విధంగా బుద్ధుడు తన 80వ సంవత్సరంలో క్రీ.పూ. 483లో తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని 'కుశి' నగరంలో నిర్యాణం చెందాడు.

## 4.3 బౌద్ధమత సిద్ధాంతాలు - నాలుగు ఆర్యసత్యాలు:

**4.3.1 ప్రపంచమంతా దుఃఖమయము:** బుద్ధుని దృష్టిలో ప్రపంచమంతా దుఃఖముతో ఉన్నది. ప్రతి వ్యక్తి పుట్టినప్పటి నుండి మరణించేంత వరకు అనేక పర్యాయాలు తనుకొన్న లక్ష్యం నెరవేరనప్పుడు వాటిని తీర్చుకునేందుకు కష్టపడుతూ, దుఃఖపడుతూ ఉంటాడు.

**4.3.2 దుఃఖానికి కారణం కోరికలు:** లక్ష్యం నెరవేరిన తరువాత మరొక లక్ష్యం చేరుకోవటం, ఒక వేళ నెరవేరకపోతే దుఃఖపడటం. ఈ విధంగా కోరికలు పునరావృతం అవుతూనే ఉంటాయి.

**4.3.3 కోరికలు అదుపులో ఉంచుకోవటం:** కోరికలు అనంతము మరియు పునరావృతం. అందువల్ల కోరికలు అదుపులో ఉంచుకోవలసి ఉంటుంది. అప్పుడే దుఃఖానికి దూరంగా ఉంటారు. ఎక్కువ కోరికలు ఉంటే ఎక్కువ దుఃఖము, తక్కువ కోరికలు అయితే తక్కువ దుఃఖము కాబట్టి మానవ జీవితం సమతౌల్యంగా ఉండాలి.

**4.3.4 దుఃఖానికి పరిష్కారం:** దుఃఖ హేతువులైన కోరికలను అదుపులో ఉంచుకోవలెనన్న అష్టాంగ మార్గమును అనుసరించాలి.

## 4.4 అష్టాంగ మార్గము:

1. సమ్యక్ దృష్టి
2. సమ్యక్ లక్ష్యం
3. సమ్యక్ వాక్కు
4. సమ్యక్ క్రియ
5. సమ్యక్ జీవనం
6. సమ్యక్ చర్య
7. సమ్యక్ ఆలోచన
8. సమ్యక్ ధ్యానం

## 4.5 బౌద్ధ మత వ్యాప్తి:

బౌద్ధ మత వ్యాప్తికి అనేక కారణాలు ఉన్నాయి.

**4.5.1 సరియైన సమయం:** బౌద్ధ మతం ప్రజలు ఒక వైపు వైదిక మత దోపిడీకి గురి అవుతూ, మరొక వైపు అనగా జైన మతంలో చేరి అక్కడ ఊపిరి సలపని విధంగా నియమ నిబంధనలతో దిక్కుతోచని సమయంలో మధ్యే మార్గంగా వచ్చినది బౌద్ధ మతం. అందువల్ల బౌద్ధ మతం చాలా మందికి ఆకర్షణగా నిలిచినది.

**4.5.2 బౌద్ధ మత నిరాడంబరత:** బౌద్ధ మతం వైదిక మతంలో ఉన్న యజ్ఞ యాగాదులు, క్రతువులతో చాలా ఖర్చులతో కూడుకొన్నది కాదు. ఇది క్రింది స్థాయి ప్రజలకు చాలా అనుకూలమైనది. అదే సమయంలో జైన మతం మానవమాత్రులు ఆచరింపదగిన నియమాలు కావు. సాధ్యము కాని కఠోర నియమాలు వీటికి భిన్నంగా బౌద్ధమత నియమాలు, సూత్రాలు ఎవరైనా సులభతరంగా ఆచరింపదగినవి. ముఖ్యంగా బుద్ధుని నిరాడంబరత బౌద్ధ మత వ్యాప్తికి కారణమైనది.

**4.5.3 ప్రజల భాషలో బోధన:** వైదిక మతంలో నియమాలు, సూత్రాలు అన్ని సామాన్య ప్రజలకు అర్థం కాని సంస్కృత భాషలో ఉండేవి. బౌద్ధమతం మాత్రం సామాన్య ప్రజల భాష అయిన పాళీ భాషలో భోదించటం వల్ల ఎక్కువ మంది బౌద్ధమతానికి ఆకర్షితులైనారు.

**4.5.4 సమానత్వము:** వైదిక మతం సమాజంలో బ్రాహ్మణ, క్షత్రియ వర్గాల వారు ఉన్నత స్థాయి వారుగా అధికారాలు కలిగి సుఖమయమైన జీవితం గడిపేవారు. ముఖ్యంగా శూద్రులు కేవలం పనివారుగా బాధ్యతలు మాత్రమే కలిగి, ఎటువంటి హక్కులు, గౌరవ మర్యాదలు లేకుండా జీవించేవారు. స్త్రీలు కూడా రెండవ తరగతి వారుగా చూడబడినారు. బౌద్ధమతం ఎటువంటి వర్ణ, వర్గ, లింగ భేదం లేకుండా సమానంగా జీవించటానికి అవకాశం ఇచ్చినది. దీనితో క్రింది స్థాయి ప్రజలు ఎక్కువగా ఆకర్షితులైనారు.

**4.5.5 బుద్ధుని వ్యక్తిత్వము:** బుద్ధుని మూర్తిమత్వము, భాష, అపారమైన జ్ఞానం ప్రజలను సమ్మోహితులను చేసినది. బుద్ధుని నిరాడంబర జీవితము, నడవడిక, ఆలోచనా విధానము మొదలగున్నవి ప్రజలను ఆకర్షితులు చేసినవి. పైగా బుద్ధుని సమయస్ఫూర్తి, అనవసర చర్చలకు తావివ్వకుండా సూటిగా సమాధానం చెప్పటం కూడా దోహదం చేసినవి.

**4.5.6 రాజుల పోషణ:** బౌద్ధమతాన్ని అనేక మంది రాజులు ఆదరించి, స్వీకరించి, పోషించినారు. బింబిసారుడు, ప్రసేనాజిత్తు, ఉదయనుడు, అశోకుడు, కనిష్కుడు, హర్షవర్థనుడు మొదలగు ప్రముఖ రాజులు ఆచరించి, పోషించినారు. ముఖ్యంగా అశోకుడు, కనిష్కుడు, హర్షవర్థనుడు బౌద్ధమత వ్యాప్తికి కీలకపాత్ర పోషించారు.

## 4.6 బౌద్ధ మత సంగీతులు:

| సంగీతులు | ప్రాంతం | కాలం | అధ్యక్షుడు | ప్రాముఖ్యత | ఫలితం |
|---|---|---|---|---|---|
| సంగీతి - I | రాజగృహ | క్రీ.పూ. 483 | మహాకశ్యప | బుద్ధుని బోధనలను గ్రంథస్థం చేయటం | ఆనంద, ఉపాలి చేత సుత్త పవిత్రంగా ఉంచటం వినయ పీఠికలను స్థిరీకరించటం. |
| సంగీతి - II | వైశాలి | క్రీ.పూ. 383 | సబకమి | వజ్జి సాంప్రదాయిక, సాంప్రదాయేతర సన్యాసుల మధ్య విభేదాలను పరిష్కరించటం | ధేరవాదులు లేదా స్థవిర వాదుల (సాంప్రదాయ వాదులు) మహా సాంఘీ-కులుగా (సాంప్రదాయేతర వాదులు) ఏర్పడటం. |
| సంగీతి - III | పాటలీపుత్రం | క్రీ.పూ. 250 | మదలిపుల్తి తిస్స | ఇరువర్గాల వారి మధ్య ఆధిపత్య పోరును పరిష్కరించటం | అభిధమ్మ పీటకం చేర్చబడింది. |
| సంగీతి - IV | కాశ్మీర్ | క్రీ.శ. 100 | వసుమిత్ర | బౌద్ధమతంలోని 18 శాఖల మధ్య వివాదాలు పరిష్కరించటం | హీనయాన, మహాయాన వాదులుగా విడిపోవడం. |

## 4.7 బౌద్ధ మతం - సాంస్కృతిక సేవ:

బౌద్ధం రాజకీయ, సాంఘీక, ఆర్థిక రంగాలలో ఎనలేని సేవ చేసింది. వాస్తు, శిల్ప, కళారంగాలలో బౌద్ధ మత సేవలు ప్రశంసనీయమైనవి.

వాస్తు, శిల్ప కళా రంగాల్లో నూతన పద్ధతులను ఆవిష్కరించినది. స్థానిక సంప్రదాయాల అభివృద్ధికి బౌద్ధ మతం గొప్ప సేవ చేసింది. మానవ విగ్రహాలను పూజించటం, బుద్ధ విగ్రహారాధన భారతదేశంలో ప్రారంభమైనది. బుద్ధుడి జీవితంలోని ప్రధాన ఘట్టాలైన బోధ్ గయ, సాంచి, మధ్యప్రదేశ్‌లోని బార్హాత్ సంఘటనలను చిత్రించటం వల్ల ఇది కొత్త చిత్ర కళ, శిల్ప కళా అభివృద్ధికి నాంది పలికింది. అమరావతి, సాంచి స్థూపాలు గొప్ప కళా కౌశలానికి సాక్ష్యాలుగా ఉన్నాయి. అదే విధంగా బుద్ధుడి అనుచరులు వందల కొలది స్థూపాలు నిర్మించారు. వీటితోపాటు సాంచి తోరణం, బుద్ధుడి జీవితంలోని ప్రధాన ఘట్టాల చిత్రీకరణ అద్భుతంగా ఉంటుంది. జాతక కథలు, ఉపన్యాసాలు, పూల ఆకృతులు, కుబేరుడి ద్వారపాలకుడైన యక్షిణి, యక్షకుల అందమైన చిత్రాలు, స్త్రీ పురుష చిత్రాల రూపకల్పన గొప్ప కళాత్మకత ఉట్టిపడే మాదిరిగా ఉన్నాయి.

భారతీయ కళా చరిత్రలో గుహల శిల్ప కళ అభివృద్ధి ఒక ప్రధాన ఘట్టం. క్రీ.పూ. 2వ శతాబ్దం నుండి క్రీ.శ. 3వ శతాబ్దం వరకు దాదాపు వెయ్యికి పైగా గుహ చిత్రాలను కనుగొన్నారు. ఇందులో చాలా వరకు బౌద్ధ మతానికి చెందినవి. మహారాష్ట్రలోని రాతి పర్వతాల క్రింద అందమైన గుహ చిత్రాలను గుర్తించారు. జాతక కథల నుండి తీసుకోబడిన భావనలలో రూపొందించిన ఫ్రెస్కో చిత్రాలు అజంతా గుహలలో ఉన్నాయి. ఇవి చాలా ప్రఖ్యాతి గాంచినవి. ఇండో-గ్రీకుల గాంధార, మధుర శిల్ప కళా శైలిని బౌద్ధ మతం ప్రోత్సహించినది. గ్రీకుల ప్రభావంతో వచ్చిన గాంధార శైలిని కుషాణ రాజులు ఆదరించి, ప్రోత్సహించారు. ఇది భారతీయ, గ్రీకు సమ్మేళనంలో మిళితమైన

శైలి. ఇందులో బుద్ధుని చిత్రాలు గ్రీకు దేవుడైన అపోలోను పోలి ఉంటాయి. అయితే మధుర చిత్రకళా మూర్తులు పూర్తిగా స్వదేశీయం. ఇటువంటి భారతీయ శైలి కలిగి ఉన్నాయి.



**బుద్ధుని గాంధార బొమ్మ**

## 4.8 వాస్తు నిర్మాణము:

బౌద్ధ మతంలోని వాస్తు నిర్మాణాలు ప్రధానంగా మూడు - (1) స్థూపము, (2) చైత్యము, (3) విహారము.

**4.8.1 స్థూపము:** బౌద్ధ భిక్షువులు బుద్ధుని నిర్వాణం తరువాత అతడి అస్థికలను దేశంలోని ప్రముఖ బౌద్ధ క్షేత్రాలలో ఒక దంతపు పెట్టెలో భద్రంగా ఉంచి దానిపైన 'Dome' నిర్మాణం చేపట్టి, చుట్టూ ప్రదక్షిణ చేయటానికి వీలుగా మార్గం ఉంటుంది. ఇది ఒక ఎత్తైన వేదిక మీద నిర్మించబడి ఉంటుంది. ఈ Dome ఆకారం తరువాత కాలంలో హిందూ, ముస్లిం మత ఆలయాల వాస్తు నిర్మాణంలో ప్రధాన ఆకారంగా ఏర్పడింది.

ఉదా॥ సాంచి స్థూపము, అమరావతి స్థూపము.

**4.8.2 చైత్యము:** బౌద్ధ భిక్షువులు తాము బుద్ధుని గురించి, బౌద్ధమత సిద్ధాంతాలను ఆచరించటానికి వీలుగా దేవాలయంగా నిర్మించుకున్న కట్టడమే చైత్యము. ఈ చైత్యములో ఒక స్థూపం ఉంటుంది. కేవలం చైత్యం

మాత్రమే ఉండి విశాలమైన హాలుతో నిర్మాణం ఉంటే అది హీనాయాన చైత్యం కారణం హీనాయాన భిక్షువులు బుద్ధుడిని దేవునిగా భావింపరు. ఒక వేళ చైత్యంలో బుద్ధుని విగ్రహంతోపాటు స్థూపం ఉంటే అది మహాయాన చైత్యంగా భావిస్తారు. కారణం వారు బుద్ధుని దేవునిగా పూజిస్తారు.

ఉదా॥ కార్లే, అజంతా.

**4.8.3 విహారము:** మూడవ బౌద్ధ కట్టడము విహారము. ఇది ఒక రకంగా బౌద్ధ భిక్షువుల వసతి గృహము చెప్పవచ్చు.

ఉదా॥ అజంతాలోని విహారములు

ఈ బౌద్ధ మతంలోని వాస్తు నిర్మాణాలే తరువాతి కాలంలోని హిందూ దేవాలయాలు కట్టడాలకు మార్గదర్శకాలైనవి.



**స్థూపము**




**చైత్యము**



విహారము

**4.8.4 సాహిత్యం:** బౌద్ధ సాహిత్యంలో త్రిపీటకాలు ప్రధానమైనవి. అవి - వినయ, సుత్త, అభిదమ్మ పీటకాలు. జాతక కథలు బుద్ధుని పునర్జన్మలకు సంబంధించిన కథలు.



12వ శతాబ్దం నాటి బౌద్ధ సంస్కృత రాతపత్రం

## 4.9 స్త్రీల స్థితి గతులు:

బౌద్ధమతంలో భిక్షువులుగా స్త్రీలను అనుమతించటం ఒక విప్లవాత్మక పరిణామం. సాంప్రదాయకంగా స్త్రీల దుస్థితికి భిన్నంగా వారికి బౌద్ధ మతంలో పురుషులతో పాటు సమానత్వం లభించింది. బ్రహ్మచార భావనలాగా బౌద్ధం స్త్రీలను పురుషుల కంటే తక్కువగా చూడలేదు. భౌతికంగా భిన్నంగా ఉన్న స్త్రీ-పురుషులందరూ సమాజానికి అవసరమని బౌద్ధం భావించింది. కుటుంబంలో స్త్రీలు భార్యగా, తల్లిగా కుటుంబ బాధ్యతలతో ఉన్నతమైనదని బుద్ధుడు భావించాడు. కుటుంబ బాధ్యతల నిర్వహణలో స్త్రీ-పురుషుల సమ భాగస్వామ్యం ఉంటుందని కూడా బౌద్ధం బోధించింది. కుటుంబ స్త్రీలు కూడా భర్త వ్యాపార బాధ్యతల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఆయన లేనప్పుడు భార్య ఆ వ్యవహారాలన్ని చేపట్టగలిగి ఉండాలని బౌద్ధం సూచించింది. దీనిని బట్టి బౌద్ధ సమాజం స్త్రీలకు భర్తతో సమాన హోదా ఇచ్చిందని తెలుస్తుంది. కుమార్తె జన్మించినందుకు విచారించిన రాజు ప్రసేనజిత్తుకు బుద్ధుడు

కూతురు జన్మించినందుకు సంతోషించాలని, తేడా చూపించరాదని చెప్పిన విషయాన్ని బట్టి అప్పటి వరకు కూతురంటే దుఃఖ కారణమన్న భావనను బుద్ధుడు వ్యతిరేకించాడని తెలుస్తుంది.

స్త్రీల విద్యా విషయాల్లో వారి మత స్వేచ్ఛలో కూడా ఎటువంటి నిర్బంధాలు బౌద్ధం కల్పించలేదు. పురుషులు లాగానే స్త్రీలు కూడా సత్యమార్గ అన్వేషణకు అర్హులని బౌద్ధం ప్రకటించింది. మొట్టమొదట స్త్రీల ప్రవేశం సంఘంలో క్రమశిక్షణకు భంగం వాటిల్లుతుందని భావించినా, తరువాత అంగీకరించడమైనది. బుద్ధుడు వారి ప్రతిభననుసరించి భిక్షుణి సంఘాల్లో వారికి బాధ్యతలు ఇవ్వటం జరిగింది. బౌద్ధ వాఙ్మయం ప్రతిభావంతులైన భిక్షుణులైన జేయ, ఉత్పలవన్న, మొదలగువారి అనేకుల పేర్లు ప్రస్తావించినది. బుద్ధుని కాలంలో భిక్షుణులు వ్రాసిన తరీగాథ గ్రంథాన్నీ సంప్రదాయ సంకెళ్ళను ఛేదించి మొదటిసారిగా జ్ఞాన సంపాదనకు, స్వేచ్ఛకు ప్రసాదించిన విషయాలను పొందుపరచినారు.

## 4.10 జైన, బౌద్ధ మతాల ప్రాముఖ్యత:

క్రీ.పూ. 6వ శతాబ్దంలో భారతదేశంలో వచ్చిన జైన, బౌద్ధ మతాల మధ్య కొంత తేడాలున్నప్పటికీ అవి ఆ నాటి భారతదేశ పరిస్థితులను చక్కదిద్ది, భావితరాలకు మేలు కలిగించేవిగా రూపొందాయి. బౌద్ధ మతం తరువాత కాలంలో భారతదేశంలో అనేక కారణాల వల్ల కనపడకపోయినప్పటికీ విదేశాలలో కొనసాగుతున్నది. ప్రముఖంగా ఈ రెండు మతాలు భారతదేశ చరిత్రకు, సంస్కృతికి ఎనలేని సేవ చేశాయి.

**4.10.1 గోప్య నైతిక విలువలు బోధించుట:** రెండు మతాలు మానవుడే కాదు ప్రతి జీవికి జీవించే హక్కు ఉన్నది. మానవులకు తన కోరికలను తీర్చుకోవటానికి జంతువులను హింసించకూడదు. సర్వజీవుల పట్ల దయ, ప్రేమ, కరుణ కల్గి ఉండాలి అని బోధించాయి.

**4.10.2 సమానత్వ బోధన:** రెండు మతాలు సమానత్వాన్ని బోధించటమే కాక ఆచరించి చూపాయి. జైన మతం చేతన, అచేతన ప్రాణులన్నింటికి ఆత్మ ఉన్నదని అన్నింటిని సమానంగా చూడాలని వివరించగా, బౌద్ధ మతం వర్ణ వ్యవస్థను ఖండిస్తూ అందరూ సమానమని స్త్రీలకు సమాన స్థాయిని ఇచ్చింది. రెండు మతాల ప్రకారంగా నియమాలను పాటిస్తూ సమానంగా జీవించే అవకాశం అందరికీ ఉన్నది అని వివరించాయి.

**4.10.3 విగ్రహారాధనను తిరస్కరించుట:** క్రీ.పూ. 6వ శతాబ్దం నాటికి వైదిక మతంలో విగ్రహారాధన పేరుతో బ్రాహ్మణులు అన్ని వర్గాల వారిని విపరీతంగా దోచుకోవటమేకాక, జంతు బలులు చేస్తూ జీవహింస ఉండేది. అందువల్ల మూల కారణమైన విగ్రహారాధనను నిరసించినారు.

**4.10.4 ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుట:** ఆనాడు దాదాపు ప్రజలందరు వ్యవసాయం పైనే ఆధారపడి ఉన్నారు. వ్యవసాయానికి భూమి ఎంత ముఖ్యమో జంతువులు అంతే అవసరం. వైదిక మతం యజ్ఞయాగాదులు, క్రతువులు అనే పేరుతో వేలకొలది జంతువులను బలులు జరుపుతూ ఉండేది. ఈ విధంగా జరిపితే కొంత కాలానికి జంతువుల కొరత ఏర్పడుతుంది. తద్వారా వ్యవసాయం దెబ్బతిని ప్రజలకు ఆహార కొరత ఏర్పడుతుంది. వాతావరణ సమతుల్యత దెబ్బతింటుంది. అందువల్ల రెండు మతాలు జీవహింసను విశేషంగా వ్యతిరేకించాయి.

**4.10.5 ప్రాంతీయ భాషల అభివృద్ధి:** రెండు మతాలు వైదిక మతం అనుసరిస్తున్న సంస్కృతమును తిరస్కరించి, ప్రజల భాషలైన ప్రాకృతము, పాళి, అర్ధమాగధ, అపభ్రంశ మొదలైన వాటిలో ప్రజలకు మత సిద్ధాంతాలను బోధించాయి. అంతేకాక జైన సాహిత్యం, బౌద్ధ సాహిత్యం ప్రజల భాషలలోనే తయారైనవి. ఈ విధంగా ప్రాంతీయ భాషల అభివృద్ధి జరిగింది.

**4.10.6 భారతదేశంలో కళలకు సేవ:** భారతదేశ శిల్ప, వాస్తు, సాహిత్య, చిత్ర లేఖనములో రెండు మతాలు గొప్ప సేవ చేశాయి. స్థూపాలు, చైత్యము, విహారము మొదలగు కట్టడాలు, అజంతా గుహల చిత్రాలు, సాంచి తోరణము మొదలగున్నవి బౌద్ధ మతానికి చెందినవి కాగా, జైన మతానికి చెందిన దేవాలయాలు, విగ్రహాలు భారతదేశ దేవాలయ సంస్కృతికి దోహదం చేశాయి.

**4.10.7 చరిత్రకు సేవ:** జైన, బౌద్ధ సాహిత్యం, కట్టడాలు సమకాలీన భారతదేశ చరిత్రకు రాజకీయ, ఆర్థిక, సాంఘీక, మతతత్త్వ, సాంస్కృతిక విషయాలలో విలువైన సమాచారమును ఇస్తున్నాయి.

## 4.11 జైన, బౌద్ధ మతాల పోలికలు - భేదాలు:

| పోలికలు | విభేదాలు |
|---|---|
| 1. రెండూ నాస్తిక వాదాన్ని పాటించాయి, భగవంతుని ఉనికిని వ్యతిరేకించాయి. | 1. మోక్షాన్ని చేరుకోవడంలో జైన మతం ఆచరణ సాధ్యం కాని విధంగా కఠినంగా చెప్పింది, బౌద్ధ మతం ఆచరణ యోగ్యంగా చెప్పింది. |
| 2. రెండూ వైదిక మతంలోని చర్యలను ఖండించాయి. | 2. జైన మతం సాధారణ వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వగా, బౌద్ధ మతం సంఘానికి, సన్యాసులకు ప్రాధాన్యత ఇచ్చింది. |
| 3. రెండూ కాల వ్యవస్థలను వ్యతిరేకించాయి. | 3. జైన మతం భారతదేశంలోనే ప్రచారం చేసుకుంది, బౌద్ధమతం విదేశాలకు వెళ్ళి భారతదేశంలో మాయమైంది. |
| 4. రెండూ కర్మ, పునర్జన్మలను విశ్వసించాయి. | 4. జైన మతం, వైదిక మతంలోని భౌతిక, తాత్త్విక వాదానికి ప్రాధాన్యత ఇవ్వగా, బౌద్ధమతం అటువంటి చర్యలను నిరసించింది. |

## 4.12 కాలమాన పట్టిక:

| కాలం | ముఖ్య సంఘటనలు |
|---|---|
| * క్రీ.పూ. 500 | పాణిని అష్టాధ్యాయి (సంస్కృత వ్యాకరణం పై వ్యాఖ్య) |
| * క్రీ.పూ. 500 - 100 | ప్రాచీన బౌద్ధ గ్రంథాలు (పాళీ భాషలో) త్రిపీతకాలు |
| * క్రీ.పూ. 500 - 400 క్రీ.శ. | రామాయణ, మహాభారతం (సంస్కృతంలో). |

## 4.13 భాగవతము:

భాగవతము వైదిక మతంలోని వైష్ణవ శాఖకు చెందినది. ఇది ప్రాచీన కాలానికి చెందినది. ఈ శాఖను విశ్వసించే వారిని భాగవతులు అని అంటారు. దీనిలో ప్రధానంగా విష్ణువును వాసుదేవుడిగా భావిస్తారు. దీనికి భగవద్గీత ఆధారం. తరువాతి కాలంలో భాగవత పురాణము మరియు విష్ణు పురాణము అనే గ్రంథాలు వచ్చాయి. క్రీ.పూ. 2వ శతాబ్దం నాటికి విష్ణువు లేక వాసుదేవుడు 'నారాయణుడు'గా మారిపోయారు. తొలి రాజులలో "విష్ణువు"

ఒక దేవునిగా భావింపబడిన తరువాత మధుర ప్రాంతంలో వాసుదేవడు, కృష్ణుడు పేరుతో దేవుడిగా భావింపబడి ఆరాధన భక్తిగా మారింది. క్రీ.పూ. 2వ శతాబ్దంలో ఈ భాగవత భక్తి ఉన్నత స్థితిని చేరుకొని 'పంచరాత్ర ఆగమ'గా పేరు గాంచినది. రాజపుత్ర రాజులు ఈ ఆరాధనను దేశమంతా వ్యాప్తి చేయగా, తమిళనాడులో 12 మంది ఆళ్వారులు దీనిని ప్రచారం చేశారు.

## 4.14 సారాంశము:

క్రీ.పూ. 6వ శతాబ్దం నాటికి దాదాపు 400 సంవత్సరాల వైదిక మతం భారతదేశంలోని ఎక్కువ ప్రాంతానికి వ్యాపించింది. కాని కాలక్రమేణ ఈ మతంలో చోటు చేసుకున్న చెడు పరిణామాలు ప్రజలకు చికాకు, ఇబ్బందిని కలుగ చేసింది. పైగా సమాజంలో బ్రాహ్మణులు ఆధిపత్యం భరించరాని విధంగా తయారైంది. ముఖ్యంగా శూద్రులు ఇతర మతాల కొరకు ఎదురు చూస్తున్నారు. మరొక ప్రక్క వ్యవసాయ రంగంలో ఇనుప పనిముట్ల వాడకంతో విప్లవాత్మకమైన మార్పులు రావటం, దీని ఫలితంగా అనేక వృత్తులు ఏర్పడటం, పర్యవసానంగా తయారైన వస్తువులు దగ్గరి ప్రాంతాలకే కాక, సుదూర ప్రాంతాలకు రవాణా ఏర్పడి దేశీయ వ్యాపారం ఏర్పడింది. దీనితో నూతనంగా పట్టణాలు, నగరాలు అభివృద్ధి చెంది శ్రేణి వ్యవస్థ ఏర్పడింది. ఈ శ్రేణులు నేటి బ్యాంకులు, జీవిత భీమా కంపెనీలు, అసోసియేషన్ల కార్యక్రమాలు నిర్వహించాయి.

ఆర్థికంగా వచ్చిన ఈ పరిణామాలు ప్రజల జీవన విధానంలోని ఆలోచనా విధానంలో మార్పును తీసుకొని వచ్చాయి. ఈ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి కారణమైన వైశ్య వర్ణం తాము ఆర్థికంగా అభివృద్ధి చెందిన, సామాజికంగా తాము పొందుతున్న అగౌరవము, అసమానత వారిని వైదిక మత ధిక్కరణకు, వ్యతిరేకతకు కారణమైనది. వీరు తమను సమానత్వంతో, సముచిత సామాజిక మత గౌరవాన్ని ఇచ్చే ఇతర మతాల కొరకు ఎదురు చూస్తున్నారు. ఇంతేకాక హైర్యం వర్ణం చేసే వడ్డీ వ్యాపారాన్ని వైదిక మత గ్రంథాలు తప్పు పట్టినాయి. ఇది కూడా తమ అభివృద్ధికి నిరోధకము అయినది. ఇది వారికి ఆగ్రహం తెప్పించినది.

వైశ్య వర్ణంతోపాటు శూద్రులు, స్త్రీలు వారి వారి స్వేచ్ఛ కొరకు ఎదురు చూస్తున్న తరుణంలో వీరందరికి నాయకత్వం వహిస్తున్నట్లుగా క్షత్రియ వర్ణం నుండి వచ్చిన మహావీరుడు, గౌతమ బుద్ధుడు బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని ప్రశ్నించారు. వైదిక మతం విపరీతంగా కర్మకాండల పేరిట జంతు బలులు చేయటం, అది ఆనాటి వ్యవసాయానికి శరాఘాతంగా మారినది. ఈ ప్రమాదం నుండి వ్యవసాయాన్ని కాపాడుతూ జైన, బౌద్ధ మతాలు జంతు బలులను తీవ్రంగా ఖండిస్తూ జీవ హింసను నొక్కి చెప్పాయి. మోక్షం పొందుటకు సులువుగా ఎటువంటి ఖర్చుతో సంబంధం లేకుండే మార్గాన్ని చూపాయి. దీనితో మోక్షం, దేవుడు మొదలగు ఊహా జనితమైన అర్థం పోయి సామాన్యులు సైతం స్వేచ్ఛ, సమానత్వాలతో ప్రశాంత జీవనాన్ని పొందే అవకాశం కలిగి ఉంది. జైన, బౌద్ధ మతాలు సాంస్కృతిక, శిల్ప, వాస్తు, కళా రంగాలలో నూతన మార్పులు తెచ్చి, తరువాత హిందూమతంలో వచ్చిన దేవతామూర్తులు, దేవాలయ నిర్మాణాలకు నాంది పలికాయి. ఈ మతాలు ముఖ్యంగా బౌద్ధ మతం ఆసియా ఖండమంతా వ్యాప్తించి, 'Budha is the Light of Asia' అనే విధంగా శ్లాఘింపబడినాడు. ప్రపంచ మానవాళి అభ్యున్నతికి బౌద్ధం దోహదపడి, భారతదేశానికి ఒక గుర్తింపు తెచ్చింది.

## 4.15 మాదిరి ప్రశ్నలు:

1. బౌద్ధ, జైన మతాల ఆవిర్భావానికి దోహదపడిన పరిస్థితులను వివరించండి.
2. మహావీరుని సూత్రాలు, జైన మతతత్త్వమును వివరించుము.
3. బౌద్ధ మతాన్ని పరిశీలించి, అవి సామాన్య ప్రజలను ఆకర్షించటకు కారణాలను తెలపండి.

## 4.16 ఉపయుక్త గ్రంథాలు:

1. Basham, A.L. : The Wonder that was India
2. Romula Thapon : Ancient India Vol. I
3. Jhan, D.N. : Ancient India an Introduction outline
4. Sharma R.S. : Ancient India, NCERT.

పాఠ్యభాగ రచయిత
డా॥ జె. కృష్ణప్రసాద్